




# మనసులో మాట

KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక









ప్రచురణ:-విశాఖపట్నం:- పబ్లిషర్ కంచర్ల ఉపేంద్ర :- సంపుటి:1 సంచిక: 118: ఆదివారం 14 డిసెంబర్ 2025:- ఎడిటర్ కంచర్ల అచ్యుతరావు:-పేజీలు24:- వెలరూ/ 7-

శ్రీకాకుళం : విజయనగరం : విశాఖపట్నం: తూర్పుగోదావరి : పశ్చిమగోదావరి : కృష్ణా: గుంటూరు : ప్రకాశం : నెల్లూరు : కర్నూలు: కడప: హైదరాబాద్

## చంద్రబాబుకు భారీ ఊరట

ఫైబర్ నెట్ కేసు కొట్టివేసిన ఏసీబీ కోర్టు

.. వివరాలు 2లో




## నా ఉన్నతికి కారణం

# ఉపాధ్యాయులే

### విద్యతో పాటు విలువలు ముఖ్యం

మంగళగిరి డాన్ బాస్కో పాఠశాల స్వర్ణోత్సవాలకు హాజరైన మంత్రి లోకేశ్

పాఠశాలకు పూర్తి సహకారం అందిస్తానని విద్యాశాఖ మంత్రిగా హామీ

కలిసికట్టుగా పాఠశాలను బలోపేతం చేద్దామని పిలుపు




**అమరావతి :** విద్యార్థులకు చదువు ఎంత ముఖ్యమో, మానవతా విలువలు కూడా అంతే ముఖ్యమని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. తాను ఈ రోజు ఈ స్థాయిలో ఉన్నానంటే దానికి తన ఉపాధ్యాయులే కారణమని ఆయన గుర్తుచేసుకున్నారు. మంగళగిరిలోని డాన్ బాస్కో ఉన్నత పాఠశాల స్వర్ణోత్సవ వేడుకలకు లోకేశ్ ముఖ్య

మిగతా 2 లో



## కార్పొరేషన్ ఎన్నికల్లో లెఫ్ట్ పాలనకు చరమగీతం

తిరువనంతపురంలో బీజేపీ చారిత్రాత్మక విజయం

101 స్థానాలకు 50 సీట్లు గెల్చుకున్న ఎన్‌డిఎ

కేరళ రాజకీయాల్లో ఇదో కీలక మలుపు అన్న ప్రధాని

ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సాగుతామని ప్రకటన

పనిచేసిన కార్యకర్తలను అభినందించిన మోడీ



తిరువనంతపురం కార్పొరేషన్ ఎన్నికల్లో భాజపా నేతృత్వంలోని ఎన్డీఏ విజయం సాధించింది. ఈ గెలుపుతో 45 ఏళ్లుగా ఆ స్థానంలో అధికారంలో ఉన్న వామపక్ష పాలనకు ముగింపు పలికింది. తిరువనంతపురం కార్పొరేషన్‌లోని 101 వార్డుల్లో భాజపా 50, ఎల్డీఎఫ్ 29, యూడీఎఫ్ 19, స్వతంత్ర అభ్యర్థులు రెండు స్థానాలు గెలుచుకున్నారు. ఇది ఓ రకంగా చరిత్ర సృష్టించిన విజయంగా భావించాలి. 2020లో జరిగిన ఇదే ఎన్నికల్లో.. ఎల్‌డీఎఫ్ 52 వార్డుల్లో విజయం సాధించింది.

3లో



## ట్రంప్ దూకుడుపై చట్టసభల్లో ఆందోళన

భారత్‌పై 50శాతం సుంకాలపై ఆగ్రహం

.. వివరాలు 3లో



## రోజా తీరుపై టీడీపీ నగరి నేతల ఆగ్రహం

ఫ్రస్టేషన్‌లో ఏదో మాట్లాడుతున్నారని విమర్శ

.. వివరాలు 2లో



# హైదరాబాద్‌కు మెస్సీ

ఉప్పల్ స్టేడియంలో రేవంత్ రెడ్డి, మెస్సీ ఫ్రెండ్లీ మ్యాచ్

తెలుగువారిని కలవడం సంతోషంగా ఉంది: మెస్సీ

తెలుగు ప్రజలు చూపిన అభిమానం తనకు శక్తినిచ్చిందన్న మెస్సీ

మెస్సీ టీమ్‌పై సింగరేణి ఆర్ఆర్ జట్టు విజయం

హైదరాబాద్ నగరానికి వచ్చి తెలుగు ప్రజలను కలవడం చాలా సంతోషంగా ఉందని ప్రముఖ ఫుట్‌బాల్ క్రీడాకారుడు లియోనల్ మెస్సీ అన్నాడు. తెలుగు ప్రజలు చూపిన అభిమానం తనకు ఎంతో శక్తిని ఇచ్చిందని పేర్కొన్నాడు. మెస్సీ హైదరాబాద్ పర్యటన సందర్భంగా ఉప్పల్ స్టేడియంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఫ్రెండ్లీ మ్యాచ్ జరిగింది. మెస్సీ మెస్సీ జట్టు తరపున, రేవంత్ రెడ్డి సింగరేణి ఆర్ఆర్ జట్టు తరపున ఆడారు. ఈ మ్యాచ్‌లో సింగరేణి ఆర్ఆర్ జట్టు 4-2 గోల్స్ తేడాతో మెస్సీ జట్టుపై విజయం సాధించింది. మ్యాచ్ అనంతరం సింగరేణి ఆర్ఆర్ జట్టుకు మెస్సీ ట్రోఫీని అందించగా, మెస్సీ జట్టుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహుమతి ప్రదానం చేశారు. కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలకు మెస్సీ పేరుతో ఉన్న జెర్సీని లియోనల్ మెస్సీ అందజేశారు.



## కానిస్టేబుల్ అభ్యర్థులకు గుడ్ న్యూస్

ఈ నెల 16న నియామక పత్రాలు.. హాజరుకానున్న సీఎం చంద్రబాబు

ఏర్పాట్లను పరిశీలించిన హోంమంత్రి వంగలపూడి అనిత

అభ్యర్థులు, వారి కుటుంబసభ్యులు హాజరయ్యేలా ఏర్పాట్లు

2లో



## కొత్త మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై వైసీపీ నిరసన



కోటి సంతకాల తరలింపు... జిల్లాల కేంద్రాల నుంచి తాడేపల్లికి ర్యాలీలకు అనుమతి కోరిన వైసీపీ

కోటి సంతకాల సేకరణ కార్యక్రమంపై డీజీపీకి లేఖ

సంతకాల పత్రాలను గవర్నర్‌కు సమర్పించనున్న జగన్

**అమరావతి :** రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేసిన మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వైసీపీ తన ఉద్యమాన్ని ఉద్ధృతం చేసింది. ఇందులో భాగంగా చేపట్టిన 'కోటి సంతకాల సేకరణ'

మిగతా 2 లో




## స్పందన ఫైనాన్స్‌పై ఆగ్రహం

మోసపూరిత విధానాలపై ఖాతాదారుల ఆందోళన

.. వివరాలు 2లో

## ఏపీలో ఉత్తమ పారిశ్రామిక విధానం

భారత్ మార్కెట్లోకి విదేశీ పెట్టుబడులు

ఏపీ చాంబర్స్ బిజినెస్ ఎక్స్ పోలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్



**అమరావతి :** ఏ రాష్ట్రంలో లేని విధంగా నూతన పారిశ్రామిక విధానాన్ని ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. భారత్ వైపు ప్రపంచం చూస్తోందన్నారు. భారత్‌లో పెట్టుబడులు

మిగతా 2 లో



## రెడ్ బుక్ పేరెత్తితేనే వణికిపోతున్నారు

ఆనాడు సింహాలమన్నారు.. నేడు గ్రామ సింహాల్లా మారారు

2లో

కొడాలి నానికి మంత్రి సుభాష్ స్ట్రాంగ్ కౌంటర్

# నా ఉన్నతికి కారణం ఉపాధ్యాయులే

మొదటి పేజీ తరువాయి

అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాల ఆవరణలో స్వర్ణోత్సవ శిలాఫలకాన్ని, నూతన సైన్స్ ల్యాబ్‌ను ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో లోకేశ్ మాట్లాడుతూ.. "డాన్ బాస్కో అంటే ప్రేమ, సేవ. అనాథలకు అండగా నిలుస్తూ, ఇల్లు లేని వారికి నీడ కల్పిస్తూ, ఆకలితో ఉన్నవారికి అన్నం పెడుతున్న గొప్ప వ్యవస్థ ఇది. 50 ఏళ్లుగా దివ్యాంగులకు అండగా నిలుస్తూ వారి పురోభివృద్ధికి కృషి చేస్తోంది" అని ప్రశంసించారు. తెలుగు రాష్ట్రాల్లో సుమారు 35 పాఠశాలల ద్వారా విద్యతో పాటు విలువలను అందిస్తోందని కొనియాడారు. పాఠశాల ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందిస్తూ, ఎయిడెడ్ వ్యవస్థ రద్దయిన విషయాన్ని ప్రస్తావించారు. విద్యాశాఖ మంత్రిగా పాఠశాలకు అన్ని విధాలా అండగా నిలబడి, సమస్యల పరిష్కారానికి బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు. విద్యార్థులు ఏ స్థాయికి వెళ్లినా తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను, పాఠశాలను మర్చిపోవద్దని సూచించారు. అందరం కలిసికట్టుగా పనిచేసి డాన్ బాస్కో పాఠశాలను దేశంలోనే అద్భుతమైన విద్యాసంస్థగా తీర్చిదిద్దుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీ కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య, ఏపీఎంఎస్ఐడీసీ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, టీటీడీ బోర్డు సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి తదితరులు పాల్గొన్నారు.



# చంద్రబాబుకు భారీ ఊరట



**అమరావతి :** వైసీపీ అధికారంలో ఉండగా ఫైబర్‌నెట్ కార్పొరేషన్‌లో అవినీతి జరిగిందంటూ అప్పటి ప్రతిపక్ష నేత నారా చంద్రబాబు నాయుడుపై నమోదు చేసిన సీఐడీ కేసును విజయవాడ ఏసీబీ కోర్టు కొట్టివేసింది. ఈ కేసులో ఆయనతోపాటు మిగిలిన వారందరికి క్లీన్‌చిట్ ఇచ్చింది. 2014-19 నడుమ ఫైబర్‌నెట్ కార్పొరేషన్‌లో నిబంధనలను ఉల్లంఘించి వివిధ సాఫ్ట్‌వేర్ కంపెనీలకు టెండర్లను కట్టబెట్టారని, దానివల్ల కార్పొరేషన్‌కు రూ.114 కోట్ల వరకు ప్రభుత్వ ఖజానాకు నష్టం వాటిల్లిందని అప్పటి ఎండీ మధుసూదన్‌రెడ్డి ఫిర్యాదుతో సీఐడీ కేసు నమోదు చేసింది. నాటి ఫైబనెట్ కార్పొరేషన్ ఛైర్మన్ వేమూరి హరికృష్ణ, ఎండీ కె.సాంబశివరావు, టెర్రాసాఫ్ట్ డైరెక్టర్ తుమ్మల గోపాలకృష్ణ, చంద్రబాబు (ఏ-25), ముంబై, ఢిల్లీకి చెందిన సాఫ్ట్‌వేర్ కంపెనీలు, వాటి ఉన్నతాధికారులను నిందితుల జాబితాలో చేర్చారు. మొత్తం 99 మందిని సాక్షులుగా పేర్కొన్నారు. కేసులో దర్యాప్తు పూర్తయినట్లు కొద్దిరోజుల క్రితం సీఐడీ అధికారులు విజయవాడ ఏసీబీ కోర్టుకు నివేదిక ఇచ్చారు. అయితే ఖజానాకు ఎలాంటి నష్టమూ వాటిల్లలేదని.. కేసును ఉపసంహరించుకుంటున్నట్లు అప్పటి ఎండీ మధుసూదన్‌రెడ్డి గత నెల 24న కోర్టులో అఫిడవిట్ దాఖలుచేశారు. ఇందుకు అభ్యంతరం లేదని ప్రస్తుత ఎండీ గీతాంజలి శర్మ కూడా అఫిడవిట్ ఇచ్చారు. కోర్టు తీర్పు వెలువడుతుందనే సమయానికి ఆ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్, వైసీపీ నేత గౌతంరెడ్డి రంగప్రవేశం చేశారు. తీర్పు ఇచ్చే ముందు తన వాదనలను వినాలని ప్రొటెస్ట్ పిటిషన్ దాఖలు చేశారు. దీనికి విచారణార్హత లేదంటూ న్యాయాధికారి పి.భాస్కరరావు పిటిషన్‌ను గురువారం కొట్టివేశారు. ఆ క్రమంలోన్గ ÷బైర్ నెట్ కేసును కూడా కొట్టివేస్తూ తీర్పు వెలువరించారు. రాజకీయ కుట్రతోనే.. ఫైబనెట్ కేసులో చంద్రబాబుపై దర్యాప్తు చేపట్టిన సీఐడి అభియోగాలను నిరూపించలేక పోయింది. అక్రమాలు జరిగలేదని స్పష్టం చేసింది. ఆయనపై అవినీతి ముద్ర వేసి గత ఎన్నికల్లో లబ్ది పొందాలన్న రాజకీయ కుట్రతోనే ఈ కేసు పెట్టారని తెలిపోయింది. దీంతో సాక్ష్యాధారాలు లేక కేసును కొట్టివేసింది.

# కానిస్టేబుల్ అభ్యర్థులకు గుడ్ న్యూస్

**అమరావతి :** రాష్ట్రంలో కొత్తగా కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థుల నిరీక్షణకు తెరపడనుంది. ఈ నెల 16వ తేదీన వారికి నియామక పత్రాలు అందజేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. మంగళగిరిలోని ఏపీఎస్పీ 6వ బెటాలియన్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగే ఈ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు లాంఛనంగా ప్రారంభించనున్నారు. ఈ విషయాన్ని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు. ముఖ్యమంత్రి పాల్గొనే ఈ కార్యక్రమం కోసం జరుగుతున్న ఏర్పాట్లను ఆమె స్వయంగా పరిశీలించారు. డీఐజీ ఏసుబాబు, గుంటూరు జిల్లా ఎస్పీ వకుళ్ జిందాల్, బెటాలియన్ కమాండెంట్ నగేష్ బాబుతో కలిసి ఆమె ఏర్పాట్లను పర్యవేక్షించి, పలు సూచనలు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఎంపికైన అభ్యర్థులు తమ కుటుంబసభ్యులతో కలిసి ఈ కార్యక్రమానికి హాజరయ్యేలా విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు హోంమంత్రి తెలిపారు. ఈ మేరకు అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు ఆమె పేర్కొన్నారు.

# ఏపీలో ఉత్తమ పారిశ్రామిక విధానం




మొదటి పేజీ తరువాయి

ఎలా పెట్టాలని.. భారత్ మార్కెట్‌లో ఎలా అడుగు పెట్టాలనే దానిపై ప్రపంచ దేశాలు చూస్తున్నాయని వెల్లడించారు. ఏపీ చాంబర్స్ బిజినెస్ ఎక్స్ పోలో మంత్రి మాట్లాడుతూ.. పాతికేళ్ళ క్రితం చంద్రబాబు ఎలా ఆలోచించారో చూశామని.. ఐటీకి భవిష్యత్తు ఉంటుందని, నాటి యువతను ప్రోత్సహించారని గుర్తుచేశారు. అవసరమైన మౌళిక సదుపాయాలను ఆ నాడు ఏర్పాటు చేశారని తెలిపారు. తాను ఐటీ రంగంలో 16 ఏళ్ళు రాణించానంటే చంద్రబాబు నాయుడు ఆనాడు ఏర్పాటు చేసిన విధానాలే కారణమని చెప్పుకొచ్చారు. ప్రతీ ప్రొడక్ట్ కూడా భారత సమాజంలో విక్రయించే అవకాశం ఉంటుందని.. ప్రపంచంలో వాడే ప్రతీ వస్తువు భారత్‌లో వినియోగిస్తారని తెలిపారు. ఈ మేరకు ఎన్డీఏ ప్రభుత్వం, ప్రధాని పని చేస్తున్నారని అన్నారు. డ్రోన్ టెక్నాలజీ, ఏరో స్పేస్, బయో టెక్నాలజీ ఇలా అనేక రంగాల్లో క్లస్టర్‌లను ఏర్పాటు చేశారని మంత్రి తెలిపారు. చంద్రబాబు నాయుడు పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధి చేసే దిశగా పని చేస్తున్నారన్నారు. చిన్న తరహా పరిశ్రమలు అన్నీ ఆ దిశగా అడుగులు వేయాలని.. పెద్ద ఎత్తున పరిశ్రమలు వస్తున్నాయని సూచనలు చేశారు. పెద్ద పరిశ్రమలు వచ్చే దగ్గర చిన్న తరహా పరిశ్రమలకు అవకాశాలు ఉన్నాయని.. వాటిని చిన్న తరహా పరిశ్రమల పారిశ్రామిక వేత్తలు వినియోగించుకోవాలని సూచించారు. వ్యవసాయ ఉత్పత్తులకు భారత్‌లో మంచి డిమాండ్ ఉందని.. అంతర్జాతీయ ప్రమాణాలకు తగ్గట్టుగా పని చేయాలన్నారు. భారత్‌లో అగ్రికల్చర్ ప్రొడక్ట్స్ ఎక్కువగా తయారు అవుతాయని.. వీటికి అంతర్జాతీయ మార్కెట్ కల్పించే దిశగా అడుగులు వేయాలని చెప్పుకొచ్చారు. స్థానిక ఉత్పత్తులను గుర్తించి వాటికి తగ్గట్టుగా పని చేయాల్సిన అవసరం ఉందని మంత్రి అభిప్రాయపడ్డారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌కు వెళ్లి.. ఉన్న సమస్యలు అక్కడ వివరిస్తే.. పారిశ్రామిక భవిష్యత్తుకు కావాల్సిన పరిష్కారాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇటువంటి సిద్దాంతం ప్రపంచంలో జర్మనీలో ఉందన్నారు. విద్యార్థులను పారిశ్రామిక రంగానికి అనుసంధానం చేసే వ్యవస్థ ఇది అని తెలిపారు. మంత్రి నారా లోకేష్.. ఈ వ్యవస్థను దగ్గర ఉండి మానిటర్ చేస్తూ ఒక ఐఏఎస్ ఆఫీసర్‌ను కేటాయించారని చెప్పారు. వెంచర్ క్యాపిటల్ క్రియేట్ చేసి.. మానిటైజ్ చేసే ఉద్దేశంతో ప్రభుత్వం ఏ విధంగా అడుగులు వేస్తుందో తెలుసుకోవాలని అన్నారు. ఒక కుటుంబం ఒక పారిశ్రామికవేత్త విధానాన్ని అందరూ వాడుకోవాలని... యువత తమ ఆలోచనలను ఆచరణలో పెట్టాలని అన్నారు. మీ ఐడియాకు రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ కార్యరూపం ఇస్తుందన్నారు. రుణ, మార్కెట్, ప్రాజెక్ట్ తయారీ సహా ఇతర సహకారాలను ప్రభుత్వం అందిస్తుందన్నారు. మార్కెట్‌ను ఏ విధంగా పెంచుకోవాలనే దానిపై అందరూ కృషి చేయాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు.

# అమరావతిలో భూమిలేని నిరుపేదలకు పెన్షన్లు

## 4,929 మంది పింఛన్ల పునరుద్ధరణకు త్రిసభ్య కమిటీ నిర్ణయం

**అమరావతి :** రాజధాని అమరావతిలో భూమిలేని పేదలకు పింఛన్లు ఇవ్వటానికి సీఆర్‌డీఏ చర్యలు చేపట్టింది. త్రిసభ్య కమిటీ సమావేశంలో 4,929 మంది పింఛన్ల పునరుద్ధరణపై కీలక నిర్ణయం తీసుకున్నారు. త్రిసభ్య కమిటీ నిర్ణయం మేరకు అర్హులైన వారికి నెలకు రూ.5 వేల పెన్షన్ ఇవ్వటానికి సీఆర్డీఏ ఏర్పాట్లు చేస్తోంది. రాజధానికి భూసమీకరణ జరిగిన సమయంలో భూమిలేని పేదలకు ఉపాధికి ఇబ్బంది లేకుండా పెన్షన్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అప్పట్లో 4,929 మంది పేదలు పెన్షన్లు తీసుకునేవారు. వైకాపా ప్రభుత్వం వచ్చిన తర్వాత రాజధాని పనులు నిలిపివేయటంతో పాటు.. పేదలకు పెన్షన్లు రద్దు చేసింది. ఇప్పుడు వారందరికీ పునరుద్దరించేందుకు సీఆర్డీఏ దరఖాస్తులు స్వీకరించాలని నిర్ణయించింది. గ్రామాల్లోని సీఆర్‌డీఏ కార్యాలయాల్లో పెన్షన్ దరఖాస్తులు ఇవ్వాలని కమిషనర్ కన్నబాబు ఓ ప్రకటనలో తెలిపారు. గ్రామసభల సమయంలోనూ అర్జీలు సమర్పించవచ్చున్నారు. భూమి లేని పేదలకు న్యాయం చేస్తామని కమిషనర్ కన్నబాబు తెలిపారు.

# ఏపీకి పెట్టుబడులపై వైసీపీ ఫేక్ ప్రచారం

## తెలుగుదేశం పార్టీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు

**విశాఖపట్నం :** ఏపీకి వచ్చే పెట్టుబడులపై వైసీపీ నాయకులు ఫేక్ ప్రచారం చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం పెట్టుబడుల విషయంలో ప్రోయాక్టివ్‌గా ఉందని వ్యాఖ్యానించారు. ఏపీ స్వర్ణాంధ్ర వైపు పయనిస్తోందని పేర్కొన్నారు. శనివారం విశాఖపట్నంలో పల్లా శ్రీనివాసరావు పర్యటించారు. పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు పల్లా శ్రీనివాసరావు. ఎకనామిక్ రీజన్ డెవలప్‌మెంట్ సమావేశంలో 2032 టార్గెటెను పెట్టుకున్నామని వివరించారు. 38 వేల స్క్వేర్ కిలోమీటర్లు అభివృద్ధి చేయాలని తాము అనుకుంటున్నామని తెలిపారు. కేంద్ర సహకారంతో తాము ముందుకు వెళ్తున్నామని చెప్పుకొచ్చారు పల్లా శ్రీనివాసరావు. స్టీల్ ప్లాంట్‌పై పల్లా శ్రీనివాసరావు కీలక వ్యాఖ్యలు చేశారు. స్టీల్ ప్లాంట్‌లో జరుగుతున్న ఘటనలపై విచారణ జరుగుతోందని తెలిపారు. కొంతమంది వారి మనుగడ కోసం ఇలాంటి ఘటనలకు పాల్పడుతున్నారేమోనని అనుమానంగా ఉందని చెప్పుకొచ్చారు. ఈ ఘటనలపై విచారణ చేయాలని కూడా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంబంధిత అధికారులను కోరారని అన్నారు. కార్మికుల పక్షానా యాజమాన్యం బాధ్యతగా ఉండి స్టీల్ ప్లాంట్‌ని ముందుకు తీసుకువెళ్లాలని పల్లా శ్రీనివాసరావు కోరారు.

# కొత్త మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై వైసీపీ నిరసన

మొదటి పేజీ తరువాయి

కార్యక్రమానికి సంబంధించి వాహన ర్యాలీలకు అనుమతి ఇవ్వాలని కోరుతూ ఆ పార్టీ రాష్ట్ర డీజీపీకి అధికారికంగా లేఖ రాసింది. వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి ఈ మేరకు డీజీపీకి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో సేకరించిన కోటి సంతకాల పత్రాలు ఈ నెల 10వ తేదీన జిల్లా కేంద్రాలకు చేరుకున్నాయి. ఈ పత్రాలను డిసెంబరు 15న తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయానికి తరలించాల్సి ఉంది. ఈ సందరరేగా జిల్లా కేంద్రాల నుంచి తాడేపల్లి వరకు వాహన ర్యాలీలు నిర్వహించనున్నట్లు వైసీపీ తెలిపింది. ఈ ర్యాలీలు, సంతకాల పత్రాల రవాణా సజావుగా సాగేందుకు అనుమతి అవసరమని, దీని కోసం అన్ని జిల్లాల ఎస్పీలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని లేళ్ల అప్పిరెడ్డి తన లేఖలో డీజీపీని కోరారు. తాడేపల్లికి పత్రాలు చేరుకున్న అనంతరం, డిసెంబరు 18న పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ గవర్నర్‌ను కలిసి ఈ సంతకాల పత్రాలను అధికారికంగా సమర్పిస్తారని లేఖలో పేర్కొన్నారు.

# కంభంలో స్పందన ఫైనాన్స్‌పై ఆగ్రహం

## మోసపూరిత విధానాలపై ఖాతాదారుల ఆందోళన

**ఒంగోలు :** ప్రకాశం జిల్లాలోని కంభం పట్టణానికి చెందిన స్పందన స్ఫూర్తి ఫైనాన్స్ లిమిటెడ్ సంస్థ నిర్వాకం వల్ల అనేక మంది వినియోగదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. సంస్థ మోసపూరిత కార్యకలాపాలపై ఆగ్రహించిన బాధితులు, సంస్థ ఉద్యోగులతో వాగ్వాదానికి దిగి న్యాయం చేయాలని డిమాండ్ చేసారు. పలువురు బాధితులు దాదాపు 16 నెలల క్రితం తమ కుటుంబ అవసరాల కోసం ఈ సంస్థలో రుణాలు తీసుకున్నారు. వారు క్రమం తప్పకుండా తమకు కేటాయించిన లీడర్‌కు ఈఎంఐలు చెల్లిస్తూ వచ్చారు. అయితే, ఇటీవల మళ్లీ ఆర్థిక అవసరాల నిమిత్తం సంస్థను లోన్ అడిగేందుకు వెళ్లిన బాధితులకు ఊహించని షాక్ తగిలింది. పాత లోన్ సరిగ్గా చెల్లించలేదని, అందువల్ల కొత్త లోన్ మంజూరు కుదరదని సంస్థ సిబ్బంది చెప్పడంతో బాధితులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. తాము సకాలంలో చెల్లింపులు చేసినప్పటికీ, సంస్థ ఉద్దేశపూర్వకంగా తప్పుడు రికార్డులు సృష్టించి తమకు కోర్టు నోటీసులు కూడా పంపిందని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. ఈ సంస్థ మోసం కారణంగా తమ సిబిల్ స్కోరు పూర్తిగా దెబ్బతిందని, భవిష్యత్తులో ఇతర బ్యాంకులలో రుణాలు పొందే అవకాశం లేకుండా పోయిందని బాధితులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దాదాపు 15 మందికి పైగా ఇదే తరహాలో మోసానికి గురైనట్లు బాధితులు తెలుపుతున్నారు. ఈ వ్యవహారంపై ఇప్పటికైనా స్పందన స్ఫూర్తి ఫైనాన్స్ సంస్థ యాజమాన్యం స్పందించి, తమకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్ది, వెంటనే న్యాయం చేయాలని బాధితులు వేడుకుంటున్నారు.


# రెడ్ బుక్ పేరెత్తితేనే వణకిపోతున్నారు

## కొడాలి నానికి మంత్రి సుభాష్ స్ట్రాంగ్ కౌంటర్

**అమరావతి :** మాజీ మంత్రి కొడాలి నానికి కార్మికశాఖ మంత్రి సుభాష్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి సంతోషం కోసం కొడాలి నాని నోటికి వచ్చినట్టు బూతులు మాట్లాడారని మండిపడ్డారు. రెడ్ బుక్ పేరెత్తితేనే గజగజ లాడిపోతున్నారంటూ వ్యాఖ్యలు చేశారు. అవాకులు చవాకులు పేలాటం ఎందుకు ఇప్పుడు డైపర్లు వేసుకు తిరగడం ఎందుకు అంటూ ఎద్దేవా చేశారు. పులులు, సింహాలు అంటూ ఇప్పుడు గ్రామ సింహాలుగా మారిపోయారంటూ ఎద్దేవా చేశారు. ముందు యోగా, వాకింగ్ చేసి ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకో అంటూ కొడాలి నానికి హితవుపలికారు. మెడికల్ కాలేజీల విషయంలో వైసీపీ నేతల సంతకాల సేకరణ ఓ బోగస్ అని అన్నారు. వైసీపీ కార్యకర్తలు సంతకాలు పెట్టి పెట్టి వాళ్ళ చేతులు పడిపోతున్నాయంటూ ఎద్దేవా చేశారు. 151 యొక్క సీట్ల నుంచి 11 సీట్లకు ఎందుకు దిగజారేమో సంతకాల సేకరించాలని అన్నారు. కూటమి ప్రభుత్వ హయాంలో అభివృద్ధి విషయంలో విశాఖ దూసుకుపోతోందన్నారు. వైసీపీ హయాంలో విశాఖను గంజాయి హబ్‌గా, కబ్జాలకు కేంద్రంగా మార్చారని మండిపడ్డారు. విశాఖ అభివృద్ధిని చూసి వైసీపీ నేతలు ఓర్చుకోలేకపోతున్నారన్గ ÷ర్ అయ్యారు. కక్ష సాధింపు చర్యలలో భాగంగా చంద్రబాబుపై పెట్టిన కేసులు ఒక్కొకటిగా వీగిపోతున్నాయని తెలిపారు. చంద్రబాబుని చూసి నేర్చుకుంటే ఇంకో 25 సంవత్సరాల తర్వాత అయినా అధికారం కోసం పోటీపడే అవకాశం ఉంటుంది అంటూ మంత్రి సుభాష్ పేర్కొన్నారు. విశాఖ అభివృద్ధిని చూసి వైకాపా నాయకులు ఓర్వలేకపోతున్నారని మంత్రి వాసంశెట్టి సుభాష్ విమర్శించారు. జగన్ సంతోషం కోసం మాజీ మంత్రి కొడాలి నాని గతంలో ఇష్టమొచ్చినట్లు మాట్లాడారని, ఇప్పుడేమో రెడ్ బుక్ పేరెత్తితేనే గజగజలాడిపోతున్నారని ఎద్దేవా చేశారు. మెడికల్ కాలేజీల విషయంలో వైకాపా నేతల సంతకాల సేకరణ ఓ నాటకమని, 151 నుంచి 11 సీట్లకు ఎందుకు దిగజారారో సంతకాలు సేకరిస్తే మంచిదని చురకలంటించారు. వైకాపా హయాంలో విశాఖను గంజాయి హబ్‌గా మార్చేశారని విమర్శించారు.

# రోజా తీరుపై టీడీపీ నగరి నేతల ఆగ్రహం

## ఫ్రస్టేషన్‌లో ఏదో మాట్లాడుతున్నారని విమర్శ



**తిరుపతి :** మాజీ మంత్రి రోజాపై టీడీపీ నగరి నేతలు నిప్పులు చెరిగారు. నగరిలో తాము పెట్టిన భిక్షే రోజా రాజకీయ జీవితమన్నారు. ఇక జీవితంలో రోజా నగరిలో గెలవలేదని స్పష్టం చేశారు. తాము పార్టీ మారడానికి రోజానే కారణమని ఆగ్రహంచెందారు. రోజా ఫ్రస్టేషన్‌లో మాట్లాడుతోం దంటూ టీడీపీ నేతలు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శనివారం నాడు.. మాజీ శ్రీశైలం బోర్డు ఛైర్మన్ రెడ్డివారి చక్రపాణిరెడ్డి, వడమాలపేట జడ్పీటీసీ మురళీధర్ రెడ్డి, విజయపురం ఎంపీపీ లక్ష్మీపతిరాజు, నింద్ర ఎంపీపీ భాస్కర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ రోజాపై విమర్శలు గుప్పించారు. నగరిలో తాము పెట్టిన భిక్షే రోజా రాజకీయ జీవితమని మాజీ శ్రీశైలం బోర్డు ఛైర్మన్ చక్రపాణి రెడ్డి అన్నారు. ఎంపీపీ ఎన్నికలు న్యాయబద్ధంగానే జరిగాయన్నారు. ఓ అబ్బకు పుట్టావా అంటూ రోజా మాట్లాడటం బాధాకరమన్నారు. 'రోజా నువ్వు ఎవరికి పుట్టావో తెలుసుకో.. నువ్వు టెస్ట్ చేసుకో.. నువ్వు ఒక ఆడదానివేనా. నగరి నియోజకవర్గ చరిత్రలో అత్యంత దారుణంగా ఓడిపోయింది నువ్వే' అంటూ వ్యాఖ్యలు చేశారు. ఇక జీవితంలో రోజా నగరి నియోజకవర్గంలో గెలవదని హెచ్చరించారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో తమ సత్తా ఏంటో చూపిస్తామని చక్రపాణి రెడ్డి స్పష్టం చేశారు. రోజా ఎవరేంటో చూడకుండా మాట్లాడుతున్నారని వడమాలపేట జడ్పీటీసీ మురళీధర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము పార్టీ మారిన వాళ్లం కాదని.. రోజానే 2004 నగరిలో, 2009లో చంద్రగిరిలో టీడీపీ నుంచి ఓటమి పాలై పార్టీ మారి తమ దయవల్ల నగరి ఎమ్మెల్యేగా గెలిచినట్లు తెలిపారు. పుట్టుక గురించి రోజా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. 2014 ముందు రోజా ఆర్థిక పరిస్థితి ఏమిటి..? ఇప్పుడు ఏంటని ప్రశ్నించారు.

# తిరువనంతపురంలో బీజేపీ చారిత్రాత్మక విజయం

**కార్పోరేషన్ ఎన్నికల్లో లెఫ్ట్ పాలనకు చరమగీతం**
**101 స్థానాలకు 50 సీట్లు గెల్చుకున్న ఎన్‌డిఎ**
**కేరళ రాజకీయాల్లో ఇదో కీలక మలుపు అన్న ప్రధాని**
**ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సాగుతామని ప్రకటన**
**పనిచేసిన కార్యకర్తలను అభినందించిన మోడీ**



**తిరువనంతపురం :** తిరువనంతపురం కార్పొరేషన్ ఎన్నికల్లో భాజపా నేతృత్వంలోని ఎన్డీఏ విజయం సాధించింది. ఈ గెలుపుతో 45 ఏళ్లుగా ఆ స్థానంలో అధికారంలో ఉన్న వామపక్ష పాలనకు ముగింపు పలికింది. తిరువనంతపురం కార్పొరేషన్‌లోని 101 వార్డుల్లో భాజపా 50, ఎల్డీఎఫ్ 29, యూడీఎఫ్ 19, స్వతంత్ర అభ్యర్థులు రెండు స్థానాలు గెలుచుకున్నారు. ఇది ఓ రకంగా చరిత్ర సృష్టించిన విజయంగా భావించాలి. 2020లో జరిగిన ఇదే ఎన్నికల్లో.. ఎల్‌డీఎఫ్ 52 వార్డుల్లో విజయం సాధించింది. బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే33 స్థానాల్లో, యూడీఎఫ్ 10 చోట్ల గెలుపొందాయి. అయితే.. 2026లో కేరళలో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో.. తాజాగా జరిగిన ఎన్నికల్లో బీజేపీ ఆధిక్యం సాధించడం ప్రాధాన్యం సంతరించుకుంది. సుమారు నాలుగు దశాబ్దాల అనంతరం.. కమ్యూనిస్టు కంచుకోటలో కాషాయ జెండా ఎగరడంతో రాజకీయ వర్గాల్లో తీవ్ర ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకున్నాయి. తిరువనంతపురం కార్పొరేషన్ ఎన్నికల్లో భాజపా విజయం సాధించడంపై ప్రధాని నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. కేరళ రాజకీయాల్లో ఇదో కీలక మలుపుగా అభివర్ణించారు. క్షేత్రస్థాయిలో తమ కార్యకర్తలు చేసిన కృషి వల్లే దాదాపు 45 ఏళ్లుగా ఈ స్థానంలో అధికారంలో ఉన్న ఎల్‌డీఎఫ్‌ను ఓడించ గలిగినట్లు పేర్కొన్నారు. ఈ విజయం కోసం శ్రమించిన భాజపా కార్యకర్తలను అభినందించారు. కేరళ అభివృద్ధి భాజపాతో మాత్రమే సాధ్యమని ప్రజలు నమ్మడం వల్లే తమ పార్టీ విజయం సాధించిందన్నారు. తిరువనంతపురం అభివృద్ధికి, ప్రజల జీవన ప్రమాణాలు పెంచడానికి భాజపా కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. ఇది తొలి అడుగు మాత్రమేనని కూడా వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ అక్కడి ప్రజలకు ఎక్స్ వేదికగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ విజయం కేరళ రాజకీయాల్లో ఓ కీలక మలుపు అని ఆయన అభిప్రాయపడ్డారు. తిరువనంతపురం ప్రజలకు ధన్యవాదాలు! నగర కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీ-ఎన్డీఏకు ఆధిక్యం లభించడం కేరళ రాజకీయాల్లో ఓ కీలక మలుపు. రాష్ట్ర అభివృద్ధి ఆకాంక్షలను మా పార్టీ మాత్రమే తీర్చగలదని ప్రజలు భావిస్తున్నారు. ఈ శక్తిమంతమైన నగరాభివృద్ధికి, ప్రజలకు జీవన సౌలభ్యాన్ని పెంపొందించేందుకు మా పార్టీ కృషి చేస్తుంది. ఈ ఎన్నికల్లో అద్భుత ఫలితాలను సాధించడంలో శ్రమించిన బీజేపీ కార్యకర్తలందరికీ నా కృతజ్ఞతలు. అట్టడుగు స్థాయి నుంచి పనిచేయడంలో కార్యకర్తల దీర్ఘకాల కృషి, పోరాటాలను నేడు మనం గుర్తుచేసుకోవాలి. మన కార్యకర్తలే మనకు బలం' అని మోదీ పేర్కొన్నారు. తిరువనంతపురం కార్పొరేషన్ ఎన్నికల్లో విజయం సాధించిన భాజపా నేతలకు కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఫలితాలు నిజమైన ప్రజాస్వామ్య స్ఫూర్తికి నిదర్శనమన్నారు. 45 ఏళు ్ల గా అధికారంలో ఉన్న ఎల్‌డీఎఫ్ చేస్తున్న అక్రమాలను చాలాసార్లు ప్రశ్నించానని..వారి పాలన నుంచి బయటపడాలని ప్రజలు కూడా కోరుకుంటున్నట్లు ఈ ఫలితాలతో తేలిందన్నారు.

# ట్రంప్ దూకుడుపై చట్టసభల్లో ఆందోళన



**వాషింగ్టన్ :** అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ దూకుడుకు బ్రేక్ వేసేందుకు చట్టసభ ప్రతినిధులు ప్రయత్నిస్తున్నారు. ఇండియాపై అదనంగా 50 సుంకాలను విధిస్తూ ఇటీవల ట్రంప్ ఆదేశాలను జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే ఆ ఎత్తుగడను హౌజ్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్‌కు చెందిన ముగ్గురు ప్రతినిధులు వ్యతిరేకించారు. ట్రంప్ నిర్ణయానికి వ్యతిరేకంగా వాళ్లు తీర్మానం చేశారు. ఇండియాపై అదనపు సుంకాన్ని విధించడం అక్రమం అని పేర్కొన్నారు. అమెరికా వర్కర్లు, వినియోగదారులు, ద్వైపాక్షిక సంబంధాలకు ఇది హానికరమైందని ఆ ముగ్గురు చట్టసభ ప్రతినిధులు ఆరోపించారు. డిబోరా రాస్, మార్క్ వీసే, రాజా కృష్ణమూర్తి ఈ తీర్మానం చేశారు. అధ్యక్షుడు ట్రంప్ తన అత్యవసర అధికారాలను వినియోగించి భారత్‌తో పాటు బ్రెజిల్ దేశాలపై విధించిన అదనపు సుంకాలను ఎత్తవేయాలని చట్టసభ ప్రతినిధులు తమ తీర్మానంలో కోరారు. భారత్‌పై అదనంగా 25 శాతం సుంకాన్ని విధించారని, దాన్ని ఎత్తివేయాలని కోరుతూ చట్టసభప్రతినిధులు తమ తీర్మానంలో డిమాండ్ చేశారు. సాంస్కృతికపరంగా, ఆర్థికంగా, వ్యూహాత్మకంగా భారత ముఖ్యమైన భాగస్వామి అని, అక్రమంగా టారీఫ్‌లు విధించడం అంటే నార్త్ టెక్సాస్ ప్రజలపై భారం మోపడమే అని కాంగ్రెస్ నేత మార్క్ వీసే అన్నారు. టారిఫ్‌ల వల్ల సరఫరా క్రమం దెబ్బతింటుందని,అమెరికా వర్కర్లకు హాని కలుగుతుందని, వినియోగదారుల ఖర్చులు పెరుగుతాయని ప్రతినిధి కృష్ణమూర్తి తెలిపారు.

# ఉపాధి హామీ పథకం పేరు మార్పులో ఆంతర్యమేమిటో

**దండగమారి ఖర్చు తప్ప మరోటి లేదు: ప్రియాంక**



**న్యూఢిల్లీ :** మహాత్మాగాంధీ నేషనల్ రూరల్ గ్రాంటీ యాక్ట్ (ఎంజిఎన్‌ఆర్ఇజిఎ) పేరును పూజ్య బాపు గ్రామీణ ఉపాధి పథకంగా పేరు మార్చేందుకు మోడీ ప్రభుత్వం ప్రయత్నించడాన్ని కాంగ్రెస్ ఎంపి ప్రియాంక గాంధీ తప్పుపట్టారు. తాజాగా ఈ చట్టం పేరు మార్పుకు సంబంధించిన నివేదికపై కాంగ్రెస్ నేత ప్రియాక గాంధీ శనివారం స్పందించారు. ఎంజిఎన్‌ఆర్ఇజిఎ పేరును మార్చే పక్రియ కోసం ప్రభుత్వ నిధులు ఖర్చవుతాయి. ఇది అనవసరమైన పక్రియ అని ఆమె కేంద్రాన్ని విమర్శించారు. ఈ విషయంపై మీడియాతో మాట్లాడుతూ.. 'ఎంజిఎన్‌ఆర్ఇజిఎ పేరు మార్చడం వెనుక ఉన్న ఆలోచనలేంటో నాకర్థం కాలేదు. మొదట మహాత్మాగాంధీ పేరు పెట్టారు. ఇప్పుడు ఆ పేరును మార్చాలని ప్రయత్నిస్తున్నారు. ఈ పేరు మార్చే పక్రియ కోసం చాలా ప్రభుత్వ నిధుల్ని ఖర్చు చేయాల్సి ఉంది. కార్యాలయాల నుండి, స్టేషనరీ వరకు.. ఇలా ప్రతిదానికీ పేరు మార్చాలి. ఇది ఖర్చుతో కూడుకున్న పక్రియ. అనవసరంగా ఇలా చేయడం వల్ల ప్రయోజనం ఏమిటి? నాకు అర్థం కాలేదు అని ఆమె కేంద్రాన్ని ప్రశ్నించారు.

# విశాఖపట్నం అభివృద్ధి పెద్దపీట

**9 జిల్లాలతో కలిపి ఎకనమిక్ జోన్ ఏర్పాటు**
**వచ్చే నెలలో వైజాగ్ బీచ్ ఫెస్టివల్**
**మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి వెల్లడి**

**విశాఖపట్నం :** విశాఖపట్నం అంటే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ప్రత్యేకమైన అభిమానం ఉందని మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి వెల్లడించారు. అలాగే వచ్చే నెలలో వైజాగ్ బీచ్ ఫెస్టివల్‌ను నిర్వహించనున్నట్లు మంత్రి బాల వీరాంజనేయ స్వామి తెలిపారు. ఈ ఫెస్టివల్ ద్వారా పర్యాటక రంగానికి ఊపునివ్వడంతో పాటు, విశాఖను అంతర్జాతీయ స్థాయిలో మరింత ప్రాచుర్యంలోకి తీసుకురావాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. ఉత్తరాంధ్రను ఆర్థికంగా బలోపేతం చేయాలనే దృఢ సంకల్పంతో సీఎం చంద్రబాబు ముందుకు వెళ్తున్నారని ఆయన అన్నారు. శ్రీకాకుళం నుంచి కోనసీమ జిల్లా వరకు విస్తరించిన తొమ్మిది జిల్లాలను కలుపుకుని విశాఖ ఎకనామిక్ రీజియన్‘ను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని మంత్రి తెలిపారు. ఈ ఎకనామిక్ రీజియన్ ద్వారా పరిశ్రమలు, ఉపాధి అవకాశాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధికి పెద్దపీట వేయనున్నట్లు చెప్పారు. నిన్న విశాఖ పర్యటనకు వచ్చిన సీఎం చంద్రబాబు ఏరియల్ సర్వే నిర్వహించి, అభివృద్ధి అవకాశాలపై సమీక్ష చేశారని మంత్రి పేర్కొన్నారు. విశాఖ అభివృద్ధి కోసం సీఎం చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ముఖ్యమైన మంత్రులతో కలిసి ప్రత్యేక స్టీరింగ్ కమిటీని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. తొమ్మిది జిల్లాల సమగ్ర అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి, దశలవారీగా అమలు చేయనున్నట్లు మంత్రి డోల బాల వీరంజనేయ స్వామి స్పష్టం చేశారు. ఉత్తరాంధ్ర అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన అజెండా అని ఆయన పేర్కొన్నారు మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి.

# అంధ క్రికెటర్ దీపిక వినతి స్వగ్రామానికి రోడ్డు మంజూరు

**వెంటనే ఆదేశాలు ఇచ్చిన డిప్యూటీ సీఎం**



**అమరావతి :** అంధ క్రికెటర్ దీపిక కోరిందే తడవు ఆ గ్రామానికి రోడ్డు మంజూరయ్యింది. డిప్యూటి సిఎంను అడిగిందే తడవుగా ఆమన వెంటనే రోడ్డును మంజూరు చేస్తూ ఆదేశాలు ఇచ్చారు. ప్రపంచ కప్ విజేతగా నిలిచిన భారత మహిళల అంధుల క్రికెట్ జట్టును డిసెంబర్ 12వ తేదీ ఉదయం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అభినందించిన సంగతి తెలిసిందే. అయితే, ఈ సందర్భంగా శ్రీ సత్యసాయి జిల్లా అమరాపురం మండలంలోని మారుమూల గ్రామం తంబాళహట్టికి చెందిన జట్టు కెప్టెన్ దీపిక తన గ్రామం రోడ్ల పరిస్థితి వివరించి, వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పవన్ కళ్యాణ్‌కు తెలిపారు. గ్రామానికి రోడ్డు వేయాలని వినతి చేశారు. అయితే, తాను వెంటనే చర్యలు తీసుకుంటానని పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చారు. దీపిక విజ్ఞప్తిని స్వీకరించిన పవన్ కళ్యాణ్ ఆ సాయంత్రానికే రోడ్డు నిర్మాణానికి అనుమతులు మంజూరు చేశారు. గ్రామానికి నాణ్యమైన రోడ్డు వేయాలని అధికారులను ఆదేశించారు. ఉదయం విజ్ఞప్తి చేయగా.. ఆ సాయంత్రానికే రోడ్డు నిర్మాణానికి అనుమతులు ఇచ్చేలా పవన్ కళ్యాణ్ చర్యలు తీసుకోవడంతో దీపికతో పాటు ఆ గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాగా, మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో డిసెంబర్ 12వ తేదిన క్రికెటర్లు, శిక్షకులు, సహాయక సిబ్బందితో డిప్యూటీ సీఎం సమావేశమయ్యారు. ప్రపంచ కప్ సాధించిన క్రికెటర్లను అభినందించారు. ఒక్కో క్రికెటర్‌కు రూ. 5 లక్షల చొప్పున, శిక్షకులకు రూ.2 లక్షలు చొప్పున చెక్కులు అందించారు. అంతేకాకుండా, ప్రతి మహిళా క్రికెటర్‌కు పట్టు చీర, శాలువాతో పాటు జ్ఞాపిక, కొండపల్లి బొమ్మలు, అరకు కాఫీతో కూడిన బహుమతులను కూడా అందించి వారిని ప్రత్యేకంగా సత్కరించారు.

# రాహుల్, సిద్దూ ఇద్దరూ ఇద్దరే

**పనిచేయకుండా ప్రధాని, సీఎం కావాలనుకుంటారు**
**పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ విమర్శలు**

**చండీఘడ్ :** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతోపాటు మాజీ క్రికెటర్ నవ్‌జోత్ సింగ్ సిద్ధూలపై పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ ఇద్దరు నేతల్లో ఒకే విధమైన సమస్య ఉందన్నారు. వీరు క్షేత్రస్థాయిలో పనిచేయకున్నా ఉన్నత స్థాయి పదవుల కోసం ఆరాటపడుతున్నారని విమర్శించారు. నన్ను ప్రధానమంత్రి చేయండి.. ప్రజల కోసం ఏదో ఒకటి చేస్తా అని రాహుల్ గాంధీ చెబుతుంటారు. కానీ, ముందు మీరు ఏదో ఒకటి చేయండి.. అప్పుడు మిమ్మల్ని ప్రధానిని చేస్తామని ప్రజలు ఆయన్ను ప్రశ్నిస్తున్నారు. నవ్‌జోత్ సింగ్ సిద్ధూతోనూ ఇదే సమస్య. తనను సీఎం చేస్తే పంజాబ్ కోసం ఏదో ఒకటి చేస్తానని అంటున్నారు అని భగవంత్ మాన్ పేర్కొన్నారు. పంజాబ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో సిద్ధూ మంత్రిగా ఉన్నప్పటికీ.. ప్రజా సంక్షేమం కోసం ఏమీ చేయలేదని ముఖ్యమంత్రి మాన్ ఆరోపించారు. ఆ తర్వాత కీలక మంత్రిత్వ శాఖను అప్పగించినప్పటికీ బాధ్యతలు సరిగ్గా నెరవేర్చలేదని విమర్శించారు. దాదాపు ఆరు నెలల పాటు ఆయన శాఖకు చెందిన దస్త్రాలపై సంతకాలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారని అమరీందర్ సింగ్ చెప్పిన విషయాన్ని మాన్ గుర్తుచేశారు.రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ముఖ్యమంత్రి అభ్యర్థిగా సిద్ధూను కాంగ్రెస్ ప్రకటిస్తే రాజకీయాల్లో చురుగ్గా పాల్గొంటారని ఆయన సతీమణి నవ్‌జోత్ కౌర్ సిద్ధూ ఇటీవల పేర్కొన్న విషయం తెలిసిందే. ఏ పార్టీకి నిధులు సమకూర్చేందుకు తమ వద్ద డబ్బుల్లేవని, తాము అధికారంలోకి వస్తే మాత్రం పంజాబ్‌ను బంగారు రాష్ట్రంగా మారుస్తామని ఆమె చెప్పిన నేపథ్యంలో మాన్ ఈ విమర్శలు చేశారు.

# కళ్లముందే కన్నకూతురు మృతి

**తను నడుపుతున్న ఆటో కిందపడి దుర్మరణం**
**గూగుల్ మ్యాప్ చూసుకుంటూ పోవడంతో ప్రమాదం**

**అనకాపల్లి :** మృత్యువు ఏ రూపంలో వస్తుందో ఎవ్వరికీ తెలీదు. అప్పటి వరకు ఆడుతూ పాడుతూ తమ కళ్లముందే ఉన్న వారు హఠాత్తుగా మృత్యుఒడిలోకి వెళుతుంటారు. అనుకోని ప్రమాదాల బారిన పడి ఎంతోమంది ప్రాణాలు విడుస్తుంటారు. అయితే క్లళెదుట అయిన వారు ప్రాణాలు విడిస్తే ఆ బాధ వర్ణణాతీతమనే చెప్పాలి. ప్రాణాల కోసం కొట్టమిట్టాడుతున్న ఆత్మీయులను కాపాడుకోలేక వారు నరకయాతన అనుభవిస్తారు. ఇలాంటి ఘటనే అనకాపల్లి జిల్లాలో చోటు చేసుకుంది. తండ్రి కళ్ల ముందరే కుమార్తె ప్రాణాలు విడిచింది. తన ముందే కన్నబిడ్డ అలా చనిపోవడంతో ఆ తండ్రి కుప్పకూలి పోయాడు. అనకాపల్లి జిల్లాలో విషాద ఘటన చోటు చేసుకుంది. సునీత అనే (18) యువతి రోడ్డు ప్రమాదంలో మృతిచెందింది. అది కూడా తండ్రి ఆటో కింద పడి ఆమె ప్రాణాలు కోల్పోయింది. శనివారం ఉదయం టెట్ పరీక్ష కోసం స్వయంగా తండ్రి ఆటోలోనే పరీక్షా కేంద్రానికి బయలుదేరింది సునీత. కుమార్తెను ఎగ్జామ్ సెంటర్‌కు తీసుకెళ్లేందుకు సదరు తండ్రి గూగుల్ మ్యాప్ సహాయం తీసుకున్నాడు. అయితే అదే తన కుమార్తెను దూరం చేస్తుందని అతడు ఊహించలేకపోయాడు. గూగుల్ మ్యాప్ చూసుకుంటూ ఆటో నడుపుతుండగా అనకాపల్లి జిల్లా సుంకరమెట్ట వద్ద ఆటో ప్రమాదానికి గురైంది. ఈ దుర్ఘటనలో సునీత అక్కడికక్కడే ప్రాణాలు విడిచింది. పరీక్ష రాసేందుకు వెళ్తున్న కూతురు.. తన ఆటోకింద పడి ప్రాణాలు వివడవడంతో ఆ తండ్రి గుండెలవిసేలా రోదించడం అక్కడి వారిని తీవ్రంగా కలిచివేసింది. సమాచారం అందిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# బీమా డబ్బుల కోసం హత్యలు

**మొన్న కరీంనగర్.. ఇప్పుడు అనకాపల్లి**
**మామను చంపిన అల్లుడి వ్యవహారం గుట్టురట్టు**

**అనకాపల్లి :** ఈ మధ్య బీమా డబ్బుల కోసం సునాయాసంగా హత్యలు చేస్తున్నారు. ఇటీవల ఉమమడి కరీంనగర్ జిల్లాలో సొంత అన్నను చంపి ప్రమాదంగా చిత్రీకరించాడో తమ్ముడు. అయితే బీమా సొమ్ముకోసం చేసిన హత్యగా పోలీసులు తేల్చారు. ఇప్పుడు అలాంటి ఘటనే మరోటి జరిగింది. బీమా డబ్బుల కోసం సొంత మామనే అల్లుడు, మనవడు కలిసి హత్య చేసి, అనంతరం రోడ్డు ప్రమాదంగా దీన్ని చిత్రీకరించాలని చూశారు. అయితే పోలీసులు ఈ కేసును చాకచక్యంగా ఛేదించి హత్య కేసుగా నిర్ధరించారు. దారుణానికి పాల్పడిన నలుగురు నిందితులను అరెస్టు చేశారు. అనకాపల్లి డీఎస్పీ శ్రావణి శనివారం విలేకరుల సమావేశంలో కేసు వివరాలు వెల్లడించారు. కసింకోట మండలం కొత్తపల్లిలో ఈనెల 9న కుర్రు నారాయణమూర్తి(54) మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. రోడ్డు ప్రమాదంలో చనిపోయినట్లు మృతుడి కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు. మృతదేహంపై ఉన్న గాయాలు చూసి హత్య చేసినట్లుగా పోలీసులు అనుమానించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు నారాయణమూర్తి పేరుమీద ఆరు నెలల క్రితం వివిధ కంపెనీల్లో రూ.1.08 కోట్లకు బీమా పాలసీలు తీసుకున్నట్టు గుర్తించారు. అతను చనిపోతే బీమా సొమ్ము తమకు వస్తుందని భావించిన అల్లుడు సుంకరి అన్నవరం, మనవడు సుంకరి జ్యోతి ప్రసాద్ కలసి నారాయణమూర్తిని ఇనుప రాడ్డుతో తలపై కొట్టి హత్య చేశారు. ఈ కేసుతో ప్రమేయం ఉన్న ఎల్ఐసీ ఏజెంట్ భీముని నానాజీ, హత్యలో పాల్గొన్న అగ్రహారపు తాతాజీలను అరెస్టు చేసినట్లు డీఎస్పీ తెలిపారు. హత్య కేసును ఛేదించిన కసింకోట సీఐ స్వామి నాయుడు, ఎస్ఐ మనోజ్ లక్ష్మణరావులను డీఎస్పీ అభినందించారు.

# హిట్ అండ్ రన్ కేసులో బెయిల్ నిరాకరణ

**ఇలాంటి వారికి గుణపాఠం నేర్పాల్సిందే**
**ముంబై కేసులో సుప్రీం తీవ్ర వ్యాఖ్యలు**

**న్యూఢిల్లీ :** ముంబయిలో గతేడాది చోటుచేసుకున్న హిట్-అండ్-రన్ కేసు లో సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. తనకు బెయిల్ ఇవ్వాల్సిందిగా కోరుతూ.. నిందితుడు మిహిర్ షా వేసిన పిటిషన్‌పై దర్యాప్తునకు నిరాకరించింది. ఇలాంటి అబ్బాయిలకు తగిన గుణపాఠం నేర్పించాల్సిందేనని వ్యాఖ్యానించింది. హిట్-అండ్-రన్ కేసులో బైక్‌పై వస్తోన్న వారిని అతివేగంగా తన కారుతో ఢీకొట్టడమే కాకుండా నిందితుడు అక్కడి నుంచి పరారయ్యాడని జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ ఏజీ మాసిహ్‌లతో కూడిన ధర్మాసనం పేర్కొంది. చేసిన నేరానికి గానూ అతడు కొద్ది రోజుల పాటు జైల్లోనే ఉండాలని ఆదేశించింది. గతేడాది ముంబయిలోని వర్లీ ప్రాంతంలో శివసేన నేత రాజేశ్ షా కుమారుడు మిహిర్ షా మద్యం మత్తులో బీఎండబ్ల్యూ కారును వేగంగా నడుపుతూ ముందు వెళ్తున్న స్కూటీని ఢీకొట్టాడు. దీంతో స్కూటీపై ఉన్న దంపతులు ఎగిరిపడ్డారు. వేగంగా వెళ్తున్న కారు మహిళపై నుంచి దూసుకెళ్లడంతో కావేరి నక్వా (45) అక్కడికక్కడే మరణించగా.. ఆమె భర్త గాయపడ్డారు. అయితే, ప్రమాదం తర్వాత మిహిర్ ఘటనకు కొద్ది దూరంలో తన కారును వదిలేసి ఆటోలో అక్కడి నుంచి పరారయ్యాడు. అనంతరం పోలీసులు అతడిని అరెస్టు చేశారు. ఈ కేసులో బెయిల్ ఇవ్వాలని మిహిర్ ముంబయి హైకోర్టులో పిటిషన్ వేయగా న్యాయస్థానం నిరాకరించింది. దీంతో అతడు సుప్రీంను ఆశ్రయించాడు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక




## సంపాదకీయం

# భారతీయ ఆత్మను ఆవిష్కరించాలి !

పథకాలు, ఊళ్లు, పట్టణాలు, వీధుల పేర్లు అవసరాన్ని బట్టి మార్చడంలో తప్పులేదు. కొన్ని సందర్భాల్లో అవసరం కూడా. అయితే అవసరంలేని చోట కూడా మార్చడం సరికాదు. ఉపాధిహామీ పథకం పేరు ఇప్పుడు మారింది. దానిని పూజ్య బాపు గ్రామీణ్ రోజ్‌గార్ యోజనగా మార్చారు. దీనితో ఒరిగేదేమీ లేదు. మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఉండగా దానిని మార్చడంలో ఔచిత్యం కనిపించడం లేదు.

దేవ విభజన, స్వాతంత్రాa`యనాంతరం అనేక పథకాలు, కట్టడాలు, కాలేజీలు, ఎయిర్‌పోర్టులకు రెప్ాఉ, ఇందిర, రాజీవ్ పేర్లే ఉన్నాయి. ముందుగా వీటిని మార్చాలి. దేశానికి ఈ ముగ్గురే ముఖ్యం కాదు. స్వాతంత్ర్యం కోసం ఎందరో ప్రాణత్యాగం చేశారు. వారి పేర్లు ప్రతిబింబించేలా చూడాలి. అలాగే వక్రీకరించిన చరిత్రను సక్రమంగా మార్చుకోవాలి. ఔరంగాబాద్‌ను శంభాజీనగర్‌గా మార్చడంలో ఔచిత్యం ఉంది. దేశానికి అవసరమైన పేర్లు మార్చాలే తప్ప ఇలా మార్చడంలో ఉన్న లాభమేంటో కేంద్రం వివరించాలి. ఇకపోతే ఇటీవల ఢల్లీలో ప్రధాని కార్యాలయం సౌత్ బ్లాక్ పేరును మార్చారు. ఇది కొంతవరకు ఫర్వాలేదు. ప్రధాని నివాసం కర్తవ్య పథ్ అన్నది నేటివిటీకి తగ్గట్లుగా ఉంటుంది. వలసవాద మనస్తత్వం నుంచి మనం విముక్తి పొందాల్సిందే. ఇందులో ఎలాంటి అనుమానం అవసరం లేదు. 'వలసవాద మనస్తత్వం' నుండి విముక్తి పొందే చర్యల్లో భాగంగా మొఘల్స్ నుంచి బ్రిటిషర్ల వరకు మన ఉనికిని దెబ్బతీసేలా అనేక పథకాలు, పేర్లు పెట్టారు. చరిత్రను మార్చారు. వాటిని మార్చాల్సిన అవసరం ఎంతైనా ఉంది. చరిత్రను మార్చకుండా మన తరానికి, భావి తరానికి భారత ఔన్నత్యాన్ని తెలియచేయలేము. తెలంగాణలో కూడా కొన్ని పేర్లు మార్చుకున్నాం. తెలంగాణకు అనుగుణంగా మార్చుకున్నాం. ఎనిమిది శతాబ్దాల ఇస్లామిక్ పాలన చిహ్నాలను, పేర్లను, చారిత్రక కట్టడాలను మార్చడం ద్వారా భారతదేశ ప్రాచీన సాంస్కృతిక గుర్తింపును పునరుద్ధరించడానికి ప్రయత్నిస్తున్న తీరు స్వాగతించాల్సిందే. కుహనా లౌకిక వాదులు చరిత్రకు వక్రభాష్యాలు చెబుతున్నారు. చరిత్రను మసకబార్చే ప్రయత్నాలు సాగాయి. వలసవాద పాలకులను ఘనంగా కీర్తిస్తూ సాగరు. చరిత్ర అంతా వారిచుట్టే సాగేలా చేశారు. మొఘల్స్, బ్రిటిషర్లు తప్ప మన చరిత్ర అంటూ లేకుండా చేసారు. ఇదంతా ఓ పథకం ప్రకారం సాగింది. ఇలాంటి వారి చరిత్రను మార్చాలి. దేశ సంస్కృతిని దెబ్బతీసిన దుర్మార్గుల చరిత్రలను ముందు మార్చాలి. భారతదేశ అసలు చరిత్రను ఆవిష్కరించుకోవాలి. ఇకపోతే 2016లో ప్రధానమంత్రి అధికారిక నివాసం పేరును 'లోక్ కళ్యాణ్ మార్గ్'గా మార్చారు. అదేవిధంగా, రాజ్‌పథ్ పేరును 'కర్తవ్య పథ్'గా మార్చారు. తాజాగా రాష్ట్ర గవర్నర్ల అధికారిక నివాసాలైన రాజ్ భవన్‌ల పేరును 'లోక్ భవన్'గా మార్చారు. అన్ని రాష్ట్రాల్లో పేర్లు మారి పోయాయి. ఇప్పుడు ప్రధాని కార్యాలయానికి 'సేవాతీర్థ్' అని నామకరణం చేశారు. నగరాలు,వీధుల పేర్లు మార్చడంతో పాటు పాఠ్యపుస్తకాలలో చరిత్రను తిర గరాయాలి. శాస్త్రీయ అధ్యయనాల ఆధారంగా మన చిత్రకు ముందు ప్రాధాన్యం ఇవ్వాలి. మన చరిత్రను మకిలి చేసిన చరిత్ర పాఠ్యాలను తొలగించాలి. రాజ్‌భవన్ అంటే.. గవర్నర్ నివాసం అనుకుంటున్నారు కానీ, దాని వెనుక వలస వాద బానిసత్వం వుందని ఇప్పటి తరానికి అసలే తెలియదు. ఈ అర్థం ప్రజాస్వామ్యంలో ఎవరూ పాటించరు. కానీ, గవర్నర్‌లు గీత దాటి పోతున్నారు. రాజ్యాంగాన్ని ధిక్కరిస్తున్నారు. రాజకీయాలు చేస్తున్నారు. గవర్నర్ పేరు మీద ప్రభుత్వం నడిచినా, ఆయనకు ఎలాంటి అధికారాలు వుండవని రాజ్యాంగం స్పష్టం చేస్తున్నది. కానీ గవర్నర్ల వ్యవస్థనే తొలగిస్తే అందరూ హర్షిస్తారు. ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు కంటిలో నలుసుగా, కేంద్రానికి తాబేదార్లుగా మారుతున్నారు. కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లో గవర్నర్లు వ్యవహరించే తీరే దీనికి తాజా ఉదాహరణ. వీరి రాజకీయాలన్నీ రాజ్‌భవన్ వేదికగానే నడుస్తున్నాయి. గవర్నర్ల వ్యవస్థను మారిస్తే మంచిది. దేశ రాజ్యాంగం, సమాఖ్య వ్యవస్థను, సుప్రీంకోర్టు, ఎన్నికల సంఘంతో సహా అన్ని రాజ్యాంగ వ్యవస్థలను మరింతగా బలోపేతం చేయాల్సి ఉంది. ఒకేదేశం ఒకే ప్రజ, ఒకే చట్టంతోనే ఇది సాధ్యం అవుతుంది. రాజ్‌భవన్ అయినా, లోక్‌భవన్ అయినా గవర్నర్ల పాత్రలో మార్పేమీ వుండదు. సేవాతీర్థం, లోక్ కళ్యాణ్ మార్గ్, కర్తవ్యపథ్, లోక్‌భవన్ వంటి పేర్లు నేటివిటీకి తగినట్లుగా ఉన్నా..ప్రజల జీవితాల్లో పెద్దగా మార్పు గోచరించదు. రైతుకి మద్దతు ధరలు కల్పించడం కార్మికుడికి భరోసా ఇవ్వడం యువతకు ఉద్యోగం వంటివన్నీ ప్రధాన సమస్యలుగా గుర్తించి అందుకు అనగుణంగా తీసుకునే చర్యలు మాత్రం ప్రభావితం చూపుతాయి. ముందుగా మన భారత చరిత్రను ప్రముఖంగా ప్రజలకు తెలియచేయాలి. వలసవాద ప్రచారాలను తిప్పికొట్టాలి. మన దేశీయ విద్యకు ప్రాధాన్యం ఇవ్వాలి. విదేశీ విద్యా ప్రభావాన్ని తగ్గించాలి. మన సంస్కృతానికి ప్రాధాన్యం ఇవ్వాలి. దేశంలో ప్రతి ఒక్కరూ తలెత్తుకుని తిరిగేలా చేయగలగాలి. కులమతాలు, ప్రాంతీయ భేదాలు, మతభేదాలు లేని సమగ్ర భారత్ నిర్మాణం కోసం కృషి జరగాలి. మతప్రాతిపదికన దేశాన్ని విభజించిన తరవాత కూడా ఇంకా మైనార్టీలు అంటూ దువ్వే ప్రయత్నాలు సరికాదు. హిందువులను అణచివేసిన దురగాతాల నుంచి బయటపడాలి. ప్రజలంతా సమానమన్న భావనను వ్యాప్తి చేయాలి. అందుకు అవసరమైన పాలనా సంస్కరణలు రావాలి. అప్పుడు ఎన్నిపేర్లు మార్చినా అభ్యంతరం ఉండదు. అయితే వలసవాదానికి ప్రతీకగా ఉన్న అనేక పేర్లను మార్చాల్సిందే. ఇందులో అభ్యంతరం కూడా ఉండరాదు. అది ప్రజలకు తక్షణ ఉపయోగమా కాదా అన్నదే ముఖ్యం. అందుకే చరిత్రతో సహా భారత్ ఆవిష్కరణ జరగాలి.



కంచర్ల అచ్యుత్ రావు
ఎడిటర్

# పేదల పాలిట సంజీవని ముఖ్యమంత్రి సహాయనిధిపథకం

## అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు



**నర్సీపట్నం:** ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్‌ఎఫ్) కొండంత అండగా నిలుస్తోందని శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు. శనివారం నర్సీపట్నంలోని స్పీకర్ క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన పలువురు లబ్ధిదారులకు ఆయన చేతుల మీదుగా ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. నాతవరం మండలానికి చెందిన ఇద్దరికి, గొలుగొండ మండలానికి చెందిన ఒకరికి, మాకవరపాలెం మండలానికి చెందిన నలుగురు బాధితులకు మొత్తంగా రూ. 7,31,780 విలువైన చెక్కులను స్పీకర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ, అనారోగ్యం, ఆర్థిక ఇబ్బందులతో సతవ-ంతమయ్యే నిరుపేదలకు సీఎంఆర్‌ఎఫ్ ఒక వరంలా మారిందన్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం విశేష కృషి చేస్తుందని ఆయన అన్నారు. నియోజకవర్గంలో ఇప్పటివరకు 109 మంది లబ్ధిదారులకు సుమారు రూ. 1 కోటి 5 లక్షల 49 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని సీఎంఆర్‌ఎఫ్ ద్వారా అందించగలిగామని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సహాయం అందేలా భవిష్యత్తులోనూ వ్యక్తిగత చొరవ తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ, నాతవరం టీడీపీ మండల అధ్యక్షులు నందిపల్లి వెంకట రమణ, పలువురు మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల క్రీడా పోటీలను ప్రారంభించిన శాసనసభాపతి అయ్యన్నపాత్రుడు

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల క్రీడా మైదానాలు అభివృద్ధికి నిధులు మంజూరు




**నర్సీపట్నం:** డివిజన్ స్థాయి ఉపాధ్యాయుల క్రీడా పోటీలను శనివారం శాసన సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు శివపురం బాలికల రెసిడెన్షియల్ కళాశాల ప్రాంగణంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ఉపాధ్యాయులు, విద్యార్థుల సంక్షేమానికి రెండు కీలక అంశాలు ప్రకటించారు. నియోజకవర్గంలోని 38 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు ఒక్కో పాఠశాలకు రూ. 5 లక్షల చొప్పున సి ఎస్ ఆర్ నిధులు మంజూరు చేశారు. ఈ నిధులతో క్రీడా మైదానాలను అభివృద్ధి చేసి, వాలీబాల్, క్రికెట్ వంటి క్రీడా సదుపాయాలు కల్పించాలని సూచించారు. వచ్చే రెండు,మూడు నెలల్లో ఈ నిధులు సమకూరుతాయని స్పీకర్ తెలిపారు. శివపురం బాలికల కళాశాల మైదానానికి వెళ్ళే రహదారి సౌకర్యం కల్పిసా-_నన్నారు. తారు రోడ్డు నుండి కళాశాల లోపల ఉన్న కాలువ వరకు సిమెంట్ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. వర్షాకాలంలో బురద సమస్య లేకుండా విద్యార్థులు, సిబ్బందికి ఈ రోడ్డు ఉపయోగపడుతుందని తెలిపారు. అనంతరం స్పీకర్ మాట్లాడుతూ, 1983లో ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పుడు నర్సీపట్నంలో కనీసం డిగ్రీ కళాశాల కూడా లేదని గుర్తు చేశారు. దివంగత నాయకుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు సహకారంతో డిగ్రీ, పాలిటెక్నిక్, ఇంజనీరింగ్, ఐటీఐ, నర్సింగ్ వంటి కళాశాలలను నెలకొల్పి నర్సీపట్టణాన్ని విద్యాలయాలకు నిలయంగా తీర్చిదిద్దిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. పాఠశాలల్లో ప్రతిరోజూ ఉదయం అరగంట పాటు విద్యార్థులకు యోగా నేర్పించాలని స్పీకర్ అయ్యన్నపాత్రుడు సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇంచార్జ్ సూర్యచంద్ర, మాజీ కౌన్సిలర్ పైల గోవిందు, నర్సీపట్నం మండల విద్యాశాఖ అధికారి సిహెచ్ తలుపులు, నియోజకవర్గంలోని 12 మండలాలకు సంబంధించిన ఎంఈఓలు, ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# కోటి సంతకాల ప్రతుల తరలింపునకు తరలిరండి

### సంతకాల సేకరణలో నాయకులు, కార్యకర్తల కృషి భేష్

### నియోజకవర్గంలో 55 వేల సంతకాలు పూర్తి

### మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు



**చల్లపల్లి:** ఈనెల 15వ తేదీన మచిలీపట్నంలోని వైసిపి జిల్లా పార్టీ కార్యాలయం నుంచి విజయవాడ సెంట్రల్ ఆఫీసుకు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సేకరించిన కోటి సంతకాల ప్రతులను తరలిస్తున్నారని ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ పాల్గొనాలని మాజీ ఎమ్మెల్యే. ఆవనిగడ్డ నియోజకవర్గ సమన్వయ కర్త రాష్ట్ర రైతువిభాగం రీజనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ సింహాద్రి రమేష్ బాబు పిలుపునిచ్చారు. శనివారం చల్లపల్లికి వచ్చిన ఆయన ప్రధాన సెంటర్లో స్థానిక నాయకులు, కార్యకర్తలతో మాట్లాడారు. కృష్ణాజిల్లాలోని ఏడు నియోజకవర్గాలకు చెందిన కోటి సంతకాల ప్రతులు ప్రస్తుతం మచిలీపట్నం పార్టీ జిల్లా కార్యాలయంలో ఉన్నాయన్నారు. ఈనెల 15వ తేదీ సోమవారం ఉదయం మచిలీపట్నం నుంచి సెంట్రల్ ఆఫీసుకు పంపుతారని చెప్పారు. తరలింపు కార్యక్రమంలో కృష్ణాజిల్లాలోని ఏడు నియోజకవర్గాలకు చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొంటారని అవనిగడ్డ నియోజవర్గం నుంచి మనం కూడా ఆధిక సంఖ్యలో పాల్గొని కోటి సంతకాల ప్రతుల వెంట మద్దతుగా సాగాలని పిలుపునిచ్చారు. కోటి సంతకాల సేకరణను విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరినీ అభినందించారు. కార్యక్రమంలో కృష్ణాజిల్లా బూత్‌అవల్ కమి టీ ఆధ్యక్షులు మద్ది చిన్న, రాష్ట్ర ప్రచార విభాగ కార్యదర్శి గాజుల జయగోపాల్, జడ్పిటీసి సభ్యురాలు రాజులపాటి కళ్యాణి, పార్టీ నాయకులు మోపిదేవి ద్వారకానాద్, మత్తి రాంబాబు, వెనిగళ్ళ తారకజగదీష్, మద్దాల వీరాస్వామి, మేరుగు రమేష్, సయ్యద్ రఫీ, గయాస్, మెండు వీరబాబు, పార్టీ సీనియర్ నాయకులు సింహాద్రి శివాజి, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# మహిళా ఉపాధ్యాయినిల త్రోబాల్ పోటీల్లో ద్వితీయస్థానంలో చల్లపల్లి జట్టు



**చల్లపల్లి:** మచిలీపట్నం నేషనల్ కళాశాలలో జరిగిన మహిళా ఉపాద్యాలునిల త్రోబాల్ పోటీలలో చల్లపల్లి మండలం నుంచి ఆడిన ఉపాధ్యాయినిల జట్టు మచిలీపట్నం డివిజన్ స్థాయలో ద్వితీయ స్థానంలో నిలిచింది పోటీల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచిన టీమ్ సభ్యులను మచిలీపట్నం డీవైఈవో శేఖర్సింగ్, కృష్ణాజిల్లా స్కూల్ గేమ్ కార్యదర్శి మత్తి అరుణలు అభినందించారు. చల్లపల్లి మండలం నుంచీ ఆడిన జట్టులో అధ్యాపక, ఉపాధ్యాయినిలు, పీఈటీలు పైడిపాముల అరుణకుమారి, చోటీరాణి, ఓలేటి ఉమాసరస్వతి, పోలవరపు సాయిలీల, మాతంగి ప్రమీల, ఎస్ కె.షాహిన్, బి.గాయత్రి, పి.నాగలక్ష్మిలు త్రోబాల్ ఆడారు. చల్లపల్లి జట్టుకు చల్లపల్లి హైస్కూల్ పీడీ యార్లగడ్డ శ్రీలక్ష్మి కోచ్ గా వ్యవహరించారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం | విజయనగరం | విశాఖపట్నం
ఆదివారం 14 డిసెంబర్ 2025


# డిశంబరు 21న రాష్ట్ర స్థాయి కరాటే పోటీలు

## - గోడపత్రిక ఆవిష్కరించిన హీరో సుమన్, కేఎన్ఆర్




**గాజువాక (మనసులోమాట) డిసెంబర్ 13..** విశాఖపట్నం సీతమ్మధారలో వెడాకాయ్ కరాటే డు అసోసియేషన్ ఆధ్వర్యంలో డ్రాగన్ ఫోర్స్ అకాడమీ ట్రైనింగ్ సెంటర్ ప్రాంగణంలో రాష్ట్ర స్థాయి కరాటే పోటీల గోడ పత్రికను సినీ హీరో సుమన్ తల్వార్ , బిజేపి నేత కరణంరెడ్డి నరసింగరావులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిశంబరు నెల 21వ తేదీన గాజువాక ద్రోణంరాజు కళ్యాణ మండపంలో రాష్ట్ర స్థాయి కరాటే పోటీలు జరుగుతాయని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 500 మంది కళాకారులు పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో సౌత్ ఇండియా అద్యక్షులు సతీష్ కుమార్, సీనియర్ కోచ్లు రాము,కిషోర్, అగత్స్య, మురళి,పార్వతీ, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



## నేడు అన్నమాచార్య సంకీర్తన సంగీత విభావరి

### కార్యక్రమంలో పాల్గొనున్న అరకులోయ ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం

**అరకులోయ, డిసెంబర్ 13 (మనసులో మాట):** నేడు(ఆదివారం) సాయంత్రం 4గంటల నుండి 6 గంటల సమయంలో జరిగే శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర ఆలయ కమిటీ ఉత్సవ కమిటీ ఆర్యవైశ్య ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం ఆవరణంలో సద్గురు అన్నమాచార్య సంకీర్తన కళాకారులచే నాట్యంజలి ఫౌండర్ మీనాక్షి శ్రీనివాస్ ఆధ్వర్యంలో" సంగీత విభావరికార్యక్రమంలో అరకు లోయ ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం పాల్గొనున్నారు.

## జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఏడు నియోజకవర్గాల నుండి కోటి సంతకాలు సేకరణ



వి మాడుగుల డిసెంబర్ 13 (మనసులో మాట) సోమవారం ఉదయం 9:30 గంటలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి మరియు రాష్ట్ర వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాజకీయ వ్యవహారాల సలహా సంఘం సభ్యులు శ్రీ బూడి ముత్యాలనాయుడు నాయకత్వంలో అనకాపల్లి జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం (రింగ్ రోడ్డు, రైల్వే స్టేషన్) వద్ద మాజీ ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు అనకాపల్లి జిల్లాలో మొత్తం ఏడు నియోజకవర్గాల నుండి (మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ జరగకుండా ప్రజల మద్దతుతో కోటి సంతకాలు సేకరణ జరిగిన దస్త్రాలును) జిల్లా పార్టీ కార్యాలయం నుండి రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పార్టీ కార్యాలయంనకు పెద్ద ఎత్తున ర్యాలీతో తరలించే కార్యక్రమం జరుగుచున్నందున దేవరాపల్లి మండలంలో ఉన్న ఎంపీపీలు,జడ్పీటీసీలు,వైస్ ఎంపీపీలు,రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సభ్యులు,జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్షులు,కార్యవర్గ సభ్యులు,మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అన్ని అనుబంధ విభాగాల అధ్యక్షులు,కార్యవర్గ సభ్యులు మాజీ ఎంపీపీలు,మాజీ జడ్పీటీసీలు,ఎంపీటీసీలు,సర్పంచ్ లు,మాజీ ఎంపీటీసీలు,మాజీ సర్పంచ్లు,మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు మీతో పాటు పది మందికి తక్కువ లేకుండా పైన తెల్పిన సమయానికి అలాగే ప్రజలుతో పాటు పత్రికా విలేకరులు,ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు తప్పనిసరిగా పాల్గొని కార్యక్రమం విజయవంతం చేస్తారు అని కోరుచున్నము,

## శ్రీ మోదకొండమ్మ వారి దేవస్థానానికి రెండు సిలిండర్లు అందించిన భక్తులు



**వి మడుగుల డిసెంబర్ 13 (మనసులో మాట)..** మాడుగుల మండలంలోని ఎం కోడూరు గ్రామదేవత శ్రీ మోదకొండమ్మ వారి దేవస్థానానికి గ్రామానికి చెందిన స్వర్గీయ పడాల సూర్యనారాయణ కుమారుడు పడాల అప్పలరాజు అలాగే కొల్లికొండ బాబులు 2 గ్యాస్ సిలిండర్లను శనివారంఅందించారు. అమ్మవారి వంట షెడ్లలో వంటలు చేసుకోని నిమిత్తం వీటిని ఉపయోగించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ గొల్లవెల్లి సంజీవరావు ఆలయ అర్చకరాలు భారతి కోలిపిల్లి రాజం నాయుడు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలోని 38 హైస్కూళ్ల క్రీడా మైదానాల

# అభివృద్ధికి నిధులు

### డివిజన్ స్థాయి ఉపాధ్యాయ క్రీడలను ప్రారంభించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు



**నర్సీపట్నం, డిసెంబర్ 13 (మనసులో మాట)..** చదువుతో పాటు క్రీడలు, శారీరక దృఢత్వం విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ఎంతో అవసరమని రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. శనివారం నర్సీపట్నం డివిజన్ స్థాయి ఉపాధ్యాయుల క్రీడా పోటీలను శివపురం బాలికల రెసిడెన్షియల్ కళాశాల ప్రాంగణంలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో స్పీకర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు, విద్యార్థుల సంక్షేమం కోసం రెండు కీలక వరాలను ప్రకటించారు. నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడా ప్రమాణాలను పెంచేందుకు, తన మిత్రుల సహకారంతో సి.ఎస్.ఆర్ నిధుల కింద నియోజకవర్గంలోని 38 హైస్కూళ్లకు గాను ఒక్కో పాఠశాలకు రూ.5లక్షల చొప్పున నిధులు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ నిధులతో ఆయా పాఠశాలల్లో క్రీడా మైదానాలను అభివృద్ధి చేసి, పిల్లలకు అవసరమైన వాలీబాల్, క్రికెట్ వంటి క్రీడా సదుపాయాలను కల్పించాలని సూచించారు. వచ్చే రెండు మూడు నెలల్లో ఈ నిధులు అందుతాయని హామీ ఇచ్చారు.

అలాగే, క్రీడలు జరుగుతున్న శివపురం బాలికల కళాశాల మైదానానికి వెళ్లేందుకు సరైన రహదారి లేక ఇబ్బంది కలుగుతున్న విషయాన్ని గమనించిన స్పీకర్ తక్షణమే తారు రోడ్డు నుండి కాలేజీ లోపల కెనాల్ వరకు సిమెంట్ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. వర్షాకాలంలో బురద సమస్య లేకుండా, విద్యార్థులకు మరియు సిబ్బందికి ఈ రోడ్డు ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. 1983లో తాను తొలిసారి ఎమ్మెల్యే అయినప్పుడు నర్సీపట్నంలో డిగ్రీ కాలేజీ కూడా లేదని, ఎన్టీఆర్ సహకారంతో డిగ్రీ, పాలిటెక్నిక్, ఇంజనీరింగ్, ఐటీఐ నర్సింగ్ కాలేజీలను తీసుకువచ్చి నర్సీపట్నాన్ని విద్యా కేంద్రంగా మార్చానని గుర్తు చేసుకున్నారు. ఇక్కడ చదువుకున్న విద్యార్థులు నేడు సింగపూర్, లండన్, అమెరికా వంటి దేశాల్లో ఉన్నత స్థాయిలో ఉన్నారని, అది తనకు ఎంతో సంతృప్తిని ఇస్తుందని తెలిపారు. చదువు మనిషిని ఎక్కడికైనా తీసుకువెళుతుందని, ఆస్తులు పోయినా చదువు మనతోనే ఉంటుందని హితవు పలికారు. పాఠశాలల్లో ప్రతిరోజూ ఉదయం అరగంట పాటు విద్యార్థులకు యోగా నేర్పించేలా ఉపాధ్యాయులు చొరవ తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ సూర్యచంద్ర, మాజీ కౌన్సిలర్ పైల గోవిందు, 12 మండలాలకు చెందిన ఎంఈఓలు, ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## అవాస్తవాలు ప్రచారం చేసే

# జగన్‌కు రాజకీయ సమాధి తప్పదు

### - ఎం.పి.కలిశెట్టి




**విజయనగరం (మనసులో మాట) డిసెంబర్ 13:** సాంకేతిక కారణాలతో అమరావతి రాజధాని బిల్లు తాత్కాలికంగా ఆగడంతో పులివెందుల ఎమ్మెల్యే జగన్ రెడ్డి దానిని రాజకీయం చేసి కేంద్రం అమరావతి రాజధాని బిల్లును నిలిపి వేసిందని ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం హాస్యస్పదమని, రాష్ట్ర అభివ ృద్ధికి తోడ్పడాల్సింది పోయి విధ్వంసాలు, అరాచకాలు, ప్రలోభాలు సృష్టించే మీకు, మీ పార్టీకి శాశ్వతంగా రాజకీయ సమాధి చేసే రోజులు దగ్గరలో ఉన్నాయని, ఇకన్నైనా ఒక పార్టీ అధ్యక్షుడు హెూదాలో హుందాగా ప్రవర్తించి రాష్ట్ర అభివ ృద్ధికి సహకరించాలని పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు తెలిపారు. శనివారం పార్టీ కార్యాలయంలో ఆయన పాత్రికేయులతో మాట్లాడారు.జగన్ రెడ్డి ప్రవర్తనను దుయ్యబట్టారు. ఉత్తరాంధ్ర అభివ ృద్ధిలో భాగంగా మన రాష్ట్ర ముఖ్యమంత్రి ఉత్తరాంధ్రలో జరుగుతున్న పలురకాల ప్రాజెక్టులను ఐటీ, టూరిజం హబ్, భోగాపురం విమానాశ్రయ పనులు పరిశీలన, సబ్బవరం,పెందుర్తి మండలాల్లో ఏర్పాటు చేయబోయే పరిశ్రమలు, ఇండస్ట్రియల్ పార్కులు ఏర్పాటుకు భూముల లభ్యత గురించి, సాగర తీరాన్ని ఆనుకొని ఉన్న భీమునిపట్నం వద్ద టూరిజం హబ్ ప్రాంతాన్ని, భోగాపురం వద్ద ఏవియేషన్ యూనివర్సిటీకి ఏర్పాటుకు సంబంధించి, విమానాశ్రయానికి రహదారులు అనుసంధానంగా టౌన్షిప్ అభివ ృద్ధి తదితర పనులకు సంబంధించి వివరాలు ఏరియల్ సర్వే ద్వారా పరిశీలించి సంబంధిత అధికారులకు త్వరిత గతిన పనులు పూర్తిచేయాలని ఆదేశించారని ప విశాఖ ఐటీ హబ్ లో భాగంగా రాష్ట్ర అభివ ృద్ధితోపాటు యువతికి ఉపాధి అవకాశాలు కల్పించడంలో భాగంగా మన రాష్ట్ర ఐటీ శాఖమాత్యులు నారా లోకేష్ విశాఖపట్నం, రుషికొండ ఐటీ పార్కులోని హిల్ -2 పైన 1000 సీటింగ్ కెపాసిటీతో ప్రముఖ ఐటీ సంస్థ కాగ్నిజెంట్ తాత్కాలిక కార్యాలయాన్ని ప్రారంభించారని తెలియజేశారు. కాపులుప్పాడలో కాగ్నిజెంట్ టెక్నాలజీ సొల్యూషన్స్ కొత్త క్యాంపస్ నిర్మాణానికి భూమి పూజ జరిగిందని అన్నారు. ప్రధాని మోడీ ఎన్డీఏ ఆధ్వర్యంలో ఎంపీలకు ఇచ్చిన విందులో పీఎం స్వయంగా మన సీఎం యొక్క పనితీరును ప్రశంసిస్తూ దేశంలోనే సమర్థవంతమైన ముఖ్యమంత్రి అని కితాబు ఇచ్చారని హర్షం వ్యక్తం చేశారు.పొందూరు ఖాదీకి ప్రతిష్టాత్మమైన జిఐ ట్యాగ్ లభించడం ఎంతో ఆనందంగా ఉందని, ఇది కేవలం ఒక వస్త్రానికి వచ్చిన గుర్తింపు మాత్రమే కాదు శ్రీకాకుళం నేత కార్మికుల వారసత్వానికి లభించును గౌరవం అని, ఈ జిఐ ట్యాగ్ సాధనలో అండగా నిలిచిన ఖాదీ, గ్రామీణ పరిశ్రమల కమిషన్కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎన్డీఏ ఆధ్వర్యంలో రాష్ట్ర అభివృద్ధిలో ముఖ్యమంత్రికి సహకరిస్తూ మన రాష్ట్ర క్యాబినెట్లో పంచాయతీరాజ్ శాఖ ని నెక్స్ట్ లెవెల్ కి తీసుకెళ్లి , అలాగే పాలన అభివ ృద్ధి ద ృష్ట్యా పంచాయతీరాజ్ శాఖలో పెను మార్పులు తీసుకువచ్చి దేశంలో ఆదర్శవంతంగా నిలిచిన నాయకుడు పవన్ కళ్యాణ్ అని అలాగే కేంద్ర క్యాబినెట్లో పిన్న వయసులో కేంద్ర మంత్రి పదవిని అలంకరించి సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకొని మన రాష్ట్ర అభివ ృద్ధిలో భాగంగా ఉపాధి అవకాశాలను పెంచడంలో భాగంగా భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ ని త్వరగతిన పూర్తి చేయడంతో పాటు, ఇటీవల ఇండిగో ఎయిర్లైన్స్ వలన ఏర్పడిన సంక్షోభాన్ని సమర్థవంతంగా ఎదుర్కొని, ప్రయాణికుల భద్రత ద ృష్ట్యా ఇండియన్ ఎయిర్ లైన్స్ లో సామూహిక మార్పులు తీసుకువచ్చి కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు తీసుకుంటున్న చర్యలు ప్రశంసనీయమన్నారు.

## అనకాపల్లి లో జరగనున్న గౌరీపరమేశ్వరుల మహెూత్సవ

# జాతరలకు సహకరించండి

### స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ కు ఉత్సవకమిటీ ల వినతి



**అనకాపల్లి, డిసెంబర్ 13 (మనసు లో మాట):** అనకాపల్లి పట్టణంలో త్వరలో జరగనున్న గౌరీ పరమేశ్వరుల మహెూత్సవ జాతరలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆదికారులతో చర్చించడం జరుగుతుందని మాజీ మంత్రి, అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ అన్నారు. స్థానిక రింగ్ రోడ్డు లోని జనసేనపార్టీ కార్యాలయం లో శనివారం శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ను గవరపాలెం, వేల్పులవీది, కుంచావారి గౌరీపరమేశ్వరుల ఉత్సవ కమిటీ ప్రతినిధులు కలిసి గౌరీపరమేశ్వరుల ఉత్సవాలలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సజావుగా సాగేటట్లు చూడాలని విన్నవించడం జరిగింది. జాతర నిర్వహణ కు గల ఇబ్బందులను స్థానిక శాసనసభ్యులు రామకృష్ణ కు తెలియజేసి వారు వినతపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ గత కొన్ని వందల సంవత్సరాలుగా పట్టణంలో ఎంతో వైభవంగా జరుగుతున్న గౌరీపరమేశ్వరుల ఉత్సవాలు అనకాపల్లి కీర్తి ప్రతిష్టలు పెంపొందించే విధంగా నిర్వహిస్తున్నరనే పేరొంది ఉంది. అలాగే ఈ ఏడాది కూడా గౌరీపరమేశ్వరుల జాతర లు అన్ని ఘనంగా నిర్వహించేందుకు అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే రామకృష్ణ తెలియజేశారు. ఈ కార్యక్రమం లో గవరపాలెం గౌరీపరమేశ్వరుల ఉత్సవ కమిటీ, వేల్పులవీది గౌరీపరమేశ్వరుల ఉత్సవ కమిటీ, కుంచావారి గౌరీపరమేశ్వరుల ఉత్సవ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.



## పేదల పాలిట సంజీవని ముఖ్యమంత్రి సహాయనిధి

# స్పీకర్ అయ్యన్నపాత్రుడు

**నర్సీపట్నం (మనసులోమాట) డిసెంబర్ 13..** ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) కొండంత అండగా నిలుస్తోందని, ప్రజాసేవయే పరమావధిగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ చింతకాయల అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు. శనివారం నర్సీపట్నంలోని స్పీకర్ క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన పలువురు లబ్ధిదారులకు ఆయన చేతుల మీదుగా సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా నాతవరం మండలానికి చెందిన ఇద్దరికి, గొలుగొండ మండలానికి చెందిన ఒకరికి, మాకవరపాలెం మండలానికి చెందిన నలుగురు బాధితులకు మొత్తంగా రూ. 7,31,780 విలువైన చెక్కులను గౌరవ స్పీకర్ గారు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ.. అనారోగ్యం, ఆర్థిక ఇబ్బందులతో సతమతమయ్యే నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ ఒక వరంలా మారిందన్నారు. నర్సీపట్నం నియోజకవర్గంలో ఇప్పటివరకు 109 మంది లబ్ధిదారులకు సుమారు రూ. 1 కోటి 5 లక్షల 49 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని సీఎంఆర్ఎఫ్ ద్వారా అందించగలిగామని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సహాయం అందేలా భవిష్యత్తులోనూ వ్యక్తిగత చొరవ తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ, టీడీపీ మండల అధ్యక్షులు నందిపల్లి రమణ, పలువురు మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా అనకాపల్లి లో

# విక్టరీ వెంకటేష్ పుట్టిన రోజు వేడుకలు



**అనకాపల్లి, డిసెంబర్ 13 (మనసు లో మాట):** అనకాపల్లి గవరపాలెం పార్క్ సెంటర్ లో శనివారం అనకాపల్లి వెంకటేష్ అభిమానులు ఆధ్వర్యంలో ప్రముఖ సినీ నటులు విక్టరీ వెంకటేష్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. వెంకటేష్ పుట్టినరోజు వేడుకలను పురష్కరించుకొని అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసి, స్వీట్స్ పంచారు. అనంతరం విక్టరీ వెంకటేష్ నటించిన సంక్రాంతి కి వస్తున్నాం చిత్రం 325 కోట్లు కలెక్ట్ చేసి ఇండస్ట్రీ రికార్డ్ స ృష్టించిన సందరరేగా ఆంధ్ర ప్రదేశ్ వెంకటేష్ హెల్పింగ్ హ్యాండ్స్ ప్రచురించిన సంక్రాంతికి వస్తున్నాం బుక్ ఆఫ్ రికార్డ్స్ బుక్ లను ప్రముఖ ఎగ్జిబిటర్ మళ్ళ నరసింగరావు చే ఆవిష్కరించారు. తదనంతరం అచ్యుతాపురం లోని వికలాంగుల ఆశ్రమం లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే మునగపాక మండలం ఓంపోలు పాఠశాలలో విద్యార్థులకు స్కూల్ కిట్స్, బాక్స్ లు, వాటర్ బాటిల్స్ అందజేశారు. ఈ సందరరేగా అనకాపల్లి వెంకటేష్ హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకులు పోలమరశెట్టి చందు మాట్లాడుతూ ప్రముఖ సినీ నటులు విక్టరీ వెంకటేష్ పుట్టిన రోజు వేడుకలు సందరరేగా పలు సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. అనకాపల్లి లో పేదలకు రగ్గులు, అచ్యుతాపురం వికలాంగుల ఆశ్రమంలో అన్నదానం, ఓంపోలు పాఠశాల విద్యార్థులకు స్కూల్ కిట్స్, బాక్స్ లు అందజేయడం జరిగిందన్నారు. ప్రతి ఏటా వలె ఈ ఏడాది విక్టరీ వెంకటేష్ పుట్టినరోజు వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించినందుకు చందు సంతోషం వ్యక్త పరిచారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి సంతోషిమాత ఆలయ చైర్మెన్ మారిశెట్టి భాస్కరరావు, పి.వి జగన్మోహన్ రావు, పెనుమత్స సతీష్ వర్మ, విక్టరీ వెంకటేష్ అభిమానులు లాయర్ శ్రీను, కొంగా నాగేశ్వరరావు, రాయి వెంకట రమణ, పలివెల రాంబాబు, కిరణ్, దాడి రవికుమార్, బుద్ధ భువనేశ్వర్ రావు, పెంటకోట సత్యనారాయణ, విల్లూరి సత్య నారాయణ,బుద్ధ జోగినాయుడు, శివనాయుడు ,దుప్పిటూరు రాజు తదితరులు పాల్గొన్నారు.

## 17 న అనకాపల్లి ఆదినారాయణ మహిళా కళాశాలలో మెగా జాబ్ మేళా

### మెగా జాబ్ మేళా లో 1300 ఉద్యోగాల భర్తీ కోసం 57 కంపెనీ లు హాజరు



**అనకాపల్లి, డిసెంబర్ 13 (మనసు లో మాట):** అనకాపల్లి పట్టణం లోని ఆదినారాయణ మహిళా కళాశాలలో ఈనెల 17 న జరగనున్న మెగా జాబ్ మేళా ను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కూటమి నాయకులు అళ్ళ రామచంద్రరావు విజ్ఞప్తి చేశారు. స్థానిక రింగ్ రోడ్డు లోని జనసేనపార్టీ కార్యాలయం లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు ఈ మెగా జాబ్ మేళా కు హాజరయ్యే 57 కంపెనీ లలో 1300 ఉద్యోగాలు భర్తీ చేయనున్నరని ఆయన తెలిపారు. అందువల్ల ఈ మెగా జాబ్ మేళాను యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ జాబ్ మేళా 17 న ఉదయం నుంచి జరుగుతుందన్నారు. మాజీ మంత్రి,అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామక ృష? ఆధ్వర్యంలో జరిగే ఈ జాబ్ మేళా లో అనకాపల్లి నియోజకవర్గానికి చెందిన యువత పాల్గొవాలని పిలుపునిచ్చారు. ప్రముఖ కంపెనీలు ప్రతినిధులు పాల్గొంటారని పేర్కొన్నారు. ముందు గా తమ పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కర్రి సత్యనారాయణ, మాజీ కౌన్సిలర్ పెతకం శెట్టి జగన్మోహన్ రావు, శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థాన మాజీ చైర్మన్ సకల గోవింద్, రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ విల్లూరి హరిక ృష?, కూటమినాయకులు ఉగ్గిన రమణమూర్తి, బంటు రవి తదితరులు పాల్గొన్నారు.



## నాగులపల్లి శ్రీ గౌరీ పరమేశ్వరులను దర్శించుకున్న మల్ల సురేంద్ర

### రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర నుసత్కరించిన నిర్వాహకులు

**మునగపాక, డిసెంబర్ 13, మనసులో మాట..** అనకాపల్లి జిల్లా మునగపాక మండలం నాగులపల్లి గ్రామంలో శ్రీ గౌరీ పరమేశ్వరలు పండుగ మహోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళా సురేంద్ర ముఖ్య అతిథిగా పాల్గొని శ్రీ గౌరీ పరమేశ్వరులు ను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మల్ల సురేంద్ర మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా నాగులపల్లి గ్రామంలో గౌరీ పరమేశ్వరులు పండుగ ను ఘనంగా నిర్వహిస్తున్న దేవస్థాన కమిటీ వారిని అభినందించి ప్రజలు అందరికీ గౌరీ పరమేశ్వరులు ఆశీస్సులు తో అందరు సంతోషంగా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాగులపల్లి పిఎసిఎస్ అధ్యక్షులుయల్లపు వెంకట భాస్కరరావు,పెతకంశెట్టిరాజు,అనకాపల్లి 82 టీడీపీ ఇంచార్జ్ పోలవరపు త్రినాథ్,ఆకుల నానాజీ,పైల గోపి,మల్ల నాయుడు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ప్రజాసమస్యల పరిష్కారానికి జనసైనికులు చొరవ చూపాలి

### జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్ఛార్జ్ సూర్యచంద్ర



**నర్సీపట్నం ,డిసెంబర్ 13 (మనసులో మాట)..** ప్రజాసమస్యలపై జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు వెంటనే స్పందించి వాటి పరిష్కారానికి చురుకుగా పనిచేయాలని జనసేన నర్సీపట్నం నియోజకవర్గ ఇన్ఛార్జ్ రాజాన వీరసూర్యచంద్ర అన్నారు. శనివారం నర్సీపట్నం మున్సిపాలిటీ రామారావుపేటలోని జనసేన పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో నాలుగు మండలాల ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను గుర్తించి సంబంధిత అధికారుల ద ృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం చూపాలన్నారు. కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివ ృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్త ృతంగా తీసుకువెళ్లాలని సూచించారు. గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలని తెలిపారు. జనసేన అధ్యక్షులు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలు, సిద్ధాంతాలకు అనుగుణంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు. రాబోయే స్థానిక సంస్థలు, మున్సిపాలిటీ ఎన్నికలను ద ృష్టిలో పెట్టుకుని ఇప్పటి నుంచే సన్నద్ధంగా ఉండాలన్నారు. పార్టీకి వ్యతిరేకంగా పనిచేసే వారిపై ప్రత్యేక నిఘా పెట్టాలని, పార్టీ వ్యతిరేక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు అల్లాడ సురేష్, పంచాడ హరినాథ్, వైస్ ఎంపిపి ఇన్నం రమణ, గొలుగొండ మండల అధ్యక్షులు గండెం దొరబాబు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సలాదుల ప్రసాద్ బాబు, దేవి, సీనియర్ నాయకులు మీసాల సత్యనారాయణ, యర్రంశెట్టి పాపారావు, వెంకటేశ్వరస్వామి ఆలయ డైరెక్టర్ వాసు, వర్రె నరసింహం, మాకవరపాలెం యూత్ అధ్యక్షులు ఎస్- ఎస్.కుమార్, పరవాడ బాబురావు, అబ్బానాయుడు, ఎస్సీ సెల్ అధ్యక్షులు బోయిన చిరంజీవి, మాకిరెడ్డి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నాగులపల్లి శ్రీ గౌరీ పరమేశ్వరుల సారె ఊరేగింపు



**మునగపాక, డిసెంబర్ 13, మనసులో మాట..** గౌరీ సేవా సంఘం ఆధ్వర్యంలో మునగపాక మండలం నాగులపల్లి గ్రామంలోనిర్వహిస్తున్న గౌరీ పరమేశ్వర మహోత్సవాలలో బాగంగా శనివారంనాగులపల్లి గ్రామంలో నిర్వహించిన సారె ఊరేగింపు భక్తులను ఎంతో ఆకట్టుకుంది. అమ్మవారికి అత్యంత ఇష్టమైనవిభిన్న రకాల స్వీట్లు, పండ్లు, పుష్పాలను మహిళలు పళ్లెంలలో అమర్చి గౌరీ పరమేశ్వరుల ఆలయం నుండి ఊరేగింపు ప్రారంబించారు. మేళతాలాలతో ఈ సారె ఊరేగింపు పురవీధులలో కొనసాగింది. అనంతరం గౌరీపరమేశ్వరులకు సారె సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో , వైఎస్ఆర్సిపి గ్రామ శాఖ అధ్యక్షులు కాండ్రేగుల ప్రకాష్, పిఎసిఎస్అధ్యక్షుడు ఎల్లపు వెంకట భాస్కరరావు, టిడిపి నేత పి. రాజు నాయుడు, పలువురు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## రూ.2500 కోట్లతో రహదారుల అభివృద్ధి

### - మార్చి నెలాఖరికి గుంతలు లేని రోడ్లు

### - ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు



విజయనగరం :(మనసులో మాట): డిసెంబర్ 13:: సాస్కి పథకం కింద రాష్ట్రంలో సుమారు 2,500 కోట్ల రూపాయలతో రహదారులను అభివృద్ధి చేస్తున్నట్లు టిఆర్ అండ్ బి, ఐ అండ్ ఐ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వీటి కృష్ణబాబు తెలిపారు. ఆయన శనివారం జిల్లాలో విస్తృతంగా పర్యటించారు. పలు రహదారులను పరిశీలించారు. విజయనగరం పట్టణంలో నిర్మాణంలో ఉన్న ఆర్ అండ్ బి అతిథి గ ృహాని తనిఖీ చేశారు. దీనిపై పలు సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డితో కలిసి జిల్లాలోని రహదారుల పరిస్థితిపై కలెక్టరేట్లో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సాస్కి పథకం కింద రాష్ట్రంలో ఈ ఏడాది సుమారు రూ.500 కోట్లతో రహదారుల నిర్మాణాన్ని చేపట్టినట్లు తెలిపారు. వచ్చే ఏడాదినుంచి రూ.2,000 కోట్లతో రహదారుల నిర్మాణం, అభివ ృద్ధికి ప్రభుత్వం ప్రణాళిక రూపొందించిందని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని రోడ్లను గుంతలు లేని రహదారులుగా తీర్చిదిద్దాలన్నది ముఖ్యమంత్రి లక్ష్యమని, ఆదిశగా చర్యలు తీసుకోవాలని ఆర్ అండ్ బి అధికారులను కోరారు. ఇది రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమమని పేర్కొన్నారు. మార్చి నాటికి అన్ని రోడ్లను గుంతలు లేని రహదారులుగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. ప్రస్తుతం రహదారుల నిర్మాణానికి ఎంతో అనుకూలమైన సమయమని, రోడ్డు నిర్మాణ పనులను, గుంతలు పూడ్చే పనులను వేగంగా నిర్వర్తించాలని ఆయన సూచించారు. నిర్మాణ పనులను ముమ్మరం చేయాలని, వీలైనంత వేగంగా బిల్లులను చెల్లించేందుకు క ృషి చేస్తామని కాంట్రాక్టర్లకు ఆయన హామీ ఇచ్చారు. సిబ్బంది కొరతను అధిగమించేందుకు, సచివాలయాల ఇంజనీరింగ్ అసిస్టెంట్లను పదోన్నతితో గ్రేడ్ వన్ వర్క్ ఇన్స్పెక్టర్ గా తీసుకునేందుకు ప్రతిపాదన చేస్తున్నామని తెలిపారు. దీనివల్ల వారికి కూడా ప్రమోషన్ అవకాశాలు కలుగుతాయని అభిప్రాయపడ్డారు. రహదారులకు సంబంధించి అన్ని పనులను వెంటనే ప్రారంభించి వేగంగా పూర్తి చెయ్యాలని అన్నారు. అలాగే నిర్మాణ పనుల్లో నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. రైల్వే పరంగా ఎదురవుతున్న సమస్యలను అధిగమించేందుకు, ఆర్ఓబి, ఆర్ యు బిల నిర్మాణాన్ని వేగంగా చేపట్టేందుకు, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి, ఆర్ డి ఓ, రైల్వే అధికారులతో కమిటీలను వేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ రాంసుందర్ రెడ్డి మాట్లాడుతూ, జిల్లాలో రహదారుల అభివ ృద్ధికి వెంటనే చర్యలు తీసుకుంటామన్నారు. వీటిపై ప్రత్యేక ద ృష్టి పెట్టి, ప్రతి 15 రోజులకు ఒకసారి సమీక్ష సమావేశాలను నిర్వహిస్తామని చెప్పారు.

రూ.2500 కోట్లతో రహదారుల అభివ ృద్ధి: మార్చి నెలాఖరికి గుంతలు లేని రోడ్లు ప్రత్యేక ప్రధాన కార్యదర్శి క ృష?బాబు

విజయనగరం :(మనసులో మాట): డిసెంబర్ 13:: సాస్కి పథకం కింద రాష్ట్రంలో సుమారు 2,500 కోట్ల రూపాయలతో రహదారులను అభివ ృద్ధి చేస్తున్నట్లు టిఆర్ అండ్ బి, ఐ అండ్ ఐ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వీటి క ృష?బాబు తెలిపారు. ఆయన శనివారం జిల్లాలో విస్త ృతంగా పర్యటించారు. పలు రహదారులను పరిశీలించారు. విజయనగరం పట్టణంలో నిర్మాణంలో ఉన్న ఆర్ అండ్ బి అతిథి గ ృహాని తనిఖీ చేశారు. దీనిపై పలు సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డితో కలిసి జిల్లాలోని రహదారుల పరిస్థితిపై కలెక్టరేట్లో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సాస్కి పథకం కింద రాష్ట్రంలో ఈ ఏడాది సుమారు రూ.500 కోట్లతో రహదారుల నిర్మాణాన్ని చేపట్టినట్లు తెలిపారు. వచ్చే ఏడాదినుంచి రూ.2,000 కోట్లతో రహదారుల నిర్మాణం, అభివ ృద్ధికి ప్రభుత్వం ప్రణాళిక రూపొందించిందని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని రోడ్లను గుంతలు లేని రహదారులుగా తీర్చిదిద్దాలన్నది ముఖ్యమంత్రి లక్ష్యమని, ఆదిశగా చర్యలు తీసుకోవాలని ఆర్ అండ్ బి అధికారులను కోరారు. ఇది రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమమని పేర్కొన్నారు. మార్చి నాటికి అన్ని రోడ్లను గుంతలు లేని రహదారులుగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. ప్రస్తుతం రహదారుల నిర్మాణానికి ఎంతో అనుకూలమైన సమయమని, రోడ్డు నిర్మాణ పనులను, గుంతలు పూడ్చే పనులను వేగంగా నిర్వర్తించాలని ఆయన సూచించారు. నిర్మాణ పనులను ముమ్మరం చేయాలని, వీలైనంత వేగంగా బిల్లులను చెల్లించేందుకు క ృషి చేస్తామని కాంట్రాక్టర్లకు ఆయన హామీ ఇచ్చారు. సిబ్బంది కొరతను అధిగమించేందుకు, సచివాలయాల ఇంజనీరింగ్ అసిస్టెంట్లను పదోన్నతితో గ్రేడ్ వన్ వర్క్ ఇన్స్పెక్టర్ గా తీసుకునేందుకు ప్రతిపాదన చేస్తున్నామని తెలిపారు. దీనివల్ల వారికి కూడా ప్రమోషన్ అవకాశాలు కలుగుతాయని అభిప్రాయపడ్డారు. రహదారులకు సంబంధించి అన్ని పనులను వెంటనే ప్రారంభించి వేగంగా పూర్తి చెయ్యాలని అన్నారు. అలాగే నిర్మాణ పనుల్లో నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. రైల్వే పరంగా ఎదురవుతున్న సమస్యలను అధిగమించేందుకు, ఆర్ఓబి, ఆర్ యు బిల నిర్మాణాన్ని వేగంగా చేపట్టేందుకు, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి, ఆర్ డి ఓ, రైల్వే అధికారులతో కమిటీలను వేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ రాంసుందర్ రెడ్డి మాట్లాడుతూ, జిల్లాలో రహదారుల అభివ ృద్ధికి వెంటనే చర్యలు తీసుకుంటామన్నారు. వీటిపై ప్రత్యేక ద ృష్టి పెట్టి, ప్రతి 15 రోజులకు ఒకసారి సమీక్ష సమావేశాలను నిర్వహిస్తామని చెప్పారు.

## ఒప్పుకుంటే చిన్నారుల సంక్షేమాన్ని చూసుకుంటాం..

### - ఆపన్న హస్తం అందించిన స్పెక్ట్



**విజయనగరం (మనసులో మాట) డిసెంబర్ 13:** అనాథులుగా మిగిలిన గౌతమ్, విజయ్ లను సావిత్రిబాయి పూలే ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ (స్పెక్ట్) తరఫున వారి సంక్షేమాన్ని చూసుకునే బాధ్యతలను మేము చూసుకునేందుకు సిద్ధంగా ఉన్నామని,గ్రామ పెద్దలు అంగీకరిస్తే ఆ బాధ్యతలను తీసుకుంటామని సావిత్రిబాయి పూలే ఎడ్యుకేషనల్ చారిటబుల్ వ్యవస్థాపక అధ్యక్షురాలు డాక్టర్ గూడూరు సీతామహాలక్ష్మి హామీ ఇచ్చినట్లు ఆ సంస్థ సభ్యుడు,జన విజ్ఞాన వేదిక జిల్లా కోశాధికారి షిణగం శివాజీ తెలిపారు. విజయనగరం జిల్లా జామి మండలం జన్నివలస గ్రామానికి చెందిన గౌతమ్, విజయ్ లు తల్లిదండ్రులను కోల్పోయి అనాధలుగా మిగిలిన విషయాన్ని తెలుసుకున్న డాక్టర్ గూడూరు సీతామహాలక్ష్మి స్పెక్ట్ సంస్థ తరఫున ఆ చిన్నారులు ఒక్కొక్కరికీ మూడు జతలు చొప్పున నూతన వస్త్రాలను,నిత్యావసర సరుకులను, చిన్నారులు కప్పుకునేందుకు రగ్గులు,మంకీ క్యాప్ లను శనివారం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆ సంస్థ ప్రతినిధి శివాజీ మాట్లాడుతూ గ్రామ పెద్దలు సమక్షంలో వీటిని అందజేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా స్పెక్ట్ సంస్థ తరఫున పిల్లలకు విజయనగరంలో ఎక్కడైనా హాస్టల్లో చేర్పించి, ఉచిత విద్యను అందించేందుకు బాధ్యత తీసుకుంటామని గ్రామ పెద్దలకు తెలియజేయడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాత ృభూమి సేవా సంస్థ జిల్లా కార్యదర్శి ఇప్పలవలస గోపి, కాళ్ళ రామారావు, గ్రామ సర్పంచ్ సేరెడ్డి చంద్రీ నాయుడు, ఉప సర్పంచ్ వర్రె శ్రీను, డోల గణపతి తదితరులు పాల్గొన్నారు.

### కూటమి ప్రభుత్వం మౌనం వీడి మునగపాక మండలం అనకాపల్లి డివిజన్ లో

## కొనసాగేలా చర్యలు చేపట్టాలి

### మాజీ ఎమ్మెల్యే, ఎలమంచిలి నియోజవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త కరణం ధర్మశ్రీ



**మునగపాక, డిసెంబర్ 13, మనసులో మాట..** రాష్ట్ర ప్రభుత్వం మౌనం వీడి మునగపాక మండలాన్ని యధాతధంగా అనకాపల్లి రెవెన్యూ డివిజన్లో కొనసాగేలా చర్యలు చేపట్టే వరకు ఈ పోరాటం కొనసాగుతుందని మాజీ ఎమ్మెల్యే, ఎలమంచిలి వైయస్ఆర్సీపీ సమన్వయకర్త కర?ం ధర్మ శ్రీ డిమాండ్ చేశారు. ఆరవ రోజు మునగపాక లో జరుగుతున్న రిలే నిరాహారదీక్ష కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ధర్మ శ్రీ మాట్లాడుతూ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేసే విధంగా నక్కపల్లి రెవిన్యూ డివిజన్లో ఎలమంచిలి నియోజకవర్గంలో ఉన్న మండలాలను కలపడం చాలా దురద ృష్టకరమని, ప్రజల ఓట్లతో గద్దెనెక్కిన కూటమి ప్రజాప్రతినిధులు మీనమేషాలు లెక్కవేయడం దారుణమని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ మౌనం వీడి ప్రజలకు ఎంతో సౌలభ్యంగా ఉన్న మునగపాక మండలాన్ని అనకాపల్లి రెవిన్యూ డివిజన్ లో కొనసాగేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాల్సిన బాధ్యత వారిద్దరిపై ఉందని ధర్మశ్రీ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి పార్లమెంటు నియోజకవర్గం వైఎస్సార్సీపి సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్, స్థానిక జడ్పిటిసి సభ్యులు పెంటకోట స్వామి సత్యనారాయణ, మండల వైఎస్సార్సీపీ అధ్యక్షులు ఆడారి గణపతి అచ్చయ్య నాయుడు, వాడ్రాపల్లి సర్పంచ్ కాండ్రేగుల నూకరాజు, మూలపేట సర్పంచ్ బి సెట్టి గంగప్పల నాయుడు, ఆడారి రమణబాబు, తిమ్మరాజుపేట వైఎస్ఆర్సిపి నేతలు కాండ్రేగుల జగన్, సరగడం జగన్నాథరావు, అర భూ పాలెం నేత బొడ్డేడ బుజ్జి, కర్రి వెంకట సత్యనారాయణ, ముల్లేటి నారాయణరావు పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



### ఇంటిపన్నులు వసూలు లో నిర్లక్ష్యం వహించిన

## కార్యదర్శులు కు నోటీసులు

**ఎస్. రాయవరం, డిశంబర్ 13,(మనసులో మాట):** ఎస్. రాయవరం మండలంలోని ఇంటిపన్నులు వసూలులో వెనుకబడిన 10 మంది పంచాయితీ కార్యదర్శి లుకు నోటీసులు జారీచేసినట్లు డిప్యూటీ ఎంపిడిఓ బి. సత్యనారాయణ తెలిపారు. జిల్లాకలెక్టర్, జిల్లాపంచాయితీ అధికారి ఆదేశాలు మేరకు ప్రతి పంచాయితీలో డిశంబర్ చివర నాటికి పన్నులు వసూలు పూర్తి చేయాలని ఆయన సూచించారు. శనివారం ఆయన మండలంలోని వాకపాడు, తిమ్మాపురం, పెద్దగుమ్ములూరు, చిన్న గుమ్ములూరు గ్రామాల్లో జరుగుతున్న ఇంటిపన్నులు వసూలు ను పరిశీలించారు. పన్నులు వసూలు ఆన్లైన్ లో మాత్రమే జరగాలని సూచించారు. పంచాయితీ కార్యదర్శులు కునోటీసులు జారీచేసినట్లు జిల్లా అధికారుల కు తెలిపినట్లు ఆయన తెలిపారు.

## మండలంలోని అంగన్వాడీలుకు పెన్సన్ డ్యూటీ నుండిమినహాయింపు ఇవ్వాలి



**ఎస్. రాయవరం, డిశంబర్ 13,(మనసులో మాట):** ఎస్. రాయవరం మండలంలోని 35 మంది అంగన్వాడీ కార్యకర్తలు కు పెన్సన్ డ్యూటీ నుండి మినహాయింపు ఇవ్వాలని ఎపి అంగన్ వాడివర్కర్స్ యూనియన్ సి ఐటియు అనకాపల్లి జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. వాలంటీరు వ్యవస్థను తొలగించడం తో అంగన్వాడి వర్కర్లుకు పెన్సన్లు పంపిణీ డ్యూటీ అప్పగించారని, ఆగస్టు నెలలో అంగన్వాడి వర్కర్లుకు పెన్సన్ డ్యూటీ నుండి మినహాయింపు ఇవ్వాలని రాష్ట్ర డైరక్టర్ సర్క్యులర్ జారీ చేసినట్లుయూనిరన్ అధ్యక్షురాలు దుర్గారాణి తెలిపారు. రాష్ట్రం లో అన్నిచోట్ల పెన్సన్ డ్యూటీ నుండి అంంన్వాడీలుకు మినహాయింపు ఇచ్చారని, ఎస్. రాయవరం మండలంలో మాత్రం 35 మంది అంగన్వాడీ వర్కర్లుచే పెన్సన్ డ్యూటీలను బలవంతంగా చేయిస్తున్నారన్నారు. అధికారులు ఇచ్చిన సర్క్యులర్ చూపించిన స్థానిక ఎంపిడిఓ తప్పనిసరిగా పెన్సన్ డ్యూటీ చేయాలంటూ బెదిరింపులుకు పాల్పడుతున్నట్లు తెలిపారు. ఇదిసరైన పద్దతి కాదని, అంగన్వాడీలుకు ఆన్లైన్ పనులు, ఫ్రీస్కూల్ డ్యూటీలు ఉన్నాయని, నెల మొదటిలోనే టిహెచ్ అర్ డ్యూటీ ఉంటుందన్నారు. పెన్సన్ లు పంపిణీ నుండి మినహాయింపు ఇవ్వాలని ఎన్ని సార్లు వినతిపత్రాలు ఇచ్చినా అధికారులు పట్టించుకోలేదని వారుఆరోపించారు. పెన్సన్ డ్యూటీ నుండి అంగన్వాడీలుకు మినహాయింపు ఇవ్వకుంటే అందోళన తీవ్రతరం చేస్తామని ఎపి అంగన్వాడీవర్కర్స అండ్ హెల్పేర్ లు యూనియన్ సి ఐటియు జిల్లా అధ్యక్షురాలు ఎం దుర్గారాణి, సుబ్బలక్ష్మి తదితరులు హెచ్చరించారు.

## 55 వేల సంతకాలు సేకరణ



కోటవురట్ల (మనసులో మాట) డిసెంబర్ 13: మెడికల్ కళాశాలలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేపట్టిన ఉద్యమంలో పాయకరావుపేట నియోజకవర్గం నుంచి 55 వేల సంతకాలను సేకరించినట్లు నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త కంబాల జోగులు తెలిపారు. శనివారం కోట్లవురట్లలో మండల పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కోటవురట్ల మండలంలో ఎనిమిది వేల సంతకాలను సేకరించినట్లు పేర్కొన్నారు. కోటి సంతకాల ప్రజా ఉద్యమానికి ప్రజల నుంచి మంచి స్పందన వస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. మాజీ ఎమ్మెల్సీ డివిఎస్ రాజు మాట్లాడుతూ మెడికల్ కళాశాలలు ప్రభుత్వం ఆధ్వర్యంలోనే నడపాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ పరం చేస్తే పేద విద్యార్థులు అన్యాయానికి గురవుతారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పార్టీ శ్రేణులు అందరూ భాగస్వాములు కావడం మంచి పరిణామం అన్నారు. సమస్యలపై ప్రజల తరఫున పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. మెడికల్ కళాశాలలు ప్రైవేట్ పరం కాకుండా ఆపాలన్నారు. పార్టీ రాష్ట్రనేత దత్తుడు సీతబాబు, మండల పార్టీ అధ్యక్షుడు శీనుబాబు పాల్గొన్నారు.

## మూలపేట శ్రీ కోదండ సీతారాముల ఆలయానికి విరాళం ఇచ్చిన దాతలు

### విరాళం అందజేస్తున్న దాతలు



**మునగపాక, డిసెంబర్ 13, మనసులో మాట..** మండలంలోని మూలపేట శ్రీ కోదండ సీతారాముల వారి ఆలయానికి రంగులు వేయడానికి దొడ్డి మూర్తి రాజు కుమారుడు అప్పలరాజు, లక్ష్మి మరియు శ్రీనివాస్ కుమారి దంపతులు పదివేల రూపాయలు విరాళం అందజేశారు. సరగడం ఆదినారాయణ కుమారుడు ఉమామహేశ్వరరావు ఉష దంపతులు 5000 రూపాయలు విరాళాన్ని జనసేన పార్టీ నేత కాండ్రేగుల గాంధీ ఆలయ నిర్వాహకులకు అందజేశారు. వారి కుటుంబానికి సీతారాముల ఆశీస్సులు ఎల్లవేళలా అందించాలని ఆకాంక్షించారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## సిఎం చంద్రబాబు పనితీరు కు మోడీ కితాబ్ హర్షణీయం

### టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి, మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగజగదీష్

**అనకాపల్లి, డిసెంబర్ 13 (మనసు లో మాట):** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పనితీరు బాగుందని , వారితో ముందుకు సాగడం మంచి పరిణామని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కితాబ్ ఇవ్వడం హర్షనీయమని టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి, మాజీ ఎమ్మెల్సీ బుద్ద నాగజగదీష్ ఒక ప్రకటనలో అన్నారు. ఇటీవల డిల్లీ లో నిర్వహించిన ఉమ్మడి రాష్ట్ర భారతీయ జనతా పార్టీ పార్లమెంటు సభ్యులతో ప్రధానమంత్రి మోడీ చేసిన వ్యాఖ్యలను గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్ పరిపాలన తీరుకు మంచి ఫీడ్ బ్యాక్ వచ్చిందని, పెట్టుబడులు ఎక్కువ సంఖ్యలో ఆంధ్రప్రదేశ్ కు వెళుతుండడం శుభ పరిణామని, రాష్ట్ర అభివ ృద్ధికి ఎంతో దోహదం చేస్తుందని ప్రధాని మోడీ వ్యాఖ్యానించారని నాగ జగదీష్ అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఢిల్లీ కి ముఖ్యమంత్రి చంద్రబాబు పలుమార్లు వెళ్లి ప్రధాని ని, హెూంశాఖ మంత్రి అమిత్ షా, ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామ్, ఇతర కేంద్ర మంత్రులను కలిసి రాష్ట్రానికి రావలసిన నిధులు, గురించి, కొత్త ప్రతిపాదనల గురించి ఎప్పటికప్పుడే చక్కని సమన్వయంతో రాష్ట్రానికి సహకరించాలని విజ్ఞప్తి చేయడం వల్ల గతంలో నిలిచిపోయిన నిధులు, సంక్షేమ పథకాలను తీసుకురావడంలో ముఖ్యమంత్రి క ృషి అభినందనీయమని నాగ జగదీష్ పేర్కొన్నారు.

## అరకు-విశాఖ ఘాట్ రోడ్ లో ప్రయాణం తస్మాత్ తస్మాత్ జాగ్రత్త

### - అరకు సీఐ ఎల్ హిమగిరి



**అరకులోయ, డిసెంబర్ 12 (మనసులో మాట):** ప్రముఖ పర్యాటక కేంద్రం ఆంధ్ర ఊటీ అందాల అరకులోయ కు సందర్శించడానికి విచ్చేస్తున్న ప్రయాణకులు అరకు-విశాఖఘాట్ రోడ్ లో వాహనంలో ప్రయాణం చేసేటప్పుడు జాగ్రత్త పాటించాలని అరకులోయ సర్కిల్ ఇన్స్పెక్టర్ఎల్.హిమగిరితెలిపారు. సీఐ ఎల్ హిమగిరి విలేకరులతో మాట్లాడుతూ అరకు - విశాఖఘాట్ రోడ్ లో ప్రయాణం చేసేటప్పుడు పొగ మంచు ఎక్కువ ఉండటం మరియు మద్యం సేవించి వాహనాలు నడపడం కారణంగా గత నాలుగు రోజులుగా ప్రమాదాలు ఎక్కువ జరుగుతున్నాయని అందుకుఇద్దరు పర్యాటకులు చనిపోయారన్నారు. అందులో భాగంగా అరకులోయ, అనంతగిరి పోలీస్ లు ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలుచేస్తున్నామన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ చేసి వాహనాలు నడిపితే వెహికల్ సీజ్ చేయటంతో పాటు 10,000 రూపాయలు జరిమానా తోపాటు 3 నుండి 7 రోజులు వరకు జైలు శిక్షకూడావిధించబడుతుందని సీఐ పేర్కొన్నారు. ప్రయాణికులు తగిన జాగ్రత్తలు తీసుకొని రాత్రి వేళ ప్రయాణం చేయాలని అలాగే అల్లూరి జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు అరకు-విశాఖఘాట్ రోడ్డు లో రాత్రి పది గంటల నుండి తెల్లవారి ఐదు గంటల వరకు పెద్ద వాహనాలకు నిషేధించమన్నారు. పెద్ద వాహనాల కలిగిన వాహనదారులు పాటించవలసి ఉన్నదని ప్రతి ఒక్క వాహన దారులు ట్రాఫిక్ రూల్స్ ను పాటిస్తూ ప్రజలకు ఎటువంటి అంతరాయం కలిగించకుండా ఉండాలని ఆపిల్ ట్రాఫిక్ రూల్స్ కి ఎవరైనా వ్యతిరేకంగా ప్రవర్తించిన యెడల చర్యలు తప్పవని అరుకులోయ సీఐ ఎల్ హిమగిరి హెచ్చరించారు.

## ముమ్మరంగా వరినూర్పులు



**చీడికాడ, డిసెంబర్ 13, (మనసులో మాట)..** మండలంలో వరి నూర్పులు ముమ్మరంగా జరుగుతున్నాయి వరి కోతలు ముమ్మరంగా జరగడంతో రైతులు రెండు మూడు రోజులు ఎండబెట్టి ఆధునిక యంత్రాలు ద్వారా వరి నూర్పులు చేస్తున్నారు ఆధునిక యంత్రం ద్వారా రైతులు గంటకు 16 వందల రూపాయలు ఇచ్చి వరి నూర్పులు చేయించుకుంటున్నారు ఈ యంత్రాల ద్వారా డబ్బులు పోయిన సులువుగా పని జరుగుతుందని రైతులు తెలిపారు

### కూటమి ప్రభుత్వ 18 నెలల పాలనలో

# అన్ని వర్గాల ప్రజలకు తీరని మోసం

### - మాజీ ఎమ్మెల్యే, ఎలమంచిలి వైఎస్ఆర్సిపి సమన్వయకర్త కరణం ధర్మశ్రీ ఆరోపణ



**మునగపాక, డిసెంబర్ 13, మనసులో మాట..** కూటమి ప్రభుత్వ 18 నెలల పాలనలో రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలు పూర్తిస్థాయిలో నిర్వీర్యం అయిపోయాయని, రాష్ట్ర ప్రజలకు తీరని మోసం చేశారని మాజీ ఎమ్మెల్యే, ఎలమంచిలి నియోజకవర్గ వైయస్సార్సీపి సమన్వయకర్త కరణం ధర్మశ్రీ ఆరోపించారు. శనివారం బొడ్డేడ ప్రసాద్ క్యాంపు కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ధర్మ శ్రీ మాట్లాడుతూ మోసపూరితమైన వాగ్దానాలతో ప్రజలను వంచనకు గురి చేశారని, రైతుకి ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని, రైతుకు గిట్టుబాటు ధర కల్పించలేదని, నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు లేవని, బాబు షూరిటీ మోసం గ్యారెంటీ అనే కార్యక్రమాల ద్వారా వైయస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా అనేక తరహాలో ఉద్యమాలు చేపట్టి ప్రజలకు అండగా నిల్చమని అన్నారు. పేద విద్యార్థులకు విద్య వైద్య సౌకర్యం కల్పించాలని ఉద్దేశంతో రాష్ట్రవ్యాప్తంగా 13 మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేసి అందులో పది మెడికల్ కాలేజీలు 50 శాతం పూర్తి చేసి ఏడు మెడికల్ కాలేజీ లను పూర్తి చేసి ప్రజలకు అంకితం చేయడం జరిగిందని అన్నారు. దీనిలో భాగంగా అనకాపల్లి జిల్లాలో విశాఖపట్నం కెజిహెచ్కి దీటుగా మాకవరపాలెంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి తో పాటు మెడికల్ కాలేజీ నిర్మాణానికి 500 కోట్లు కేటాయించి పనులు చేపట్టడం జరిగిందన్నారు. అయితే కూటమి ప్రభుత్వ భూటాకపు వాగ్దానాలకు నమ్మి ప్రజలు మోసపోయారని పది మెడికల్ కాలేజీ లను ప్రైవేటు వ్యక్తులకు దారాదత్తం చేయడానికి కూటమి ప్రభుత్వం కుయుక్తులు పన్నుతుందని ఆయన ఆరోపించారు. కూటమి ప్రభుత్వం ప్రైవేటు వ్యక్తులకు ధారాధత్వం చేయొద్దని ప్రభుత్వ విధానంలోనే కొనసాగించాలని గత మూడు నెలలుగా రాష్ట్రవ్యాప్తంగా జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టడం జరిగిందని, దీనిలో భాగంగా దీనిలో భాగంగా ఎలమంచిలి నియోజకవర్గంలో 60 వేల సంతకాల సేకరించడం జరిగిందని, అనకాపల్లి జిల్లా వ్యాప్తంగా ఏడు నియోజకవర్గాల్లో నాలుగు లక్షల సంతకాల సేకరణ చేసి ఈ నెల 15న అనకాపల్లి ఎన్టీఆర్ మార్కెట్ నుండి పెద్ద ఎత్తున ర్యాలీగా మెయిన్ రోడ్ చిన్న నాలుగు రోడ్ల జంక్షన్ మీదుగా నెహ్రూషాక్ వరకు ప్రదర్శన నిర్వహించి అక్కడ నుండి అనకాపల్లి బైపాస్ రోడ్డు వరకు మహా ర్యాలీ సాగించి కోటి సంతకాల లను రాష్ట్ర గవర్నర్కు అందజేయడం జరుగుతుందని ధర్మశ్రీ తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రతి పంచాయతీ నుండి 20 తక్కువ మంది కాకుండా పెద్ద ఎత్తున తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్, జడ్పిటిసి సభ్యులు పెంటకోట స్వామి సత్యనారాయణ, మండల వైయస్సార్సీపి అధ్యక్షులు ఆడారి గణపతి అచ్చయ్య నాయుడు, వాడ్రాపల్లి సర్పంచ్ కాండ్రేగుల నూకరాజు, మూలపేట సర్పంచ్ బి శెట్టి గంగప్పల నాయుడు, తిమ్మరాజుపేట ఉప సర్పంచ్ కాండ్రేగుల జగన్, గొల్లల పాలెం మహిళా నాయకురాలు చీరా రమణమ్మ, తిమ్మరాజుపేట మాజీ సర్పంచ్ శరగడం జగన్నాధ రావు, అరంపాలెం ఎంపిటిసి బొడ్డేడబుజ్జి పలువురు నేతలు పాల్గొన్నారు.

# యువతకు ఉపాధి కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం




**గాజువాక (మనసులోమాట) డిసెంబర్ 13..** మెగా జాబ్ మేళా కార్యక్రమం విజయవంతం చేసిన. వివిధ కంపెనీల ప్రతినిధులకు. స్కిల్ డెవలప్మెంట్ అధికారులకు. సహకరించిన టిడిపి జనసేన బిజెపి ప్రతినిధులకు. అధికారులకు టి ఎస్ ఆర్ అండ్ టీబీకే కాలేజీ యాజమాన్యానికి పోలీస్ మరియు జీవీఎంసీ అధికారులకు పాత్రకేయులకు ధన్యవాదాలు తెలిపారు.

ప్రతిభవంతులైన నిరుద్యోగ యువతి యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించడమే కూటమి ప్రభుత్వం ధ్యేయం. గాజువాక శాసనసభ్యులు ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు సౌజన్యంతో జరిగిన మెగా జాబ్ మేళాలో వెయ్యి మంది వరకు ఉపాధి అవకాశాలు పొందిన వారికి అభినందనలు తెలియజేస్తూ మెగా జాబ్ మేళా విజయవంతం ప్రతి ఒక్కరికి గాజువాక పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ సమన్వయకర్త ప్రసాదల శ్రీనివాస్ అధ్యక్షతన సమావేశం జరిపి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు సర్వసిద్ధాంత లక్ష్మి, 65వ వార్డు టిడిపి అధ్యక్షులు రట్టి వాసు. గాజువాక నియోజకవర్గం టిడిపి నాయకులు. మొలకపల్లి పెంటయ్య. బుట్ట ప్రకాష్. శ్రీనివాస్ పట్నాయక్, వీయ్యపు అప్పలరాజు, గంగరాజు పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

### డిసెంబర్ 20వ విశాఖలో

# అటల్ మోదీ సుపరిపాలన బస్సు యాత్ర, బహిరంగ సభ



**గాజువాక (మనసులోమాట) డిసెంబర్ 13..** తన సుపరిపాలన తో ప్రజలు మన్నన పొందిన మహెూన్నత వ్యక్తి భారతరత్న, మాజీ ప్రధాని అటల్ బీహార్ వాజపేయ్ అని బీజేపీ రాష్ట్ర మీడియా పెనలిస్ట్ కర?ం రెడ్డి నర్సింగరావు అన్నారు. పార్టీ పెద్దల ఆదేశాలు మేరకు పాతకర?వాని పాలెం బీజేపీ పార్టీ కార్యాలయం లో ముఖ్య నాయకులు సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నర్సింగరావు మాట్లాడుతూ ఈ నెల పదకుండో తేదీన ధర్మవరం నుండి అటల్ మోదీ సుపరి పాలన బస్ యాత్ర ప్రారంభమయి ప్రతి రోజు రెండు జిల్లాలు చొప్పున యాత్ర చేస్తూ విశాఖపట్నంకి డిసెంబర్ 20 కి చేరుకుంటుందని అన్నారు. అదే రోజున కూటమి నాయకులు ఆధ్వర్యంలో సుమారు ఐదువేల మంది తో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసి అనంతరం అటల్ బిహారి వాజపేయ్ విగ్రహాన్ని కూడ బీచ్ రోడ్డులో ఆవిష్కరిస్తున్నట్లు తెలిపారు.అటల్ బిహారీ వాజపేయి బారతీయ జనతా పార్టీ తరుపున మొదట ప్రధాన మంత్రి పదవి పొందిన నాయకుడుగా, అలుపెరుగని పోరాట యోధుడుగా ప్రతిపక్షాలు విమర్శలు చేయడానికి వీలు లేకుండా ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందించారు అన్నారు. అదే బాటలో ప్రస్తుత దేశ ప్రధాని నరేంద్ర మోదీ దేశాన్ని అభివ ృద్ధి బాటలో నడిపిస్తూ, ప్రజలు మన్ననలు పొందుతున్నారన్నారు. అటల్ బిహారి వాజపేయ్ దేశానికీ చేసిన సేవలకుగాను 2015 లో భారతరత్న బిరుదు తో గౌరవించరని అ న్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సిరసపల్లి నూకరాజు, సీనియర్ నాయకులు బాటా శ్రీనివాస్,ఉపాధ్యక్షులు దీనం కొండ క ృష?ంరాజు,యువశ్రీ, కార్యదర్శి సోంబాబు,నాగేశ్వరావు,బోండా యల్లాజీ, క ృష? రెడ్డి, పేర్ల అప్పారావు,జీలకర్ర రమణ, జీలకర్ర భువేశ్వరి, పావని, అనిత,రంగనాయకులు, అప్పలరాజు, అప్పారావు,తాతారావు,కిలాని ముసలయ్య, ఈశ్వరరావు,గణపతిరాజు,జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాద స్థలాల్లో స్టాపర్స్ ఏర్పాటు

### ప్రమాదాలు నివారించడానికి ప్రత్యేక చర్యలు - సీఐ హిమగిరి




**అరకులోయ, డిసెంబర్ 13 (మనసులో మాట):** ఆంధ్రబూటి అందాల అరకు లోయకు పర్యాటకుల రద్దీ ద ృష్ట్యా అరకులోయ పరిధిలో ముందస్తు జాగ్రత్తగా ఎటువంటి రోడ్డు ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు అరకులోయ సీఐ హిమగిరి తెలిపారు. అంతేకాకుండా ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న ప్రదేశాలను సందర్శించి ప్రమాదాలు జరిగే స్థలంలో స్టాపర్స్ ను ఏర్పాటు చేసినట్లు సిఐ తెలిపారు. అందులో భాగంగా అరకులోయ మండల సమీపంలో గల పాణిరంగిని పెట్రోల్ బంక్ దగ్గర మరియు ప్రభుత్వ డిగ్రీ కళాశాల దగ్గర అలాగే అల్లూరి రిసార్ట్స్ ప్రధాన రోడ్డు వద్ద అదే క్రమంలో ఎండపల్లి వలస దురద గడ్డ వద్ద ముందస్తు ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు స్టాపర్స్ ను ఏర్పాటు చేశామన్నారు. వాహనదారులు వాహనాలతో ప్రయాణించేటప్పుడు కాస్త నెమ్మది తీసుకుని జాగ్రత్త గా ప్రయాణించాలని అరకులోయ, అనంతగిరి మరియుడుంబ్రిగుడ మండల పరిధిలో సందర్శిత ప్రాంతాల్లో ఎక్కువగా ఉన్నందున అధిక సంఖ్యలో పర్యాటకులు వస్తున్నందున ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మరియు ప్రయాణికులకు ఎటువంటి ట్రాఫిక్ అంతరాయం లేకుండా ఉండుటకు పర్యాటక ప్రాంతంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు సిఐ ఎల్ హిమాగిరి పేర్కొన్నారు.

ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎల్ హిమగిరి అరకు వేలి పరిధిలో ముందస్తు జాగ్రత్తగా ఎటువంటి రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఉండుటకు అలాగే ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న ప్రదేశాలను సందర్శించి ప్రమాదాలు జరిగే స్థలంలో స్టాపర్స్ ను పెట్టించారు పానరంగిని పెట్రోల్ బంకు దగ్గర ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ దగ్గర అల్లూరి రిసార్ట్స్ మెయిన్ రోడ్ దగ్గర మరియు బురద గెడ్డ దగ్గరకు ముందస్తు ప్రమాదాలు జరగకుండా ఉండుటకు స్టాపర్స్ పెట్టించారు కావున వాహనదారులు వాహనాలతో ప్రయాణించేటప్పుడు కాస్త జాగ్రత్తగా ప్రయాణించాలని అరకు అనంతగిరి మరియు దుంబ్రిగూడ మండల పరిధిలో టూరిజం ప్లేసులో ఎక్కువగా ఉన్నందున అధిక సంఖ్యలో టూరిస్టులు వస్తున్నందున ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగజేయకుండా మరియు టూరిస్టులకు ఎటువంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ఉండుటకు టూరిజం ప్లేసుల్లో పోలీస్ బందోబస్తు నియమించి ఉన్నారు




## అవగాహన ర్యాలీలో ఏటీఎం సిబ్బంది


### మన డబ్బులు - మన లెక్కలు' ప్రాజెక్టుపై శిక్షణ

**హుకుంపేట నవంబర్ 13 (మనుసు లో మాట)...** మన డబ్బులు - మన లెక్కలు' ప్రాజెక్ట కింద మండలంలోని 10 గ్రామ సంఘాలు ఎంపిక చేసిన ఈనారిలు, వివోఏలకు శనివారం శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్టు స్థానిక మహిళ సమైక్య ఏపిఎం అప్పయమ్మ తెలిపారు. స్థానిక వెలుగు కార్యాలయంలో నిర్వహించిన ఈ శిక్షణలో సీఆర్పీలు నాగ వెంకట్ లక్ష్మి, మేరి పాల్గొని శిక్షణ అందించారు. అనంతరం గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందరరేగా ఏపిఎం అప్పయమ్మ మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల్లోని ప్రతి సభ్యురాలు 'మన డబ్బులు - మన లెక్కలు' విధానంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. దీని ద్వారా సభ్యుల పొదుపు, రుణాలు తదితర ఆర్థిక వివరాలను సులభంగా తెలుసుకోవచ్చని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఏటీఎం సిబ్బంది, ఈనారి సీఆర్పీలు, సీసీలు, వివోఏలు తదితరులు పాల్గొన్నారు.

### పక ృతి వ్యవసాయం సాగుపై

## మల్ల రామజోగి నాయుడుకి ఉత్తమ రైతు అవార్డు

### అవార్డును అందజేసిన కృష్ణ సుధా అకాడమీ





**మునగపాక, డిసెంబర్ 13, మనసులో మాట..** మునగపాక మండలం తిమ్మరాజుపేట గ్రామానికి చెందిన మల్ల రామజోగినాయుడికి పక ృతి వ్యవసాయం సాగుపై క ృష? సుధా అకాడమీ వారు ఉత్తమ రైతుగా ప్రకటించి అవార్డును ప్రధానం చేశారు. రాంబిల్లి బిసిటీ మరియు ఎస్ ఎల్ ఎఫ్ సి వారి సంయుక్తఆధ్వర్యంలో అచ్యుతాపురం, మునగపాక మండలం నుండి 30 మంది రైతులను ఎంపిక చేసి విజయవాడ నూజివీడు సెంటర్ కు ట్రైనింగ్ నిమిత్తం పంపించడం జరిగింది. మూడు రోజులు జరిగిన ట్రైనింగ్ క్యాంపులో పక ృతి వ్యవసాయంపై మల్ల రామ జోగినాయుడు చేస్తున్న పంటల సాగుపై పూర్తిగా అవగాహన చేసుకున్న అకాడమీ వారు రామ జోగి నాయుడు ను ఎంపిక చేసి ఉత్తమ రైతుగా గుర్తించి ఘనంగా సత్కరించారు. కమర్షియల్ ఎరువులు వాడకుండా జీవామ ృతం కాషాయం వంటి ముడి పదార్థాలతో వ్యవసాయకు సాగు చేసి అదుతేమైన ఫలితాలు సాధించినందుకుగాను జోగినాయుడు కృషిని గుర్తించి ఈ అవార్డును ప్రధానం చేశారు. జోగి నాయుడు ప్రస్తుతం అనకాపల్లి జిల్లా బిజెపి కిసాన్ మోర్చా ఫార్మర్స్ కన్వీనర్ గా వ్యవహరిస్తున్నారు. ఈ అవార్డు రావడం పట్ల తిమ్మరాజుపేట గ్రామస్తులు జోగినాయుడు ను అభినందనలతో ముంచ్చత్తారు. ఈ సందరరేగా రామ జోగినాయుడు మాట్లాడుతూ ఈ అవార్డు రావడానికి కారణం ముఖ్య ప్రోత్సాహకులు రత్నకుమారి ఎస్ ఎల్ ఎఫ్ సి మేనేజర్, పవన్, గోవిందా, హేమంత్ లక్ష్మి, శరగడం గోవింద తులసీరావ్ ముఖ్య కారణమని జోగి నాయుడు తెలిపారు.

## ఆరో రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు



**మునగపాక, డిసెంబర్ 13, మనసులో మాట..** మునగపాక మండలాన్ని యధాతధంగా అనకాపల్లి రెవెన్యూ డివిజన్ లోనే కొనసాగించాలని కోరుతూ ఆరవ రోజు మునగపాక, మెల్లిపాక, చూచుకొండ గ్రామాల నుండి వైసీపీ నేతలు శనివారం రిలే నిరాహార దీక్ష కొనసాగించారు. అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్, మాజీ ఎమ్మెల్యే ధర్మ శ్రీ దీక్షలో కూర్చున్న వారికి పూలమాలలు వేసి సంఘీభావం ప్రకటించారు. దీక్షలో కూర్చున్న వారిలో మునగపాక ఉపసర్పంచ్ పెంటకోట సత్యనారాయణ, చూసుకోండ సర్పంచ్ దొడ్డి సూరప్పారావు, ఎంపీటీసీ కాండ్రేగుల కిరణ్, చూచుకొండ పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు పెంటకోట హరే రామ, ఆడారి గోపి, కోనపల్లి రామ్మోహన్రావు, చేకూరి రామరాజు, గుంట్ల అప్పారావు, ఆడారి జగన్నాథరావు, కాండ్రేగుల రాము వివిధ గ్రామాల నుండి వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు

## ఘనం గా ఆర్ యస్ యస్ శతబ్ది ఉత్సవాలు



**గాజువాక (మనసులోమాట) డిసెంబర్ 13..** రాష్ట్రీయ స్వయం సేవా సంఘ్ ( ఆర్ యస్ యస్) స్థాపించి వంద సవంత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఆర్ యస్ యస్ శతబ్ది ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నామని, అదేవిధంగా డిసెంబర్ నుండి జనవరి నాలుగో తేదీ వరకు హిందూ సమ్మేళనాలు దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్నామని బీజేపీ రాష్ట్ర మీడియా పెనలిస్ట్ కర?ం రెడ్డి నర్సింగరావు అన్నారు. ఈ మేరకు పాతకర?వాని బీజేపీ పార్టీ కార్యాలయం లో ముఖ్య నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర మీడియా పెనలిస్ట్ కర?ంరెడ్డి నర్సింగరావు మాట్లాడుతూ గాజువాక నియోజకవర్గం లో ఉన్న ఇరవై వార్డ్ ల్లో పది సమావేశాలు, భారీ బహిరంగ సభలు నిర్వహిస్తున్నామన్నారు.ఆర్ యస్ యస్, బి యమ్ యస్, విశ్వహిందూపరిషత్, ఆధ్వర్యంలో సుమారు వేయి మంది తో హిందూ సమ్మేళనాన్ని పండగ వాతావరణం నిర్వహిస్తున్నామని అలాగే ఆర్ యస్ యస్ స్థాపించి వంద సవంత్సరాల్లో దేశానికీ చేసిన సేవలు గుర్తు చేసుకుంటూ, 2047 నాటికీ స్వతంత్ర వచ్చి వంద సవంత్సరాలు పూర్తి అయిన సందర్భంగా వికసిత్ భారత్ లక్ష్యం గా పనిచేస్తున్న దేశ ప్రధాని నరేంద్ర మోదీ ఆశయాలు కు, ఆర్ యస్ యస్ సిద్ధాంతలకు అనుగుణంగా ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలన్నారు.ఈ కార్యక్రమం లో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక
కోస్తాంధ్ర
తూర్పు గోదావరి | పశ్చిమ గోదావరి | కృష్ణా
గుంటూరు | ప్రకాశం | నెల్లూరు
ఆదివారం 14 డిసెంబర్ 2025




# బస్తీమే సవాల్

- ►► 'మద్యమే' ప్రధాన అంశంగా.. ►► మాటల తూటాలే అస్త్రాలుగా
- ►► పార్టీ అధిష్ఠానానికి తలనొప్పిగా మారిన రాజమహేంద్రవరం టీడీపీ..
- ►► ఒకరిపై ఒకరు ఫిర్యాదులతో వేడెక్కిస్తున్న రాజకీయాలు




**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 13:** రాజకీయాలకే రాజకీయ చతురత నేర్పే రాజమహేంద్రవరం నేతలు.. ఇప్పుడు సరికొత్త ఒరవడితో రాజకీయ విశ్లేషకులనే ఒకింత ఆశ్చర్యానికి గురి చేస్తున్నారు. రాజమహేంద్రవరం తెలుగుదేశం పార్టీకి కంచు కోట. ఎన్ని రాజకీయ పార్టీల హవా రాష్ట్ర వ్యాప్తంగా వీచినా ఇక్కడ మాత్రం టీడీపీదే హవా. ఆ పార్టీ అంటే ఇక్కడి ఓటర్లకు అంత అభిమానం, నమ్మకం. అటువంటిది ఆ పార్టీలోనే వర్గ విభేదాలు తారా స్థాయికి చేరుకుంటున్నాయి. మాటల తూటాలతో "వాడెంత అంటే వాడెంత..వాడో ఛీటర్ అంటే వాడే ఛీటర్, బ్రోకర్.." అని దూషిస్తూ రోడ్డెక్కుతున్నారు. ఇటీవల లిక్కర్ సిండికేట్లతో రాజమహేంద్రవరం టీడీపీ నేతలు 'ముచ్చటించినట్లు'గా చెబుతున్న ఆడియోలు లీకై పార్టీపై ఉన్న విశ్వాశాన్ని, నమ్మకాన్ని పోగొట్టేలా చేశాయి. ఇది టీడీపీ పై పడిన మామూలు బురద కాదు. ఎంత కడిగినా పోయేటట్లు కనిపించడం లేదు. అయితే ఆ ఆడియోలో మాట్లాడినట్టు చెబుతున్న స్వరం అసలు మాది కానే కాదని 'త్వరలో' నగర టీడీపీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టబోయే మజ్జి రాంబాబు, మాజీ కార్పొరేటర్ కిలపర్తి శ్రీనివాస్ ఇప్పటికే అనేక సార్లు ఖండించిన విషయం తెలిసిందే. అయినా ఆ ఆడియో బూచీ ఏదో రకంగా టీడీపీ నేతలను వెంటాడుతూనే ఉంది. ప్రతిపక్ష వైసీపీ ఈ ఆడియోల వ్యవహారం తేల్చాలని ఒక వైపు పోలీసులకు, మరో వైపు టీడీపీ అధిష్టానాన్ని డిమాండు చేస్తూ రచ్చ రచ్చ చేసింది. అవసరమైతే కోర్టుకు కూడా వెళతామని మాజీ ఎంపీ భరత్ చెబుతున్నారు. ఆ ఆడియోలు ఏఐతో సృష్టించినవని, తమ పరువు ప్రతిష్ఠ దిగజార్చడానికి ప్రతిపక్ష వైసీపీ చేస్తున్న రాజకీయ కుట్రగా టీడీపీ నేతలు మజ్జి, కిలపర్తి మీడియా వద్ద ఆరోపించారు. ఈ వ్యవహారంపై సమగ్ర దర్యాప్తు జరపమని టీడీపీ లీగల్ సెల్ కూడా లిఖితపూర్వకంగా స్థానిక పోలీసు అధికారులను కలిసి ఫిర్యాదు చేసింది.

ప్రతిపక్ష పార్టీ కాబట్టి వైసీపీ ఎంత మేర టీడీపీ ఇమేజ్ ను నష్టపరచాలో అంత మేర చేసిందని జిల్లా ప్రజలు భావించారు. రాజకీయాలలో ఇదొక భాగమే అయి ఉంటుందని అనుకు న్నారు. సమయం వస్తే టీడీపీ అంతకు అంతా వైసీపీకి చుక్కలు చూపించకుండా వదలదనే మాటలు వినవచ్చాయి. ఇదే సమయంలో రాజానగరం నియోజకవర్గం టీడీపీ నేత బర్ల బాబూరావు.. రాజమండ్రి టీడీపీ నేతలపై ముఖ్యంగా సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, నగర టీడీపీ అధ్యక్షుడు మజ్జి రాంబాబు, మాజీ కార్పొరేటర్ కిలపర్తి శ్రీనివాస్ లను లక్ష్యంగా చేసుకుని మరోసారి లిక్కర్ సిండికేట్లతో మాట్లాడిన ఆడియో లీకుల వ్యవహారం తెరపైకి తీసుకొచ్చి చెడుగుడు ఆడటం ప్రారంభించారు. ఇది ముమ్మాటికీ ఎమ్మెల్యే ప్రోద్బలంతో మజ్జి రాంబాబు, కిలపర్తి శ్రీనివాస్ మద్యం వ్యాపారులతో దందాలకు సిద్ధపడ్డారని బాంబు పేల్చారు. అందుకు తన వద్ద పూర్తి ఆధారాలు ఉన్నాయని, బహిరంగ చర్చకు మజ్జి, కిలపర్తి వస్తే నిజానిజాలు నిగ్గు తేలుస్తానని బర్ల పదేపదే సవాల్ చేశారు. రెండు రోజుల క్రితం రాజమహేంద్రవరం మీడియా సమావేశంలో కూడా ఈ విషయాన్ని ప్రధానంగా ప్రస్తావించారు. ప్రార్థనాలయాలు, విద్యా సంస్థలకు అత్యంత చేరువలో మద్యం షాపులు ఏర్పాటు చేస్తే సిటీ ఎమ్మెల్యే కు పట్టదా అని ప్రశ్నించారు. మొన్న మీడియా సమావేశం బర్ల బాబూరావు నిర్వహించడం వెనుక కారణం మద్యం వ్యాపారులతో నగర టీడీపీ నేతలు కమీషన్ల గుట్టు రట్టు చేయడానికి ప్రధాన ఉద్దేశంగా స్పష్టమైంది. అయితే బర్ల బాబూరావు ఆరోపణలను ఒకవైపు నగర టీడీపీ నేతలు మజ్జి రాంబాబు, కిలపర్తి శ్రీనివాస్ ఖండిస్తూనే..మరో వైపు బర్ల తమ పార్టీ నేత కాదని, రాజమండ్రి టీడీపీ సభ్యుడు కానే కాదని, మతి స్థిమితం లేక ఏదేదో మాట్లాడుతున్నాడని వ్యాఖ్యలు చేశారు. అతని మాటలు పెద్దగా పట్టించుకోనవసరం లేదన్నారు. బర్ల వైసీపీ కోవర్టు అని, వైసీపీ నేతలు రాసిచ్చిన స్క్రిప్ట్ ని చదివి టీడీపీపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నాడని ఆరోపించారు. తమ పరువు ప్రతిష్ఠలకు భంగం వాటిల్లేలా లేనిపోని ఆరోపణలు, విమర్శలు చేస్తున్న బర్ల బాబూరావు పై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని, అలాగే టీడీపీ అధిష్ఠానానికి కూడా ఫిర్యాదు చేస్తామని రాజమహేంద్రవరం మీడియాకు తెలిపారు. అయితే మద్యం వ్యాపారులతో రాజమహేంద్రవరం టీడీపీ నేతలు కుమ్మక్కై పార్టీ పరువును ఎలా మంటగలుపుతున్నారో ఆధారాలతో సహా టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడుకి, తమ పార్టీ అగ్ర నేతలందరికీ ఇప్పటికే ఫిర్యాదు చేశానని బర్ల బాబూరావు చెబుతున్నారు. తన ఫిర్యాదుల నేపథ్యంలో టీడీపీ అధిష్ఠానం సమగ్ర దర్యాప్తు చేస్తోందని, అందుకే నగర టీడీపీ అధ్యక్షుడిగా మజ్జి రాంబాబు ప్రమాణ స్వీకార కార్యక్రమం వాయిదా పడిందని బర్ల బాబూరావు అంటున్నారు. బర్ల ఆరోపణలల్లో ఏ మాత్రం వాస్తవం లేదని రాజమండ్రి నగర టీడీపీ నేతలు ఖండిస్తున్నారు. బహిరంగ చర్చకు వస్తే ఆధారాలతో సహా నిరూపిస్తానని బర్ల సవాల్ చేస్తున్నారు. సమయం, వేదిక వారు చెప్పినా సరే, తనని చెప్పమన్నా సిద్ధమే అని బర్ల బాబూరావు బహిరంగంగా మీడియా సాక్షిగా సవాల్ చేశారు. అయితే బర్ల వ్యాఖ్యలను మీడియా ముందు ఖండించడమే కాని..మేము సిద్ధమే అన్న మాట నగర టీడీపీ నేతల నుండి రాకపోవడం నగర వాసుల్లో అనుమానాలకు తావిస్తోంది. వైసీపీ విమర్శలు చేసినప్పుడు రాజకీయ స్ట్రాటజీ గా భావించామని, మరి అదే పార్టీ నేత బర్ల బాబూరావు టీడీపీ జెండా భుజాన్న పెట్టుకుని..నేను టీడీపీ నేతను, పార్టీ అధిష్ఠానానికి ఫిర్యాదు చేశానని, ఆ ఆడియో లీకుల వెనుక పూర్తి ఆధారాలు తన వద్ద ఉన్నాయని, నిబంధనలకు విరుద్ధంగా వైన్ షాపులు నగరంలో ఏర్పాటు చేసుకునేందుకు నిర్వాహకుల వద్ద నుండి రూ.5 లక్షలు చొప్పున టీడీపీ నేతలు వసూలు చేశారని, వీటన్నిటిపై న్యాయ స్థానాన్ని ఆశ్రయించి న్యాయం కోరబోతున్నట్టు..తాను చేసిన ప్రతీ ఆరోపణకు ఆధారాలు ఉన్నాయని బర్ల బాబూరావు స్పష్టంగా చెబుతుంటే..సవాల్ ను ఎందుకు స్వీకరించడం లేదని వైసీపీ శ్రేణులతో పాటు నగర వాసులు ప్రశ్నిస్తున్నారు. బర్ల వైసీపీ కోవర్టు అయినప్పుడు నగర టీడీపీ ఇప్పటి వరకూ ఎందుకు ఫిర్యాదు చేయలేదు?, ఒకవేళ చేస్తే..ఎందుకు అధిష్ఠానం సీరియస్ గా తీసుకోలేదని ప్రశ్నిస్తున్నారు. అంటే నగర టీడీపీపై ఆ పార్టీ అధిష్ఠానం సీరియస్ గా ఉందా..అందుకే నగర అధ్యక్ష ప్రమాణ స్వీకారాన్ని వాయిదా వేస్తోందా?, మంత్రి లోకేష్ రాజమండ్రి నగర పర్యటన మూడు సార్లు వాయిదా పడటం వెనుక కూడా ఈ ఆడియోల లీకుల వ్యవహారం కూడా ఒక కారణమా..ఇలా అనేక ప్రశ్నలు, సందేహాలు, అనుమానాలు.. నగర వాసుల్లోను, వైసీపీ శ్రేణుల్లోనూ వ్యక్తమవుతున్నాయి. వీటికి సమాధానం చెప్పాల్సింది రాజమహేంద్రవరం నగర టీడీపీయే.



## క్రీడలతో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు ఏర్పడతాయి



**కొత్తపేట (మనసులో మాట) నవంబర్ 13..** రావులపాలెం చెందిన క్రీడాకారుడు తేజ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, కలిగిస్తాయని అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కలసి హైదరాబాదులో ఉన్నప్పుడు క్రీడలు లో పాల్గొనేవాళ్లమని, ముఖ్యమంత్రి అయిన తర్వాత కలిసి నట్లు తెలిపారు. ఫుట్బాల్ క్రీడల్లో, రేవంత్ రెడ్డి ఉత్సాహంగా పాల్గొనేవారిని, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అయిన క్రీడల పట్ల ఉత్సాహం చూపించారని, ప్రపంచంలోనే అత్యుత్తమ ఆటగాడుగా ఎన్నో పురస్కారాలు పొందిన లియో నెల్ మెస్సి తో రేవంత్ రెడ్డి ఆడటం చాలా ఆనందంగా ఉందని అన్నారు.

**తేజరెడ్డి ఉచిత అన్నదానం...**

రావులపాలెంలో పోలీస్ స్టేషన్ ఎదురుగా మెయిన్ రోడ్డు సౌభాగ్య లాడ్జి కింద భాగంలో ప్రతిరోజు ఉచిత అన్నదానం, సుమారు రెండు వందల మంది వరకు పేదలకు అందిస్తున్నాట్లు తెలిపారు. తనే స్వయంగా వంటలను పరిశీలించి శుభ్రంగా తయారు చేయించిన భోజనాన్ని తేజ రెడ్డి స్వయంగా పాల్గొని అందిస్తామన్నారు.

## 15న జిల్లాలో 'మీ కోసం' ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**- కలెక్టర్ కీర్తి చేకూరి**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 13:** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈ నెల 15వ తేదీ సోమవారం జిల్లా కలెక్టరేట్ నుంచి గ్రామ, వార్డు సచివాలయాల వరకు "ప్రజా సమస్యల పరిష్కార వేదిక- మీ కోసం" కార్యక్రమం యథావిధిగా నిర్వహించనున్నట్లు కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల అర్జీలను స్వీకరించి తక్షణ పరిష్కార చర్యలు చేపడతామని తెలిపారు. అర్జీదారులు తమ వినతులను Meekosam.ap.gov.in ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చని, అర్జీల స్థితి తెలుసుకోవడానికి 1100 నెంబర్‌ను సంప్రదించవచ్చని తెలిపారు. కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని, వికలాంగులకు అనుకూల వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. అలాగే, వాట్సాప్ గవర్నెన్స్ నంబర్ 95523 00009 ద్వారా పౌర సేవలు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు.

### ఆదిత్య యూనివర్సిటీ లో

## 'ఉస్తాద్ భగత్ సింగ్' సాంగ్ రిలీజ్




**గండేపల్లి (మనసులో మాట) డిసెంబర్ 13..** గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ బీ జనసేన పార్టీ అధ్యక్షుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కథానాయకుడిగా "ఉస్తాద్ భగత్ సింగ్" రూపొందుతున్న విషయం విదితమే . ఈ సినిమాను మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యేర్నేని, వై. రవి శంకర్, చేకూరి మోహన్ నిర్మించిన ఈ సినిమాకు హరీష్ శంకర్ దర్శకత్వం వహించాడు.పవన్ కళ్యాణ్ కు జంటగా శ్రీలీల నటిస్తున్న ఈ సినిమాలో సాక్షి వైద్య, అశుతోష్ రాణా ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమా ఫస్ట్‌గ్లింప్స్‌ను పవన్‌కల్యాణ్ పుట్టినరోజు సందర్భంగా పోస్టర్‌ను సెప్టెంబర్ 2న విడుదల చేశారు. అలాగే ఈ రోజు ఆదిత్య యూనివర్సిటీ లో సాంగ్ ను విడుదల చేయడం జరిగింది. ఆదిత్య యూనివర్సిటీ ప్రో. ఛాన్సలర్ డా. నల్లమిల్లి సతీష్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని పాటను విడుదల చేసి చిత్ర బృదానికి శుభాకాంక్షలు తెలియజేశారు. . సినిమా దర్శకుడు హరీష్ శంకర్, సంగీత దర్శకుడు దేవిశ్రీ ప్రసాద్ విద్యార్థుల ఆనందోత్సాహాల మధ్య సినీ విశేషాలను పంచుకున్నారు. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఈ చిత్రంలో తన డైలాగ్ లతోనే కాకుండా స్టెప్ లతో సైతం ఆకట్టు కుంటారని అభిమానుల అంచనాలకు మించి ఈ చిత్రం ఉంటుందని తెలిపారు. నిర్మాత నవీన్ మాట్లాడుతూ యువతకు నచ్చే అన్ని అంశాలు ఈ చిత్రంలో పొందుపర్చారు అని చిత్రాన్ని అఖండ విజయం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో పాటల రచయిత భాస్కర భట్ల,డిప్యూటీ ప్రో.ఛాన్సలర్ డా. ఎం. శ్రీనివాస రెడ్డి, ప్రో.వైస్ ఛాన్సలర్ డా. ఏ. రమేష్ డీన్. డా. డి. కిషోర్, పాల్గొన్నారు. దేవి శ్రీ ప్రసాద్ తన దైన శైలిలో విద్యార్థులను ఉర్రుతలూగించారు.

## త్వరితగతిన పనులు పూర్తి చేయాలి

- ఎన్ హెచ్ 5 నుండి చివటం వెళ్లే ప్రధాన రహదారి సీసీ రోడ్డు నిర్మాణ పనులు పరిశీలన
- నిడదవోలు నుండి పెరవలి వెళ్లే ప్రధాన రహదారి నిర్మాణ పనులు పూర్తి చేస్తామని హామీ - మంత్రి కందుల దుర్గేష్



**నిడదవోలు డిసెంబర్ 13 (మనసులో మాట)..** నిడదవోలు నియోజకవర్గం ఉండ్రాజవరం మండలం ఎన్ హెచ్ 5 నుండి చివటం వెళ్లే ప్రధాన రహదారి సీసీ రోడ్డు నిర్మాణ పనులను మంత్రి కందుల దుర్గేష్ స్వయంగా పరిశీలించారు.రూ. 50 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన ఈ రహదారి నిర్మాణ పనులు నాణ్యతతో చేపట్టాలని, నాణ్యత విషయంలో రాజీ పడవద్దాన్నారు. త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు, వాహనదారులకు అందుబాటులో తీసుకురావాలని అధికారులకు సూచించారు. రోజురోజుకు ట్రాఫిక్ పెరుగుతున్న నేపథ్యంలో ఈ రహదారిని 6 మీటర్ల వెడల్పు చేయాలని, అడ్డుగా ఉన్న కరెంటు స్తంభాలను తొలగించాలని ప్రజల విజ్ఞప్తిని పరిగణలోకి తీసుకొని ఆ దిశగా చర్యలు తీసుకోవాలని మంత్రి దుర్గేష్ అధికారులకు సూచించారు. ఇప్పటివరకు ఎన్ హెచ్ 5 నుండి చివటంలోని గమని టెక్స్ టైల్ వరకు పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. గత ప్రభుత్వం ఖజానాను ఖాళీ చేసి వెళ్ళిందని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే ఉన్నప్పటికీ కూడా అభివృద్ధి విషయంలో కూటమి ప్రభుత్వం వెనకడుగు వేయదన్నారు. త్వరలోనే నిడదవోలు నుండి పెరవలి వెళ్లే ప్రధాన రహదారి నిర్మాణ పనులు చేపట్టి యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పదేపదే చెప్పే స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ తమ విధానమని, దాని ప్రకారం అభివృద్ధి పనులు వేగవంతం చేస్తామన్నారు.

### శతక పద్య ధారణతో

## మార్మోగిన గోదావరి తీరం



- 1008 మంది విద్యార్థులతో తెలుగు బాల శతక పద్య గళ ధారణ, దశ సహస్ర వందేమాతర గీతాలాపన
- భారత మాత, తెలుగు తల్లి వేషధారణలతో పాల్గొన్న విద్యార్థులు
- ముఖ్య అతిథిగా జంధ్యాల వెంకట రమణ

**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 13:** గోదావరి తీరం తెలుగు శతక పద్య ధారణతో.. వందేమాతరం గీతాలాపనతో మారు మోగింది. 1008 మంది విద్యార్థులతో గోదావరి గట్టు ఛాంబర్ భవనంలో శనివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు తెలుగు బాల శతక పద్య సహస్రాధికి గళ ధారణ, దశ సహస్ర వందేమాతర గీతాలాపన కార్యక్రమాలు అత్యంత రమణీయంగా నిర్వహించారు.



మాతృ భాష పరిరక్షణ సమితి పెరవలి, ఆంధ్ర కేసరి యువజన సమితి సంయుక్త సహకారంతో జరిగిన ఈ కార్యక్రమం ఆద్యంతం విద్యార్థుల తెలుగు పద్యాల సుమధుర ఆలాపనతో ఉత్తుంగ తరంగాలలా సాగాయి. ఈ కార్యక్రమంలో 40 పాఠశాల నుంచి వచ్చిన విద్యార్థులు భారత మాత, తెలుగు తల్లి వేషధారణలతో పాల్గొని కార్యక్రమానికి శోభ తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కవి జంధ్యాల పాపాయి శాస్త్రి, కరుణశ్రీ కుమారుడు జంధ్యాల వెంకట రమణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తన తండ్రి 80 ఏళ్ళు జీవిస్తే 80 తెలుగు సాహితీ గ్రంథాలను అందించారని తెలిపారు. ఎక్కువ శాతం తెలుగు బాల సాహిత్య గ్రంథాలనే తెలుగు జాతికి అందించిన ఘనత కరుణశ్రీ దే అన్నారు. శాసన మండలి సభ్యుడు సోమ వీర్రాజు మాట్లాడుతూ 150 ఏళ్ళు వందేమాతరం గీతం, పూర్తి గీతాన్ని వెయ్యి సార్లు ఆలపించడం ఎంతో ఆనందదాయకం అన్నారు. తెలుగు భాష ఖ్యాతిని పెంపొందించడం కూడా చాలా అవసరం అని తెలిపారు. తెలుగు జాతి ప్రతిష్ఠను పెంచాలని అన్నారు. ఈ కార్యక్రమానికి నిర్వాహకులుగా వ్యవహరించిన నాగభూషణాన్ని ఎమ్మెల్సీ సోము వీర్రాజు సత్కరించారు. అదే విధంగా ఈ కార్యక్రమంలో నగర ప్రముఖులు తోట సుబ్బారావు, పంతం కొండలరావు, వర్తక ప్రముఖులు ఇయ్యపు మురళీధర్, లక్కోజు వీరభద్రరావు అతిథులుగా పాల్గొన్నారు. ఆంధ్ర కేసరి యువజన సమితి ప్రతినిధులు మాదిరాజు శ్రీనివాస్, దేశిరెడ్డి బలరామ నాయుడు విద్యార్థులకు వివిధ సౌకర్యాలు అందజేశారు. తెలుగు ఉపాధ్యాయురాలు డాక్టర్ శ్రీపాద సీతామహాలక్ష్మి తెలుగు శతక పద్య విశిష్టతను వివరించారు. జంధ్యాల పాపయ్య శాస్త్రి కుమారుడు వెంకటరమణను నిర్వాహకులు భూషణమ్ ఘనంగా సత్కరించారు.

## ప్రశాంతంగా నవోదయ పరీక్ష



**ముమ్మిడివరం(మనసులో మాట) డిసెంబరు 13:** జవహర్ నవోదయ విద్యాలయంలో ఆరవ తరగతి లో ప్రవేశానికి గాను శనివారం జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన ప్రవేశ ఎంపిక పరీక్ష ప్రశాంతంగా శనివారం నిర్వహించడం జరిగింది.

జిల్లాలోని 15పరీక్షా కేంద్రాల్లో పరీక్షను నిర్వహించగా 86 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు మొత్తం 3046 మంది దరఖాస్తు చేసుకోగా 2645మంది హాజరయ్యారు అన్ని కేంద్రాల్లో కలిపి 401 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. జిల్లాలోని వివిధ జిల్లాల విద్యాశాఖాధికారులు, కలెక్టర్లు నియమించిన తనిఖీ అధికారులు, నవోదయ అధికారులు పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు. వివిధ జిల్లాల పోలీసు శాఖ బందోబస్తు ఏర్పాటు చేయగా, వివిధ జిల్లాల వైద్య ఆరోగ్య శాఖల ఆద్వర్యంలో ప్రథమ చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు , పొరపాట్లకు తావివ్వకుండా పరీక్షను నిర్వహించారు.



## అమలాపురం మాజీ ఎంపీ కుసుమ కృష్ణమూర్తి కన్నుమూత

**అమలాపురం (మనసులో మాట) డిశంబరు 13:** అమలాపురం మాజీ ఎంపీ సీనియర్ కాంగ్రెస్ నేత కుసుమ కృష్ణమూర్తి శనివారం మరణించారు .ఆయన ప్రస్తుతం ఢిల్లీలో ఉంటున్నారు .ఆయన స్వగ్రామం అయినవిల్లి మండలం విలస గ్రామ పంచాయతీ పరిధిలో రావిగుంట చెరువు గ్రామం. ఆయన ఢిల్లీ లో శనివారం మృతి చెందగా ఆయనను ఢీల్లీ నుంచి అమలాపురం తీసుకు వస్తున్నారు. స్వగ్రామం విలసలో భౌతిక కాయాన్ని సదర్శనం నిమిత్తం ఉంచుతారు. మూడుసార్లు అమలాపురం పార్లమెంట్ సభ్యులుగా పని చేశారు.
కుసుమ కృష్ణమూర్తి
1940 సెప్టెంబర్ 11న విలస గ్రామంలో జన్మించారు.
శ్రీ కోనసీమ భానోజీ రామర్స్ కాలేజీలో విద్యాభ్యాసం చేశారు. ఆంధ్రా, నాగ్‌పూర్ యూనివర్సిటీలలో ఉన్నత చదువులు చదివారు.
భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ తరపున కీలక నేతగా వ్యవహరించారు.
అమలాపురం లోక్‌సభ నియోజకవర్గం నుండి మూడుసార్లు ఎంపీగా గెలుపొందారు:
-6వ లోక్‌సభ (1977 – 1980)
-7వ లోక్‌సభ (1980 – 1984)
-9వ లోక్‌సభ (1989 – 1991)
– షెడ్యూల్డ్ కులాలు, తెగల సంక్షేమ కమిటీ కన్వీనర్‌గా (1980–82) సేవలు అందించారు.
–అఖిల భారత కాంగ్రెస్ కమిటీ జాయింట్ సెక్రటరీగా కూడా బాధ్యతలు నిర్వర్తించారు.

## పిఠాపురంలో ధనుర్మాస శోభ



**పిఠాపురం, ( మనసులో మాట) డిసెంబరు 13:** పిఠాపురం పట్టణంలో ప్రముఖ వైష్ణవ క్షేత్రం కుంతి మాధవ స్వామి ఆలయంలో ఈనెల 16వ తేదీ నుండి ధనుర్మాస వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. పంచమాధవ దివ్య క్షేత్రాలలో ఒకటిగా పేరుందిన శ్రీ కుంతి మాధవ స్వామి వార్షిక ధనుర్మాస మహోత్సవాలు ఈనెల 16 నుండి వచ్చే సంవత్సరం జనవరి 14 వరకు జరుగునున్నాయి. ఈనెల 16వ తేదీ తెల్లవారుజామున ధనుర్మాసం ప్రారంభం అవుతుంది. కుంతీమాధవ స్వామి, గోదా అమ్మవార్లకు పంచామృత అభిషేకం, శ్రీ చుర్ణ అర్చనలు,ద్రవిడ ప్రబంధ పారాయణ నివేదనలు, రాత్రి గోదా అమ్మవారి మాడవీధి సేవ జరుగుతాయి. ప్రతిరోజు తెల్లవారుజామున 4 గంటలకు కుంతీ మాధవ స్వామికి పంచామృత అభిషేకం, సహస్రనామార్చన,గోదా అమ్మవారికి చూర్ణం అర్చనలు, ద్రవిడ ప్రబంధ పారాయణం (తిరుప్పావై సేవలు) నిర్వహిస్తారు. రాత్రి పాసుర విన్నపం నిర్వహిస్తారు. జనవరి 11న కూడా 14న పంచామృత అభిషేకం సహస్రనామార్చన రాత్రి గోదా అమ్మవారి కళ్యాణం ధనుర్మాసం ముగింపు జరుగుతాయి ఈ నెల 30న ముక్కోటి ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు వైకుంఠ ద్వార దర్శనం జరుగుతాయి. అదే రోజు అర్ధరాత్రి ఒంటిగంట నుంచే పూజలు సర్వదర్శనాలు ప్రారంభమవుతాయి. ఈనెల 30 నుంచి జనవరి 8 వరకు అధ్యయనోత్సవాలు జనవరి 8న నమ్మల్వార్ పరమపదోత్సవం జనవరి 10 నుంచి 14 వరకు వార్షిక నీరాజోత్సవం నిర్వహిస్తారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఈవో నున్న శ్రీరాములు, కుంతీ మాధవ స్వామి భక్త బృంద సభ్యులు కోరారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు.

# పోలీసు కానిస్టేబుల్స్ శిక్షణకు సన్నాహాలు

### -ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ డీ నరసింహ కిశోర్





**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 13:** పోలీస్ కానిస్టేబుళ్ల శిక్షణకు సన్నాహాలు...జిల్లా పోలీస్ శిక్షణా కేంద్రం (డీటీసీ)లో పోలీసు కానిస్టేబుళ్ళ శిక్షణకు సంబంధించి సన్నాహాలు శరవేగంగా చేస్తున్నారు. ఈ ఏర్పాట్లు తూర్పు గోదావరి జిల్లా ఎస్పీ డీ నరసింహ కిషోర్ శనివారం పరిశీలించారు. ఇటీవల ఎంపికైన స్టైపెండరీ క్యాడెట్ ట్రైనీ పోలీస్ కానిస్టేబుళ్ల (ఎస్సీటీపీసీ)కు త్వరలో శిక్షణ ప్రారంభం కానున్న నేపథ్యంలో జిల్లా పోలీస్ శిక్షణా కేంద్రాన్ని (డీటీసీ) జిల్లా ఎస్పీ సందర్శించి, శిక్షణా కార్యక్రమాలకు ఎటువంటి అంతరాయం లేకుండా సమగ్రంగా సాగేందుకు తీసుకోవలసిన చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నరసింహ కిశోర్ శిక్షణా కేంద్రంలోని బ్యారక్‌లు, క్లాస్ రూములు, పరేడ్ గ్రౌండ్, మౌలిక సదుపాయాలు, తాగునీరు, వైద్య సదుపాయాలు, పరిశుభ్రత వంటి ప్రధాన విభాగాలను పర్యవేక్షించి, మిగిలి ఉన్న పనులను తక్షణమే పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ పరిశీలనలో జిల్లా ఎస్పీతో పాటు బెటాలియన్ కమాండ్మెంట్ పీ సత్తిబాబు, అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) ఎన్ బీఎం మురళికృష్ణ డీఎస్పీ (ఎస్ బీ) బీరామకృష్ణ, ఇన్స్పెక్టర్ (డీటీసీ) ఆర్ సుబ్రహ్మణ్యేశ్వరరావు, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రబీ సాగుకు నీటి ఎద్దడి లేకుండా ముందస్తు చర్యలు



**పిఠాపురం (మనసులో మాట) డిసెంబరు 13:** పిఠాపురం బ్రాంచ్ కెనాల్ పై గల ఆయకట్టుకు రబీ సీజన్‌లో సాగునీరు అందించేందుకు అవసరమైన చోట్ల పలు మరమ్మత్తులు చేస్తూ ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు.

శనివారం నీటిపారుదల అధికారులతో కలిసి గోదావరి తూర్పు డెల్టా ప్రాజెక్టు చైర్మన్ మురాలశెట్టి సునీల్ కుమార్ పిఠాపురం సామర్లకోట మధ్య ప్రాంతాలలో గల పిబీసీ పరివాహక ప్రాంతాలలో పర్యటించారు.గుర్రపు డెక్క తొలగింపు పనులు తక్షణమే చేపట్టాలని ఆదేశించారు.
సామర్లకోట హెడ్ మరియు సైఫాన్ వద్ద గుర్రపు డెక్క తొలగింపునకు, 2వ రెగ్యులేటర్ వద్ద బల్లకట్టు మరమ్మతులకు సంబంధిత కాంట్రాక్టర్లు, నీటి సంఘం అధ్యక్షులకు నిర్దేశించారు. రైతులు అధైర్య పడాల్సిన అవసరం లేదని, సకాలంలో నీరు అందించేందుకు అన్ని చర్యలు చేపడుతున్నామన్నారు.
ఈ సమావేశంలో నీటిపారుదల శాఖ డిప్యూటీ ఇంజనీర్ సంతోష్ కుమార్, డీసీ కొప్పిరెడ్డి వీరాస్వామి, నీటి సంఘం అధ్యక్షులు, లాక్ సూపరింటెండెంట్లు, లాస్కరు లు, రైతులు పాల్గొన్నారు.

# బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా పథకాలు అమలు చేయాలి

### -ప్రభుత్వానికి డైరెక్టర్ తేజోమూర్తుల నరసింహమూర్తి విజ్ఞప్తి



**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 13:** అమరావతి వెలగపూడి సచివాలయంలో శుక్రవారం బీసి, వెనుకబడిన వర్గాల సంక్షేమ, జౌళి, వస్త్ర పరిశ్రమల శాఖ మంత్రి సంజీవరెడ్డి సవితతో బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్లు సమావేశం ఏర్పాటు చేశారు. గతంలో 2014 నుంచి 2019 వరకు బ్రాహ్మణ కార్పొరేషన్, క్రెడిట్ సొసైటీ ఏ విధంగా దిగ్విజయంగా నడిచిందో, అలాగే ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో కూడా బ్రాహ్మణ కార్పొరేషన్ ముందుకు నడిచేలా, బ్రాహ్మణ కార్పొరేషన్ కు భారీగా నిధులు మంజూరు చేయాలని కోరారు. 2014 నుంచి 2019 వరకు బ్రాహ్మణ కార్పొరేషన్ లో (వేదవ్యాస గాయత్రి, భారతి, వశిష', చాణిక్య, కశ్యప, కళ్యాణమస్తు, గరుడ) ఉన్న పథకాలను కూడా తక్షణం అమలు చేసేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ద ృష్టికి తీసుకువెళ్లాలని తెలియజేశారు. ప్రతి నియోజకవర్గంలోనూ బ్రాహ్మణ భవనాలకు, అపర ఖర్మల భవనాలకు ప్రభుత్వ స్థలం ఇచ్చి, భవన నిర్మాణాలకు కార్పొరేషన్ ద్వారా నిధులు మంజూరు చేసేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా రాష్ట్రంలో ఉన్న ప్రతి ప్రైవేట్ అర్చకుడు, పురోహితులకు అర్హతను బట్టి ప్రతి నెలకు ప్రభుత్వం నుంచి గౌరవ వేతనం ఇచ్చేలా చూడాలని, దేవాలయాల్లో అర్చకులు పైన, సిబ్బంది పైన, బ్రాహ్మణులపైన, పురోహితులపై అసభ్య పదజాలం వాడినా, దాడులకు ప్రయత్నించినా కఠినమైన అట్రాసిటీ చట్టాలు తీసుకుని రావాలని మంత్రి సవిత ద ృష్టికి తెచ్చారు. తాము చెప్పిన విషయాలను ప్రభుత్వం ద ృష్టికి తీసుకు వెళ్తానని మంత్రి సవిత భరోసా ఇచ్చారని తేజోమూర్తుల వెల్లడించారు.

# పిఠాపురంలో సినీ దర్శకుడు హరీష్ శంకర్ పూజలు



**పిఠాపురం (మనసులో మాట) డిసెంబరు 13:** ప్రముఖ సినీ దర్శకుడు గబ్బర్ సింగ్ ఫేమ్ హరీష్ శంకర్ పిఠాపురంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లుతున్న పిఠాపురం పట్టణంలో కొలువైయున్న శ్రీపాద శ్రీ వల్లభ మహాసంస్థానం, శ్రీ రాజరాజేశ్వరీ సమేత ఉమాకుక్కు టేశ్వర స్వామి ఆలయం (పాదగయ) క్షేత్రాన్ని శుక్రవారం దర్శించారు. ఇరు ఆలయాల ఈవోలు సౌజన్య, కాట్నం జగన్మోహన శ్రీనివాసులు ఆలయ మర్యాదలతో దర్శకుడికి స్వాగతం పలికారు. అనంతరం హరీష్ శంకర్, శ్రేయస్ మీడియా సభ్యులు పాల్గొని ఉమాకుక్కుటేశ్వర స్వామి వారికి, శ్రీపాద శ్రీ వల్లభ దత్తాత్రేయ స్వామివార్లకు ప్రత్యేక పూజలు జరిపించారు. అనంతరం స్వామివారి ఆశీస్సులు పొందిన హరీష్ శంకర్ టీం సభ్యులకు చిత్రపటం తీర్థప్రసాదాలు ను ఆలయ అధికారులు అందజేశారు.అనంతరం ఆలయంలో శ్రీపాదుడికి కొబ్బరికాయ కట్టి సినిమా విజయవంతం కావాలని మొక్కు కట్టారు .ఈ సందర్భంగా హరీష్ శంకర్ మాట్లాడుతూ 22 ఏళ్ల అనంతరం పిఠాపురం శ్రీపాదుడు ఆలయానికి వచ్చినట్లు ఆయన తెలిపారు. ఉస్తాద్ భగత్ సింగ్ చిత్రంలో తొలి పాట పెద్దాపురం పరిసర ప్రాంత సూరంపాలెం ఆదిత్య కళాశాలలో లాంచ్ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.ఈ చిత్రం షూటింగ్ హైదరాబాదు, మద్రాస్, మైసూరు, మారేడు మిల్లు ప్రాంతాల్లో చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. పిఠాపురం పట్టణం రావడం ఎంతో సంతోషంగా ఉందని ఇక్కడ స్వామి అమ్మవార్లను దర్శించుకోవడం పూర్వజన్మ సుక ృతంగా భావిస్తున్నానన్నారు. ఏదైనా చిత్రానికి పిఠాపురం పట్టణం వచ్చి ఆలయంలో పూజలు నిర్వహిస్తే ఆ చిత్రం విజయవంతం అవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.. అంతకుముందు దక్షిణ కాశీగా విరాజిల్లుతున్న పిఠాపురం పాదగయ క్షేత్రాన్ని ఆయన సందర్శించారు. ఆయన్ని చూసేందుకు ఆయనతో ఫోటోలు దిగేందుకు అభిమానులు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పోటీ పడ్డారు.

# జగ్గంపేట మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం

### - పాల్గొన్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ






**జగ్గంపేట (మనసులోమాట) డిసెంబరు 13..** స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జగ్గంపేట ఎంపీపీ అత్తులూరి నాగబాబు అధ్యక్షతన జరిగిన మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ హాజరయ్యారు. ఐసిడిఎస్ సిడిపిఓ ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలన కార్యక్రమం పై ప్రతిజ్ఞ నిర్వహించి అవగాహన కల్పించారు. అనంతరం గృహ నిర్మాణ శాఖ, గ్రామీణ నీటిపారుదల శాఖ, పారిశుధ్య శాఖ, వ్యవసాయ శాఖ తదితర శాఖలపై సమీక్షలు నిర్వహించి వారి పనితీరుపై పలు సూచనలు ఇచ్చిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అనంతరం మండల బడ్జెట్ ఎంపీడీవో చంద్రశేఖర్ పెట్టగా సభ్యులందరూ ఆమోదించారు. మండల సమావేశంలో సభ్యుల హాజరు పై ఎమ్మెల్యే అసంతృప్తి వ్యక్తం చేసి వచ్చే సర్వసభ్య సమావేశంలో ఎంపీడీవో, ఎంపీపీ పూర్తి బాధ్యత తీసుకుని సభ్యులందరూ హాజరయ్యే విధంగా చూడాలని ఉదయం నుంచి సాయంకాలం వరకు ఆ సమావేశాన్ని నిర్వహించుకుందామని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్ అప్పలరాజు, కొత్త కొండబాబు, బుర్రి సత్తిబాబు, దేవరపల్లి మూర్తి, ఉప్పలపాటి బుల్లెబ్బు, ఎమ్మార్వో రమేష్, ఐసిడిఎస్, సిడిపిఓ పూర్ణిమ వివిధ శాఖల అధికారులు, ఎంపీటీసీలు సర్పంచులు పాల్గొన్నారు.



### అగ్నిప్రమాదాలు నివారణ చర్యలపై

# శ్రీ ప్రజ్ఞ విద్యార్థులకు అవగాహన



**జగ్గంపేట (మనసులోమాట) డిసెంబర్ 13..** జగ్గంపేట శ్రీ ప్రజ్ఞ విద్యా సంస్థల ఆవరణలో అగ్నిప్రమాదాలు నివారణ చర్యలపై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విపత్తుల స్పందన అగ్నిమాపక జగ్గంపేట శాఖ ఎస్ ఐ సి హెచ్.అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఎల్ ఎఫ్ చంద్ర శేఖర్ అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా శ్రీ ప్రజ్ఞ విద్యా సంస్థల చైర్మన్ బండారు నాగబాబు మాట్లాడుతూ అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు,విపత్తుల సమయంలో స్పంచించే అంశాలపై అవగాహన కల్పించారని, లైఫ్ జాకెట్, లైఫ్ బాయ్,కార్బన్ డయాక్సైడ్ సిలెండర్ వినియోగం,అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు 101,100,108 అత్యవసర నంబర్లకు ఫోన్ చేయాలని స్థానిక అగ్ని మాపక సిబ్బంది తెలియ జేసినట్లు నాగబాబు తెలిపారు. అగ్ని మాపక శాఖ వాహనం ద్వారా మంటలను ఆర్పే విధానాన్ని విద్యార్థులు ప్రత్యక్షంగా వీక్షించారు. ఈ కార్యక్రమంలో అగ్ని మాపక సిబ్బంది పి.శ్రీనివాసరావు, ఎన్.సత్యనారాయణ ,శ్రీ ప్రజ్ఞ డైరెక్టర్ తుమ్మల శ్వేత, కాలేజ్ ప్రిన్సిపాల్ కె అభి, స్కూల్ ప్రిన్సిపాల్ అడపా సాయి దీప్తి, ఇంచార్జ్ కొల్లా శ్రీనివాస్,పులిగ పవన్, అడపా ఆనంద్,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### ఘనంగా విక్టరీ వెంకటేష్

# పుట్టిన రోజు వేడుకలు

### - పేదలకు చీరలు, రగ్గులు పంపిణీ



**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 13:** విక్టరీ వెంకటేష్ పుట్టిన రోజు వేడుకలను శనివారం స్థానిక శ్యామలా థియేటర్లో ఘనంగా నిర్వహించారు. విక్టరీ వెంకటేష్ బాబు ఫ్యాన్స్ జిల్లా అధ్యక్షుడు బీవీ హనుమంతరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో ముఖ్య అతిథులుగా హాజరైన మాజీ కార్పొరేటర్ బట్లంకి ప్రకాష్, స్థానిక 21 వ వార్డు టీడీపీ ఇన్చార్జి, రాజమండ్రి నగర టీఎన్టీయూసీ అధ్యక్షుడు నల్లం శ్రీను, సురేష్ మూవీస్ మేనేజర్ జే లక్ష్మణ్ రావు, సురేష్ మూవీస్ అసిస్టెంట్ మేనేజర్ సత్యరంగయ్య, శ్యామలా థియేటర్ మేనేజర్ పీ చిట్టిబాబు చేతుల మీదుగా కేక్ కట్ చేయించారు. అనంతరం పేదలకు చీరలు, రగ్గులు పంపిణీ చేశారు. అలాగే శ్యామలా థియేటర్ స్టాఫ్ కు స్వీటు బాక్సులు, పండ్లు అందజేశారు. విక్టరీ వెంకటేష్ నటించిన చిత్రాలు, కలెక్షన్ల వివరాలతో అభిమానులు ముద్రించిన పుస్తకాన్ని అతిథులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బట్లంకి ప్రకాష్ మాట్లాడుతూ విక్టరీ వెంకటేష్ బాబు అభిమానులు చాలా మంచివారని, వారు వివాదాలకు దూరంగా ఉండి సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతుండటం అభినందనీయమని కొనియాడారు. వెంకటేష్ కుటుంబ చిత్రాల హీరో అని, ఆయన సినిమాలు అందరికీ నచ్చుతాయని, అందుకనే ఘన విజయం సాధిస్తాయని అన్నారు. తమ అభిమాన హీరో ఆలోచనలకు అనుగుణం ఆయన ఫ్యాన్స్ కూడా ఒక పద్ధతిగా ఉంటూ మంచి కార్యక్రమాలు చేస్తుంటారని అభినందించారు. హీరో వెంకటేష్ బాబు పుట్టిన రోజు వేడుకలకు తమను ఆహ్వానించడం సంతోషమని బట్లంకి ప్రకాష్ చెప్పారు. పుట్టిన రోజు వేడుకల్లో ఫ్యాన్స్ కే జగదీష్ (చెర్రీ), ఎన్ కొండబాబు, పీ రఘు, టీ లక్ష్మీరాజ్, ఎం దేవీ శివప్రసాద్, రామ్ కుమార్, పీ రాము, అంకు ప్రసాద్, పల్సర్ ప్రసాద్, రాయుడు పవన్, పోసిన పండు, ఆటో రాజు, నాగు పాత్రో, రాజు, పాపారావు రాజగోపాల్, టీ గణపతి, ఎన్ రాము, కోర్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నారాయణ ప్రీమియర్ లీగ్..

### - క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు



**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 13:** చదువుతో పాటు పిల్లలు ఆటపాటల్లో నైపుణ్యం సాధించాలని నారాయణ విద్యా సంస్థల జనరల్ మేనేజర్ విజయభాస్కర్ రెడ్డి, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జాలు శ్రీనివాస్ రావు సూచించారు. ఏజీఎం షేక్ అలీషా, క్లస్టర్ ప్రిన్సిపాల్ నీరజ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నారాయణ ప్రీమియర్ లీగ్ లో వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. నారాయణ స్కూల్ కి చెందిన పలు బ్రాంచీల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇందులో భాగంగా ఏర్పాటు చేసిన కబడ్డీ, కో- కో, రన్నింగ్ రేస్, వాలీబాల్, డార్జ్ బాల్ ఆటల్లో రాజమండ్రి నారాయణ విద్యార్థులు ఎంతో చురుకుగా ఆడి మంచి ప్రతిభ కనబరచి ముఖ్య అతిథుల చేతుల మీదుగా బంగారు, వెండి మెడల్స్, మెమెంటోస్ అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ డీలు రవికుమార్, మోహిని, సుస్మిత, ప్రిన్సిపాల్స్ శైలజ, సునీత, శేషుబాబు, నందకుమార్, నారాయణ స్పోర్ట్స్ ఆర్పీ వినయ్, కో ఆర్డినేటర్స్ గోపి నాయుడు, హరిత, మాధురి, సాఫ్ట్ స్కిల్ డిపార్ట్‌మెంట్ ఆర్ఎస్టీ రాధాకృష్ణ, ఏవోలు, అకాడమిక్ డీన్లు, వైస్ ప్రిన్సిపాల్స్, పీఈటీలు, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.



## వేణుగోపాల స్వామి ఆలయంలో
# ధనుర్మాస వేడుకలు

**పిఠాపురం,(మనసులో మాట) డిసెంబరు 13:** పిఠాపురం పట్టణంలో గల స్వయంభు శ్రీ రుక్మిణీ సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి ఆలయం నందు వార్షిక ధనుర్మాస వేడుకలు ఈనెల 16 నుండి ప్రారంభమవుతున్నాయి. వచ్చే సంవత్సరం జనవరి 15వ తేదీ వరకు ఈ వేడుకలు జరుగనున్నాయి. 16వ తేదీ మంగళవారం ఉదయం 8 గంటలకి స్వామి అమ్మవార్లకు పంచామృత అభిషేకం అనంతరం సహస్రనామార్చన నిర్వహించునున్నట్లు ఆలయ అర్చకులు విజయ జనార్ధనాచార్యులు తెలిపారు. డిసెంబర్ 30వ తేదీ ముక్కోటి (వైకుంఠ) ఏకాదశి సందర్భంగా విశేష పంచామృత అభిషేకం ప్రత్యేక అలంకరణ విశేష అర్చనలు నిర్వహిస్తారన్నారు. సంగీత జనకులం శిష్య బృందం చే ప్రతిరోజు ఉదయం తిరుప్పావై పారాయణం జరుగుతుందన్నారు. జనవరి 15వ తేదీ కనుమ పండుగ రోజు స్వామివారికి విశేష అర్చనలు అనంతరం గరుడ వాహనంపై స్వామివారి బ్రహ్మోత్సవం కన్నుల పండుగగా జరుగుతుంది. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వాహణాధికారి నున్న శ్రీరాములు మాట్లాడుతూ అధిక సంఖ్యలో విచ్చేసే భక్తులకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ధనుర్మాస వేడుకల్లో స్వామి అమ్మవార్లను దర్శించి తీర్థప్రసాదాలు సేకరించాలని భక్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు.

## డాక్టర్ అడ్డాల సేవలు సమాజానికి ఎంతో ఆదర్శప్రాయం.. డా చిట్ల కిరణ్



**కాకినాడ (మనసులో మాట) డిసెంబర్ 13..** కాకినాడ ఐ ఎ మ్ ఎ శాఖ కార్యదర్శి డా చిట్ల కిరణ్ 27 సంవత్సరాలుగా డా. అడ్డాల చేస్తున్న సేవల కు ఆయన నుశనివారం ఘనంగా సన్మానించారు. డా. చిట్ల కిరణ్ మాట్లాడుతూ డాక్టర్. అడ్డాల నిరంతర సామాజిక సేవ చేస్తునే ,ఒక మంచి వైద్యుడిగా పేరొందారని, ఆయన అందించే వైద్య సేవలతో సమాజానికి గొప్ప ఉపకారం చేస్తున్నారని , శ్రీ సత్య దంత వైద్యశాల 27 వ వార్షికోత్సవం పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయన కు అభినందనలు తెలిపారు. అత్యున్నత దంత వైద్యంలో ఆయన నైపుణ్యం అపారం, ప్రతి చికిత్సలోనూ పరిపూర్ణత కనిపిస్తోందని,?నొప్పి లేని చికిత్స అందించి, రోగి ముఖంలో ఆత్మ విశ్వాసాన్ని , చిరునవ్వును తిరిగి తీసుకొస్తారని, ఆధునిక పద్ధతులు, సరికొత్త పరిజ్ఞానంతో కూడిన సేవలు అందించడంలో ఆయన ఎప్పుడూ ముందుంటారని, ఆయన వేలి కొనల్లో ఉన్న వైద్య నైపుణ్యం ఎంతో మందికి ఉపశమనం కలిగించిందని , ఆయన కేవలం వైద్యునిగానే కాకుండా, మంచి మనసున్న మనిషని, రోగుల పట్ల ఆయనకు ఎనలేని దయ, కరుణ ఉన్న మానవతావాది? అని అన్నారు.?ఆర్థిక స్థోమత లేని పేదవారికి ఉచితంగా వైద్యం అందించి, వారి కష్టాలలోపాలు పంచుకుంటారని, మానవ సేవయే మాధవ సేవగా భావించి, నిస్సహాయులకు సాయం చేయడంలో ఎప్పుడూ వెనుకాడరని, ప్రతి పేద చిరునవ్వు వెనుక ఆయన చేసిన సాయం, గొప్ప మనసు దాగి ఉందని, సేవ, నైపుణ్యం, దయ కలిసిన అరుదైన వ్యక్తిత్వం ఆయన సొంతం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాకినాడ నగరానికి చెందిన పలువురు వైద్యులు డాక్టర్ అడ్డాల కు శుభాకాంక్షలు తెలిపారు.

# మన కోసం వచ్చిన యేసుకు కృతజ్ఞతలు

- ప్రజల రక్షణ కోసం యేసుక్రీస్తు ఈ లోకంలోకి వచ్చారు
- సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ - అంగరంగ వైభవంగా టీడీపీ గ్రాండ్ క్రిస్మస్ వేడుకలు
- వేలాదిగా తరలి వచ్చిన క్రైస్తవ జనులు - ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు






**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 13:** యేసు క్రీస్తు మనందరినీ రక్షించడానికి ఈ లోకంలోకి వచ్చారని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) హితవు పలికారు. క్వారీ సెంటర్లోని ఎంఎస్ఆర్ మైదానంలో నగర తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కాశీ నవీన్ కుమార్ అధ్యక్షతన స్థానిక నాయకులు కొయ్యల రమణ, మొకమాటి సత్యనారాయణ, తురకల నిర్మల, చాపల చిన్ని రాజు, బేసరి చిన్ని, కప్పల వెలుగు కుమారి, సాల్మన్ రాజు, దుత్తరపు గంగాధర్, కవులూరి వెంకటరావు, కానేటి ప్రభుదాస్, కానేటి కృపామణి, బూరా రమణ తదితరుల పర్యవేక్షణలో టీడీపీ గ్రాండ్ క్రిస్మస్ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఎమ్మెల్యే వాసు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. గత ఐదేళ్లుగా తమ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. యేసు క్రీస్తు మనందరినీ రక్షించడానికి ఈ లోకంలోకి వచ్చారని... ఆయన మనకు చూపిన దయ, ప్రేమకు కృతజ్ఞతలు తెలుపుకుందామన్నారు. ఈ పవిత్రమైన సమయంలో, మనం ఒకరికొకరం సహాయం చేసుకుంటూ, ప్రేమను పంచుకుందామని పిలుపునిచ్చారు. క్రిస్మస్ అంటే కేవలం ఒక పండుగ మాత్రమే కాదు... అది ప్రేమ, శాంతి, ఆశలకు ప్రతీక అని అన్నారు. ఈ రోజు మనం యేసుక్రీస్తు జననాన్ని జరుపుకుంటామని... ఆయన మనకు శాంతిని, ప్రేమను, కరుణను చూపించారన్నారు. దైవ జనులకు ఎలాంటి సమస్యలు ఉన్నా అండగా ఉండి పరిష్కరిస్తామన్నారు. మనందరి జీవితాల్లో శాంతి, సంతోషం, సమృద్ధి ఉండాలని కోరుకుంటున్నానని అందరికీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మరోసారి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. కాగా పాస్టర్లు థామస్, ప్రకాష్, దానియేలు విల్సన్, ఎంఎస్ సుధాకర్, సురేంద్ర తదితరులు దైవ సందేశం ఇచ్చారు. చిన్నారుల నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ గ్రాండ్ క్రిస్మస్ వేడుకలకు అశేషంగా క్రైస్తవులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

# మోసళ్ళు బాబోయ్ మోసళ్ళు

## హడలెత్తిపోతున్న లంక గ్రామస్తులు









**అయినవిల్లి (మనసులో మాట) డిసెంబరు 13:** డాక్టర్ బి అంబేద్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి మండలం ముక్తేశ్వరం కోటిపల్లి రేవు చెంతనే ఉన్న లంక గ్రామాల్లో పెద్ద గోతులో (చెరువు లాంటిది) రెండు మోసళ్ళు సంచరించడం చూసిన లంక గ్రామ ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. ఈఏడాది మూడుసార్లు గోదావరికి వరద వచ్చింది. గోదావరి వరద వచ్చిందంటే లంక గ్రామాలు పూర్తిగా నీట మునిగితాయి. ఈ క్రమంలో అయినవిల్లిలంక గ్రామంలో ఇటుకలు బట్టి వారు ఎర్రమట్టిని ఇటుకులు తయారీ కోసం వినియోగిస్తారు. దీనికోసం తవ్విన గోతులు చెరువులను తలపిస్తున్నాయి. వరద తగ్గిన తర్వాత గోదావరిలో నీరు పూర్తిగా తగ్గిపోయింది. దీంతో గోదావరిపై ఎగువ నుండి కొట్టు వచ్చిన రెండు మోసళ్ళు ఆ గోతిలో చిక్కుకున్నాయి. ఇదిలా ఉండగా నిత్యం లంక గ్రామాల ప్రజలు వారి రోజువారి పని నిమిత్తం ఈ గోతు పక్కనుండే వెళ్లేవారు. ఈ గోతిలో ఎక్కువ నీరు ఉండటం వలన అక్కడ మోసళ్ళు ఉన్నట్టు ఎవరు గుర్తుపట్టలేదు. ఇటీవల కొంతమంది వారి పని ముగించుకుని ఇంటికి తిరిగి వచ్చే క్రమంలో ఆ పెద్ద గోతులో రెండు మోసళ్ళు సంచరించడం చూసి హడలెత్తి పోయారు. నీటిలో పెద్ద శబ్ధంతో (చప్పుడు) చేయడంతో ఏదో పెద్ద చేప ఉందనుకుని ఆగోతులో చూడగా అక్కడ ఉన్నవి మోసళ్ళని గుర్తించి హడలెత్తి పోయారు. ఈ విషయం లంక గ్రామస్తులకు తెలిసి ఆ గొయ్యి దగ్గరికి వెళ్లి మోసళ్ళు నీటిపై తేలడం, మట్టిలో తిరిగిన కాలు గుర్తులు కనిపెట్టారు. ఈ విషయాన్ని అటవీ శాఖ అధికారులకు తెలుపగా వారు ఆ ప్రాంతానికి వచ్చి పరిశీలించి ఇక్కడ రెండు మోసళ్ళు ఉండటం వారు గుర్తించి ఆదివారం అనగా నేడు మోసళ్ళను పట్టుకునే బోనును తీసుకొచ్చి వాటిని పట్టుకుని అటవీ ప్రాంతానికి తరలిస్తామని తెలిపారు అయితే వరద ఉధృతికి సీలేరు జలాశయాల నుండి గోదావరి నదిలో ప్రయాణించి ఈ గోతిలో మోసళ్ళు చిక్కుకుని ఉండవచ్చునని గ్రామస్తులు ఎవరు భయపడనవసరం లేదని మోసళ్ళు ఉన్న ప్రాంతానికి వెళ్లవద్దని హెచ్చరించారు.

## జగ్గంపేట కో-ఆపరేటివ్ సొసైటీ వద్ద
# ఎరువుల గోడౌన్ ప్రారంభం

- వ్యవసాయ శాఖ జగ్గంపేట సబ్ డివిజన్ ఆధ్వర్యంలో యూరియా కార్డులు పంపిణీ
- యూరియా కార్డు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నెహ్రూ





**జగ్గంపేట (మనసులోమాట) డిసెంబర్ 13..** జగ్గంపేట కో-ఆపరేటివ్ సొసైటీ కార్యాలయం ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన ఎరువుల గొడౌన్ జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ శనివారం ప్రారంభించారు.అనంతరం వ్యవసాయ శాఖ జగ్గంపేట సబ్ డివిజన్ ఆధ్వర్యంలో రైతులకు యూరియా కార్డుల పంపిణీ కార్యక్రమం జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా రైతులకు అందించారు. జగ్గంపేట సొసైటీ చైర్మన్ బుర్రి సత్తిబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రైతులకు యూరియా, ఎరువులు పంపిణీలో పారదర్శకత, క్రమబద్ధీకరణను తీసుకువచ్చే విధంగా ఈ యూరియా కార్డులు పంపిణీ నిర్వహిస్తున్నామని ఈ క్రాప్ నమోదు చేసుకున్న ప్రతి రైతుకు ఈ యూరియా కార్డు అందించి ఒక్కో ఎకరాకు 3 బస్తాల చొప్పున యూరియా అందిస్తామని అన్నారు. శాస్త్రవేత్తల సూచనలను పరిగణనలోకి తీసుకుని మితిమీరి వినియోగించవద్దని ఆయన రైతులకు సూచించారు. రాజకీయాలకు అతీతంగా వీఏఏల ద్వారా ప్రతి రైతుకు యూరియా బస్తాలు అందేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ తెలిపారు. రైతులకు యూరియా కొరత లేకుండా జగ్గంపేట కో-ఆపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో యూరియా గోడౌన్ ఏర్పాటు చేసి యూరియా 450 బస్తాలు, డి ఏ పి 200 బస్తాలు,2020, రకం 200 బస్తాలు అందుబాటులో ఉంచామని కూటమి ప్రభుత్వం రైతు పక్షపాతి అనడానికి ఇవే నిదర్శనాలని రైతులను అన్ని విధాల ఆదుకోవడమే మా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ పైడిపాల సూరిబాబు, సొసైటీ చైర్మన్ బుర్రి సత్తిబాబు, జగ్గంపేట ఎంపీపీ అత్తులూరి నాగబాబు, కొత్త కొండబాబు, దేవరపల్లి మూర్తి, పాండ్రంగి రాంబాబు,మునిరెడ్డి నాగేశ్వరరావు, వ్యవసాయ శాఖ ఏడి జి శ్రీనివాస్, రాజపూడి సొసైటీ చైర్మన్ ఉప్పలపాటి బుల్లెబ్బు, సొసైటీ సీఈవో పాఠం శెట్టి అప్పలరాజు, సర్వసిద్ధి లక్ష్మణరావు, సొసైటీ త్రి మెన్ కమిటీ సభ్యులు నండ్ల చిరంజీవి, పాలిశెట్టి సతీష్, పీలా మహేష్, రాయి సాయి, వ్యవసాయ శాఖ అధికారులు ఎస్ నరసింహ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడి కార్యకర్తలకు స్మార్ట్ ఫోన్స్ పంపిణీ

**జగ్గంపేట (మనసులోమాట) డిసెంబర్ 13..** ఐసిడిఎస్,సిడిపిఓ ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలన కార్యక్రమం పై ప్రతిజ్ఞ నిర్వహించి అవగాహన కల్పించిన అనంతరం అంగన్వాడివాడి కార్యకర్తలకు స్మార్ట్ ఫోన్స్ పంపిణీ చేసి తద్వారా మెరుగైన సర్వీసులు అందించాలి అని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పిలుపునిచ్చారు.స్థానిక షాదీ ఖానాలోజగ్గంపేట సిడిపిఓ ఎం.పూర్ణిమ ఆధ్వర్యంలో అంగన్వాడిసూపర్వైజర్,మానిటరింగ్ సిబ్బందికి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా 190 స్మార్ట్ ఫోన్స్ ను శనివారం జగ్గంపేటలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడివాడి సిబ్బంది స్మార్ట్ ఫోన్స్ ద్వారా మేలైన సర్వీసులుఅందించాలని,డిజిటలైజేషన్ కోసమే స్మార్ట్ ఫోన్స్ అందజేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, అత్తులూరి నాగబాబు, కొత్త కొండబాబు, బుర్రి సత్తిబాబు, వేములకొండ జోగారావు, నాండ్ల చిరంజీవి, రాయి సాయి, పీలా మహేష్, బుసాల విష్ణు, చంద్రశేఖర్, సూపర్వైజర్స్, అంగన్వాడి కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కోనసీమ జిల్లాలో పర్యటించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ చైర్మన్ తోట సుధీర్



**అమలాపురం( మనసులో మాట) డిసెంబరు 13:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ధాన్యం కొనుగోలు కు సంబంధించి రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ చైర్మన్ శనివారం క్షేత్రస్థాయిలో పర్యటన చేశారు. ముందుగా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ మరియు ఇతర అధికారులు ఆయనకు ముమ్మిడివరంలో ఘన స్వాగతం పలికారు. అనంతరం ముమ్మిడివరం మండలం రాజుపాలెం రైతు సేవా కేంద్రంలో ధాన్యం కొనుగోలు జరుగుతున్న తీరుపై అక్కడ సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకుని స్వయంగా ఒక రైతు వద్ద ఆయన సమక్షంలో ధాన్యం కొనుగోలు చేయించినారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన కొందరు రైతులు రైతు సేవా కేంద్రం ద్వారా ధాన్యం అమ్మిన 24 గంటల లోపే తమ ఖాతాలోకి డబ్బులు జమ చేసారని ఈ సందర్భంగా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేసారు. అక్కడనుండి రేషన్ షాపులకు రేషన్ పంపించే మండల స్థాయి స్టాక్ పాయింట్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అక్కడ సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం అనాతవరం రైతు సేవా కేంద్రం పరిశీలించి నేరుగా జాయింట్ కలెక్టర్ వారిని కలిశారు. అనంతరం అమలాపురంలో స్థానిక కాటన్ అతిథి గృహమందు మీడియా సమావేశం నిర్వహించినారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రముఖ నాయకులు ఆయనను కలిశారు. అనంతరం కొత్తపేట మండలం పలివెల గ్రామంలో ధాన్యం కొనుగోలు జరుగుతున్న ప్రదేశాలను సందర్శించారు. అక్కడి నుండి రావులపాలెం చేరుకుని ఈతకోట బఫర్ గోదామును పరిశీలించినారు. అనంతరం రామచంద్రపురం మండలం తోటపేట లో రైతు సేవా కేంద్రాన్ని మరియు దగ్గరలో ఒక రైస్ మిల్లును సందర్శించి ధాన్యం కొనుగోలు తీరును పరిశీలించినారు. ఆయన వెంట జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ పి శ్రీనివాసరావు, అధికారులు బాలాజీ రామ్, శ్రీమతి సృజన, జిల్లా రైస్ మిల్లు అసోసియేషన్ అధ్యక్షులు దేశం శెట్టి లక్ష్మీనారాయణ తదితరులు ఉన్నారు. సందర్శించిన ప్రతిచోట సంబంధిత అధికారులు, సిబ్బంది, రైతులు, నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## గెద్దనాపల్లి అగ్ని ప్రమాద బాధితులకు అండగా
# ఇనకోటి గంగాధర్



**కిర్లంపూడి (మనసులోమాట) డిసెంబరు 13..** కిర్లంపూడి మండలం గెద్దనాపల్లి గ్రామానికి చెందిన చక్రాంతి అమ్మిరాజు తాటాకిల్లు దగ్ధం అయ్యి అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయి నిరాశ్రయులైన బాధిత కుటుంబాన్ని గెద్దనాపల్లి ఉమర్ ఆలీషా విద్యా సంస్థల చైర్మన్,ప్రత్తిపాడు అఖిల్ విద్యా సంస్థల అధినేత,గెద్దనాపల్లి గ్రామ పంచాయితీ సభ్యుడు ఇనకోటి గంగాధర్ పరామర్శించి వివరాలు అడిగి తెలిసికున్నారు.ఈ సందర్భంగా ఆయన అమ్మిరాజు కుటుంబానికి నెలకు సరిపడా బియ్యం,రేషన్,కూరగాయలతో పాటు రూ.5000 ఆర్థిక సహాయం చేసి అండగా ఉంటామని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో గెద్దనాపల్లి జనసేన నాయకులు ఆకుల నవీన్,ఆకుల సురేంద్ర,నిమ్మల శ్రీను,గౌతు విజయ్, పిట్టల అభి తదితరులు పాల్గొన్నారు.

## పిఠాపురంలో క్రీస్తు ప్రేమ ఆరాధన మహోత్సవం



**పిఠాపురం, (మనసులో మాట) డిసెంబరు 13:** పిఠాపురం పట్టణంలోని బొజ్జవారితోటలో గల షాలేమ్ బాప్టిస్టు ప్రేయర్ హౌస్ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి క్రిస్మస్ ఆరాధన మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నట్లు పాస్టర్ టీ. కరుణ రాజు తెలిపారు. క్రీస్తు ప్రేమ ఎనలేనదని పొరుగువారితో దయార్ధ హృదయం కలిగి కలిగి ఉండమని క్రీస్తు బోధించినట్లు తెలిపారు. ఈ ఆరాధన కార్యక్రమంలో కాకినాడకు చెందిన పాస్టర్ రెవరన్ మిస్సా విజయ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని వాక్య సందేశాన్ని అందించారు. గాస్పల్ సింగర్ స్టీవెన్ ఆలపించిన చక్కటి క్రిస్మస్ పాటలు క్రిస్మస్ ఆరాధనలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతరం జరిగిన సన్మాన కార్యక్రమంలో, నాల్గవ వార్డు జనసేన నాయకులు కొత్తపల్లి బుజ్జి, మన ఊరు మన బాధ్యత అధ్యక్ష, కార్యదర్శులు కొండేపూడి శంకర్రావు, అల్లవరపు నగేష్, సువార్త మానికులు డి.ఎ. విక్టర్ బాబు, బి. హనోక్ బాబు, బి. నానిబాబులను నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పీసీపీడబ్ల్యూఏ ప్రెసిడెంట్ డి.ఎ. విక్టర్ బాబు, ఎం. ఎలియా, షాలేమ్ గాస్పల్ మినిస్ట్రీస్ గౌరవ అధ్యక్షురాలు టి. అన్నమ్మతో పాటు అధిక సంఖ్యలో భక్తులు, స్థానికులు పాల్గొన్నారు.



## ఘనంగా ముగిసిన హనుమాన్ జయంతి

కపిలేశ్వర పురం (మనసులో మాట) డిసెంబర్ 13 డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మండల కేంద్రం కపిలేశ్వరపురం గ్రామ శివారు అగ్రహారం లో గల సత్యనారాయణపురం గ్రామంలో కొలువైన శ్రీ వీరాంజనేయ స్వామి వారి జయంతి వేడుకలు అగ్నికుల క్షత్రియుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శనివారం భారీ అన్న దానం ఈ నెల డిసెంబర్ 4వ, తేదీనుండి ప్రారంభమైన స్వామివారి జయంతి సందర్భంగా అయిదు రోజుల పాటు ఆలయం వద్ద విశేష పూజలు, భజనలు తో ఆత్యాత్మిక వాతావరణం నెలకొంది. స్వామి వారి ఆలయం వద్ద శనివారం భారీ అన్నసమారాధన నిర్వహించగా వేలాది గా భక్తులు తరలి వచ్చి శ్రీ స్వామి వారిని దర్శించి అన్న సమారాధనలో కపిలేశ్వరపురం గ్రామం దాని పరిసర గ్రామాలైన తాతపూడి, అంగర, శ్రీ రామపురం తదితర గ్రామాల నుండి నుండి వండలాదిగా భారీ ఎత్తున భక్తులు మహిళలు, చిన్నారులతో తో సహా అధిక సంఖ్యలో భక్తులు తరలి వచ్చి, అన్నప్రసాదం స్వీకరించారు. దశాబ్దాలుగా స్వామి వారి జయంతి వేడుకలు అగ్నికుల క్షత్రియుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని సంఘం పెద్దలు తెలియచేశారు. రోజు రాత్రి పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

## పధకం మరింత ప్రయోజనంకరం ఉపాధి హామీ పేరుమార్పు...
### సీనియర్ బీజేపీ నేత కోన సత్యనారాయణ



కపిలేశ్వరపురం (మనసులో మాట ) డిసెంబర్ 13 జాతీయ ఉపాధి హామీచట్టం 2005లో (ఎన్ ఆర్ జిఏ) అని ప్రారంభించానీ తరువాత దీనిని మహాత్మాగాంధీ జాతీయ ఉపాదిహామీ పధకంగా మార్చారు. ఇప్పుడు పూజ్యబాపు గ్రామీణ రోజ్గర్ యోజనగా మారుస్తూ కేంద్రప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని సీనియర్ బీజేపీ నాయకుడు కోన సత్యనారాయణ అన్నారు. అయన శనివారం మాట్లాడారు. భారతదేశంలోని గ్రామీణ ప్రాంతాల్లో నైపుణ్యం లేని పౌరులకు జీవనోపాధిని ఆర్థిక భద్రత కల్పించడానికి కేంద్రం ఈ ఉపాధి హామీ పథకం ప్రారంభించింది. ఈపదకం ఇదివరకు పనిచేయడానికి సిద్ధంగా ఉన్న పెద్దలకు కనీసం 100 రోజుల ఉపాధి కల్పించారు. ఇప్పుడు పనిదినాలు 125 రోజులు అదనంగా 25 పనిదినాలు కల్పించి రోజువారీ వేతనాన్ని పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఉపాధి కల్పన కే పరిమితం కాకుండా గ్రామీణ మౌలిక సదుపాయాల కల్పన స్థిరమైన అభివృద్ధికి కూడా దోహదపడుతుందని సత్యనారాయణ అన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన యువకుడికి ఆర్థిక సాయం



**అమలాపురం (మనసులో మాట) డిసెంబరు 13:** అమలాపురం రూరల్ బండారులంక గ్రామానికి చెందిన చందన వంశీ నాగ ప్రకాష్ కు ఇటీవల రోడ్డు ప్రమాదంలో తలకు బలమైన గాయం అయ్యింది. డాక్టర్లు చూసిన మేరకు వంశీ నాగ ప్రకాశ్ కు ఆపరేషన్ చేయాలని తెలిపారు. దీంతో రాష్ట్ర దేవాంగుల సంక్షేమ సంఘం నాయకులు శనివారం వంశీ నాగ ప్రకాష్ ఇంటికి వెళ్లి పరామర్శించి అతని ఆపరేషన్ కోసం 80,000 రూపాయలు నగదును సంఘం అధ్యక్షుడు వూటుకూరి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కోశాధికారి కొండపల్లి పరమేశ్వరరావు లు అందజేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులకు వంశీ నాగ ప్రకాష్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సంఘం అధ్యక్షుడు బళ్ళ వెంకటేశ్వరరావు పిచ్చిక శ్యామ్, కామిశెట్టి సూరన్న ఇనుమర్తి లింగమూర్తి చింతపల్లి గంగ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

### కూటమి చేసే అభివృద్ధిని
# విస్తృతంగా ప్రచారం చెయ్యండి





**పిఠాపురం, (మనసులో మాట) డిసెంబరు 13:** పిఠాపురం నియోజకవర్గం ఐటీడీపీ, సోషల్ మీడియా బృందాలకి, కార్యకర్తలకు పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ఎన్ వర్మ దిశానిర్దేశం చేశారు. శనివారం నియోజకవర్గ సోషల్ మీడియా కార్యకర్తలు నాయకులతో వర్మ తెలుగుదేశం కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వర్మ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యక్రమాలు ను ప్రజల్లోకి తీసుకెళ్లవలసిన బాధ్యత సోషల్ మీడియా, తెలుగు యువత మీద ఉందన్నారు. పార్టీ డెవలప్మెంట్ యాక్టివిటీస్ కానీ, ముఖ్యమంత్రి బాబు, నారా లోకేష్ పనిచేసే ఆదర్శ పని తీరునీ, ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలియ జేశారు. కార్యకర్తలకు ఎప్పుడు అండగా ఉంటానని, కార్యకర్తలకు ఏ సమస్య ఉన్నా సరే సమిష్టిగా కార్యకర్తలు కోసం పని చేయాలన్నారు. అదేవిధంగా గ్రామాల్లో పేదప్రజల గురించి కూడా మనం పని చేయాలన్నారు. దీంతోపాటుగా తెలుగుదేశం, బిజెపి, జనసేన పార్టీలు కూటమి నాయకులతో అందరితో కూడా గ్రామాల్లో కలిసికట్టుగా ముందుకెళ్లాలని చెప్పి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వర్గ యువత ప్రెసిడెంట్ అడ్డగర్ల శివ, ఐటీడీపీ పిఠాపురం నియోజకవర్గ అధ్యక్షుడు పి ఎస్ ఎన్ మూర్తి, పిఠాపురం మండల యువత మణికంఠ, సైతన నరేంద్ర, ప్రెసిడెంట్ గొల్లప్రోలు మండల యువత పెనుగొండ లక్ష్మీపతి, మట్ల నాగేంద్ర, పిఠాపురం టౌన్ యువత ఓరుగంటి రమేష్, కొత్తపల్లి మండలం యువత ముదదా విఘ్నేష్, బత్తిన రాంజీ కుమార్, గొల్లప్రోలు టౌన్ యువత కొత్తలంక వీరభర్మచారి, నియోజకవర ముఖ్య నాయకులు , కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అప్పు చేసైనా మెడికల్ కళాశాలలను నిర్మించండి

**- పి పి పి విధానం రద్దు చేసే వరకు పోరాటం ఆగదు.. - ఎస్సీ ,ఎస్టీ, బీసీలకు వైద్య విద్య ను దూరం చేయొద్దు**

**- కాకినాడ అఖిల పక్ష ప్రజాసంఘాల రౌండ్ టేబుల్ సమావేశం తీర్మానం**





కాకినాడ (మనసులో మాట) డిసెంబర్ 13, ప్రభుత్వ మెడికల్ కాలేజీ లను పి పి పి పేరుతో ప్రైవేటీకరణ చేయడాన్ని తక్షణమే నిలుపుదల చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తాటిపాక మధు డిమాండ్ చేశారు. సీపీఐ కాకినాడ జిల్లా సమితి ఆధ్వర్యంలో స్థానిక గాంధీనగర్ గాంధీ బొమ్మ సెంటర్ వద్ద వర్ణిక ఫంక్షన్ హాల్ లో శనివారం ఉదయం మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రౌండ్ టేబుల్ సమావేశం తాటిపాక మధు అధ్యక్షతన జరిగింది. సీపీఐ, సీపీఎం , కాంగ్రెస్ వైఎస్ ఆర్ సి పి, ఆమాద్మీ పార్టీ, బీఎస్పీ , జై బీమ్ పార్టీ, 19 ప్రజాసంఘాల నాయకులు హాజరయ్యారు. ఈ రౌండ్ టేబుల్ సమావేసం లో ముందుగా కాకినాడ రూరల్ మాజీ శాసనసభ్యులు , మాజీ మంత్రి కురసాల కన్నబాబు మాట్లాడుతూ ప్రజా ఆరోగ్య రంగాన్ని ఖూనీ చెయ్యొద్దని, ఎస్సీ ఎస్టీ బీసీలకు వైద్య విద్యను దూరం చేయొద్దని, వైద్య రంగాన్ని PPP పేరుతో ప్రైవేటీకరణ చేస్తే సహించేది లేదని ఆయన ప్రభుత్వాన్ని విమర్శించారు. గత ప్రభుత్వంలో ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా మెడికల్ కాలేజీలు నిర్మాణాలు ప్రభుత్వం చేపట్టిందని, మెడికల్ కాలేజీకి ప్రభుత్వ ప్రత్యేక బడ్జెట్ నిధులు కేటాయించిందని మెడికల్ కాలేజీ లన్ని ప్రభుత్వంలోనే కొనసాగించిందని కానీ నేడు అధికారం లోకి వచ్చిన కూటమి కూటమి ప్రభుత్వం 17 మెడికల్ ప్రైవేటీకరణ చేయాలని చూస్తుందని, ప్రభుత్వం మెడికల్ కాలేజీలను నిర్వహించక పోతే రాజీనామాలు చేసి గద్దె దిగాలని ఆయన అన్నారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రజల ఆస్తులు ప్రజల ఆస్తులను ప్రైవేటీపరం చేస్తే ప్రజల అగ్రహానికి తట్టుకోలేరని ఆయన అన్నారు. రాష్ట్రంలో కుటుంబాలు తమ ఆదాయంలో అత్యధిక భాగాన్ని నాణ్యమైన విద్య వైద్యం కోసం ఖర్చు చేస్తున్నారని, ప్రభుత్వం పార్టీ ప్రయోజనాల కొరకు కు అనేక సంక్షేమ పథకాలు మంజూరు చేస్తుంది అవి చేసినా చెయ్యకపోయినా పేద వాళ్లకు వైద్యం మాత్రం దూరం చేయొద్దని ఇప్పటికే ప్రభుత్వసామాన్య, వైద్య విధాన, ఏరియా, సిహెచ్ సి , పీహెచ్ సీ ఆసుపత్రులలో మందులు కొరత , పరికరాలు , సిబ్బంది తీవ్రంగా ఉందని, అటువంటిది ప్రభుత్వ కాలేజీలో ప్రైవేటుపరం చేస్తే ప్రైవేటు వ్యక్తులు కేవలం లాభాను దృష్టిలో ఉంచుకొని పనిచేస్తారని దీనివల్ల మధ్యతరగతి పేద ప్రజలకు తీవ్రతర ఇబ్బందులు వస్తాయని ప్రజారోగ్యం రంగం నుంచి నాణ్యమైన వైద్యాని ఒక హక్కుగా పొందే అవకాశాన్ని ప్రజలు కోల్పోతారని ప్రైవేట్ నియంతనం వల్ల వైద్య చికిత్సలు ఖరీదువుతాయని ప్రైవేటు వ్యక్తులు తమ పెట్టుబడిన రాబట్టుకోవడానికి రోగులపై అధిక భారాన్ని మోపుతారని వారు దోపిడికి గురవుతారని ఆరోగ్య విపత్తుల సమయంలో సామాజిక బాధ్యత నుంచి తప్పుకుంటారని గత కోవిడ్ సమయంలో ప్రవేటాస్పత్రులను మూసివేస్తే ప్రభుత్వాసుపత్రి మాత్రమే ఆ భారాన్ని మోసే అని అన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు తాటిపాక మధు మాట్లాడుతూ మెడికల్ కళాశాలలో పిపిపి విధానాన్ని చంద్రబాబు ప్రభుత్వం అమలు చేయాలని అనుకోవడం అత్యంత దుర్మార్గమని మధు అన్నారు ఈ విధానం సామాజిక న్యాయం విద్యార్థుల హక్కులు ఉపాధి భద్రత వర్గాల భవిష్యత్తుపై తీవ్రమైన ప్రతికూల ప్రభావాలు చూపుతాయని ఆయన అన్నారు ఇది రాజ్యాంగంలోని మౌలిక సూత్రాలకు విరుద్ధమై సామాజిక వర్గాల అభ్యున్నతికి భంగం కలిగించే చర్యని మధు తెలిపారు.

సిపిఎం సీనియర్ నాయకులు దువా శేషుబాబ్జీ మాట్లాడుతూ రాష్ట్రంలోని 10 నూతన ప్రభుత్వ వైద్య కళాశాలను పిపిపి విధానంలో ప్రైవేటీకరించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం జీవో నెంబర్ 590 ను జారీ చేయడం తీవ్ర ఆందోళనకు గురిచేస్తుందని ఆయన పేర్కొన్నారు.

మాజీ ఎంపీ వంగా గీత మాట్లాడుతూ మెడికల్ కాలేజీల పి పి పి విధానం వల్ల ప్రభుత్వ భూములు భవనాలు కాలేజీల ఆసుపత్రులు దాదాపు 60 ఏళ్లపాటు ప్రైవేటు సంస్థల చేతుల్లోకి వెళ్లిపోతాయని విమర్శించారు. దీనితో పేద మధ్యతరగతి వర్గాలకు వైద్య విద్య అందరిని ద్రాక్ష వలె మారడమే కాకుండా వైద్య విద్యలో పారదర్శకత లోపించే ప్రమాదం ఉందని ఆమె అన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎం. సత్యానందరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అవినీతి ప్రభుత్వంగా మారిందని ఆయన అన్నారు. ప్రజల అభిప్రాయాలను తీసుకోకుండా మెడికల్ కళాశాలను పి పి పి పేరుతో ప్రైవేటీకరణ చేయడాన్ని ఆయన తప్పుపట్టారు. ప్రభుత్వం వెంటనే జీవో నెంబర్ 590 ను తక్షణమే ఉపసంహరించుకోవాలని గత ప్రభుత్వం తీసుకొచ్చిన జీవోలు 107 108లను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర నాయకులు మహమ్మద్ రియాజ్ మాట్లాడుతూ ప్రజా వైద్యం ప్రజల హక్కు అని ఏ దేశంలోనైనా విద్య వైద్యం ప్రభుత్వం చేతిలోనే ఉందని ఆయన అన్నారు ఆంధ్రప్రదేశ్లో మాత్రం కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాల ను చంద్రబాబు సామాజిక వర్గానికి తాకట్టు పెట్టేందుకే ఈ ప్రభుత్వ మెడికల్ కాలేజీలను పిపిపి పేరుతో ప్రైవేటీకరణ చేస్తున్నారని ఆయన అన్నారు.

జై భీమ్ పార్టీ జిల్లా అధ్యక్షులు మల్లికార్జునరావు మాట్లాడుతూ ప్రజా ఆరోగ్య రంగాన్ని చంద్రబాబు ప్రభుత్వం మెడికల్ కాలేజ్ తీవ్రంగా దెబ్బతీస్తుందని, ఆనాడు జగన్ ప్రభుత్వం ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కాలేజ్ తీసుకొస్తే నేడు వాటిని ప్రైవేటు వ్యక్తులుగా అప్పగించడం దారుణమని ఆయన అన్నారు.

ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కే బోడకొండ, జిల్లా సహాయ కార్యదర్శి తోకల ప్రసాద్, ఏఐటీయూసీ సీనియర్ నాయకులు కిర్ల కృష్ణ రావు బీసీ సంఘాల జేఏసీ చైర్మన్ చొల్లంగి వేణుగోపాల్, 93 కులాల ఐక్యవేదిక నాయకులు మాదిరెడ్డి గణేష్ బాబు, గాంధీనగర్ పార్క్ అసోసియేషన్ అధ్యక్షులు పరస సురేష్ కుమార్, మాజీ మేయర్ ఎస్ ఎస్ శివ ప్రసన్న సాగర్, కుడా మాజీ చైర్ పర్సన్ చంద్రకళ దీప్తి, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కోశాధికారి జి రవికుమార్, ఐ ఎన్ టి యు సి ఆంధ్ర అండ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు తాళ్లూరి రాజు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ బొబ్బిలి శ్రీనివాసరావు, గాంధీ, కాకినాడ జిల్లా మార్క్సిస్ట్ మేధవులు చింతపల్లి సుబ్బారావు, పెద్దింశెట్టి రామకృష్ణ, సిఐటియు జిల్లా నాయకులు పలివేల వీరబాబు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సాకా రామకృష్ణ, రైతు సంఘం జిల్లా కన్వీనర్ నక్క శ్రీనివాసరావు, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు కోనాడ బిట్టు, ఏఐవైఎఫ్ నగర కన్వీనర్ నాని, జి జి హెచ్ రామయ్య, మహిళా సమైక్య జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ .భవాని, గ్రంథాలయం జిల్లా అసోసియేషన్ మాజీ అధ్యక్షులు పి. సత్యనారాయణ, ప్రముఖ రొయ్యల వ్యాపారి కోమ్మర్తి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ పై సర్వత్రా నిరసన

**- సంతకాల రూపంలో ప్రజలు ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకించారు**

**- వైసీపీ తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షుడు చెల్లుబోయిన**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 13:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ప్రజలంతా ముక్త కంఠంతో వ్యతిరేకిస్తున్నారని, ఇప్పటికీ ప్రభుత్వం తన నిర్ణయాన్ని ఉప సంహరించుకోకుంటే భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని మాజీ మంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణ హెచ్చరించారు. రాజమహేంద్రవరం రూరల్ బొమ్మూరు వైసీపీ జిల్లా కార్యాలయంలో శనివారం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ ప్రజా ఉద్యమం పేరుతో సమావేశం నిర్వహించింది. వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఆ పార్టీకి చెందిన జిల్లా ముఖ్య నాయకుల సమావేశాన్ని చెల్లుబోయిన వేణు గోపాలకృష్ణ, జిల్లా పరిశీలకుడు తిప్పల గురు మూర్తి రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తూర్పు గోదావరి జిల్లా నుంచి సుమారు 4.2 లక్షల సంతకాలు సేకరించి తాడేపల్లి కేంద్ర కార్యాలయానికి ఈ నెల 15వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు జిల్లా పార్టీ ప్రధాన కార్యాలయం బొమ్మూరు నుంచి భారీ మోటార్ సైకిల్ ర్యాలీతో సంతకాల ప్రతులను తరలించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని నాయకులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు. సమావేశంలో వైసీపీ నాయకులు, మాజీ ఎమ్మెల్యేలు సత్తి సూర్యనారాయణ రెడ్డి, తలారి వెంకట్రావు, ఆకుల వీర్రాజు, మేడపాటి షర్మిళా రెడ్డి, గౌందేశీ శ్రీనివాస రెడ్డి, నక్కా రాజబాబు, నక్కా నగేష్, అద్దంకి ముక్తేశ్వరరావు, గుబ్బల తులసి కుమార్, యదాల స్టాలిన్, రేలంగి సత్యనారాయణ, అంగాడ సత్య ప్రియ, మార్తి లక్ష్మి, పెయ్యాల రాజేష్, రాజా రమాదేవి, చాప రాజా, బొప్పన సుబ్బారావు, డాక్టర్ ఆలీ, కంఠమాని రమేష్, సబ్బెళ్ల కృష్ణారెడ్డి, వేముల ఏసుబాబు, విజయ సారధి, యెజ్జు వాసు, ముద్దాల అను, పుట్టా కొండలరావు, రొక్కం త్రినాధ్, మానుకొండ చంద్రబాబు, ఓడూరి రాంకీ, అప్పా పరిమళ కుమార్, ముత్యాల పోసికుమార్, ఎండీ అమానుల్ల, మందా రాజారెడ్డి పాల్గొన్నారు.



## గెద్దనాపల్లి అగ్ని ప్రమాద బాధితులను పరామర్శించి నిత్యవసర సరుకులు, నగదు

**- అందించిన తుమ్మలపల్లి రమేష్**

**కిర్లంపూడి (మనసులోమాట) డిసెంబరు 13..** జగ్గంపేట నియోజకవర్గం కిర్లంపూడి మండలం గెద్దనాపల్లి గ్రామంలో చక్రాంతి అమ్మిరాజు, చక్రంతి ప్రసాద్ రెండు కుటుంబాలకు చెందిన తాటాకిళ్లు అగ్ని ప్రమాదం సంభవించి పూర్తిగా కాలిపోయాయి. ఈ రోజు వారిని జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ పరామర్శించి ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు. మొన్ననే వారు డ్వాక్రా రుణాలు అందుకొని, పశువుల కోసం బ్యాంకు రుణం కూడా తీసుకుని రెండు లక్షల రూపాయలు బీరువాలో దాచుకున్నారు. అగ్ని ప్రమాదంతో మొత్తం 2 లక్షల రూపాయల నగదు తో పాటు భూమికి సంబంధించిన దస్తావేజులు పూర్తిగా కాలిపోయాయని వారు రమేష్ కు విన్నవించుకున్నారు. తుమ్మలపల్లి రమేష్ వారికీ 50 కేజీల బియ్యం మరియు నగదు ను సహాయం అందించి, ప్రభుత్వ అండగా ఉంటుందని వెంటనే ప్రభుత్వాధికారులకు ఆదేశాలు అందించి, తక్షణమే వారికి ప్రభుత్వం నుంచి సాయం అందించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో గెద్దనాపల్లి జనసైనికులు ఆకుల నవీన్, గంధం ప్రభాకర్, నిమ్మల శ్రీను, ఎల్లపు దొరబాబు ఆకుల సురేంద్ర, దేశెట్టి రాంబాబు, గౌతమ్ విజయకుమార్, పిట్టల అభి, సీరం శివప్రసాద్, కాయల మణికంఠ, చిక్కాల భగవాన్ కొమారి దుర్గాజి నిమ్మల సాయి, నిమ్మల నాగేంద్ర, వల్లూరు మురళి దత్త, అడ్డాల శ్రీరామ్, వంశీ, పండు తదితరులు పాల్గొన్నారు.

## రబీ సాగుకు నీటి ఎద్దడి లేకుండా ముందస్తు చర్యలు



**పిఠాపురం,( మనసులో మాట) డిసెంబరు 13:** పిఠాపురం బ్రాంచ్ కెనాల్ పై గల ఆయకట్టుకు రబీ సీజన్లో సాగునీరు అందించేందుకు అవసరమైన చోట్ల పలు మరమ్మత్తులు చేస్తూ ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు. శనివారం నీటిపారుదల అధికారులతో కలిసి గోదావరి తూర్పు డెల్టా ప్రాజెక్టు చైర్మన్ మురాలశెట్టి సునీల్ కుమార్ పిఠాపురం సామర్లకోట మధ్య ప్రాంతాలలో గల పిబీసీ పరివాహక ప్రాంతాలలో పర్యటించారు. గుర్రపు డెక్క తొలగింపు పనులు తక్షణమే చేపట్టాలని ఆదేశించారు. సామర్లకోట హెడ్ మరియు సైఫాన్ వద్ద గుర్రపు డెక్క తొలగింపునకు, 2వ రెగ్యులేటర్ వద్ద బల్లకట్టు మరమ్మతులకు సంబంధిత కాంట్రాక్టర్లు, నీటి సంఘం అధ్యక్షులకు నిర్దేశించారు. రైతులు అధైర్య పడాల్సిన అవసరం లేదని, సకాలంలో నీరు అందించేందుకు అన్ని చర్యలు చేపడుతున్నామన్నారు. నీటిపారుదల శాఖ డిప్యూటీ ఇంజనీర్ సంతోష్ కుమార్, డీసీ కొప్పిరెడ్డి వీరాస్వామి, నీటి సంఘం అధ్యక్షులు, లాక్ సూపరింటెండెంట్లు, లాస్కరు లు, రైతులు పాల్గొన్నారు.

## కాకినాడలో ఘనంగా విక్టరీ వెంకటేష్ జన్మదిన వేడుకలు

### కేక్ కటింగ్, కేలండర్ ఆవిష్కరణ స్వీట్లు పంపిణీ



**కాకినాడ (మనసులో మాట )డిసెంబర్ 13..** సీనియర్ సినీ నటుడు విక్టరీ వెంకటేష్ జన్మదిన వేడుకలను కాకినాడ నగరంలో ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. శనివారం ఆనంద్ థియేటర్ కాంప్లెక్స్ వెంకటేష్ అభిమానులు కేక్ కటింగ్ చేసి స్వీట్లు పంచి విక్టరీ వెంకటేష్ ముఖచిత్రంతో ఉన్న క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ జన్మదినం వేడుకలకు కాకినాడ పరిసర ప్రాంతాలకు చెందిన విక్టరీ వెంకటేష్ అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా వెంకటేష్ జన్మదిన సందర్భంగా వెంకటేష్ అభిమానులంతా ఒకచోటకు చేరి సీట్లు పంచి ఒకరికి ఒకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. నా థియేటర్ కాంప్లెక్స్ ప్రతినిధులు సూర్య, నాగేంద్ర, స్వామిలతో పాటు విక్టరీ వెంకటేష్ సీనియర్ అభిమాని కే బాలు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా బాలు మాట్లాడుతూ వెంకటేష్ సినీ రంగంలోని వచ్చిన దగ్గరనుంచి ఆయనకి ప్రత్యేకమైన అభిమానాలు ఉన్నారని ఆయన సమయపాలన, వ్యవహరించే తీరు అందరి అభిమానులను ఎంతో ఆకట్టు కుంటుందన్నారు. నాటి నుంచి నేటి వరకు ఎటువంటి వివాదాలు జోలికి వెళ్లకుండా క్రమశిక్షణతో కూడిన నటనను చేసి సీనియర్ దర్శకులకుఎంతో గౌరవం ఇచ్చేవారన్నారు. అలాగే ఔత్సాహిక హీరోలకు కూడా పలు సూచనలు చేసి వారి విజయాల్లో భాగస్వాములైనట్లు బాలు చెప్పారు. పరిశ్రమలో ఎంతోమంది వెంకటేష్ తీరుకు ఎంతగానో ఆకర్షితులై ఆయనను ఆదర్శంగా పొందుతున్నారన్నారు. ఈ ఏడాది సంక్రాంతికి విడుదలైన సంక్రాంతికి విడుదల వస్తున్నాం సంచలన వసూళ్లు చేసి నిర్మాతలకు భారీ లాభాలు తీసుకొచ్చిందని బాలు చెప్పారు. వచ్చే సంక్రాంతికి ఒక ముఖ్య ప్రధాన పాత్రలో మన శంకర్ వర ప్రసాద్ చిత్రం అలాగే రానున్న వేసవిలో ఆదర్శ కుటుంబం (ఎకె 47) అనే సినిమా వస్తున్నట్లు బాలు చెప్పారు. అనంతరం క్యాలెండర్ ఆవిష్కరించి వెంకటేష్ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. 14న హీరో రాణా, 24న విక్టరీ వెంకటేష్ సోదరుడు సురేష్ బాబు పుట్టిన రోజు వేడుకలను కూడా నిర్వహిస్తామని బాలు చెప్పారు. ఈ కార్యక్రమంలో విక్టరీ వెంకటేష్ అభిమానులు నాగేశ్వరరావు, సత్యనారాయణ, సత్తిబాబు, రాజు, కిషోర్, కూర్మా రావు, అన్నవరం, నిజాం, అప్పారావు, దుర్గ, గంగ రాజు తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక

# జిల్లాలో యూరియా సరఫరా పై కఠిన నిబంధనలు

## రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు - జిల్లా సహకార అధికారి ఎం వెంకట రమణ






**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 13:** తూర్పు గోదావరి జిల్లాలో యూరియా పంపిణీలో ఎటువంటి ఇబ్బందులూ లేకుండా, రైతులు క్యూ లైన్లలో నిలబడాల్సిన పరిస్థితి రాకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా సహకార అధికారి ఎం వెంకటరమణ పీఏసీఎస్ ల సీఈఓలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడం జరిగిందని జిల్లా సహకార అధికారి ఎం వెంకట రమణ శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. జిల్లాలోని 107 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల సీఈఓలకు ఈ మేరకు అవగాహనా కల్పించామని తెలిపారు.

**యూరియా పంపిణీ సందర్భంలో తప్పనిసరిగా అమలు చేయాల్సిన విధి విధానాలపై ఆదేశాలు..**

యూరియా సరఫరా సమయంలో రైతులు నిలబడే క్యూ లైన్ల వద్ద నీడ, తాగునీరు, కుర్చీలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. రైతులు లైన్లలో ఎక్కువ సేపు వేచి ఉండాల్సిన అవసరం లేకుండానే, వ్యవసాయ సహాయకులు (వీఏఏ), మండల వ్యవసాయ అధికారులు (ఎంఏఓ) ఇచ్చిన స్లిప్ ఆధారంగా రైతు సేవా కేంద్రాల వారీ దశల వారీగా పంపిణీ చేయాలన్నారు.

పంట నమోదు వివరాల ప్రకారం ప్రతి పీఏసీఎస్ లో రిజిస్టర్ తప్పని సరిగా ఉండాలని చెప్పారు. అవసరమైతే రైతు సేవా కేంద్రం వద్దనే నేరుగా యూరియా పంపిణీ చేయాలని చెప్పారు.

యూరియా సరఫరా జరిగే సమయంలో ఎంఏఓ, వీఏఏ సంఘంలో తప్పని సరిగా హాజరు కావాలి, వారి సమక్షంలోనే పంపిణీ జరగాలని చెప్పారు. రైతులు అవసరానికి మించి ఒకేసారి పెద్ద మొత్తంలో యూరియా కొనుగోలు చేయవద్దని సలహా ఇచ్చారు.

**జిల్లాలో యూరియా కొరత లేదు..**

ప్రస్తుతం తూర్పు గోదావరి జిల్లాలో యూరియా కొరత ఏ మాత్రం లేదని, వరి నాటు ప్రక్రియ కూడా ఇంకా పూర్తిగా వేగం అందుకోలేదని, కాబట్టి రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని జిల్లా సహకార అధికారి స్పష్టం చేశారు.

**పీఏసీఎస్ ల్లో ఆర్థిక క్రమశిక్షణ-కఠిన అమలు**

సదస్సులో పీఏసీఎస్ లలో రుణాల పంపిణీపై కూడా కఠిన నిబంధనలు విధించబడ్డాయని తెలిపారు. అన్ని రుణాలు కేవలం అకౌంట్ పేయి చెక్స్ ద్వారానే జారీ చేయాలన్నారు. పంట రుణాల కోసం పే ఆర్డర్స్, ఎల్టీ రుణాల కోసం బేరర్ చెక్స్ జారీని తక్షణమే నిలిపివేయాలన్నారు.

**నగదు రూపంలో రుణాల పంపిణీ పూర్తిగా నిషేధం..**

లబ్ధిదారుల నుంచి ఖాళీ వోచర్లు, ప్రామిసరీ నోట్స్, ఖాళీ సంతకం పత్రాలు సేకరించడం పూర్తిగా నిషేధం అన్నారు.

అన్ని పీఏసీఎస్ లు ఈ- పీఏసీఎస్ సాఫ్ట్‌వేర్ ద్వారా పూర్ణ స్థాయి కంప్యూటరీకరించిన అకౌంటింగ్ నిర్వహించాలని తెలిపారు. రోజూ వారీగా తప్పనిసరిగా డే ఎండ్ క్లోజింగ్ చేయాలని, ఈ ఆదేశాల అమల్లో ఏవైనా వ్యత్యాసాలు ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని డీసీఓ ఎం వెంకట రమణ హెచ్చరించారు.



# విద్యార్థిని హఠాన్మరణం

**రామచంద్రపురం(మనసులో మాట) డిశంబరు 13..** తరగతి గదిలో పాఠాలు వింటూ ఆకశ్మాత్తుగా కింద పడిపోయిన పదవ తరగది చదువుతున్న ఒక విద్యార్థిని మృతి చెందిన సంఘటన విషాదాన్ని నింపింది. రాయవరం మండలం పసలపూడికి చెందిన నల్లమిల్లి వెంకటరెడ్డి, సుజాతల కుమార్తె సిరి(14) స్థానిక వివేకనందా ఇంగ్లీషు మీడియ స్కూల్‌లో 10వ తరగతి చదువుతుంది. తరగతి గదిలో ఉండగా ఉన్నట్టుండి బెంచ్ మీద నుంచి కిందకు వాలిపోయింది. గమనించి ఉపాధ్యాయులు హుటా హుటిన ఒక ప్రవేటు ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే విద్యార్ధిని సిరి మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న ఎస్సై ఎస్ నాగేశ్వరరావు పాఠశాలలోని సీసీ టీవీ ఫుటేజీలను సేకరించారు. సిరి మృతదేహాన్ని స్థానిక ఏరియా ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తుచేస్తున్నారు. పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి బి సిద్ధూ ఏరియా ఆసుపత్రికి చేరకుని మృతదేహాన్ని సందర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

## డివిజన్ స్థాయి ఉపాధ్యాయుల ఆటల పోటీలు అనపర్తి లో

# ప్రారంభం

### ప్రారంభించిన తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొవ్వూరి శ్రీనివాసరెడ్డి



**అనపర్తి (మనసులో మాట) డిసెంబరు 13:** రాజమహేంద్రవరం డివిజన్ స్థాయి ఉపాధ్యాయుల ఆటల పోటీలు అనపర్తి బాలుర హైస్కూల్లో, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొవ్వూరి శ్రీనివాస్ రెడ్డి ( దత్తుడు శ్రీను) పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ మల్లిడి పార్వతి మరియు కూటమి సభ్యులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అనపర్తి ఎం ఈ ఓ సత్తిరెడ్డి, పాఠశాల హెడ్ మాస్టర్ పులగం వెంకటరెడ్డి, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయ సంఘం అధ్యక్షుడు కె.వి. రమనారావు, ఇ ల్లపల్లి హెడ్ మాస్టర్ పప్పు శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఇవాళ జరిగిన క్రికెట్ మ్యాచ్ లలో మొదటి మ్యాచ్లో రాజమండ్రి అర్బన్ మండలం, అనపర్తి మండలం పై విజయం సాధించింది. 3వ మ్యాచ్లో రంగంపేట మండలం రాజమండ్రి రూరల్ మండలం సీతానగరం మండలం పై విజయం సాధించింది. మూడో మ్యాచ్లో రంగంపేట మండలం బిక్కవోలు మండలం పై విజయం సాధించింది. మహిళా ఉపాధ్యాయుల విభాగం, త్రో బాల్ పోటీలలో రంగంపేట ప్రథమ స్థానం కోరుకొండ మండలం స్థానం సాధించాయి, మరో రెండు రోజులు పాటు పోటీలు కొనసాగుతాయని డివిజన్ కోఆర్డినేటర్ పడాల శ్రీనివాస్ రెడ్డి తెలియజేశారు.

# జీవిత భీమా సంస్థలో ఎం.డీ.ఆర్. టి.అర్హత సాధించిన అశోక్ రెడ్డి



**అనపర్తి (మనసులో మాట) 13:** పట్టుదల ఉంటే జీవితంలో ఏ రంగంలోనైనా లక్ష్యాన్ని సాధించవచ్చని, అనపర్తి మండలం కొప్పవరం గ్రామానికి చెందిన ఎల్ఐసీ ఏజెంట్ నల్లమిల్లి అశోక్ రెడ్డి నిరూపించారు. భీమా పాలసీలను వివరించి తద్వారా కలిగే ప్రయోజనాలను ప్రచారం ద్వారా నిర్వహించి, ప్రజలను చైతన్యవంతుగా చేసి అత్యధికులను పాలసీదారులుగా చేసిన, అశోక్ రెడ్డి ఆదర్శంగా నిలిచారు. ఏజెంట్ గా బాధ్యతలు స్వీకరించి అనతికాలంలో గుర్తింపు పొందారు. చిన్నారులకు, మహిళలకు, రైతులకు ప్రయోజనం కలిగే పాలసీలను సోషల్మీడియా ద్వారా వివరించి పలువురికి మార్గదర్శకంగా నిలిచారు. ఎండీఆర్ టి(యూఎస్ఏ) అర్హత సాధించిన సందర్భంగా, అశోక్ ని రామచంద్రపురం బ్రాంచ్ మేనేజర్ కిషోర్, డెవలప్మెంట్ ఆఫీసర్ కర్రి వెంకటరెడ్డిలు అభినందించారు.

## కాకినాడ నగర అభివృద్ధిలో

# ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి

### - శాసనసభ్యులు వనమాడి కొండబాబు



**కాకినాడ (మనసులో మాట )డిసెంబర్ 13..** కాకినాడ నగర అభివృద్దే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పరిపాలన కొనసాగిస్తుందని, కాకినాడ నగర ప్రముఖుల సలహాలు సూచనలతో రాబోయే కాలంలో కాకినాడ నగరాన్ని మరింత అభివృద్ధి చేయడం జరుగుతుందని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. శనివారము స్థానిక సరోవర్ పోర్టుకో హెటల్ నందు నగర ప్రముఖులు, మేధావులు, వ్యాపార వర్గ నేతలు, నగరపాలక సంస్థ అధికారులతో కలిసి శాసనసభ్యులు వనమాడి కొండబాబు ఆత్మీయ సమావేశం నిర్వహించి వారి సలహాలు సూచనలు తీసుకున్నారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ ప్యారడైజ్ సిటీగా పిలవబడే కాకినాడ నగరాన్ని రాబోయే కాలంలో మరింత అభివృద్ధి పరచడం జరుగుతుందని, కాకినాడ నగర అభివృద్ధిలో నగర ప్రముఖులు, మేధావులు, వ్యాపార వర్గాలు భాగస్వామ్యమై సహకరించాలని, పారిశుధ్యం, ట్రాఫిక్, రోడ్, డ్రైనేజీ వ్యవస్థ తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా నగర ప్రముఖులు మాజీ పార్లమెంట్ సభ్యులు చిట్టూరి రవీంద్ర, కాకినాడ సిపోర్ట్స్ సీఈవో మురళీధరన్, గట్టి సత్యనారాయణ, వై డి రామారావు, గ్రంధి నారాయణరావు, తదితరులు కాకినాడ నగర అభివృద్ధి ప్రాణాలకులపై వారి సలహాలు సూచనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ ఎన్ వి వి సత్యనారాయణ, డాక్టర్ వద్రెవు రవి, డాక్టర్ ఆనంద్, బాదం సుందర్రావు, గాదం మహేష్, ఇంజనీర్ రాజశేఖర్, చోడే అనిల్, నెక్కంటి శ్రీనివాస్, మల్లిపూడి వీరు, జవహర్ అలీ, బచ్చు శేఖర్, వక్కలంక రామకృష్ణ, చిట్ల కిరణ్, లోటస్ సత్యకుమార్, జి మూర్తి, ఎస్ వి ఎం చంద్రశేఖర్, బచ్చు శేఖర్, హెల్త్ ఆఫీసర్ పృథ్వి చరణ్, ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## తూర్పు కాపులను కేంద్రం ప్రభుత్వం

# ఓబిసి రిజర్వేషన్ కల్పించేందుకు కృషి చేయాలి

### ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ ని కోరిన ఏలేశ్వరం తూర్పు కాపులు...



**ఏలేశ్వరం (మనసులో మాట) డిసెంబర్ 13..** ఏలేశ్వరం నగర పంచాయతీకి చెందిన తూర్పు కాపులు తూర్పు కాపు సంఘాల నాయకులు ప్రత్తిపాడు మండలం పెద శంకర్లపూడి లోని టీడీపీ కార్యాలయంలో శాసనసభ్యురాలు వరుపుల సత్య ప్రభ రాజా ని శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తూర్పు కాపులకు న్యాయ బద్ధంగా దక్కవలసిన ఓబీసీ రిజర్వేషన్లు ఇప్పటికీ పూర్తిగా అమలుకావడం లేదని, ఈ విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణ చర్యలు తీసుకునేలా తమ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే సత్య ప్రభ ని కోరారు. తూర్పు కాపుల ప్రతినిధులు వివరించిన సమస్యలను ఎమ్మెల్యే సత్య ప్రభ శ్రద్ధ గా విన్నారు. ఏలేశ్వరం ప్రాంతంలో తూర్పు కాపులు ఐక్యంగా కొనసాగేందుకు అవసరమైన కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అంతేకాకుండా, తూర్పు కాపుల సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి న్యాయమైన పరిష్కారం సాధించే దిశగా తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులతో పాటు తూర్పు కాపు సంఘాల పెద్దలు కూడా పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం లబ్దిదారులకు ఒక్కరోజు శిక్షణ



**కాకినాడ (మనసులో మాట )డిసెంబర్ 13..** ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం లబ్ధిదారుల కోసం ఎం.ఎస్. ఎం ఈ. డి. ఎఫ్. ఓ విశాఖపట్నం ద్వారా డిసెంబర్ శుక్రవారం కాకినాడ రూరల్‌లోని ఎంపీడీఓ హాల్‌లో ఒకరోజు అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు. అసిస్టెంట్ డైరెక్టర్ చంద్రమౌళి జంగం, పాల్గొన్నవారిని స్వాగతించారు. ఈ పథకం యొక్క లక్ష్యాలను వివరించారు. ముఖ్య అతిథి సి హెచ్ గణపతి జనరల్ మేనేజర్ జిల్లా పరిశ్రమల కేంద్రము కాకినాడ వారి విభాగ పథకాలను హైలైట్ చేశారు నైపుణ్యం సంస్థ అభివృద్ధికి లబ్ధిదారులను ఉపయోగించుకోవాలని కోరారు. ప్రత్యేక అతిథి ఎంపీడీఓ పి.సతీష్ కాకినాడ లబ్ధిదారులు అన్ని పథకం ప్రయోజనాలను పూర్తిగా ఉపయోగించుకోవాలని ప్రోత్సహించారు. డొమైన్ నిపుణులు రామ్ కుమార్ చిలుకూరి కొండేటి గంగాధర్, సాంప్రదాయ పరిమితులను దాటి ఎదగడానికి కళాకారులను ప్రేరేపించారు. ఐపిపిబి చీఫ్ మేనేజర్ వి.పి.సురేష్ క్యూఆర్ కోడ్ స్వీకరణను నొక్కిచెప్పారు మరియు కళాకారుల కోసం 36 క్యూఆర్ కోడ్‌లను రూపొందించారు.ఎల్ డి ఎం సిహెచ్. వెంకట ప్రసాద్ రుణ సంబంధిత సమస్యలను త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. చంద్రమౌళి జంగం రాబోయే పీఎం విశ్వకర్మ 2.0ని హైలైట్ చేశారు%ఎ% అన్ని లబ్ధిదారులకు శిక్షణను హామీ ఇచ్చారు.ఈ-కామర్స్, డిజిటల్ మార్కెటింగ్, ధర నిర్ణయ విధానం, ప్యాకేజింగ్, ఆర్థిక అక్షరాస్యత మరియు ఎం ఎస్ ఎం ఎల్ పథకాలపై సెషన్‌లు జరిగాయి.ఆదిత్య విశ్వవిద్యాలయం మరియు సి ఎఫ్ ఎల్ కాకినాడ నుండి రిసోర్స్ పర్సన్లు ఆచరణాత్మక ఇన్‌పుట్‌లతో పాల్గొనేవారిని నిమగ్నం చేశారు.టూల్‌కిట్‌లు, స్టైపెండ్‌లు మరియు రుణాలకు సంబంధించిన అంశాలను పీఎం విశ్వకర్మ నోడల్ ఆఫీసర్ స్పష్టం చేశారు.డిజిటల్ చెల్లింపులు, మార్కెట్ ట్రెండ్‌లు మరియు ఎంటర్‌ప్రైజ్ అభివృద్ధిపై లబ్ధిదారులకు మార్గనిర్దేశం చేశారు.

ఈ కార్యక్రమం పీఎం విశ్వకర్మ పథకం కింద అవకాశాలను అర్థం చేసుకోవడంలో కళాకారులకు మద్దతు ఇచ్చింది.పాల్గొనే వారు అవగాహన సెషన్‌లను అభినందించారు. సానుకూల అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

అన్ని ప్రముఖులు మరియు పాల్గొనేవారిని అభినందిస్తూ ధన్యవాదాలతో కార్యక్రమం ముగిసింది.



## కోరమాండల్ ఆధ్వర్యంలో

# నిత్యావసర సరుకులు పంపిణీ

**కాకినాడ( మనసులో మాట )డిసెంబర్ 13..** రమణయ్యపేట ఏపీఐఐసీ కాలనీ అడబాల ట్రస్ట్ కార్యాలయంలో కోరమాండల్ మహిళా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రాణాంతక వ్యాధిగ్రస్తులకు నిత్యవసర సరుకులు శనివారం పంపిణీ చేసారు . ఈ సందర్భంగా సంఘ అధ్యక్షురాలు గౌరీ మాట్లాడుతూ మానవత్వం అంటే తోటి వారి కష్టాలను తన కష్టాలుగా వారికి సహాయ సహకారాలు అందించడం అన్నారు. ఆ దిశగా ఎటువంటి ప్రతి ఫలం ఆశించకుండా ఆపదలో ఉన్న వారికి సహాయ సహకారాలు అందజేయడమే తమ కోరమాండల్ మహిళా సంక్షేమ సంఘం లక్ష్యమన్నారు. ప్రజల అవసరాన్ని గుర్తించి వారికి సహాయపడే వేదికగా కోరమాండల్ సంక్షేమ సంఘం సేవలు అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ కోశాధికారి శ్రీదేవి సభ్యులు లక్ష్మీ సృజన మోహిని కుమారి మాజీ సర్పంచ్ అడబాల రత్న ప్రసాద్, డాక్టర్ సువర్ణ రాజు నిమ్మకాయల వెంకటేశ్వరరావు చింతపల్లి సుబ్బారావు, బుద్ధరాజు సత్యనారాయణ రాజు ప్రసాద్ నాయుడు పాల్గొన్నారు.

# చలో కలెక్టరేట్ విజయవంతం చేయండి

### - కర్నాకుల




**గండేపల్లి (మనసులో మాట) డిసెంబర్ 13..** గండేపల్లి మండలం జడ్. రాగంపేట రెవెన్యూ గ్రామ పరిధిలోని సీలింగ్ భూమిని జెడ్. రాగంపేట, నీలాద్రి రావు పేట గ్రామాలలోని ఇల్లు లేని దళిత, ఇతర పేదలకు ఇళ్ల స్థలాలు గా ఇచ్చేవరకు పోరాడుదాం అని ఏపీ ఆర్ సి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు అన్నారు. ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గండేపల్లి మండలం, జెడ్ రాగంపేట గ్రామంలో ఇళ్ల స్థలాలు పోరాట కమిటీ సమావేశం సంఘం జిల్లా నాయకులు కే రామలింగేశ్వర అధ్యక్షతన సమావేశం జరిగింది. అనంతరం ఆందోళన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ఏపీ ఆర్ సి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ ఇళ్ల స్థలాలు ఇస్తున్నామని ప్రభుత్వం ప్రచారం చేసుకుంటుందని, క్షేత్రస్థాయిలో ప్రజలకు ఇళ్ల స్థలాలు ఇచ్చిందేమీ లేదని విమర్శించారు. అద్దె ఇళ్లల్లో, రోడ్డు, కాలువలు వారన గుడిసెలు వేసుకుని అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ జీవిస్తున్నారన్నారు. జడ్. రాగంపేట గ్రామ రెవెన్యూ పరిధిలో సర్వేనెంబర్204 లో సుమారు 12 ఎకరాల భూమి నిరుపేయంగా ఉందని , ఆ భూమిని భూస్వాములు కబ్జా చేసే ప్రయత్నాలు చేస్తున్నారని, ఆ కబ్జాలు ను అరికట్టి, ఆ భూమిని జడ్. రాజంపేట, నీలాద్రి రావు పేట గ్రామాలకు చెందిన ఇల్లు లేని దళిత, ఇతర పేదలకు ఇళ్ల స్థలాలుగా కేటాయించాలని ప్రభుత్వాన్నికి విజ్ఞప్తి చేశారు. ఇళ్ల స్థలాల పోరాట సాధనలో భాగంగా రేపు సోమవారం చలో కాకినాడ కలెక్టరేట్ కార్యక్రమాన్ని నిర్వహించే పి జి ఆర్ ఎస్ లో కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వనున్నట్లు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏపీ ఆర్ సి ఎస్ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు వల్లూరి రాజబాబు, జిల్లా నాయకులు కే రామలింగేశ్వర రావు, ఏఐఎఫ్ టు యు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మడికి సత్యం, , పోరాట కమిటీ నాయకులు లోవరాజు, శ్రీమంతుల అప్పారావు, ఆనందరావు, బత్తెన రమణ, దూల వీరబాబు, శ్రీమంతుడు తన రాజు, సిరికోటి రమణ, పెందుర్తి లోవరాజు తదితరులు నాయకత్వం వహించారు.

# స్క్రబ్ టైఫస్‌పై ఎటువంటి అపోహాలు వద్దు

### -జిల్లాలో వ్యాప్తి లేదు - సకాలంలో గుర్తిస్తే పూర్తిగా నయమవుతుంది

### -జిల్లా వైద్య ఆరోగ్య అధికారి కే వెంకటేశ్వర రావు

**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 13:** “స్క్రబ్ టైఫస్” పై ప్రజల్లో అపోహాలు, అనవసర భయాందోళనలు ఏర్పడకుండా ఉండేందుకు వాస్తవ పరిస్థితిపై జిల్లా వైద్య ఆరోగ్య శాఖ తరపున స్పష్టీకరణ ఇవ్వడం జరిగిందని డీఎంహెచ్ఓ డాక్టర్ కే వెంకటేశ్వర రావు తెలిపారు. సామాజిక మాధ్యమాల్లో, కొన్ని పత్రికల్లో ప్రచురితం అవుతున్న వార్తలు నేపథ్యంలో ప్రజలకి అవగాహన కల్పించడం కోసం సంబంధిత వివరాలు తెలియజేస్తున్నానని తెలిపారు. తూర్పు గోదావరిజిల్లాలో ఇప్పటి వరకు మూడు (3) స్క్రబ్ టైఫస్ కేసులు మాత్రమే గుర్తించబడ్డాయని, అవి కూడా సాధారణ ఆరోగ్య పరీక్షలలో భాగంగా నిర్ధారణ అయినవేనని డాక్టర్ కే వెంకటేశ్వర రావు తెలియజేశారు. జిల్లాలో ఎక్కడా స్క్రబ్ టైఫస్ వ్యాప్తి పరిస్థితి లేదని ఆయన స్పష్టం చేశారు. స్క్రబ్ టైఫస్ అనేది ఒక వ్యక్తి నుంచి మరొక వ్యక్తికి వ్యాపించే వ్యాధి కాదని, ఇది ఒక జూనోటిక్ వ్యాధి కాగా ప్రధానంగా పొదలు, గడ్డి ప్రాంతాల్లో నివసించే నల్లి లార్వా (చిగ్గర్ మైట్స్) కాటు ద్వారా మాత్రమే మనుషలకు సంక్రమిస్తుందని తెలిపారు. సాధారణ స్పర్శ, దగ్గు, తుమ్ము, మాట్లాడటం ద్వారా ఈ వ్యాధి వ్యాపించదని డాక్టర్ కే వెంకటేశ్వర రావు వివరించారు. ఈ నేపథ్యంలో తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ఆదేశాల మేరకు జిల్లా యంత్రాంగం పూర్తిగా అప్రమత్తంగా ఉండి, ప్రజల్లో అవగాహన కల్పించే దిశగా పలు ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. సంబంధిత శాఖలన్నీ సమన్వయంతో పనిచేస్తూ నివారణ చర్యలను క్షేత్ర స్థాయిలో అమలు చేస్తున్నామన్నారు.

అందులో భాగంగా పంచాయతీ రాజ్ శాఖ ద్వారా గ్రామాలు, కాలనీల్లో పరిసరాల పరిశు భ్రత, ఘన- సేంద్రియ వ్యర్థాల సక్రమ నిర్వహణ చర్యలు చేపడుతున్నామని తెలిపారు. వ్యవసాయ శాఖ ద్వారా పొలాలు, పొదలు, గడ్డి ప్రాంతాల్లో బుష్ క్లియరెన్స్, ఫీల్డ్ శానిటేషన్ చర్యలు చేపట్టి ఎలుకల నివాస ప్రాంతాల నిర్మూలన జరుగుతోందని, పశుసంవర్ధక శాఖ ద్వారా పశువుల షెడ్లు, గోదాముల్లో పరిశుభ్రతతో పాటు ఎలుకల నియంత్రణ చర్యలు అమలు చేస్తున్నట్లు డాక్టర్ కే వెంకటేశ్వరరావు తెలియజేశారు. గుర్తించబడిన మూడు స్క్రబ్ టైఫస్ కేసులూ ప్రస్తుతం స్థిరమైన ఆరోగ్య పరిస్థితిలో ఉన్నాయని, సకాలంలో చికిత్స అందడంతో వారు వేగంగా కోలుకుంటున్నారని తెలిపారు. స్క్రబ్ టైఫస్‌ను తొలి దశలో గుర్తిస్తే చికిత్స చాలా సులభమై పూర్తిగా నయం అవుతుందన్నారు.

ప్రజలు అనవసరంగా భయపడకుండా, ముఖ్యంగా ఐదు రోజులకు మించి జ్వరం కొనసాగితే లేదా శరీర నొప్పులు, తలనొప్పి, చర్మంపై నల్లటి మచ్చలు కనిపిస్తే వెంటనే సమీపంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్సీ) లేదా ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాలని సూచించారు. జిల్లాలో పరిస్థితిని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ నిరంతరం పర్యవేక్షిస్తోందని, ప్రజలు వదంతులు నమ్మకుండా అధికారిక సమాచారాన్ని మాత్రమే విశ్వసించాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ కే వెంకటేశ్వర రావు విజ్ఞప్తి చేశారు.

### జగ్గంపేట లో ఘనంగా

# అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం



**జగ్గంపేట (మనసులోమాట) డిసెంబరు 13..** వందన యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో పులి ప్రసాద్ అధ్యక్షతన జరిగిన అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం పురస్కరించుకొని శనివారం కాపు కల్యాణ మండపంలో నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న విభిన్న ప్రతిభావంతులను ఒక వేదికగా జగ్గంపేట కాపు కల్యాణ మండపంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.వందన యూత్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు పులి ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్, ఐ.ఈ కోఆర్డినేటర్ గిరి ప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ శరీరంలో తల నుండి కాళ్ల వరకు అన్ని భాగాలు బాగా ముఖ్యము 1992 నుండి ప్రతి సంవత్సరం ఐక్యరాజ్యసమితి డిసెంబర్ మూడో తారీకు నుండి 12 వ తారీకు వరకు అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం జరుపుకుంటారు వీరి కోసం ప్రభుత్వం ఒక ప్రత్యేకమైనటువంటి చట్టం కూడా తీసుకొచ్చింది వారి పట్ల ఎవరైనా అవమానంగా మాట్లాడిన ఇబ్బంది కలిగించిన చర్యలు తీసుకోవాలని చట్టం చెబుతుంది.ప్రభుత్వం విభిన్న ప్రతిభావంతులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని తల్లి తండ్రి పిల్లలను క్రమం తప్పకుండా భవిత పాఠశాలల కు పంపించాలని తెలియజేశారు. ఈ సందర్భంగా విభిన్న ప్రతిభావంతుల్లో ఈరోజు బాగా చదువుకుని ప్రభుత్వ ఉన్నత స్థానంలో ఉన్న వారిని ఈ కార్యక్రమానికి పిలిచి వారి అనుభవాలను పిల్లలకు తెలియజేస్తూ చక్కని సూచనలు ఇచ్చారు.అలాగే ప్రభుత్వరంగంలో పని చేస్తున్నవారికి థామస్ అల్వా ఏడిషన్ లైఫ్ టైం ఎచీవ్ మెంట్ అవార్డు మరియు సేవరత్న అవార్డు లు అందించారు అలాగే భవిత స్కూల్లో పనిచేస్తున్న టీచర్స్ కి,ఆయాలకు శాలువాలతో సన్మానించి చీరలు,మరియు షీల్డ్ లు ఇచ్చి సన్మానించారు. గిర్రెడ్డి భాను విద్యార్థులకు ఫీల్డ్ బహుకరించారు రామచంద్ర హాస్పిటల్ అధినేత డాక్టర్ పి సుబ్రహ్మణ్యం భవిత పిల్లలను ఉద్దేశించి మాట్లాడుతూ పిల్లలకు ఎటువంటి వైద్య సౌకర్యాలు కావలసిన ఉచితంగా చేస్తామని తెలియజేశారు పిల్లలను ఏ విధంగా జాగ్రత్తగా చూసుకోవాలో సూచనలు సలహాలు ఇచ్చారు అనంతరం విద్యార్థులకు తల్లిదండ్రులకు భోజనాలు ఏర్పాటు చేసారు.ఈ కార్యక్రమం లో స్వచ్ఛందం సేవకురాలు భాను రెడ్డి, కురుమల్ల నాగేశ్వరావు, మల్లిశాల సురేష్,తుమ్మల ఫణి,గంధం శ్రీను, కనకరాజు, కాయల మణికంఠ, గోకేడ పండు,గంధం వంశీ, తదితరులు పాల్గొన్నారు





### రాజమండ్రి అంటే సీఎం చంద్రబాబు కు

# ఎప్పుడూ చిన్న చూపే

### -బీసీవై పార్టీ సీనియర్ నేత అత్తిలి రాజు

**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 13:** కూటమి ప్రభుత్వానిది పూర్తిగా మాటల మోసమేనని, రాజమండ్రిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి ఎప్పుడూ చిన్న చూపే అని బీసీవై పార్టీ సీనియర్ నేత అత్తిలి రాజు ధ్వజమెత్తారు. ఈ మేరకు ఆయన శనివారం ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. ప్రజలకు అభివృద్ధి పేరుతో హామీల మోత మోగించిన కూటమి ప్రభుత్వం, అధికారంలోకి వచ్చిన తర్వాత మాటలకే పరిమితమై చేతల్లో మాత్రం పూర్తిగా విఫలమైందని పేర్కొన్నారు. పుష్కరాలకు ముహూర్తాలు పెట్టడం తప్ప, అవసరమైన పనులకు ఇప్పటి వరకు ఒక్క అడుగు కూడా ముందుకు వేయకపోవడం ఈ ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమన్నారు. రాజమండ్రి అంటే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి ఎప్పుడూ చిన్న చూపేనని, ఉభయగోదావరి ప్రజలను రాజకీయంగా ఉపయోగించుకుని, అవసరం తీరగానే విస్మరించే ధోరణి చంద్రబాబు నాయుడిదని విమర్శించారు. ఈ విషయాన్ని ఇప్పటికే ఇక్కడ ప్రజలకు బాగా గ్రహించారన్నారు. ప్రకటనలు ఉన్నాయి, క్యాబినెట్ సమావేశాలు ఉన్నాయి, ప్రెస్ మీట్లు ఉన్నాయి, కానీ ప్రజలకు కనిపించేది అభివృద్ధి కాదు.. మోసమే అన్నారు. ఇది పాలన కాదు%ౌ %ప్రజల ఓపికను పరీక్షించే మాటల రాజకీయ నాటకమని ధ్వజమెత్తారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం నిద్ర విడిచి లేచి, రాజమండ్రి ప్రజలకు నిజమైన అభివృద్ధి చూపించాలని కోరారు. లేకపోతే ప్రజలే ఈ ప్రభుత్వానికి
తగిన రాజకీయ బుద్ధి చెబుతారని అత్తిలి రాజు ఆ ప్రకటనలో హెచ్చరించారు.




### లేబర్ కోడ్స్ రద్దు కోసం

# ఐక్య పోరాటాలు చేయాలి

### - సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి వి గోపాల్ గౌడ

**విజయవాడ డిసెంబర్ 13:(మనసులో మాట):** రాజ్యాంగ విరుద్ధమైన, కార్మిక వర్గానికి నష్ట దాయకమైన లేబర్ కోడ్స్ కు వ్యతిరేకంగా కార్మిక వర్గం ఐక్యంగా ఆందోళనలు చేపట్టాలని సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి వి గోపాల్ గౌడ సందేశమిచ్చారు. ఢిల్లీ రైతాంగ పోరాట స్ఫూర్తి తో ముందుకు సాగాలన్నారు. శనివారం విజయవాడ మాకినేని బసవ పున్నయ్య విజ్ఞాన కేంద్రంలో సిఐటియు అఖిలభారత మహాసభల సందర్భంగా సిఐటియు- ఎంబివికే ఆధ్వర్యంలో సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు ఏవి నాగేశ్వరరావు అధ్యక్షతన సదస్సు జరిగింది .ఈ సదస్సులో గోపాల్ గౌడ ప్రసంగిస్తూ వంద సంవత్సరాల క్రితం కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను పెట్టుబడి దారులకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్స్ తీసుకువచ్చిందని లేబర్ కోడ్స్ రద్దు కోసం కార్మిక వర్గం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కార్మికులకు సంఘం పెట్టుకునే హక్కు, సమ్మె చేసే హక్కు, బేర సారాలు ఆడే హక్కు లేకుండా లేబర్ కోడ్స్ తయారు చేశారని అన్నారు .కార్మికులకు ఎటువంటి భద్రత భవిష్యత్తులో ఉండదని పేర్కొన్నారు. ప్రభుత్వాలు కార్పొరేట్ల సేవల తరిస్తున్నాయని అన్నారు. జాతీయ కనీస వేతనం 178 రూపాయలు రోజుకి ఎలా సరిపోతుంది అన్నారు. పెరుగుతున్న ధరలు కార్మికుల్ని తీవ్ర ఇబ్బందులు పాలు చేస్తున్నాయని పేర్కొన్నారు. కార్మికుల యూనియన్ల ను ఇష్టారాజ్యంగా రద్దు చేయడానికి చట్టం చేశారని,సంఘటిత శక్తి హక్కు లేకుండా చేస్తున్నారని కొత్త హక్కులు కల్పించకపోగా ఉన్న హక్కులు కాల రాస్తున్నారని లేబర్ కోడ్స్ మీద పార్లమెంట్లో చట్టసభల్లో చర్చలు జరగడం లేదని, ఎంపీలు, ఎమ్మెల్యేలు ప్రజల ప్రతినిధులు కాదని పార్టీల ప్రతినిధులని ఆయన ఎద్దేవా చేశారు. పేదల, కార్మికుల ప్రతినిధులను చట్ట సభలకు పంపితేనే సమస్యలు చర్చలకు నోచుకుంటా యన్నారు. పారిశ్రామిక వివాదాల చట్టాన్ని పారిశ్రామిక సంబంధాలు కోడ్ గా మార్చి దాంట్లో ఉన్న సారం తీసేసారని అన్నారు. వెల్ఫేర్ కోడ్ కార్మికులకు వెల్ఫేర్ లేకుండా చేస్తుందన్నారు .రాజ్యాంగం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులకు భిన్నంగా లేబర్ కోడ్స్ తీసుకువచ్చారని ఇది యాజమాన్యాల లాభాల కోసమని అన్నారు సంక్షేమ బోర్డులు ఉండవని చెప్పారు మహిళల సాధికారత గురించి ప్రభుత్వం గొప్పలు చెప్తుందని ఆచరణలో మహిళలకి సమాన పనికి సమాన హక్కు చట్టం 1976 ఈ లేబర్ కోడ్లో రద్దు చేస్తారన్నారు .రాత్రిపూట మహిళల్ని బలవంతంగా నైట్ షిఫ్ట్ చేయించుకోవచ్చని చట్టాలు చేశారని అన్నారు పని గంటలు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వాలు చట్టాలు చేశాయని, ఎనిమిది గంటల పని కోసం కార్మిక వర్గం శతాబ్ద కాల క్రితం కొట్లాడి సాధించుకున్న హక్కుని లేకుండా చేస్తున్నారన్నారు . కార్మిక వర్గం వల్లే ఉత్పాదకత పెరిగి దేశం అభివృద్ధి చెందుతుందని కానీ లేబర్ కోడ్స్ వల్ల కార్మికులు బానిసలుగా మారతారని పేర్కొన్నారు కార్మిక చట్టాలు అమలు కోసం లేబర్ కోడ్స్ రద్దు కోసం కార్మిక వర్గం సమైక్య పోరాటాలకు పూనుకోవాలన్నారు సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఏవి నాగేశ్వరావు మాట్లాడుతూ లేబర్ కోడ్స్ రద్దు కోసం దేశవ్యాప్తంగా గత ఐదు సంవత్సరాలుగా పోరాడుతున్నామని ఫిబ్రవరిలో కేంద్ర కార్మిక సంఘాలు సమ్మె పోరాటానికి సమర శంఖం పూరించాయని అన్నారు డిసెంబర్ 31 నుండి జనవరి 4వ తేదీ వరకు %ఎ్టబ% జాతీయ మహాసభలు విశాఖపట్నంలో జరుగుతున్నాయని, జనవరి 4న జరిగే బహిరంగ సభకు లక్షలాది మంది తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు .ఈ సదస్సులో సిఐటియు రాష్ట్ర కార్యదర్శులు ధనలక్ష్మి, ముజఫర్ అహ్మద్ దయా రమాదేవి సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు పి అజయ్ కుమార్ సిఐటియు ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు ఏ వెంకటేశ్వరరావు సిఐటియు జిల్లా నాయకులు కే దుర్గారావు ఈ.వీ నారాయణ ఎన్ నాగేశ్వరరావు ఎన్ సి హెచ్ సుప్రజ, ఏ కమల ఐసీఇయూ మచిలీపట్నం డివిజన్ కార్యదర్శి కే కిషోర్ కుమార్ బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయిస్ యూనియన్ సీనియర్ నాయకులు పి అశోక్ బాబు ,బాలాజీ , వి రవికుమార్, ఏపీ ఎమ్మెస్ ఆర్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

### ఓఎన్జీసీ పరిహారం ఇచ్చేవరకు

# ఆందోళన విరమించం

- ఆందోళన చేస్తున్న పట్టించుకోరా... - రాజకీయ పార్టీలు తమ వైఖరిని వెల్లడించాలి
- 61వ రోజు ఆందోళనలో పెద్ద ఎత్తున హాజరైన ప్రజలు
- నాలుగు గ్రామాల ప్రజలకు న్యాయం చేయాలని వినతి



**యానాం (మనసులో మాట), డిసెంబర్ 13:** తమ ప్రాంతంలో చమురు సంస్థలు రిలయన్స్, ఓఎన్జిసి పైప్ లైన్ల కారణంగా నష్టపోతున్న తమకు పరిహారం అందించాలని కోరుతూ పెద్ద ఎత్తున ఆందోళన చేస్తున్నారు. యానాం శివారు ప్రాంతమైన దరియాల తిప్పలో గత రెండు నెలలుగా నిరాహార దీక్షలు చేపట్టారు. ఇదేక్షలు శనివారం నాటికి 61వ రోజుకు చేరుకున్నాయి. చమురు సంస్థల కార్యాకలపాలతో నష్టపోతున్న నాలుగు గ్రామాల ప్రజలకు వెంటనే పరిహారం అందించాలని, పరిహారం ఇచ్చేవరకు ఆందోళన విరమించేదే లేదని పెద్ద ఎత్తున ఆందోళన చేశారు. ఆందోళనలో దరియాల తిప్ప, బాలయోగి కోలనీ, సితారామనగర్, దోమ్మేటి వారి పేట నాలుగు గ్రామాల ప్రజలు ఈ ఆందోళనలో అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొని నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా నాలుగు గ్రామాల పెద్దలు మాట్లాడుతూ ఆగస్టు 22న ఓఎన్జిసి పైప్ లైన్ లీకైన ఘటన జరిగినప్పటి నుండి గ్రామస్తుల్లో తీవ్ర భయాందోళన కలుగుతుందని వాపోయారు. చమురు సంస్థల కాలుష్యం వల్ల స్థానికంగా ఉన్న నాలుగు గ్రామాల ప్రజలకు అనారోగ్యం సమస్యలతో ఆసుపత్రిలు చుట్టూ తిరిగి సతమతమవుతున్నామని అన్నారు. ఆరు డిమాండ్లను పరిష్కరించాలని తమకు కూడా నష్టపరిహారం ఇవ్వాలని గత 61 రోజుల నుండి గ్రామాల వారిగా దరీయాల తిప్పలో దీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. చమురు సంస్థలు కార్యకలాపాలతో సమీపాన్ని ఉన్న నాలుగు గ్రామాలు ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కానీ ఇప్పటివరకు తమ నాలుగు గ్రామాల ప్రజలకు ఎటువంటి నష్టపరిహారం అందలేదని అన్నారు. చమురు సంస్థలు తక్షణమే తమ సమస్యలు పరిష్కరించి డిమాండ్లు ఒప్పుకుని పరిహారం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటివరకు చర్చలకే పరిమితమయ్యారు తప్ప సమస్యలు పరిష్కారంలో చొరవ చూపడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. చమురు సంస్థలు విడుదల చేసే సి ఎస్ ఆర్ నిధులను నాలుగు గ్రామాల అభివృద్ధికి వినియోగించాలన్నారు. ఆందోళన విరమించాలని పోలీసు అధికారులు ఒత్తిడి చేస్తున్నారని అన్నారు. తమ సమస్యలు పై చమురు సంస్థలు సానుకూలంగా స్పందించి అందులో కొన్ని డిమాండ్లు అయినా నెరవేర్చే వరకు ఆందోళన విరమించే పరిస్థితి లేదని, దీనికోసం ఎన్ని అడ్డంకులు అయినా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు. తమ న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించేందుకు స్థానిక నాయకులు, అధికారులు చొరవ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గిడ్ల చంద్రరావు, తిరుకోటి నాగేశ్వరరావు, మోకా నూకరాజు (బుజ్జి ) ,సబ్బతి శ్రీనివాసరావు, మెల్లం చిన్నా, చింతాకుల రామకృష్ణ,గెడ్డం వెంకట్రావు, ములపర్తి అప్పారావు, కర్నీడి అప్పారావు, మెల్లం నాగేంద్ర, ఇసుకపట్ల బ్రమం, నక్కా రాంబాబు గిడ్ల వెంకన్న తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం మహిళల పక్షపాతి

### ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం ద్వారా గ్యాస్ కనెక్షన్లు మహిళలకు ఎంతో ప్రయోజనం...

### ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ




**ఏలేశ్వరం (మనసులో మాట) డిసెంబర్ 13..** ఏలేశ్వరంలో ప్రధానమంత్రి ఉజ్వల యోజన 3.0 పథకం ద్వారా మంజూరైన గ్యాస్ కనెక్షన్లను ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ,జనసేన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మేడిశెట్టి బాబి,లబ్ధిదారులకు అందజేశారు.ఏలేశ్వరం ప్రత్తిపాడు మండలాలలో 500 మంది లబ్ధిదారులకు ఉచిత గ్యాస్ కనెక్షన్లను ఎమ్మెల్యే సత్య ప్రభ కూటమి పార్టీ శ్రేణులతో కలిసి పంపిణీ చేపట్టారు.ఈ మేరకు ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో మహిళల అభ్యున్నతికి పాటు పడటం జరుగుతుందని అన్నారు.మహిళా పక్షపాతి ప్రభుత్వం కూటమీ ప్రభుత్వమని ఆమె కొనియాడారు. నియోజకవర్గంలోని ఏ ఇంటిలో కూడా కట్టెల పొయ్య లేకుండా గ్యాస్ పొయ్య ఉండాలని లక్ష్యంతో ఎన్డీఏ ప్రభుత్వం ప్రతి ఇంటికి ఉచితంగా ఉజ్వల పథకం ద్వారా గ్యాస్ కనెక్షన్లను అందజేయడం జరుగుతుందని అన్నారు.మహిళలకు అధిక ప్రాధాన్యతను ఇస్తూ మహిళ అభ్యున్నతే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం నడుస్తుందని తెలియజేయడానికి మహిళలకు ఉచిత బస్సు,డ్వాక్రా రుణాల ద్వారా మహిళలు ఆర్థికంగా ఎదగడం,మహిళలకు ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు అందజేయడం జరుగుతుందని తెలియజేశారు.నియోజకవర్గ వ్యాప్తంగా శ్రీ లక్ష్మి రమణ భారత్ గ్యాస్ ఏలేశ్వరం, వైష్ణవి దేవి ఇండియన్ గ్యాస్ ప్రత్తిపాడు, సింధు ఇండియన్ గ్యాస్ శంకవరం,గ్యాస్ ఏజెన్సీల ద్వారా ఈ పథకం ద్వారా సుమారు 2 వేల మంది లబ్ధిదారులకు అందించనున్నామని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో ఖాదీ చిన్న పరిశ్రమల శాఖల వైస్ చైర్మన్ కొమ్ముల కన్నబాబు,బొదిరెడ్డి గోపి,అలమండ చలమయ్య,మూది నారాయణస్వామి,జ్యోతుల పెదబాబు,అమరాది,వెంకట్రావు, పెంటకోట మోహన్ సూతి భూరయ్య,బస్వా ప్రసాద్,కోనాల వెంకటరమణ పెంద్ర శ్రీను,ఎండగుడి నాగబాబు,బుద్ధ ఈశ్వరరావు,అవసరాల సూరి ప్రకాష్ రావు,నూకతాటి ఈశ్వరుడుజగతాపు సూరిబాబు,గట్టిం వెంకటరమణ,రెడ్డి రాజు,జొన్నాడ వీరబాబు,వైభోగుల సుబ్బారావు,మాగాపు వీరబాబు,కోరుకొండ నూకరాజు,తదితర కూటమిపార్టీ నాయకులు పాల్గొన్నారు.

# నియోజకవర్గాన్ని కాకినాడ జిల్లాలో విలీనం చేయాలి

### - ఎంపీ బోస్

### - మండల పరిషత్ ఏకగ్రీవ తీర్మానం






**రామచంద్రపురం(మనసులో మాట) డిశంబరు13..** రామచంద్రపురం నియోజకవర్గాన్ని కాకినాడ జిల్లాలో విలీనం చేయాలని రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్ చంద్రబోస్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈమేరకు మండల పరిషత్ సర్వ సభ్య సమావేశంలో సభ్యులు ఏకగ్రీవంగా తీర్మాణం చేశారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఎంపీపీ అంబటి భవానీ అధ్యక్షతన మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం జరిగింది.ఈ సందర్భంగా మండల పరిషత్ సభ్యులు మొత్తం కాకినాడ జిల్లాలో విలీనం చేయాలని డిమాండ్ చేస్తూ సమావేశాన్ని కొద్ది సేపు వాకౌవుట్ చేశారు. అనంతరం ఈ సమావేశానికి ముఖ్యతిధిగా విచ్చేసిన ఎంపీ బోస్ మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజల ఆకాంక్షల మేరకు రామచంద్రపురం రూరల్, కె.గంగవరం మండలం, రామచంద్రపురం మున్సిపాలిటీలను కాకినాడ జిల్లాలో విలీనం చేయాలనికోరారు. ప్రస్తుతం ఉన్న జిల్లా కేంద్రం అమలాపురం వెళ్లాలన్నా, లేదా పక్కన ఉన్న తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం వెళ్లాలన్నా సుమారుగా 60 కిలోమీటర్లు మేర ఇక్కడ ప్రజలు ప్రయాణం చేయాల్సి ఉందన్నారు. ఇటీవల స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి వాసంశెట్టి సుభాష్ రామచంద్రపురం డివిజన్ యధాతథంగా కొనసాగుతుందని చేసిన వాఖ్యలను కూడా పరిగణలోనికి తీసుకోవాలన్నారు. గత వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వంలో రైతులను అన్ని విధాలుగా ఆదుకున్నామని, ప్రస్తుత ప్రభుత్వం రైతులను ఆదుకోవటంలో నిర్లక్ష్యం వహిస్తుందని విమర్శించారు. క్రాప్ ఇన్సూరెన్సు, ఇన్ఫుట్ సబ్సిడీలను రైతులకు సమయానికి అందించిన ఘనత వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వానిదేనన్నారు. ఆర్బీకేల నుంచి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ధాన్యాన్ని కొనుగోలు చేసి గిట్టుబాటు ధరను అందించామని కాని ప్రస్తుత ప్రభుత్వంలో ధాన్యాన్ని కొనేవారు లేకుండా పోయారని, ఖరీఫ్ మాసూళ్లు పూర్తి కావస్తున్నా ఇప్పటికీ రైతుల వద్దనే ధాన్యం ఉంటుందన్నారు. వ్యవసాయాధికారులు వెంటనే చర్యలు తీసుకుని రైతుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఇన్సూరెన్సు ఎందుకు క్లయిమ్ చేయటం లేదని తహసీల్దార్, మండల వ్యవసాయాధికారులను ఎంపీ బోస్ ప్రశ్నించారు. ఈ సందర్భంగా మండలంలోని వేగాయమ్మపేట, అన్నాయిపేట, జగన్నాయకులపాలెం, వెంకటాయపాలెం, ఆదివారంపుపేట, సర్పంచ్‌లు నూతనంగా ప్రతిపాదన చేస్తున్న ద్రాక్షారామ నగర పంచాయితీలో తమ గ్రామ పంచాయితీలను విలీనం చేయవద్దని కోరారు. కొంత మంది సర్పంచ్‌లు మాట్లాడుతూ తహసీల్దార్ కార్యాలయంలో ఫ్యామిలీ సర్టిఫికెట్లు ఇవ్వటానికి డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ సందర్భంగా ఎంపీబోస్ మాట్లాడుతూ దీనిపై తహసీల్దార్ వెంటనే చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో జాయింట్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని స్పష్టం చేశారు. దీనిపై తహసీల్దార్ మృత్యుంజయరావు మౌనంగా ఉండటం ఆశ్చర్యాన్ని కలిగించింది. వైఎస్ ఎంపీపీ శాఖా బాబి, ఎంపీడీవో మంగా శివప్రసాద్, ఏఓ లాజర్ మండల పరిషత్ సిబ్బంది, అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక
రాయలసీమ
కర్నూలు | అనంతపురం
చిత్తూరు | కడప
ఆదివారం 14 డిసెంబర్ 2025 పేజీ : 16


# లోక్ అదాలత్ లో294 కేసులు పరిష్కారం

## - సీనియర్ సివిల్ జడ్జ్ వెంకటేశ్వర్లు



ధర్మవరం డిసెంబర్ 13 (మనసులో మాట) పట్టణములోని సీనియర్ జూనియర్ కోర్టులో జరిగిన లోక్ అదాల కార్యక్రమంలో 294 కేసులు పరిష్కారం అయ్యాయని సీనియర్ సివిల్ జడ్జ్ టి. వెంకటేశ్వర్లు, జూనియర్ సివిల్ జడ్జ్ నందిని, ఏడీఎం జూనియర్ సివిల్ జడ్జ్ వెంకట హరీష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ లోక్ అదాలతో రాజీకు తగ్గ కేసులు మాత్రమే పరిష్కరించడం జరిగిందని తెలిపారు. ఇందులో సివిల్ కేసులు 6, క్రిమినల్ కేసులు 281, పి ఎల్ సి కేసులు 7, మొత్తం విరిసి 294 కేసులను పరిష్కరించడం జరిగింది అన్నారు. షటిల్ అమౌంట్ గా 62 లక్షల 31 వేల 419 రూపాయలు రావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అధ్యక్షులు కరీం, సీనియర్, జూనియర్ న్యాయవాదులు, కోర్టు పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్లో సిఐలు ,ఎస్ఐలు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రారంభమైన ఆల్ ఇండియా ఓపెన్ చెస్ట్ టోర్నమెంట్



**ధర్మవరం డిసెంబర్ 13 (మనసులో మాట)** పట్టణములోని కొత్తపేటలో గల శ్రీ సీత రామాంజనేయ స్వామి కళ్యాణ మండపంలో డాక్టర్ నాగమణి మెమోరియల్ ఆల్ ఇండియా ఓపెన్ చేసి టోర్నమెంటులు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా టోర్నమెంట్ ప్రెసిడెంట్ చాంద్ భాషా మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఈశ్వరప్ప, యువర్ ఫౌండేషన్ అధ్యక్షుడు షీలా నాగేంద్ర, కార్యదర్శి జయరాం, డాక్టర్ బి.వి.సుబ్బారావు, పోలా ప్రభాకర్, పిఆర్వో రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం చాంద్ బాషా మాట్లాడుతూ ఈ టోర్నమెంట్కు 20036 మంది ఇచ్చేసి క్రీడాకారులు పాల్గొనడం జరిగిందని తెలిపారు. చెస్సును ముఖ్య అతిథిగా విచ్చేసిన ఈశ్వరప్ప ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ చెస్సు పోటీలు ఆదివారంతో ముగుస్తాయని, మంచి ప్రతిభ కనబరిచిన వారికి నగదు రూ .1,25,000 బహుమతి అందించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వంకదారి రామచంద్ర గుప్తా, కౌన్సిలర్ కేత లోకేష్, గర్రె రమేష్ బాబు, మల్లికార్జున గుప్తా, యువర్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో గౌరవ డాక్టరేట్ అందుకున్న నిడిమామిడి విష్ణు నారాయణం



**ధర్మవరం డిసెంబర్ 13 (మనసులో మాట)** పట్టణానికి చెందిన ప్రముఖ సామాజిక సేవకుడు నిడిమామిడి విష్ణు నారాయణకు ఢిల్లీలోని ఆర్ట్స్ అండ్ యూనివర్సిటీ వారు గౌరవ డాక్టరేట్‌ను ప్రధానం చేశారు. సామాజిక సేవ రంగంలో ఆయన చేసిన విశేష సేవలను గుర్తిస్తూ ఈ పురస్కారం లభించింది. చిన్నతనం నుంచే సేవాభావంతో ముందుకు వచ్చిన విష్ణు నారాయణం, శ్రీ సత్యసాయి జిల్లాలో ప్రత్యేకమైన సామాజిక కార్యకర్తగా గుర్తింపు పొందారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సంరక్షణను లక్ష్యంగా పెట్టుకుని అనేక ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించారు. అదేవిధంగా ఆర్థికంగా వెనుకబడిన వారికి ఉచిత శస్త్రచికిత్సలు చేయించడంతో ఎన్నో కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపారు. మధ్యతరగతి కుటుంబానికి చెందిన ఆయన, యువకుడిగా సమాజ సేవలో అడుగుపెట్టి, నిరంతర సేవా కార్యక్రమాలతో ప్రజల్లో విశేష గౌరవం సంపాదించారు. తనదైన శైలిలో ప్రజా సేవ అందిస్తూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న విష్ణు నారాయణానికి దేశ రాజధానిలో గౌరవ డాక్టరేట్ లభించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.



### జాతీయ లోక్ అదాలత్ నందు

## 1244 కేసులు పరిష్కారం

పలమనేరు డిసెంబర్ 13 (మనసులో మాట) : జాతీయ లోక్ అదాలత్ నందు 12 44 కేసులు పరిష్కారం అయినట్లు సీనియర్ న్యాయమూర్తి వావిలి ఆదినారాయణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేశవ్యాప్తంగా జరుగుతున్న జాతీయ లోక్ ఆదాలత్ అనేది కక్షిదారులకు మంచి సువర్ణ అవకాశమని తెలిపారు. ఈ జాతీయ లోక్ అదాలత్ అనేది ఇరువర్గాల కక్షిదారులు రాజీమార్గంలో కేసులను పరిష్కరించుకోవడానికి సుప్రీంకోర్టు నిర్ణయించిందని తెలిపారు. ఈ జాతీయ లోక్ అదాలత్ నందు ఇద్దరు పార్టీలు సమానంగా గెలుపొందినట్లు అవార్డును పొందవచ్చు అని తెలిపారు. ఈ యొక్క అవార్డు కాపీలు సుప్రీంకోర్టు జడ్జిమెంట్ తో సమానం అని తెలిపారు. కావున ఇరువర్గ పార్టీలు రాజమార్గమే రాజీమార్గంగా ఎన్నుకొని కోర్టు నందు పెండింగ్లో ఉన్న కేసులను పరిష్కరించుకోవాలని తెలిపారు. ఈ జాతీయ లోక్ అదాలత్ నందు మొత్తం 1244కేసులు పరిష్కరించబడ్డాయని తెలిపారు. ఇందులో సివిల్ కేసులు 16, క్రిమినల్ కేసులు1209 మరియు బ్యాంక్ రికవరీ కేసులు 19. ఈ మొత్తం కేసుల రికవరీ మొత్తం రూపాయలు1 కోటి 22 లక్షల 43 వేల 233 రూపాయలు. ఈ సమావేశంలో జూనియర్ సివిల్ న్యాయమూర్తి యం. లిఖిత, అడ్వకేట్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ యల్. భాస్కర్, సీనియర్ న్యాయవాదులు, బ్యాంకు మేనేజర్లు, పోలీస్ ఆఫీసర్లు, కోర్టు సిబ్బంది. తదితరులుపాల్గొన్నారు.

## ఉత్సాహ భరితంగా జరిగిన టీచర్స్ క్రికెట్ టోర్నమెంట్



**ధర్మవరం డిసెంబర్ 13 (మనసులో మాట)..** పట్టణంలోని ఆర్ డి టి స్టేడియంలో ధర్మవరం డివిజనల్ క్రికెట్ టీచర్స్ గవర్నమెంట్ ఉత్సాహపరితంగా కొనసాగింది. ఈ సందర్భంగా ఎంఈఓ గోపాల్ నాయక్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఈఓ రాజేశ్వరి దేవి పాల్గొనడం జరిగిందని తెలిపారు. డివిజన్లోని పీడీలు అందరూ పాల్గొని క్రికెట్ ను ఉత్సాహపరచడం జరిగిందన్నారు. మొదటి మ్యాచ్లో కనగానపల్లి-ముదిగుబ్బ తలపడగా ముదిగుబ్బ టీచర్స్ బృందం విన్నర్స్ గా నిలిచారు. తదుపరి రెండవ మ్యాచ్లో తాడిమర్రి -చెన్నై కొత్తపల్లి పోటీ పడగా విన్నర్గా తాడిమర్రి వారు గెలవడం జరిగిందన్నారు. మూడవ మ్యాచ్లో ధర్మవరం-బత్తలపల్లి తలపడగా ధర్మవరం వారు గెలుపొందడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిగుబ్బ ఎంఈఓ రమణప్ప తాడిమర్రి ఎంఈఓ వెంకటేశు ,బత్తలపల్లి ఎంఈఓ సురేష్ నాయక్ ,పోలేపల్లి ఎంఈఓ సుధాకర్, డివిజన్ పరిధిలోని బీడీలు తోపాటు అంజన్న శివానగర్ రాజేశ్వరరావు, డివిజన్లోని పీడీలతోపాటు టీచర్లు అంజన్న లక్ష్మీనారాయణ, రఘు, ఓబులేసు, నాగేంద్ర, రమేష్, నాగరాజు, స్వరూప, విజయనిర్మల తదితరులు పాల్గొన్నారు.



## ప్రశాంతంగా నవోదయ అర్హత పరీక్ష

**పలమనేరు డిసెంబర్ 13 (మనసులో మాట):** పలమనేరు గవర్నమెంట్ హై స్కూల్ లో శనివారం నవోదయ విద్యాలయ పాఠశాలల్లో అడ్మిషన్స్ కొరకు అర్హత పరీక్ష జరిగినది. ఈ పరీక్ష లో 254 విద్యార్థులకు గాను 155 మంది విద్యార్థులు హాజరు అయినారు. 99 మంది విద్యార్థులు గైర్హాజరైనారు. వీరందరికి ఫర్నిచర్ మరియు త్రాగునీరు సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. ఈ పరీక్ష కు డిపార్టుమెంటు ఆఫీసర్ గా పలమనేరు మండల విద్యా శాఖాధికారిణి పి. లీలారాణి, మరియు చీఫ్ ఆఫీసర్ గా పలమనేరు బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుజి, సుజాత, వ్యవహరించారు.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వారికి నివాళులు



పలమనేరు డిసెంబర్ 13 (మనసులో మాట) :అల్లూరి జిల్లా మారేడుమిల్లి ఘాట్ రోడ్లో జరిగిన ట్రావెల్ బస్సు ప్రమాదంలో మృతి చెందిన పలమనేరు దంపతులు శివశంకర్ రెడ్డి, సునంద రెడ్డి పార్తివదేహాలు శనివారం రోజున మునినారాయణ శెట్టి వీధి నందు గల వారి స్వగృహానికి చేరుకున్నాయి. విషయం తెలుసుకున్న పలమనేరు తాసిల్దార్ ఇన్బనాదన్ గత రెండు రోజులుగా మృతదేహాల కోసం ఎంతగానో కృషి చేశారు. బంధువులు, పట్టణ ప్రజలు వారిని చివరి చూపు చూడడానికి పెద్ద ఎత్తున శివశంకర్ రెడ్డి ఇంటి వద్దకు చేరుకున్నారు. వీధిలో అందరితో అత్యంత సన్నిహితంగా మెలిగే ఇద్దరు దంపతులు శాశ్వతంగా దూరమవడంతో వీధి ప్రజలు తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు. దీంతో వీధి మొత్తం విషాదఛాయలు అలుముకున్నాయి. ఈ కార్యక్రమంలో వారి స్నేహితులైన ఏరు గుత్తి బాలాజీ, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ నాగరాజు, కౌన్సిలర్ బిఆర్సి కుమార్ విలేకరులతో మాట్లాడుతూ... భార్య భర్తలు ఇద్దరూ మృతి చెందడం చాలా బాధాకరమని తెలిపారు. వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామని తెలిపారు.



## వైభవంగా శ్రీ కాలభైరవస్వామి గ్రామోత్సవం



**ధర్మవరం డిసెంబర్ 13 (మనసులో మాట)..** పట్టణంలో శ్రీ కాలభైరవస్వామి గ్రామోత్సవం అత్యంత వైభవంగా సాగింది. పట్టణంలోని లక్ష్మీ చక్రవర్తి థియేటర్ ఎదురుగా ఉన్న స్వయంభు కాలభైరవస్వామి ఆలయంలో శ్రీ మహాకాలభైరవాష్టమి వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. సాయంత్రం నుంచి స్వామి వారు రుద్రభైరవ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. శునక వాహనంపై పుర్రెల హారాలతో, ఆయుధాలు ధరించి భీకరుడైన భైరవుడు చూసేందుకు ఒకింత భయం గొల్పేలా కనిపించారు. పూజారి ధనుంజయఆచారి స్వామి వారికి రుద్రభైరవ అలంకారం చేయడంతో పాటు మద్యం, గారెలు, ఇతర తినుబండారాలను నైవేద్యంగా సమర్పించారు. స్వామి రుద్రభైరవ అలంకారంలో ఉన్నందున పగటి పూట దర్శనం నిలిపివేశారు. సాయంత్రం సూర్యస్తమయం తరువాత స్వామి భీకురుడై దర్శనమిచ్చారు. ఏడాదికి ఒక్కసారి మాత్రమే ఈ అలంకారంలోస్వామి వారి దర్శనం ఉంటుందని పూజారి ధనుంజయఆచారి తెలిపారు. గోదారంగనాథ మహిళా మండలి సభ్యులు శివుని పాటలకు కోలాటలతో నృత్య ప్రదర్శన నిర్వహించారు. వారి నృత్యాలు భక్తుల్ని ఎంతగానో ఆకట్టుకున్నాయి. సాయంత్రం స్వామి వారి గ్రామోత్సవం కన్నుల పండువగా సాగింది. కాలభైరవ ఉత్సవ విగ్రహాన్ని అందంగా అలంకరించిన రథంపై ఉంచి పుర వీధుల్లో ఊరేగించారు. రథం ముందు గురవయ్యలు నృత్యాలు, చిన్నారుల కోలాట ప్రదర్శనలు చేస్తూ ముందుకు సాగారు. ధర్మవరం పురవీధుల్లో కాలభైరవున్ని కీర్తిస్తూ.. వారు చేసిన నృత్యాలు అందర్నీ అందర్నీ అలరించాయి. రథం పై విహరిస్తున్న భైరవున్ని పుర ప్రజలు పెద్ద ఎత్తున దర్శించుకున్నారు.

## ధర్మవరంలో నిరుద్యోగ యువతకు ఉచిత బ్యాంక్ కోచింగ్

### 12 మంది విద్యార్థినులకు ఒక సంవత్సరం పాటు ఉచిత శిక్షణ, వసతి-భోజన సదుపాయాలు




**ధర్మవరం డిసెంబర్ 13 (మనసులో మాట)** నియోజకవర్గంలోని నిరుద్యోగ, ప్రతిభావంతులైన యువతకు ఉద్యోగావకాశాలు కల్పించాలనే లక్ష్యంతో సంస్కృతి సేవా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన ఉచిత బ్యాంకింగ్ కోచింగ్ కార్యక్రమం విజయవంతంగా ముందుకు సాగుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా, నేడు సంస్కృతి సేవా సంస్థ కార్యదర్శి శ్రీ ఒంటేరు శ్రీనివాస్ రెడ్డి , ధర్మవరం నుండి ఎంపికైన 12 మంది ప్రతిభావంతులైన విద్యార్థినులకు ఒక నెలకు హాస్టల్ భోజన సదుపాయాల నిమిత్తం రూ.42,000/- విలువైన చెక్కును నంద్యాల జిల్లా 'గురు రాఘవేంద్ర బ్యాంకింగ్ కోచింగ్ సంస్థ' నిర్వాహకులకు అందజేశారు. ఒక సంవత్సరం పాటు సంపూర్ణ ఉచిత సదుపాయాలు సంస్కృతి సేవా సంస్థ తరపున: 12 మంది ఎంపికైన విద్యార్థినులకు ఒక సంవత్సరం పాటు ఉచిత బ్యాంకింగ్ కోచింగ్, ఉచిత వసతి , భోజన సదుపాయాలు, అనుభవజ్ఞులైన అధ్యాపకులచే నాణ్యమైన శిక్షణ అందిస్తూ, వారు బ్యాంకింగ్ రంగంలో ఉద్యోగం సాధించే విధంగా పూర్తి స్థాయిలో ప్రోత్సాహం మరియు మార్గనిర్దేశం అందిస్తున్నారు. ఈ సందర్భంగా మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు మాట్లాడుతూ మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రేరణతో కార్యక్రమం నిర్వహించడం సంతోషదాయకమన్నారు. యువతకు విద్యతో పాటు నైపుణ్యాభివృద్ధి అవసరమని, ప్రత్యేకించి గ్రామీణ ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థినులకు సరైన అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత సమాజంపై ఉందని మంత్రి స్పష్టంగా తెలియజేస్తూ ఈ కార్యక్రమానికి సత్యకుమార్ పూర్తి మద్దతు అందిస్తున్నారు అని తెలిపారు. 12 మంది శిక్షణ పొందే వారు కృతజ్ఞతలు తెలియజేశారు.

# భారతదేశ పౌరులు మూర్ఖులు కాదు

## - తుంపర్తి పరమేశ్



**ధర్మవరం డిసెంబర్ 13 (మనసులో మాట)..** భారతదేశ పౌరులు మూర్ఖులు కాదని, దేశ చరిత్రను ప్రజలు బాగా అర్థం చేసుకుంటున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు తుంపర్తి పరమేశ్ అన్నారు. శుక్రవారం ధర్మవరంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, దేశ పౌరుడిగా ప్రజలకు కొన్ని వాస్తవాలను తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వేదికలపై నిలబడి "గత 60 ఏళ్ల పాలనలో ఏమి సాధించారు?" అని ప్రశ్నించడం అర్థం లేని విషయమని విమర్శించారు. దేశం 200 సంవత్సరాలకు పైగా బ్రిటిష్ పాలనలో నలిగిపోయిందని, 1947లో స్వాతంత్ర్యం వచ్చినప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని గుర్తు చేశారు. బ్రిటిష్ పాలన ముగిసే నాటికి దేశంలో చెత్తలే తప్ప మౌలిక సదుపాయాలు లేవని తెలిపారు. అప్పట్లో దేశవ్యాప్తంగా కేవలం 20 గ్రామాలకు మాత్రమే విద్యుత్ సౌకర్యం ఉండేదని, కేవలం 20 మంది రాజులకు మాత్రమే టెలిఫోన్ సౌకర్యం అందుబాటులో ఉండేదన్నారు. తాగునీరు, ఆసుపత్రులు, విద్యాసంస్థలు, ఎరువులు ఏవీ లేని పరిస్థితి ఉందని తెలిపారు. అప్పట్లో కేవలం పది చిన్న ఆనకట్టలు మాత్రమే ఉండేవని, ఉద్యోగాలు లేక ఆకలి మాత్రమే రాజ్యమేలేదని అన్నారు. శిశు మరణాలు అధికంగా ఉండేవని, సరిహద్దుల్లో సైనిక బలం చాలా తక్కువగా ఉండేదని చెప్పారు. రహదారులు, వంతెనలు లేక ఖాళీ ఖజానాతో భారతదేశం ముందుకు సాగిందన్నారు.అయితే కాంగ్రెస్ పాలనలోనే 60 ఏళ్లలో భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద సైన్యాలలో ఒకటిగా ఎదిగిందని తెలిపారు. వేలాది యుద్ధ విమానాలు, ట్యాంకులు, లక్షలాది పారిశ్రామిక సంస్థలు ఏర్పడ్డాయని పేర్కొన్నారు. అన్ని గ్రామాలకు విద్యుత్ సరఫరా కల్పించడమే కాకుండా లక్షల కిలోమీటర్ల జాతీయ రహదారులు, ఓవర్ బ్రిడ్జిలు, రైల్వే ప్రాజెక్టులు, స్టేడియంలు, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు నిర్మించారని తెలిపారు. టెలివిజన్, టెలిఫోన్ సౌకర్యాలు ప్రతి ప్రజలకు అందించిన ఘనత కాంగ్రెస్‌కే దక్కుతుందని అన్నారు. కంప్యూటర్ యుగాన్ని భారతదేశానికి పరిచయం చేసిన పార్టీ కాంగ్రెస్ అని స్పష్టం చేశారు. జీఎస్ఎల్వి, మోనోరైల్, మెట్రో రైల్, అంతర్జాతీయ విమానాశ్రయాలు కూడా కాంగ్రెస్ పాలనలోనే సాధ్యమయ్యాయని తెలిపారు.ఇదిలా ఉండగా, బీజేపీ పాలనలో పెట్రోలు, డీజిల్ ధరలు నూరు రూపాయలకు చేరాయని, ఎల్పీజీ ధరలు వెయ్యి రూపాయల దిశగా పెరిగాయని విమర్శించారు. బీజేపీ చేస్తున్న అవినీతిని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని తుంపర్తి పరమేశ్ గుర్తు చేశారు.

## శ్రీ వాణి, శ్రీ పద్మావతి డిగ్రీ కళాశాల విద్యార్థినిల ప్రభంజనం



పలమనేరు డిసెంబర్ 13( మనసులో మాట) :2025 జూన్ లో జరిగిన డిగ్రీ ద్వితీయ సంవత్సరం నాలుగవ సెమిస్టర్ పరీక్ష ఫలితాలలో శ్రీవాణి, శ్రీ పద్మావతి డిగ్రీ విద్యార్థులు యూనివర్సిటీ స్థాయిలో అత్యధిక మార్కులతో పాటు అత్యధిక ఉత్తీర్ణత శాతాన్ని సాధించారని కళాశాల కరస్పాండెంట్ కె .కృష్ణమూర్తి రెడ్డి తెలిపారు. ఈ ఫలితాలలో బిఎస్సి కంప్యూటర్ అప్లికేషన్స్ గ్రూప్ నుండి హారతి 92 శాతం, ఎస్ ఎఫ్ రింగ్ 91 శాతం , బీసీఏ గ్రూపు నుండి ఎం లక్ష్మి 93 శాతం,టి హేమావతి 91 శాతం బీకాం కంప్యూటర్ అప్లికేషన్స్ నుండి అనుశ్రీ 93 శాతం , నందిని ప్రియ 92 శాతం, మౌనిక 91 శాతం, మమత 92 శాతం బిఎస్సి హార్టికల్చర్ నుండి లయ 94 శాతం శాతం చిలకమ్మ 92 శాతం ,సెల్వి 91 శాతం సాధించారని ఆయన తెలిపారు. అదేవిధంగా ఈ ఫలితాలలో మా కళాశాల నుండి డిస్టెన్స్ 84 మందికి ప్రథమ శ్రేణిలో 72 మంది విద్యార్థులు సాధించారని తెలిపారు. ఇంతటి విజయానికి కారకులైనటువంటి అధ్యాపక బృందంను, విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ సి.పి శ్రీవాణి అభినందించారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక
తెలంగాణ
హైదరాబాద్ | రంగారెడ్డి | మహబూబ్ నగర్ | మెదక్ | నల్గొండ
నిజామాబాద్ | ఆదిలాబాద్ | కరీంనగర్ | వరంగల్ | ఖమ్మం
ఆదివారం 14 డిసెంబర్ 2025


# మెస్సీ కోసం హనీమూన్ క్యాన్సిల్

## యువతి వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్

**కోల్‌కతా, డిసెంబర్ 13:** భారత ఫుట్‌బాల్ అభిమానులు ఎంతోగానో ఎదురుచూస్తోన్న రోజు రానే వచ్చింది. ఫుట్‌బాల్ దిగ్గజం లియోనల్ మెస్సి ఇండియాలో అడుగుపెట్టాడు. 'గోట్ టూర్ ఆఫ్ ఇండియా' పేరుతో సాగనున్న ఈ పర్యటనలో భాగంగా.. మెస్సి కోల్‌కతా చేరుకున్నాడు. కోల్‌కతా అంతా ఇప్పుడు అంతా మెస్సి జపమే చేస్తోంది. 2011 తర్వాత ఈ స్టార్ ఆటగాడు ఇక్కడికి రావడం ఇదే తొలిసారి. ఈ నేపథ్యంలో అభిమానులంతా భారీ ఎత్తున ఇప్పటికే స్టేడియానికి చేరుకున్నారు. ఇందులో ఓ లేడీ ఫ్యాన్ మాట్లాడిన మాటలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. గత శుక్రవారమే నాకు పెళ్లి అయింది. మెస్సి ఇక్కడికి వస్తున్నాడని తెలిసి.. పట్టరాని సంతోషంలో మునిగిపోయాం. ఈరోజు మా హనీమూన్ షెడ్యూల్ ఉంది. కానీ మెస్సిని చూడటం కోసం మా హనీమూన్ రద్దు చేసుకున్నాం. నేను, నా భర్త మెస్సిని చూడటం కోసం ఈ నిర్ణయం తీసుకున్నాం. ఇప్పటికే ఇక్కడికి వచ్చి దాదాపు రెండు గంటలైంది. మరికొద్ది సేపట్లో మెస్సిని చూడబోతున్నాం. ఇది జీవితంలో ఒకే ఒక్కసారి వచ్చే అవకాశం. హనీమూన్‌కి ఎప్పుడైనా వెళ్లొచ్చు.. అందుకే మెస్సిని చూసే అవకాశాన్ని చేజార్చుకోవాలని అనుకోలేదు' అని ఓ మహిళ మెస్సిపై తన అభిమానాన్ని




వివరించింది. చాలా మంది అభిమానులు మెస్సిన చూడటం కోసం ఎంతో ఆసక్తిగా, ఉత్సుకతతో ఎదురుచూస్తున్నారు. ఒక్కొక్కరు తమ అభిమానాన్ని ఒక్కో రకంగా వెల్లడిస్తున్నారు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

# నేడు రెండో విడత పంచాయతీ పోరు

- 3,911 సర్పంచులు, 29,903 వార్డు సభ్యులకు ఎన్నిక
- దాదాపు 28,278 మంది పోటీ
- ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్
- భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు



**హైదరాబాద్, డిసెంబర్ 13:** తెలంగాణలో రెండో దశ పంచాయతీ ఎన్నికలు ఆదివారం జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో ఎన్నికల సామగ్రిని అధికారులు పరిశీలించుకున్నారు. అలానే ఓటు హక్కును వినియోగించుకొనేందుకు పట్టణాల్లో ఉంటున్న ప్రజలు తమ స్వగ్రామాలకు బయలుదేరారు. దీంతో పలు చోట్ల ట్రాఫిక్ జామ్ నెలకొంది. ఏకగ్రీవాలు కాకుండా రెండో దశలో 3,911 పంచాయతీలకు సర్పంచులు, 29,903 వార్డు సభ్యుల స్థానాలకు పోలింగ్ జరగనుంది. తెలంగాణ రాష్ట్రంలో రెండో దశ గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రచారం శుక్రవారం సాయంత్రం ముగియడంతో, అధికారులు పోలింగ్‌కు సన్నద్ధమయ్యారు. మొత్తం 4,332 గ్రామ పంచాయతీలు, 29,903 వార్డు సభ్యుల స్థానాలకు రెండో విడతలో ఎన్నికలు జరగనున్నాయి. ఈ విడతలో ఇప్పటికే 415 సర్పంచ్ స్థానాలు, 8,304 వార్డులు ఏకగ్రీవమయ్యాయి. మిగిలిన 3,911 సర్పంచ్ స్థానాలకు 14న ఆదివారం పోలింగ్ జరగనుంది. ఈ స్థానాలకు దాదాపు 28,278 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. పోలింగ్ ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు కొనసాగనుంది. అనంతరం 2 గంటల నుంచి కౌంట్ పక్రియ ప్రారంభం కానుంది. ఇదిలా ఉండగా, ఇటీవల ముగిసిన తొలి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల ఫలితాలు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్ గా మారాయి. మొత్తం 3,834 సర్పంచ్, 27,600కు పైగా వార్డులకు జరిగిన తొలి విడత పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మధ్యాహ్నం 2 గంటల నుంచి ప్రారంభమైన కౌంటింగ్‌లో అధికార కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులు అద్భుతమైన సత్తా చాటారు.తొలి విడతలో మెజారిటీ స్థానాలను కైవసం చేసుకున్న కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థులు ఏకంగా 2,872 స్థానాల్లో విజయం సాధించారు. పల్లెపోరును ప్రతిష్టాత్మకంగా తీసుకున్నామని ప్రకటించినా, ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ మద్దతుదారులు కేవలం 1,160 స్థానాల్లో మాత్రమే గెలుపొందారు. బీజేపీ మద్దతుదారులు దారుణంగా కేవలం 195 స్థానాలకే పరిమితమయ్యారు. 460 మంది స్వతంత్ర అభ్యర్థులు కూడా విజయం సాధించారు. తొలి విడత ఎన్నికల సందర్భంగా, కౌంటింగ్ సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. డీజీపీ శివధర్ రెడ్డి ఆదేశాల మేరకు విజయోత్సవ ర్యాలీలకు అనుమతి ఇవ్వలేదు. ఇప్పుడు, తొలి విడత ఫలితాల జోరుతో రెండో విడత పోలింగ్‌కు అన్ని రాజకీయ పార్టీలు, అధికారులు సన్నద్ధమయ్యారు. ఇక మూడో విడత ఎన్నికలకు పోలింగ్ ఈనెల 17న జరుగనుంది. వికారాబాద్ జిల్లాలో రెండో విడత సర్పంచ్ ఎన్నికలు సాఫీగా జరిగేలా అధికారులు కృషి చేయాలని కలెక్టర్ ప్రతీక్? జైన్ సూచించారు. ఈ నెల 14న 7 మండలాల్లో పోలింగ్ ఉందన్నారు. 13 ఉదయం డిస్టిబ్యూషన్ సెంటర్లకు చేరుకుని, సాయంత్రం పోలింగ్ మెటీరియల్ ను తీసుకొని బూత్‌లకు వెళ్లిపోయేలా ఆదేవ్శాలు ఇచ్చారు. గుర్తింపు లేని వ్యక్తులను పోలింగ్ కేంద్రాల్లోకి అనుమతించవద్దన్నారు.





హైదరాబాద్‌లో ఫుట్‌బాల్ అభిమానులకు మరుపురాని దృశ్యం ఆవిష్కృతమైంది. అంతర్జాతీయ ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సీ తొలిసారి నగరానికి రాగా, ఆయన రాకతో ఉప్పల్ స్టేడియం సందడిగా మారింది.

# మెస్సీ మ్యాచ్ జోష్!

## ఉప్పల్‌లో ఆద్యంతం ఆనంద క్షణాలు

- మెస్సీతో కలిసి ఫుట్ బాల్ ఆడిన రేవంత్
- అపర్ణ మెస్సీపై సింగరేణి టీమ్ విజయం
- మనవడిని మెస్సీకి పరిచయం చేసిన సీఎం
- మెస్సీని కలుసుకున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్
- స్టేడియంలో ప్రియాంక కూతురు, కొడుకు
- మెస్సీకోసం అభిమానుల రాకతో సందడి



**హైదరాబాద్, డిసెంబర్ 13 (మనసులో మాట):** ఉప్పల్ స్టేడియం వేదికగా జరిగిన ఎగ్జిబిషన్ మ్యాచులో అపర్ణ మెస్సీ టీమ్‌పై సీ ఎం రేవంత్ నేతృత్వంలోని సింగరేణి టీమ్ విజయం సాధించింది. మెస్సీ అపర్ణ జట్టు రన్నరప్‌గా నిలిచింది. ఫుట్‌బాల్ దిగ్గజం లియోనల్ మెస్సీ విన్నర్, రన్నరప్ జట్లకు కప్‌లు అందించారు. కాగా, గోట్ ఇండి యా టూర్ 2025లో భాగంగా శని వారం మెస్సీ హైదరాబాద్‌కు వచ్చా రు. కోల్‌కతా నుంచి ప్రత్యేక విమా నంలో శంషాబాద్ ఎయిర్ పోర్టుకు చేరుకున్న మెస్సీ భారీ బందోబస్తు నడుమ విమానాశ్రయం నుంచి నేరుగా ఫలక్ నుమా ప్యాలెస్‌కు వెళ్లారు. ఫలక్ నుమా ప్యాలెస్?లో మెస్సీకి సీఎం రేవంత్ రెడ్డి గ్రాండ్ వెల్కమ్ చెప్పారు. ఆ తర్వాత ఫలక్ నుమా ప్యాలెస్‌లో నిర్వహించిన ప్రత్యేక మీట్-అండ్-గ్రీట్ కార్యక్రమంలో మెస్సీ, సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. మెస్సీ మ్యాచ్ చూసేందుకు హైదరాబాద్ వచ్చిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కూడా మీట్ అండ్ గ్రీట్‌లో కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు మెస్సీని కలిశారు. ఈ కార్యక్రమం తర్వాత మెస్సీ, రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి నేరుగా ఉప్పల్ స్టేడియానికి వెళ్లారు. మెస్సీ అపర్ణ, రేవంత్ సింగరేణి జట్ల మధ్య జరిగిన ఫ్రెండ్లీ మ్యాచును తిలకించారు. మ్యాచ్ 18వ నిమిషంలో గ్రౌండ్‌లోకి దిగిన సీఎం రేవంత్ రెడ్డి వచ్చి రాగానే గోల్ కొట్టి అలరించారు. మ్యాచ్ అనంతరం నిర్వహించిన పెనాల్టీ షూటౌట్‌లో కూడా గోల్ కొట్టారు. పెనాల్టీ షూటౌట్‌లో మెస్సీ కూడా రెండు గోల్స్ కొట్టి అలరించారు. మ్యాచ్ ముగిశాక గ్రౌండ్ లోకి దిగిన మెస్సీ సీఎం రేవంత్ తో పాటు ఆటగాళ్లతో సరదాగా కాసేపు ఆట ఆడారు. సీఎం రేవంత్ తన మనువడిని గ్రౌండ్‌లోకి తీసుకొచ్చి మెస్సీకి పరిచయం చేశారు. రేవంత్ మనువడితో మెస్సీ కాసేపు ఫుట్‌బాల్ ఆడారు. అనంతరం తన మనువడితో కలిసి సీఎం రేవంత్ మెస్సీతో ఫొటో దిగారు. మెస్సీ మ్యాచ్ చూసేందుకు హైదరాబాద్ వచ్చిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ.. మ్యాచ్ అనంతరం అతడితో కలిసి ఫొటో దిగారు. ఇక, తన కోసం వచ్చిన ప్రేక్షకులకు స్టేడియం చుట్టూ తిరుగుతూ మెస్సీ అభివాదం చేశారు. దీంతో ఉప్పల్ స్టేడియం మొత్తం మెస్సీ నామస్మరణతో మోరుమోగిపోయింది. మొత్తానికి మెస్సీ హైదరాబాద్ పర్యటన విజయవంతంగా ముగిసింది.

# నల్లమల ప్రాజెక్టుకు అనుమతులివ్వొద్దు

## ఏపీపై కేంద్రానికి తెలంగాణ ఫిర్యాదు

**హైదరాబాద్, డిసెంబర్ 13:** ఏపీ చేపట్టనున్న నల్లమల ప్రాజెక్టుకు అనుమతులివ్వొద్దని తెలంగాణ కేంద్రాన్ని కోరింది. ఈ మేరకు లేఖను రాసింది. కృష్ణా, గోదావరి నీటి కేటాయింపులు, తెలంగాణ ప్రాజెక్టులకు అనుమతులు కోరుతూ కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శి కాంతారావుకు తెలంగాణ జలవనరుల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి లేఖ రాశారు. ఆంధ్రప్రదేశ్ ప్రతిపాదిస్తున్న నల్లమల సాగర్ ప్రాజెక్టు, ఆల్మట్టి డ్యాం కోసం కర్ణాటక చేపడుతున్న భూ సేకరణకు అనుమతులు నిరాకరించాలని కోరారు. గోదావరి నీటిని తరలించేందుకు ఏపీ ప్రభుత్వం కొత్తగా నల్లమల సాగర్ ప్రాజెక్టు నిర్మాణానికి సిద్ధమవుతోందని, ఇది బచావత్ ట్రైబ్యునల్ తీర్పునకు విరుద్ధంగా ఉందని లేఖలో పేర్కొన్నారు. గతంలో పోలవరం-బనకచర్ల ప్రాజెక్టును ఏపీ ప్రతిపాదించగా.. ప్రీ ఫీజిబిలిటీ నివేదికను కేంద్ర అటవీ, పర్యావరణశాఖ తిరస్కరించినట్లు గుర్తు చేశారు. ఆ ప్రాజెక్టు స్థానంలో తాజాగా నల్లమల సాగర్ నిర్మాణానికి డీపీఆర్ తయారీ కోసం ఏపీ సర్కారు టెండర్ నోటీసు విడుదల చేసిందని పేర్కొన్నారు. 2026-2031 సంవత్సరాలకు తెలంగాణలోని ప్రాణహిత చేవెళ్ల సుజల స్రవంతి, నారాయణ్‌పేట్- కొడంగల్ లిఫ్ట్, సీతారామ లిఫ్ట్, పాలమూరు, రంగారెడ్డి లిఫ్ట్, ముక్తేశ్వర్ లిఫ్ట్, మోడికుంట వాగు, చనక-కొరాట ప్రాజెక్టులకు పీఎంకేఎస్‌వై-ఏఐబీపీ కింద నిధులు కేటాయించాలని ఉత్తమ్ విజ్ఞప్తి చేశారు. కృష్ణా



ట్రైబ్యునల్-2 విచారణ త్వరగా పూర్తి చేసి.. ఈ ప్రాజెక్టులకు అనుమతులివ్వాలని కోరారు. పాలమూరు -రంగారెడ్డి తొలిదశ, సమ్మక్క-సారక్క ప్రాజెక్టుల డీపీఆర్‌లు ఇప్పటికే కేంద్ర జలసంఘానికి అందించామని తెలిపారు. ఈ రెండు ప్రాజక్టులకు త్వరితగతిన అనుమతులు మంజూరు చేయాలని కోరారు. మంత్రి రాసిన లేఖను రాష్ట్ర నీటిపారుదల శాఖ ముఖ్యకార్యదర్శి రాహుల్ బొజ్జా.. జలశక్తి కార్యదర్శికి అందజేశారు.

# ఓటు వేసేందుకు వెళ్తూ..

- మెదక్ జిల్లాలో బైకును ఢీకొన్న వాహనం
- ఒకే కుటుంబానికి చెందిన నలుగురు దుర్మరణం
- జనగామ జిల్లాలో ఇద్దరు యువకులు మృతి

**మెదక్/జనగామ, డిసెంబర్ 13:** జిల్లాలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట హైవేపై వెళ్తున్న బైక్‌ని గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టడంతో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలుస్తుంది. చనిపోయిన వారి వివరాలు.. కూర్మ లింగయ్య (45), సాయవ్వ(40), సాయిలు (18), మానస(8). మృతులు కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం మాగి గ్రామానికి చెందినవారిగా తెలుస్తోంది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం. ఆదివారం జరగబోయే రెండో విడత పంచాయతీ ఎన్నికల్లో ఓటు వేసేందుకు హైదరాబాద్ నుంచి తమ స్వగ్రానికి వెళ్తుండగా ఈ దుర్ఘటన చోటు చేసుకుంది. విషయం తెలిసిన కుటుంబ సభ్యులు, గ్రామస్థులు ఒక్కసారిగా శోకసంద్రంలో మునిగిపోయారు. గతంలో కూడా పెద్దశంకరంపేటలో రోడ్డు ప్రమాదాలు జరిగినట్లు స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



### జనగామ జిల్లాలో ఇద్దరు యువకులు

జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం రాఘవాపూర్ దగ్గర జాతీ య రహదారిపై రోడ్డు ప్రమాదం జరిగింది. గుర్తు తెలియని వాహ నం బైక్‌ను ఢీకొట్టడంతో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. స్థానికుల ద్వారా సమా చారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకు ని సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాలను పోస్ట్ మార్టం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు పోలీసులు. మృతులను హన్మకొండ జిల్లా ఐనవోలు మండలం నందనం గ్రామానికి చెందిన బుర్ర కళ్యాణ్ (27), బుర్ర నవీన్ (27)గా గుర్తించారు పోలీసులు. పంచాయతీ ఎన్నికల్లో ఓటేసేందుకు సొంత గ్రామానికి వెళ్తుండగా ఈ దురెటన జరిగింది. నవీన్, కల్యాణ్ మృతితో నందనం గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి. చేతికి అందొచ్చిన కొడుకులు చనిపోవడంతో మృతుల తల్లిదండ్రులు గుండెలవిసేలా రోదించారు.

# బీజేపీకి అంత సీన్ లేదు

**సర్పంచ్ ఎన్నికల్లో బీజేపీకన్నా ఇండిపెండెంట్‌లే ఎక్కువ**

**జూబ్లీహిల్స్‌లో అయితే డిపాజిట్ రాలేదు**

**మాజీ ఎంపీ వి.హనుమంత రావు కీలక వ్యాఖ్యలు**



**హైదరాబాద్,డిసెంబర్13:** రాష్ట్రంలో బీజేపీకి అంత సీన్ లేదని కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎంపీ వి.హనుమంత రావు కీలక వ్యాఖ్యలు చేసారు. ప్రధానమంత్రే ఇటీవల వారిని మందలించారని అన్నారు. ఇక.. సర్పంచ్ ఎన్నికల్లో బీజేపీ కంటే ఇండిపెండెంట్ అభ్యర్థులే ఎక్కువ చోట్ల విజయం సాధిస్తున్నారని కాంగ్రెస్ నేత విమర్శించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఆ పార్టీ డిపాజిట్ కోల్పోయిందన్నారు. బిసి రిజర్వేషన్లపై మాట్లాడుతూ... బీజేపీ ఎంపీలంతా తమను తీసుకెళ్లాలని, న్యాయం చేయాలని కోరారు. విషయమై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తమను ప్రధానమంత్రి దగ్గరకు తీసుకెళ్తే అంతా కలిసి వస్తామని ఈ సందర్భంగా హనుమంత రావు అన్నారు.తాను గతంలోనే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని కలిసి జనగణనలో కులగణన చేయాలని కోరినట్టు ఆయన తెలిపారు. ఓబీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖనూ ఏర్పాటుచేయాలని అభ్యర్థించినట్టు కూడా హనుమంత రావు చెప్పారు. ఈ విషయమై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ. పాదయాత్రలో ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ బీసీల సమస్యలు తెలుసుకున్నారన్నారు. 'జనగణనలో కులాల వారిగా లెక్కలు తెలుస్తామని రాహుల్ గాంధీ పాదయాత్ర సందర్భంగా ప్రజలకు హామీ ఇచ్చారు. బాపూజీ రోజ్ గార్ యోజనను ప్రధాని మోదీ.. మన్‌రేగా అని పేరు మార్చారు. వెనుకబడిన కులాలకు 10 శాతం రిజర్వేషన్లు ఇచ్చారు. అప్పుడు ఓబీసీలం ఏమీ మాట్లాడలేదు. జనగణన కోసం ప్రభుత్వం రూ.11,700 కోట్లు కేటాయించింది. జనాభాలో 56 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలు ఉన్నారు. ఎన్నో ఏళ్ల నుంచి ఓబీసీలకు అన్యాయం జరుగుతూనే ఉంది. ఓబీసీలలో ఎంతో మంది బీజేపీ ఎంపీలు ఉన్నారు.. వారెందుకు మాట్లాడ్డం లేదు? తెలంగాణ బీజేపీ నేతలు గెలిచి కూడా ఏమీ చేయడంలేదని మోదీ ఇటీవల అన్నారు. 9వ షెడ్యూల్‌లో అయినా ఓబీసీలకు రిజర్వేషన్లు పెంచాలి' అని హనుమంత రావు చెప్పారు.

# తెలంగాణకు ఐదుగురు కొత్త ఐఏఎస్‌ల కేటాయింపు

**కేంద్ర ప్రభుత్వం 2024 బ్యాచ్ అధికారుల జాబితా విడుదల**




**హైదరాబాద్, డిసెంబర్ 13:** కేంద్ర ప్రభుత్వం తాజాగా 2024 బ్యాచ్‌కు ఎంపికైన 179 మంది ఐఏఎస్ అధికారులకు రాష్ట్రాల కేటాయింపులు చేసింది. ఇందులో భాగంగా, తెలంగాణ రాష్ట్రానికి ఐదుగురు ఐఏఎస్ అధికారులను కేటాయించింది. తెలంగాణకు కేటాయించిన ఈ ఐదుగురిలో ఇద్దరు తెలంగాణకు చెందినవారు కాగా, ఒకరు ఆంధ్రప్రదేశ్, మిగిలినవారు కర్ణాటక, బిహార్ రాష్ట్రాలకు చెందినవారు ఉన్నారు. రాష్ట్రానికి కేటాయించిన వారిలో ఎట్టబోయిన సాయిశివాని, పోతురాజు హరిప్రసాద్ (తెలంగాణ), పి. సురేశ్ (ఆంధ్రప్రదేశ్), సచిన్ బసవరాజ్ గుట్టూర్ (కర్ణాటక), పారస్‌కుమార్ (బిహార్)లు ఉన్నారు. అలాగే, తెలంగాణ రాష్ట్రానికి చెందిన మరికొందరు అధికారులు ఇతర రాష్ట్రాలకు కేటాయించబడ్డారు. రావుల జయసింహారెడ్డిని పశ్చిమ బెంగాల్‌కు, కె. ఆదిత్యశర్మ, చింతకింది శ్రవన్‌కుమార్‌రెడ్డిలను ఆంధ్రప్రదేశ్‌కు, సాయిచైతన్య జాదవ్‌ను తమిళనాడుకు, వడ్త్యావత్ యశ్వంత్ నాయక్‌ను ఛత్తీస్‌గఢ్‌కు కేటాయించారు. ఈ మేరకు కేంద్ర సిబ్బంది వ్యవహారాల శాఖ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి అధికారికంగా లేఖ రాసింది.

# పోగు బంధంతో ఫోన్ బంధం

**క్యూఆర్ కోడ్ సిరిసిల్ల నేతన్న శాలువా.. ఆవిష్కరించిన కేటీఆర్**



**హైదరాబాద్, డిసెంబర్ 13:** సిరిసిల్ల నేతన్నల నైపుణ్యం మరోసారి ప్రపంచానికి తెలిసింది. సాంకేతికతను, మగ్గాన్ని జోడించి సిరిసిల్లకు చెందిన ప్రముఖ నేతన్న నల్ల విజయ్ కుమార్ రూపొందించిన 'క్యూఆర్ కోడ్' శాలువాను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈరోజు తన నంది నగర్ నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందరరేగా విజయ్ కుమార్ ప్రతిభను కేటీఆర్ ప్రత్యేకంగా అభినందించారు.

**శాలువా ప్రత్యేకతలు**

"పోగు బంధంతో ఫోన్ బంధం" అనే కాన్సెప్ట్‌తో ఈ శాలువాను రూపొందించారు. శాలువాపై నేసిన క్యూఆర్ కోడ్‌ను మొబైల్ ఫోన్‌తో స్కాన్ చేయగానే తెలంగాణ చరిత్ర, సంస్కృతి, ప్రముఖ దేవాలయాలు, చారిత్రక కట్టడాలు మనకు కనిపిస్తాయి. అంతేకాకుండా, కేసీఆర్ హయాంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ, కాళేశ్వరం ప్రాజెక్టుల గొప్పతనాన్ని, యాదాద్రి ఆలయ వైభవాన్ని తెలిపేలా ఈ కోడ్‌ను తీర్చిదిద్దారు. కేవలం 15 రోజుల వ్యవధిలో ఇంతటి అద్భుతమైన శాలువాను విజయ్ కుమార్ రూపొందించడం విశేషం. నేతన్న నల్ల విజయ్ కుమార్ మాట్లాడుతూ: "మా నాన్నగారు గతంలో అగ్గిపెట్టెలో పట్టే చీరను తయారు చేశారు. ఆయనే నాకు స్ఫూర్తి. గతంలో నేను రంగులు మారే చీరను, అగ్గిపెట్టెలో పట్టే చీరను తయారు చేసినప్పుడు, అప్పటి సీఎం కేసీఆర్ గారి చేతుల మీదుగా ఉగాది పురస్కారం అందుకోవడం నా అదృష్టం. కేసీఆర్ గారు తెలంగాణకు చేసిన అభివృద్ధిని, మన వారసత్వ సంపదను పదిమందికి తెలియజేయాలనే ఆలోచనతోనే ఈ క్యూఆర్ కోడ్ శాలువాను రూపొందించాను. సిరిసిల్ల ఎప్పుడూ కొత్త ఆవిష్కరణలకు అడ్డా అని నిరూపించడమే నా లక్ష్యం," అని తెలిపారు. ఈ అద్భుత ఆవిష్కరణను కేటీఆర్ గారి ద్వారా కేసీఆర్ గారికి అందించాలనే తన కోరికను విజయ్ వ్యక్తం చేశారు. దీనికి స్పందించిన కేటీఆర్, తప్పకుండా ఈ శాలువాను కేసీఆర్ గారికి అందజేస్తానని హామీ ఇచ్చారు. నేతన్నలకు కేటీఆర్ ఎల్లప్పుడూ అండగా ఉంటూ ప్రోత్సహిస్తున్నారని, భవిష్యత్తులో మరిన్ని అద్భుతాలు సృష్టిస్తామని విజయ్ సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, పార్టీ జనరల్ సెక్రటరీ రావుల చంద్రశేఖర్ రెడ్డి, సీనియర్ నాయకులు జాన్సన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# హాస్టల్ విద్యార్థులకు పట్టెడన్నం పెట్టలేరా?

- కలుషితాహారం కేసులు కనిపించడం లేదా
- మెస్సీతో ఫుట్‌బాల్ మీదున్న ధ్యాస పిల్లల మీద ఉండదా?
- సీఎం రేవంత్‌పై హరీష్ రావు ఆగ్రహం



**హైదరాబాద్, డిసెంబరు 13:** రేవంత్ రెడ్డి పిల్లల పాలిట 'పాయిజన్ 2047'గా మారాడని సిద్దిపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. పేద పిల్లల మీద ముఖ్యమంత్రి పగబట్టాడు. రెండేండ్లలో 116 మంది పిల్లలను పొట్టన పెట్టుకున్నాడని చెప్పారు. ఇంతమంది విద్యార్థులు చనిపోతున్నా రేవంత్ రెడ్డికి కనీసం చీమకుట్టి నట్లయినా లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నీ రెండేండ్ల పాలనలో స్కూలు విద్యార్థులకు కనీసం పట్టెడన్నం పెట్టలేక పోతున్నావని మండిపడ్డారు. విద్యాశాఖమంత్రిగా, ముఖ్యమంత్రిగా రేవంత్ అట్టర్ ఫ్లాప్ అయ్యాడని దుయ్యబట్టారు. ఫుడ్ పాయిజన్ బారిన పడి హైదరాబాద్ కింగ్ కోఠి దవాఖానలో చికిత్స పొందుతున్న బాగ్ లింగంపల్లి మైనారిటీ గురుకుల పాఠశాల విద్యార్థులను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ముఠా గోపాల్, కాలేరు వెంకటేశ్ కలిసి హరీశ్ రావు పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రతిరోజూ ఏదో ఒక గురుకుల పాఠశాలలో, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు కలుషిత ఆహారం తిని హాస్పిటల్ పాలవుతున్నారు. మొన్న షామీర్‌పేట బీసీ గురుకుల పాఠశాలలో అన్నంలో పురుగులు వస్తున్నాయని విద్యార్థులు ఏకంగా పోలీస్ స్టేషన్‌కి వెళ్లే పరిస్థితి వచ్చింది. రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై విద్యార్థులే ఫిర్యాదు చేశారు. నిన్న మాదాపూర్‌లోని చందునాయక్ తండాలో మధ్యాహ్న భోజనం వికటించి 43 మంది పిల్లలు దవాఖానలో చేరారు. ఇప్పుడు ముషీరాబాద్ నియోజకవర్గంలో బాగ్ లింగంపల్లి మైనార్టీ గురుకులంలో కలుషిత ఆహారం తిని 90 మంది ఆసుపత్రి పాలయ్యారు. రేవంత్ రెడ్డి విజన్ 2047 అని డబ్బా కొట్టుకుంటున్నాడు. ఇది విజన్ 2047 కాదు.. విద్యార్థుల పాలిట పాయిజన్ 2047గా మారింది. రేవంత్ రెడ్డి పిల్లల పాలిట పాయిజన్ 2047గా మారిండు. ప్రభుత్వ హాస్టళ్లలో పిల్లలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బతుకుతున్నారు. కేసీఆర్ హయాంలో సన్నబియ్యంతో మంచి నాణ్యమైన ఆహారం విద్యార్థులకు అందేది. ఇప్పుడు దొడ్డు బియ్యం పెడుతున్నారు, అన్నం ఉడకడం లేదు, సరైన భోజనం పెట్టట్లేదని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఫుట్‌బాల్ ఆడడంలో సీఎం బిజీగా ఉంటాడు. మెస్సితో ఫుట్‌బాల్ ఆడటానికి మేస్త్రి కోట్లు ఖర్చు చేస్తున్నాడు. ఈరోజు రాష్ట్రంలో దాదాపు 300 మంది రైతులు ఆత్మహత్య చేసుకుంటే రాహుల్ గాంధీ రాడు. 160 మంది ఆటో డ్రైవర్లు చనిపోతే రాడు. 116 మంది విద్యార్థులు చనిపోతే రాడు. 42 శాతం రిజర్వేషన్ కోసం బీసీలు పోరాటం చేస్తున్నా రాడు. రాష్ట్రంలో ఎన్ని సమస్యలు ఉన్నా ముఖం చాటేసి, ఈరోజు ఫుట్‌బాల్ మ్యాచ్ చూడటానికి వస్తున్నాడు. రాహుల్ గాంధీ ప్రత్యేక విమానంలో హైదరాబాద్‌కు వచ్చి రేవంత్‌రెడ్డి ఆడే ఫుట్‌బాల్ మ్యాచ్ చూసి పరవశిస్తాడంట. కలుషిత ఆహారంతో కడుపునొప్పి భరించలేక ఏడుస్తున్న విద్యార్థుల కన్నీళ్లు చూడు రాహుల్ గాంధీ అని హరీష్ ఎద్దేవా చేశారు. విద్యార్థులకు పాడైన భోజనం పెట్టి వారి ప్రాణాలతో చెలగాటమాడుతారా? అని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ మండిపడ్డారు. బాగ్‌లింగంపల్లి మైనారిటీ గురుకులంలో ఫుడ్ పాయిజన్ ఘటనపై ఆయన స్పందిస్తూ విద్యార్థులకు అందించే ఆహారం నాణ్యత విషయంలో నిర్లక్ష్యం తగదని సూచించారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించే లక్ష్యంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసి సకల వసతులు కల్పించిందని గుర్తుచేశారు. 2016లో బాగ్‌లింగంపల్లి మైనార్టీ గురుకులాన్ని ఏర్పాటు చేయగా బీఆర్ఎస్ పాలనలో ఏనాడూ ఇలాంటి ఘటనలు చోటుచేసుకోలేదని పేర్కొన్నారు. నాడు విద్యార్థులకు నాణ్యమైన విద్య, మంచి ఆహారం అందించామని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థను, విద్యార్థులను పట్టించుకోకపోవడం వల్లనే ఇలాంటి ఘటనలు నిత్యం జరుగుతున్నాయని మండిపడ్డారు.

# ఈవెంట్ మేనేజర్‌లా రేవంత్ వ్యవహారం



- సమస్యలు పక్కన పెట్టి ఆటలా?
- కవిత ఆరోపణలపై విచారణ జరిపించాలి

## బండి పీఆర్వో పోస్టుపై ఈటెల ఆగ్రహం

**హనుమకొండ, డిసెంబరు 13:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈవెంట్ మేనేజర్‌లా వ్యవహరిస్తున్నారని భాజపా ఎంపీ ఈటల రాజేందర్ విమర్శించారు. ప్రజా సమస్యలు పక్కన పెట్టి మెస్సితో ఫుట్‌బాల్ ఆడుతున్నారని మండిపడ్డారు. సింగరేణిలో క్వార్టర్లు బాగు చేయడానికి, సిబ్బందికి జీతాలు ఇవ్వడానికి డబ్బులు లేవు. కానీ సింగరేణి డబ్బులు రూ.100 కోట్లు పెట్టి ఫుట్‌బాల్ మ్యాచ్ ఆడుతున్నారు. పేదల ఇళ్లను కూలుస్తున్న హైడ్రా.. పెద్దల కబ్జాను పట్టించుకోవడం లేదు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత చేసిన ఆరోపణలపై ప్రభుత్వం విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని తన నివాసంలో ఆయన మీడియాతో మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గుర్తులు ఉండవు. ఈ ఎన్నికలంటేనే అధికార పార్టీకి అనుకూలంగా ఉంటాయి. అధికారంలో ఉన్నప్పటికీ కాంగ్రెస్ పార్టీ 50 శాతం కూడా గెలవలేదు. గెలిచిన వారిని తమ ఖాతాలో వేసుకునే ప్రయత్నం చేస్తోంది. ప్రజలకు ఆ పార్టీ పట్ల ఎంత విముఖత ఉందో దీన్ని బట్టి అర్థం చేసుకోవాలని ఈటల రాజేందర్ అన్నారు. కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ పీఆర్వో సోషల్ మీడియాలో పెట్టిన పోస్టుపై ఈటల రాజేందర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను బీజేపీ ఎంపీనని.. తాను కూడా కొన్ని పోస్టులను చూశానని ప్రస్తావించారు. అవగాహన లేకుండా కొంతమంది తనపై కుట్ర పూరితంగా పోస్టులు పెడుతున్నారని మండిపడ్డారు. అయితే వాటిని తాను పట్టించుకోనని స్పష్టం చేశారు. అవగాహన ఉన్నవారు అలా పోస్టులు పెడతారా? అని ప్రశ్నల వర్షం కురిపించారు. తాను ఏ పార్టీలో ఉండాలో ప్రజలు తేల్చుకుంటారని చెప్పుకొచ్చారు. ఈ అంశాలను బీజేపీ హై కమాండ్ తేలుస్తుందని.. సమయమే ఇది డిసైడ్ చేస్తుందని వ్యాఖ్యానించారు. తనపై ఎవరు ఏమి చేస్తున్నారు.. ఎవరేం చెబుతున్నారో ప్రజలకు అర్థమవుతోందని తెలిపారు. సందర్భం వచ్చినప్పుడు అన్ని విషయాలు చెబుతానని అన్నారు. రెండు, మూడో విడత పంచాయతీ ఎన్నికలు పూర్తి అయ్యాక ఇటీవల జరిగిన పరిణామాలన్నీ తాను చెబుతానని ఈటల రాజేందర్ పేర్కొన్నారు .

# ఓడిన అభ్యర్థుల ఆందోళన

- లక్షలు ఖర్చు చేసినా ఓట్లేయలేదని నిలదీత
- తమ డబ్బులు వాపస్ ఇవ్వాలంటూ ఒత్తిడి

"తెలంగాణ పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించినవారు టపాసులు కాల్చుతూ చిందులు వేస్తున్నారు. ఐతే ఓడిన అభ్యర్థులు ఒక్కో రకంగా స్పందిస్తున్నారు. కొందరైతే తమకు ఓట్లు వేయాలని ఇంటింటికి డబ్బులు పంచామనీ, తమ డబ్బు తిరిగి ఇవ్వాలంటూ ఇంటింటికీ తిరిగి డిమాండ్ చేస్తున్నారు."



**నల్లగొండ, డిసెంబర్ 13:** తెలంగాణలో మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు జరిగాయి. రెండోవిడత ఆదివారం జరుగబోతున్నాయి. తొలివిడతో ఓడిపోయిన సర్పంచ్ అభ్యర్తులు ఇప్పుడు లబోదిబోమంటున్నారు. ఈ ఎన్నికల కోసం బరిలోకి దిగిన అభ్యర్థులు ఎంతో ఖర్చు పెట్టారు. తమను గెలిపించాలని ఇంటింటికీ తిరిగి ఓటర్లను కోరారు. అంతేకాకుండా ఓటర్లను తమ వైపుకు తిప్పుకునేందుకు భారీగా డబ్బులు ఖర్చుపెట్టారు. అయితే ఈనెల 11న మొదటి విడత ఎన్నికలు జరుగగా.. అదే రోజు ఫలితాలు వచ్చేశాయి. ఎన్నికల్లో గెలుస్తామనే ఆశతో.. పెద్ద మొత్తంలో డబ్బులు ఖర్చు పెట్టినప్పటికీ కొందరు అభ్యర్థులు మాత్రం ఎన్నికల్లో ఓటమిని చవిచూశారు. దీంతో ఓటమిపాలైన అభ్యర్థులు కన్నీరు పెట్టుకుంటున్న పరిస్థితి కనిపిస్తోంది. చివరకు ఎన్నికల్లో ఖర్చు పెట్టిన డబ్బులను తమకు తిరిగి ఇచ్చేయాలంటూ ప్రాధేయపడుతున్నారు. నల్లగొండ జిల్లాలో ఓ సర్పంచ్ అభ్యర్థి ఎన్నికల్లో ఓడిపోయాడు. దేవుడి ఫోటోతో ఇంటింటికీ తిరుగుతూ తన డబ్బులు ఇవ్వాలని కోరుతున్నాడు. జిల్లాలోని నార్కట్ పల్లి మండలం ఔరవాణి గ్రామంలో ఓడిపోయిన సర్పంచ్ అభ్యర్థి ఇంటింటికీ తిరుగుతూ.. ఎన్నికల్లో ఓడిపోయానని ఇచ్చిన డబ్బులు తిరిగి ఇవ్వాలని గ్రామస్తులను కోరుతున్నాడు. అయితే ప్రజలు మాత్రం అతడికే ఓటు వేసినట్లు చెబుతున్నారు. దీంతో ఓట్లు వేశామని చెబుతున్న ఓటర్లను దేవుడిపై ప్రమాణం చేయించుకుంటున్నాడు సదరు సర్పంచ్ అభ్యర్థి. అందరూ తనకే ఓట్లు వేస్తే ఎలా ఓడిపోయానంటూ ఓటర్లను నిలదీస్తూ కన్నీరు పెట్టుకుంటున్నాడు. ఈ ఎన్నికల కోసం రూ. 10 లక్షలకు పైగా ఖర్చు చేశానని బాధితుడు వాపోతున్నాడు. మరికొన్ని గ్రామాల్లో కూడా ఓడిపోయిన అభ్యర్థులు ఇలానే తమ డబ్బులు తమకు ఇవ్వాలని ఓటర్లను కోరుతున్నట్లు తెలుస్తోంది. డబ్బులు ఇవ్వకపోతే చచ్చిపోతామంటూ ఓడిపోయిన అభ్యర్థులు బెదిరిస్తున్నట్లు సమాచారం. ఇలా మెదక్, వరంగల్ జిల్లాల్లో కూడా కొందరు అభ్యర్థులు రోడ్డున పడ్డారు. డబ్బులు తీసుకుని తమకు ఓటేయలేదని వాపోతున్నారు. పంచాయతీ ఎన్నికలకు సంబంధించి మొదటి విడత పూర్తయ్యింది. రెండో విడతలో ప్రచారం పూర్తి కావడంతో నేడు ఓటింగ్ ప్రారంభం కానుంది. ఇదిలా ఉండగా రెండు, మూడో విడతల్లో కొన్ని పంచాయతీలు ఎకగ్రీవాలయ్యాయి. పోటీ ఉన్న చోట సర్పంచ్, వార్డు అభ్యర్థులు ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు అంతులేని హామీలతో పాటు, సాయంత్రం మందు, విందులతో పాటు, మహిళలకు చీర, సారెలను అందజేస్తున్నారు. అంతేకాక ఓటుకు, రూ.2 వేలు ఇస్తామని హామీ ఇస్తుండటంతో గ్రామాల్లో సందడి వాతావరణం నెలకొంది. ఇప్పటికే వరి కోతలు పూర్తికావటంతో అందరూ ఎన్నికలపై దృష్టి పెట్టారు. గ్రామాల్లో ఎన్నికల సంబురాలు కనిపిస్తున్నాయి. మరో పక్క పోటీలో ఉన్న గ్రామాల్లో కొందరు యువత విజయంపై బెట్టింగ్‌లు వేస్తున్నారు. ఏకగ్రీవం అయిన పంచాయతీల్లో ఎన్నికల వాతావరణం కనిపించటం లేదు. దీంతో ఆయా గ్రామాల్లోని ఓటర్లలో నిరుత్సాహం కనిపిస్తోంది. అనుకున్న ప్రకారం నగదు ఇచ్చామని, ఎన్నికయ్యాక ఓటర్లు నగదు, మందు, విందులు చేయాలని అంటుండటంతో ఏంచేయాలో దిక్కుతోచని స్థితి ఉందంటున్నారు.

# శిక్షణ మాది.. ఉద్యోగం మీది!

- పరిగిలో రూ. 45 కోట్లతో 'అడ్వాన్స్ డ్ టెక్నాలజీ సెంటర్'
- శంకుస్థాపన చేసిన మంత్రి వివేక్
- నైపుణ్యం నేర్చుకోండి.. లగచర్ల ఇండస్ట్రియల్ పార్కులో జాబ్ కొట్టండి
- త్వరలోనే పరిగికి రైల్వే లైన్, ఫోర్ లేన్ రోడ్లు: ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



**పరిగి/నస్కల్, డిసెంబర్ 13 (మనసులో మాట):**
పరిగి నియోజకవర్గం పారిశ్రామికంగా, సాంకేతికంగా శరవేగంగా అభివృద్ధి చెందుతోందని రాష్ట్ర గనులు, కార్మిక ఉపాధి కల్పన శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. పరిగి మండలంలోని నస్కల్ గ్రామంలో రూ. 45 కోట్ల భారీ వ్యయంతో నిర్మించనున్న 'అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్' భవన నిర్మాణానికి శుక్రవారం మంత్రి వివేక్, ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు.

## నైపుణ్యంతోనే కొలువులు..

ఈ సందర్భంగా మంత్రి వివేక్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనల మేరకు ప్రతి నియోజకవర్గంలో ఏటీసీలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. కేవలం ఐటీఐ సర్టిఫికేట్ ఇవ్వడమే కాకుండా, పరిశ్రమలకు అవసరమైన ఆధునిక నైపుణ్యాలను విద్యార్థులకు ఇక్కడ నేర్పిస్తామని తెలిపారు. "2 ఎకరాల విస్తీర్ణంలో నిర్మిస్తున్న ఈ సెంటర్‌లో 200 మందికి శిక్షణ ఇస్తాం. శిక్షణ పూర్తయ్యాక ప్రముఖ కంపెనీల్లో ఉద్యోగాలు ఇప్పించేలా ప్రభుత్వం ఒప్పందాలు చేసుకుంది. సమీపంలో వస్తున్న లగచర్ల పారిశ్రామిక వాడలో మన పిల్లలకే ఉద్యోగాలు దక్కేలా ఈ శిక్షణ ఉపయోగపడుతుంది" అని మంత్రి వివరించారు. ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి చొరవతోనే పరిగికి ఇంతటి అభివృద్ధి సాధ్యమైందని, ఇలాంటి నాయకులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని కొనియాడారు.

## పరిగికి కొత్త కళ..

ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. పరిగి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో తీర్చిదిద్దుతున్నట్లు చెప్పారు. ఒకప్పుడు వెనుకబడిన ప్రాంతంగా ఉన్న పరిగి.. ఇప్పుడు అభివృద్ధిలో దూసుకుపోతోందన్నారు. అప్పా జంక్షన్ నుంచి మన్నెగూడ వరకు, వికారాబాద్, షాద్‌నగర్ పట్టణాలకు నాలుగు లైన్ల రహదారులు రాబోతున్నాయని తెలిపారు. దశాబ్దాల కల అయిన రైల్వే లైన్ కూడా త్వరలోనే సాకారం కాబోతోందని శుభవార్త చెప్పారు. ఓఆర్ఆర్ నుంచి లగచర్ల వరకు రేడియల్ రోడ్డు, ప్రతిష్టాత్మక ట్రిబుల్ ఆర్ నిర్మాణంతో పరిగి దశ మారబోతోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణలో విద్యా విప్లవం



- రూ. 21 వేల కోట్లతో 105 'యంగ్ ఇండియా' ఇంటిగ్రేటెడ్ స్కూల్స్
- కులమతాలకు అతీతంగా ఒకే ప్రాంగణంలో అందరికీ విద్య
- డీఎస్సీ ద్వారా 10 వేల పోస్టుల భర్తీ.. స్కూళ్లకు ఉచిత విద్యుత్
- ఈటీ టెక్ ఎక్స్ సమ్మిట్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**హైదరాబాద్, డిసెంబర్ 13 (మనసులో మాట):**
"ప్రపంచం వేగంగా మారుతోంది.. దానికి అనుగుణంగా మన విద్యావ్యవస్థ కూడా మారాలి. అందుకే సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం విద్యారంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టింది" అని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఉద్ఘాటించారు. శనివారం హైటెక్స్ లో బ్రెయిన్ ఫీడ్ గ్రూప్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఈటీ టెక్ ఎక్స్ 6వ ఎడిషన్' గ్లోబల్ సమ్మిట్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. గత రెండేళ్లుగా విద్యారంగానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి తెలిపారు. "రాష్ట్రంలోని 105 నియోజకవర్గాల్లో సుమారు రూ. 21,000 కోట్ల భారీ పెట్టుబడితో 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌ను నిర్మిస్తున్నాం. ఒక్కో పాఠశాలను 25 ఎకరాల విశాల ప్రాంగణంలో, అత్యాధునిక హంగులతో తీర్చిదిద్దుతున్నాం. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ అనే తేడా లేకుండా విద్యార్థులందరూ ఒకే చోట చదువుకునేలా వీటిని రూపొందించాం" అని మంత్రి వివరించారు.

## మౌలిక సదుపాయాలకు పెద్దపీట

పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనపై మంత్రి మాట్లాడుతూ.. "అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా రూ. 642 కోట్లతో 59 వేల పనులు పూర్తి చేశాం. నిర్వహణ కోసం రూ. 146 కోట్లు కేటాయించాం. ముఖ్యంగా 2024 సెప్టెంబర్ నుంచి రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ బడులకు ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. దీనికోసం ఏటా రూ. 140 కోట్లు ఖర్చు చేస్తున్నాం" అని వెల్లడించారు. యువతకు చదువుతో పాటు ఉపాధి నైపుణ్యాలు ఉండాలన్న లక్ష్యంతో 'తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ'ని ఏర్పాటు చేశామని, ఈ ఏడాది నుంచే కోర్సులు ప్రారంభమవుతాయని మంత్రి తెలిపారు. అలాగే ఐటీఐలను అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్లుగా మారుస్తున్నామన్నారు. క్రీడలను ప్రోత్సహించేందుకు స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేయడం చారిత్రాత్మక నిర్ణయమని పేర్కొన్నారు. సీఎం దూరదృష్టితో 2024 డీఎస్సీ ద్వారా 10 వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసి, విద్యా ప్రమాణాలను పెంచామని మంత్రి పొంగులేటి గుర్తు చేశారు. టెక్నాలజీ మరియు విద్య కలిసి భవిష్యత్తును ఎలా నిర్మించాలనే దిశగా ఈటీ టెక్ ఎక్స్ వంటి వేదికలు ఉపయోగపడతాయని ఆయన అభిప్రాయపడ్డారు.

# మెస్సీపై ఉన్న ప్రేమ.. బీసీలపై లేదా?

- బీసీలతో 'ఫుట్‌బాల్' ఆడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- 42 శాతం రిజర్వేషన్ ఏది?.. పార్లమెంట్‌లో ప్రైవేట్ బిల్లు పెట్టింది మేమే: ఎంపీ వద్దిరాజు
- రిజర్వేషన్ల కోసం సాయి ఈశ్వరా చారి ఆత్మహత్య చేసుకుంటే.. కనీసం ఓదార్చరా?
- స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పండి: బీఆర్ఎస్ పిలుపు




**హైదరాబాద్, డిసెంబర్ 13 (మనసులో మాట):**
బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ఇప్పుడు వారిని నట్టేట ముంచిందని బీఆర్ఎస్ నేతలు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు అన్యాయం చేశారని, రేవంత్ రెడ్డి బీసీలతో ఫుట్‌బాల్ ఆడుతున్నారని మండిపడ్డారు. శనివారం తెలంగాణ భవన్‌లో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్, పొన్నాల లక్ష్మయ్య, ఎమ్మెల్సీలు ఎల్.రమణ, దాసోజు శ్రవణ్ మీడియాతో మాట్లాడారు. ముందుగా ఎంపీ వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ "కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లవుతున్నా బీసీ రిజర్వేషన్లపై కాలయాపన చేస్తోంది. ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద ధర్నా పేరుతో డ్రామాలు ఆడారు. పార్లమెంట్‌లో బీసీ బిడ్డగా నేను 42 శాతం రిజర్వేషన్ కోసం ప్రైవేట్ బిల్లు ప్రవేశపెట్టాను. ఇండియా కూటమి, బీజేపీ ఎంపీలు దీనికి మద్దతు ఇవ్వాలి. కులగణన అశాస్త్రీయంగా చేసి బీసీలను తక్కువ చేసి చూపించారు. రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి బీసీలను మోసం చేస్తున్నారు. స్థానిక ఎన్నికల్లో బీసీలు కాంగ్రెస్‌కు తగిన బుద్ధి చెబుతారు." మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ "సీఎం రేవంత్ రెడ్డికి మెస్సీ మీద ఉన్న ప్రేమ బీసీల మీద లేదు. రిజర్వేషన్ల కోసం సాయి ఈశ్వరా చారి ఆత్మహత్య చేసుకుంటే ఆ కుటుంబాన్ని కనీసం పరామర్శించలేదు. నల్లగొండలో ఓ బీసీ వ్యక్తితో మూత్రం తాగించిన ఘటనపై విచారణ జరిపించాలి. బీసీ రిజర్వేషన్ల అమలుపై పార్లమెంట్‌లో కాంగ్రెస్ ఎందుకు నిలదీయడం లేదు?" అని ప్రశ్నించారు. ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ మాట్లాడుతూ "రేవంత్ రెడ్డి మెస్సీతో ఫుట్‌బాల్ కాదు.. గుంపు మేస్త్రీలా బీసీల బతుకులతో ఫుట్‌బాల్ ఆడుతున్నారు. కామారెడ్డి డిక్లరేషన్ పేరుతో బీసీలకు తడిగుడ్డ పెట్టి గొంతు కోశారు. ఫ్రాడ్ సిటీలో గ్లోబల్ సమ్మిట్ కోసం రూ. 150 కోట్లు ఖర్చు చేసే రేవంత్.. బీసీ రిజర్వేషన్ల కోసం సుప్రీంకోర్టులో సీనియర్ లాయర్లను ఎందుకు పెట్టడం లేదు? ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ. 10 వేల కోట్లు పెండింగ్‌లో ఉన్నాయి." అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# హైదరాబాద్‌లో కవిత 'జనం బాట'

### విద్యార్థుల కష్టాలపై ఆరా
### బాపూఘాట్‌లో నివాళులు.. దర్గాలో చాదర్.. గోశాలలో గోసేవ
### కార్వాన్, చాంద్రాయణగుట్ట నియోజకవర్గాల్లో జాగృతి అధ్యక్షురాలి విస్తృత పర్యటన
### బీసీ హాస్టల్ విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్న కవిత



**హైదరాబాద్, డిసెంబర్ 13 (మనసులో మాట):**
తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత చేపట్టిన 'జాగృతి జనం బాట' కార్యక్రమం హైదరాబాద్ నగరంలో ఉత్సాహంగా సాగింది. కార్వాన్, చాంద్రాయణగుట్ట అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఆమె సుడిగాలి పర్యటన చేశారు. అన్ని వర్గాల ప్రజలను కలుస్తూ, వారి సమస్యలను తెలుసుకుంటూ ముందుకు సాగారు. కార్వాన్ నియోజకవర్గంలోని బాపూఘాట్‌ను సందర్శించిన కవిత, జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం వద్ద ఘన నివాళులు అర్పించారు. అనంతరం లంగర్ హౌస్‌లోని దర్గాను సందర్శించి భక్తిశ్రద్ధలతో చాదర్ సమర్పించారు. మత సామరస్యానికి ప్రతీకగా ఆమె పర్యటన కొనసాగింది. జియాగూడలోని మేకల మండిని సందర్శించి అక్కడి వ్యాపారులు, కార్మికులను పలకరించారు. అనంతరం జియాగూడలోని గోశాలకు వెళ్లి గోవులకు స్వయంగా ఆహారాన్ని, గ్రాసాన్ని అందజేసి గోసేవలో పాల్గొన్నారు. చాంద్రాయణగుట్ట నియోజకవర్గంలో పర్యటించిన కవిత.. అక్కడ అద్దె భవనంలో కొనసాగుతున్న బీసీ హాస్టల్‌ను ఆకస్మికంగా సందర్శించారు. హాస్టల్ గదులను పరిశీలించి, విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడారు. వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను, వసతుల కొరతను అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని విద్యార్థులకు భరోసా ఇచ్చారు.

# న్యూ ఇయర్ వేడుకలకు అనుమతి తప్పనిసరి

### పోలీసుల మార్గదర్శకాలు జారీ

**హైదరాబాద్, డిసెంబర్ 13 (మనసులో మాట):**
న్యూఇయర్ వేడుకల సందర్భంగా హైదరాబాద్ పోలీసులు కీలక మార్గదర్శకాలు జారీ చేశారు. డిసెంబర్ 31 అర్ధరాత్రి నుంచి జనవరి 1 వరకు జరిగే వేడుకలపై ఆంక్షలు విధించారు.. వేడుకల కోసం 3 స్టార్ హోటళ్లు, క్లబ్బులు, పబ్‌లు ముందుగానే అనుమతి తీసుకోవలని పోలీసులు తెలిపారు. వేడుకల నిర్వహణలో సీసీ కెమెరాలు, భద్రతా సిబ్బంది, ట్రాఫిక్ నియంత్రణ తప్పనిసరి అని వెల్లడించారు.. పోలీసులు ప్రకటన ప్రకారం.. రాత్రి 10 గంటల తర్వాత అవుట్‌డోర్ సౌండ్ సిస్టమ్స్‌కు అనుమతి లేదు.. ఇండోర్ కార్యక్రమాలు మాత్రమే రాత్రి 1 గంట వరకు నిర్వహించవచ్చు? మైనర్లకు ప్రవేశం నిషేధము.. డ్రగ్స్, అశ్లీల కార్యక్రమాలు,, ÷ర్వర్క్‌కు పూర్తిగా నిషేధం విధిస్తున్నారు.. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు.. న్యూ ఇయర్ వేడుకలు సురక్షితంగా, క్రమబద్ధంగా జరగాలి.. నిర్వాహకులు, ప్రజలు పోలీసులకు పూర్తిగా సహకారించాలని పేర్కొన్నారు.

# సంక్రాంతికి ప్రత్యేక రైళ్లు

### వెల్లడించిన దక్షిణమధ్య రైల్వే



**హైదరాబాద్, డిసెంబర్ 13 (మనసులో మాట):**
సంక్రాంతి పండగ సందర్భంగా ప్రయాణికుల డిమాండ్ మేరకు పలు ప్రత్యేక రైళ్లను నడపడానికి ఏర్పాట్లు చేసినట్టు దక్షిణ మధ్య రైల్వే అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి 4, 11, 18 తేదీల్లో సికింద్రాబాద్-అనకాపల్లె(07041), జనవరి 5, 12, 19 తేదీల్లోఅనకాపల్లె- సికింద్రాబాద్ (07042) రైలును నడుపనున్నారు. జనవరి 9,16,23 తేదీల్లో (శుక్ర) హైదరాబాద్-గోరక్‌పూర్ (07075), జనవరి 11, 18, 25 తేదీల్లో (ఆది) గోరక్‌పూర్-హైదరాబాద్ (07076) మధ్య ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్టు అధికారులు పేర్కొన్నారు. ఈనెల 21న మచిలీపట్నం- అజ్మీర్ (07274), 28న అజ్మీర్-మచిలీపట్నం(07275) మధ్య ప్రత్యేక రైలును నడపడానికి ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. శబరిమలకు వెళ్లే భక్తుల సౌకర్యార్థం జనవరి నెలలో నాలుగు ప్రత్యేకరైళ్లను నడపనున్నట్లు దక్షిణమధ్యరైల్వే ప్రకటించింది. చర్లపల్లి-కొల్లాం మార్గంలో నడిచే 07135/07136 ప్రత్యేకరైళ్లకు కాచిగూడ, కర్నూలు, డోన్, గుత్తి, కడప, తిరుపతి, కాట్పాడి, ఈరోడ్, త్రిచూర్, ఎర్నాకుళం స్టేషన్లలో హాల్ట్ సౌకర్యం కల్పించారు. 07135 ప్రత్యేకరైలు జనవరి 14, 21తేదీల్లో చర్లపల్లి నుంచి కొల్లాంకు బయల్దేరనుండగా, తిరుగు ప్రయాణంలో 07136 ప్రత్యేకరైలు కొల్లాం నుంచి చర్లపల్లికి బయల్దేరనుందని రైల్వే అధికారులు వెల్లడించారు.

# బాధ్యతగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

### జిల్లా కలెక్టర్ రాజర్షిషా

**ఆదిలాబాద్, డిసెంబర్ 13 (మనసులో మాట):**
రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఓటర్లు బాధ్యతగా ఓటు హక్కును వినియోగించి వంద శాతం పోలింగ్‌కు సహకరించాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా పిలుపునిచ్చారు. శనివారం భోరజ్, జైనథ్, బేల, సాత్నాల మండలాల్లోని పోలింగ్ సామాగ్రి డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలను పరిశీలించి ఏర్పాట్లపై సిబ్బంకి సూచనలు చేశారు. ఆదివారం ఉదయం 7 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్ జరుగుతుందని తెలిపారు. ఓటర్ స్లిప్‌తో పాటు 18 రకాల ఫోటో గుర్తింపు కార్డుల్లో ఏదైనా ఒకటి తీసుకురావాలని సూచించారు.

## యూపీ మాజీ సీఎం అఖిలేష్ యాదవ్‌ను కలిసిన రవీందర్ యాదవ్

**హైదరాబాద్ తాజ్ కృష్ణాలో మర్యాదపూర్వక భేటీ**

**ఎస్పీ చీఫ్‌కు శ్రీకృష్ణుడి ప్రతిమ బహూకరణ**

**కాసేపు ముచ్చటించుకున్న ఇరువురు నేతలు**



**శేరిలింగంపల్లి, డిసెంబర్ 13 (మనసులో మాట):**
ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్‌ను శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. అఖిలేష్ యాదవ్ హైదరాబాద్ విచ్చేసిన సందర్భంగా.. నగరంలోని తాజ్ కృష్ణా హోటల్‌లో రవీందర్ యాదవ్ ఆయనను కలిశారు. ఈ సందర్భంగా అఖిలేష్ యాదవ్‌కు రవీందర్ యాదవ్ పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అనంతరం అందమైన శ్రీకృష్ణుడి విగ్రహ ప్రతిమను బహుకరించి తన అభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం ఇరువురు కాసేపు పలు అంశాలపై ముచ్చటించుకున్నారు. సామాజిక వర్గపరంగా, రాజకీయంగా ప్రాధాన్యత ఉన్న ఈ భేటీ ఆసక్తికరంగా సాగింది.

## సఫాయి కార్మికులకు వెచ్చని కానుక

**లయన్స్ క్లబ్ ఔదార్యం**

**చలి తీవ్రత దృష్ట్యా మున్సిపల్ సిబ్బందికి మంకీ క్యాప్‌ల పంపిణీ**

**పేద విద్యార్థులకు సాయం, ఉచిత కంటి ఆపరేషన్లు కూడా..**

**అధ్యక్షుడు శరణు బసప్ప**




**వికారాబాద్, డిసెంబర్ 13 (మనసులో మాట):**
చలి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో తాండూరు మున్సిపాలిటీ పారిశుధ్య కార్మికులకు లయన్స్ క్లబ్ అండగా నిలిచింది. శనివారం ఉదయం తాండూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి, కార్మికులకు మంకీ క్యాప్‌లను పంపిణీ చేశారు.

**చలి నుంచి రక్షణ కోసమే..**

ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ.. పారిశుధ్య కార్మికులు తెల్లవారుజామునే విధులకు హాజరవుతుంటారని, ప్రస్తుతం చలి ఎక్కువగా ఉన్నందున వారు అనారోగ్యం బారిన పడకుండా ఉండేందుకు ఈ క్యాప్‌లను అందజేసినట్లు తెలిపారు. మొత్తం 90 మంది కార్మికులకు వీటిని పంపిణీ చేశారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు శరణు బసప్ప మాట్లాడుతూ.. తమ సంస్థ కేవలం ఇలాంటి కార్యక్రమాలే కాకుండా, పేద విద్యార్థులకు ఆర్థిక సాయం అందించడం, నిరుపేదలకు ఉచిత కంటి ఆపరేషన్లు చేయించడం వంటి అనేక సేవా కార్యక్రమాలను చేపడుతోందని వివరించారు. సమాజ సేవలో లయన్స్ క్లబ్ ఎప్పుడూ ముందుంటుందని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ నరేందర్ రెడ్డి, లయన్స్ క్లబ్ ప్రతినిధులు గౌరీ శంకర్, ఓం ప్రకాష్ సోమాని, బసనప్ప, సానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, జవాన్లు శ్రీనివాస్, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

## హరీశ్ రావు ఆరోపణల్లో నిజం లేదు

**కింగ్ కోఠి ఆసుపత్రిలో స్కానింగ్ చేయడం లేదనడం అవాస్తవం: సూపరింటెండెంట్ డాక్టర్ సంతోష్ బాబు**

**హైదరాబాద్, డిసెంబర్ 13 (మనసులో మాట):**
కింగ్ కోఠి ప్రభుత్వ ఆసుపత్రిలో అడ్మిట్ అయిన పిల్లలకు వైద్య పరీక్షలు చేయడం లేదంటూ బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు చేసిన వ్యాఖ్యలను ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సంతోష్ బాబు తీవ్రంగా ఖండించారు. హరీశ్ రావు ఆరోపణల్లో ఏమాత్రం నిజం లేదని, అదంతా అవాస్తవమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సంతోష్ బాబు మీడియాతో మాట్లాడుతూ.. ఫుడ్ పాయిజన్‌తో ఆసుపత్రిలో చేరిన పిల్లలకు చేసిన అల్ట్రాసౌండ్, సీటీ స్కాన్ రిపోర్టులను ప్రత్యక్షంగా చూపించారు. పిల్లలకు ఎప్పటికప్పుడు అవసరమైన అన్ని పరీక్షలు నిర్వహిస్తున్నామని, వారికి మెరుగైన వైద్యం అందుతోందని తెలిపారు. ప్రస్తుతం పిల్లలందరూ ఆరోగ్యంగా, స్టేబుల్‌గా ఉన్నారని వెల్లడించారు. "కింగ్ కోఠి ఆసుపత్రిలో ప్రస్తుతం 2 అల్ట్రాసౌండ్ మిషన్లు, ఒక సీటీ స్కాన్ యంత్రం ఉన్నాయి. అవన్నీ పూర్తి స్థాయిలో వర్కింగ్ కండీషన్‌లోనే ఉన్నాయి. నిత్యం సుమారు వంద మందికి పైగా రోగులకు ఇక్కడ స్కానింగ్ సేవలు అందిస్తున్నాం" అని సూపరింటెండెంట్ వివరించారు. పేద ప్రజలకు అండగా ఉంటూ, లక్షల మందికి వైద్య సేవలు అందిస్తున్న కింగ్ కోఠి ఆసుపత్రిపై ఇలాంటి తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదని ఆయన హితవు పలికారు.

# అరాచకాలను ఎదిరించి గెలిచారు

- పోలీసుల బలప్రయోగం, కాంగ్రెస్ కుట్రలను ఛేదించి నిలిచారు
- సీఎం సొంత గడ్డ కొడంగల్‌లో బీఆర్ఎస్ ప్రభంజనం: కేటీఆర్
- నందినగర్‌లో పండుగ వాతావరణం.. నూతన సర్పంచులకు ఘన సత్కారం



**హైదరాబాద్, డిసెంబర్ 13 (మనసులో మాట):**
"అధికార పార్టీ అరాచకాలను, పోలీసుల బలప్రయోగాన్ని ఎదిరించి నిలిచిన మీరే నిజమైన విజేతలు.. కాంగ్రెస్ కుట్రలను ఛేదించి ప్రజాక్షేత్రంలో బీఆర్ఎస్ సత్తా చాటారు" అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నూతన సర్పంచులను అభినందించారు. రాష్ట్రంలో జరిగిన తొలివిడత సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్ మద్దతుదారులు భారీ విజయం సాధించడంతో శనివారం హైదరాబాద్‌లోని కేటీఆర్ నివాసం (నందినగర్)లో కోలాహలం నెలకొంది. నల్లగొండ, రంగారెడ్డి, ఆదిలాబాద్, మహబూబ్ నగర్ తదితర జిల్లాల నుంచి గెలిచిన నూతన సర్పంచులు, పార్టీ నేతలు పెద్ద ఎత్తున కేటీఆర్ నివాసానికి తరలివచ్చారు. కేటీఆర్ వారిని ఆత్మీయంగా పలకరిస్తూ, శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గమైన కొడంగల్‌లో బీఆర్ఎస్ మద్దతుదారులు పదుల సంఖ్యలో సర్పంచులుగా గెలుపొందడం విశేషం. నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో తరలివచ్చిన కొడంగల్ సర్పంచులను కేటీఆర్ ప్రత్యేకంగా అభినందించారు. "స్వయంగా సీఎం ఇలాకాలోనే ఇంతమంది గెలిచారంటే.. కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో ఎంత వ్యతిరేకత ఉందో అర్థం చేసుకోవచ్చు. ప్రజలు గులాబీ పార్టీ వెంటే ఉన్నారనడానికి ఇదే నిదర్శనం" అని కేటీఆర్ వ్యాఖ్యానించారు. అధికార దుర్వినియోగానికి పాల్పడినా ప్రజలు బీఆర్ఎస్‌ను ఆదరించారని కేటీఆర్ అన్నారు. కాగా, రానున్న వారం, పది రోజుల పాటు కేటీఆర్ వరుసగా జిల్లాల వారీగా నూతన సర్పంచులతో సమావేశం కానున్నారు. వారికి పార్టీ భవిష్యత్ కార్యాచరణపై దిశానిర్దేశం చేయనున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నేతలు, పలు జిల్లాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఇది మ్యాచ్ కాదు 'బ్లేమ్ గేమ్'

**సొమ్ము సింగరేణిది.. సోకు రేవంత్ రెడ్డిది**

**ఎమిరేట్స్ టీషర్ట్ వేసుకొని కమిషన్ల కోసం కక్కుర్తి పడ్డవా?**

**ఫార్ములా ఈ-రేస్‌పై ఏడుపు.. మెస్సీ ఈవెంట్ పేరిట దోపిడీనా?**

**మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి సెటైర్లు**




**నిజామాబాద్, డిసెంబర్ 13 (మనసులో మాట):**
"అక్కడొకరు ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన సాకర్ దిగ్గజం.. ఇక్కడొకరు తెలంగాణ పరువు తీస్తున్న బ్రోకర్ దిగ్గజం. మెస్సీ ఆడేది సాకర్ గేమ్ అయితే.. సీఎం రేవంత్ ఆడేది జోకర్ గేమ్" అంటూ బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శనివారం నిజామాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 'మెస్సీ వర్సెస్ గుంపు మేస్త్రీ' అంటూ సీఎం రేవంత్ రెడ్డి తీరుపై నిప్పులు చెరిగారు. జీవన్ రెడ్డి మాట్లాడుతూ.. "మెస్సీ గ్రౌండ్లో ఫుట్ బాల్ ఆటగాడైతే, రేవంత్ కోర్టులో ఓటుకు నోటు కేటుగాడు. మెస్సీతో మ్యాచ్ అనేది హైదరాబాద్ ప్రతిష్టను పెంచే ఈవెంట్ కాదు.. కోట్లు కొల్లగొట్టే పేమెంట్ గేమ్" అని ఆరోపించారు. అత్త సొమ్ము అల్లుడు దానం చేసినట్లుగా.. సింగరేణి కార్మికుల కష్టార్జితాన్ని రేవంత్ రెడ్డి తన సోకుల కోసం వాడుకుంటున్నారని, "సింగరేణి స్పాన్సర్.. రేవంత్ రెడ్డి డ్యాన్సర్" అంటూ ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి హోదాలో ఉండి ప్రైవేట్ సంస్థ అయిన ఎమిరేట్స్ టీషర్టును ధరించి ప్రమోట్ చేయడం వెనుక ఆంతర్యం ఏమిటని జీవన్ రెడ్డి ప్రశ్నించారు. "ఎమిరేట్స్ సంస్థ నుంచి నీకు ముట్టే కమిషన్ల వాటా ఎంత? మెస్సీతో ఫోటో దిగడానికే రూ. 10 లక్షలా? మరి ఆయన ఇక్కడికి వచ్చి ఆడినందుకు ఇంకెన్ని కోట్లు సమర్పించుకున్నారు?" అని నిలదీశారు. మెస్సీ, ఎమిరేట్స్‌తో జరిగిన వ్యవహారం క్విడ్ ప్రో కో అని ఆరోపించారు. రేవంత్ రెడ్డి అవినీతిపై కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ స్పందించాలని డిమాండ్ చేశారు. ప్రధాని మోదీ, అమిత్ షాలకు వివరించి దీనిపై సీబీఐ విచారణ జరిపించాలన్నారు. లేదంటే రేవంత్ పాపాల్లో బీజేపీకి కూడా వాటా ఉన్నట్లేనని హెచ్చరించారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెంచిన ఫార్ములా ఈ-రేసులో నయా పైసా అవినీతి జరగకపోయినా కేటీఆర్‌పై కేసులు పెట్టి వేధిస్తున్నారని, మరి ఇప్పుడు ఫుట్ బాల్ పేరుతో కోట్లు తగలేస్తున్న రేవంత్‌పై ఎన్ని కేసులు పెట్టాలని ప్రశ్నించారు. కేటీఆర్ అంటే నీతి అని, రేవంత్ రెడ్డి అంటే దుర్నీతి అని జీవన్ రెడ్డి అభివర్ణించారు. రేవంత్ ఆడుతున్నదంతా డెవర్షన్ పాలిటిక్స్ అని మండిపడ్డారు.



## క్రీడలతోనే క్రమశిక్షణ, మనోధైర్యం

**విద్యార్థుల ఉత్సాహం, ఆత్మవిశ్వాసం అభినందనీయం**

**ఎంపీ ధర్మపురి అరవింద్**

**ఇండస్ ఇంటర్నేషనల్ స్కూల్ వార్షిక క్రీడోత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరు**

**హైదరాబాద్, డిసెంబర్ 13 (మనసులో మాట)**
క్రీడలు విద్యార్థుల్లో కేవలం శారీరక దృఢత్వాన్నే కాకుండా క్రమశిక్షణను, గెలుపు పట్ల పట్టుదలను పెంపొందిస్తాయని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ అన్నారు. హైదరాబాద్‌లోని ఇండస్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో జరిగిన 'పీవైపీ వార్షిక క్రీడా దినోత్సవం-2025' వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ అరవింద్ మాట్లాడుతూ.. విద్యార్థులు ప్రదర్శించిన ఉత్సాహం, ఆత్మవిశ్వాసం, స్నేహభావం తనను ఎంతగానో ఆకట్టుకున్నాయని తెలిపారు. క్రీడలు పిల్లల్లో మనోధైర్యాన్ని నింపడంతో పాటు, ఒక విజేతకు ఉండాల్సిన మనస్తత్వాన్ని అలవాటు చేస్తాయని పేర్కొన్నారు. విద్యార్థులను చదువుతో పాటు అన్ని రంగాల్లో తీర్చిదిద్దుతున్నందుకు పాఠశాల నాయకత్వాన్ని, పిల్లలను ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులను ఎంపీ అరవింద్ ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులు భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని ఆకాంక్షించారు.



## ఎమ్మెల్యేలకే దిక్కులేదు.. సర్పంచులకెక్కడి నిధులు?

- సొంత ఎమ్మెల్యేలే గగ్గోలు పెడుతున్నారు..
- రేవంత్ సర్కార్‌పై రాజేందర్ రెడ్డి ఫైర్



**నారాయణపేట, డిసెంబర్ 13 (మనసులో మాట):**
"రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం సొంత పార్టీ ఎమ్మెల్యేలకే నియోజకవర్గ అభివృద్ధి నిధులు ఇవ్వడం లేదు.. ఇక సర్పంచులకు నిధులు ఇస్తుందంటే నమ్మాలా?" అని నారాయణపేట జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఎస్. రాజేందర్ రెడ్డి సూటిగా ప్రశ్నించారు. గడిచిన రెండేళ్ల రేవంత్ రెడ్డి పాలనలో గ్రామీణ వ్యవస్థ చిన్నాభిన్నమైందని ఆయన ఒక ప్రకటనలో మండిపడ్డారు. "నేను రాజకీయ విమర్శలు చేయడం లేదు. స్వయంగా మహబూబ్‌నగర్, జడ్చర్ల కాంగ్రెస్ ఎమ్మెల్యేలే నిధులు రావడం లేదని బహిరంగంగా వాపోతున్నారు. నియోజకవర్గ ఎమ్మెల్యేకే నిధులు ఇవ్వని ఈ ప్రభుత్వం, గ్రామ పంచాయతీలకు నిధులు ఇస్తుందని ఆశించడం అత్యాశే అవుతుంది" అని ఎద్దేవా చేశారు. కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ హయాంలో దేశంలో 20 ఉత్తమ గ్రామ పురస్కారాలు ప్రకటిస్తే, అందులో 19 అవార్డులు తెలంగాణకే వచ్చాయని గుర్తుచేశారు. కానీ, నేడు కాంగ్రెస్ పాలనలో గ్రామాల్లోని ట్రాక్టర్లకు డీజిల్ పోసే పరిస్థితి కూడా లేదని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాయన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లోనే కోయిలకొండ మండలంలోని గార్లపాడును, దామరగిద్ద మండలంలోని కాన్ కూర్తిని, నారాయణపేట మండలంలోని కోటకొండను మండలాలుగా మారుస్తామని హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. రెండేళ్లు గడిచినా ఆ ఊసే లేదని, కొత్త మండలాల పేరుతో ప్రజలను మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, అప్పుడు మళ్లీ మంచి రోజులు వస్తాయని రాజేందర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ప్రస్తుతం జరుగుతున్న సర్పంచ్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ మోసాలను గమనించి, ఆ పార్టీ మద్దతుదారులను ఓడించి, బీఆర్ఎస్ మద్దతుదారులను గెలిపించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీని స్థానిక ఎన్నికల్లో బొంద పెట్టాలని ఆయన ఘాటు వ్యాఖ్యలు చేశారు.

# కాంగ్రెస్, బీఆర్ఎస్ సర్పంచులు 'నామోషీ' అయ్యేలా అభివృద్ధి!

- నా నిధులతో బీజేపీ గ్రామాలను తీర్చిదిద్దుతా.. ఆ రెండు పార్టీలు కుళ్లుకునేలా చేస్తా
- సర్పంచుల చేరికలకు ఈ నెల 18 వరకే డెడ్ లైన్.. ఆ తర్వాత 'నో ఎంట్రీ' త్వరలోనే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు
- కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు
- కరీంనగర్‌లో గెలిచిన బీజేపీ సర్పంచులకు ఘన సన్మానం



**కరీంనగర్, డిసెంబర్ 13 (మనసులో మాట):**

"రాష్ట్రంలో బీజేపీ అధికారంలో లేకపోయినా.. కేంద్ర నిధులతో బీజేపీ సర్పంచులు గెలిచిన గ్రామాలను అద్భుతంగా అభివృద్ధి చేసి చూపిస్తా. ఆ అభివృద్ధిని చూసి కాంగ్రెస్, బీఆర్ఎస్ సర్పంచులు తాము ఎందుకు ఆ పార్టీల్లో ఉన్నామా? అని 'నామోషీ' ఫీలయ్యేలా చేస్తా" అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. శనివారం కరీంనగర్‌లోని రాజశ్రీ గార్డెన్‌లో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో బండి సంజయ్ పాల్గొన్నారు. తొలి విడత పంచాయతీ ఎన్నికల్లో గెలిచిన బీజేపీ సర్పంచులు, ఉప సర్పంచులను ఆయన శాలువాలతో ఘనంగా సత్కరించారు. రాష్ట్రంలో అధికారంలో లేనప్పటికీ కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులకు గట్టి పోటీనిచ్చి గెలిచిన బీజేపీ సర్పంచులను ఆయన "రియల్ హీరోలు"గా అభివర్ణించారు. ఇతర పార్టీల నుంచి గెలిచిన సర్పంచులు, ఉప సర్పంచులు బీజేపీలో చేరాలనుకుంటే ఈ నెల 18వ తేదీలోపు మాత్రమే చేరాలని బండి సంజయ్ 'డెడ్ లైన్' విధించారు. ఆ తర్వాత ఎంతమంది వస్తామన్నా పార్టీలో చేర్చుకునే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు. బీజేపీలోకి వచ్చేవారి గ్రామాలను కూడా కేంద్ర నిధులతో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం వద్ద నిధులు లేవని, గ్రామాల్లో తట్టెడు మట్టి పోయడానికి కూడా పైసలు లేని పరిస్థితి ఉందని మంత్రి ఎద్దేవా చేశారు. రాబోయే రోజుల్లో సర్పంచులపై తీవ్ర ఒత్తిళ్లు ఉంటాయన్నారు. అయితే బీజేపీ సర్పంచులు భయపడాల్సిన పనిలేదని, ఎంపీ లాడ్స్, సీఎస్సార్ ఫండ్స్‌తో పాటు కేంద్రం నుంచి ప్రత్యేక నిధులు తెచ్చి గ్రామాలను అభివృద్ధి చేస్తానని భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతోందని, అది తీవ్ర స్థాయికి చేరకముందే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోందని బండి సంజయ్ జోస్యం చెప్పారు. అతి త్వరలోనే ఈ ఎన్నికలు వచ్చే అవకాశముందని, కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. రెండో, మూడో దశ పంచాయతీ ఎన్నికల్లోనూ బీజేపీ సత్తా చాటాలని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిని గోపి, నాయకులు చెన్నమనేని వికాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురి అభివృద్ధే లక్ష్యం



- సంక్షేమ పాలన మా ప్రభుత్వ బలం
- మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్
- కమలాపూర్, తిమ్మాపూర్, రాయపట్నం గ్రామాల్లో ముమ్మర ప్రచారం
- ఇంటింటికీ అందుతున్న పథకాలను వివరించిన మంత్రి

**ధర్మపురి, డిసెంబర్ 13 (మనసులో మాట):**

ధర్మపురి మండల సమగ్ర అభివృద్ధే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం ఆయన ధర్మపురి మండలంలోని కమలాపూర్, తిమ్మాపూర్, రాయపట్నం గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ అభ్యర్థుల తరపున ప్రచారం నిర్వహించి ప్రజలనుద్దేశించి మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సంక్షేమ పరిపాలన కొత్త దశకు చేరిందని మంత్రి అన్నారు. ప్రజల జీవన ప్రమాణాలను పెంచడమే లక్ష్యంగా అనేక పథకాలను అమలు చేస్తున్నామన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహిణులకు రూ. 500కే గ్యాస్ సిలిండర్, రైతుబంధు, రైతుబీమా వంటి పథకాలు ప్రతి గడపకూ చేరుతున్నాయని వివరించారు. అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు, విద్యార్థులకు విద్యా రాయితీలు అందిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని గుర్తు చేశారు. ధర్మపురి మండలంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి హామీ ఇచ్చారు. రోడ్లు, తాగునీరు, మౌలిక వసతుల కల్పనతో పాటు వ్యవసాయ, పశుసంవర్ధక రంగాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపిస్తే గ్రామాల అభివృద్ధి మరింత వేగవంతమవుతుందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, సర్పంచ్ అభ్యర్థులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రెండో విడత పోరుకు భారీ బందోబస్తు

- నేడు 5 మండలాల్లో పోలింగ్.. 1046 కేంద్రాల్లో ఏర్పాట్లు
- సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక నిఘా.. 852 మంది పోలీసుల మోహరింపు
- విజయోత్సవ ర్యాలీలు నిషేధం: సీపీ గౌస్ ఆలం ఆదేశాలు



**కరీంనగర్, డిసెంబర్ 13 (మనసులో మాట):**

కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో డిసెంబర్ 14 (ఆదివారం) జరగనున్న రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలకు పోలీసులు సర్వం సిద్ధం చేశారు. పోలింగ్ ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టినట్లు పోలీస్ కమిషనర్ (సీపీ) గౌస్ ఆలం తెలిపారు. రెండో విడతలో చిగురుమామిడి, గన్నేరువరం, తిమ్మాపూర్, మానకొండూరు, శంకరపట్నం మండలాల్లోని 113 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరగనున్నాయి. ఇందుకోసం ఏర్పాటు చేసిన 1046 పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు. ఎన్నికల బందోబస్తు కోసం దాదాపు 852 మంది పోలీసు సిబ్బందిని రంగంలోకి దించారు. ఇందులో 6 ఏసీపీలు, 18 మంది ఇన్‌స్పెక్టర్లు, 36 మంది ఎస్సైలు, స్పెషల్ యాక్షన్ టీమ్స్, బెటాలియన్ పోలీసులు ఉన్నారు. వీరితో పాటు ఈసారి ఎన్‌సీసీ క్యాడెట్ల సేవలను కూడా వినియోగిస్తున్నట్లు సీపీ తెలిపారు. సమస్యాత్మక కేంద్రాల వద్ద వెబ్ కాస్టింగ్, మైక్రో అబ్జర్వర్లతో నిఘా ఉంచారు. ప్రతి మండలానికి ఒక ఏసీపీ స్థాయి అధికారి ఇన్‌చార్జిగా వ్యవహరిస్తారు. శాంతిభద్రతల కోసం సెక్షన్ 163 (గతంలో 144 సెక్షన్) కింద నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయి. పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల పరిధిలో ప్రచారం చేయడం, గుంపులుగా ఉండటం నిషేధం. పోలింగ్ కేంద్రంలోకి మొబైల్ ఫోన్లు అనుమతించబడవు. ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత, అదే రోజు విజయోత్సవ ర్యాలీలు నిర్వహించడంపై సీపీ పూర్తి నిషేధం విధించారు. బ్యాలెట్ బాక్సుల తరలింపు ప్రక్రియ పోలీసుల కట్టుదిట్టమైన భద్రత నడుమ జరుగుతుందని, సహకరించాలని సీపీ గౌస్ ఆలం విజ్ఞప్తి చేశారు.



## మండల కేంద్రాన్ని అభివృద్ధి చేస్తా

**నేరడిగొండ:** మండల కేంద్రాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేస్తానని కాంగ్రెస్ పార్టీ బోథ్ నియోజకవర్గ ఇంచార్జి ఆడే గజేందర్ అన్నారు. సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి ఇర్ఫాన ఖాజా తరుపున శనివారం మండల కేంద్రంలోని పలు కాలనీల్లో ప్రచారంలో పాల్గొని ఓట్లు అభ్యర్థించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలు నమ్ముకున్న నాయకులను ఎన్నుకోవాలని అన్నారు. గెలిచిన ప్రతినిధులు పారదర్శకంగా అభివృద్ధి పనులు ముందుకు తీసుకెళ్లాలని స్పష్టం చేశారు. ప్రతి ఇంటికి కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు చేరేలా పనిచేయాలన్న బాధ్యతను గుర్తుచేశారు. ఉంగరం గుర్తుపై ఓటు వేసి అభ్యర్థి ఇర్ఫానా ఖాజా ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు నారాయణ సింగ్, బోథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం పోత రెడ్డి, మండల మైనార్టీ సెల్ చైర్మన్ వకీల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కమల్ సింగ్, ఎండి సద్దాం, ఆత్రం నాగేష్, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## గంభీరావుపేటలో బీఆర్ఎస్ ప్రచారం



**గంభీరావుపేట:** మండల కేంద్రంలోని మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి చేరాల లహరిక శనివారం ఉస్మాన్‌పురలో ఉత్సాహంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వ హయాంలో మైనారిటీల కోసం అమలు చేసిన అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ప్రస్తుతం అధికారం లేకున్నా, ప్రతిపక్షంగా అధికార పార్టీని ప్రశ్నించే సత్తా కేటీఆర్‌కు ఉందని పేర్కొన్నారు. గంభీరావుపేటలో కేజీ నుంచి పీజీ వరకు విద్యాభివృద్ధి, ఇతర మౌలిక సదుపాయాల కల్పన కొనసాగాలంటే బీఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థికే ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాపగారి వెంకట్‌స్వామి గౌడ్, తాజా మాజీ జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు మహ మ్మద్ అహ్మద్, బీఆర్ఎస్ మైనారిటీ మండల అధ్యక్షుడు వహీద్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు లింగం యాదవ్, అహ్మద్ పాషా, మహమ్మద్ అజ్మత్, రియాజ్ పాల్గొన్నారు.

## ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలి



**తాండూర్:** ఎన్నికల ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య అన్నారు. రెండవ విడత స్థానిక సంస్థల ఎన్నికలు ఆదివారం జరుగనుండగా, తాండూర్ ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో జరుగుతున్న ఏర్పాట్లను శనివారం పరిశీలించారు. ఎన్నికల ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేసుకో వాలని, తగిన మౌలిక వసతులు కల్పించాలని అధికారులకు సూచించారు. పోలింగ్ రోజున విధులు నిర్వహించే అధికారులు ప్రజలు ఓటు హక్కును వినియోగించుకునేలా తగిన చర్యలు చేపట్టి అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు.

## శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే చర్యలు



**జైనూర్:** శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని జైనూర్ పోలీసులు తెలిపారు. జైనూర్ ప్రాంతంలో శనివారం కొన్ని సంఘటనలు చోటుచేసుకున్నాయి. గతంలో విక్రయించిన భూమ-ుల్లోకి కొందరు వ్యక్తులు అక్రమంగా ప్రవేశించి బౌ ండరీ గోడలను ధ్వంసం చేయడం, ట్రాక్టర్‌తో ప్లాట్లను దున్నడం, భూముల యజమానులను భయభ్రాంతులకు గురిచేస్తూ ఖాళీ చేయాలని బెదిరించినట్లు ఫిర్యాదులు అందినట్లు తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వ అనుమతులతో నిర్వహిస్తున్న ఒక విద్యాసంస్థకు సంబంధించి భవనం ఖాళీ చేయాలని బెదిరింపులకు పాల్పడటం, విద్యాసంస్థ సిబ్బందిని భయపెట్టడం వంటి ఘటనలపై కూడా రాతపూర్వక ఫిర్యాదులు స్వీకరించామని పేర్కొన్నారు. ఈ ఫిర్యాదులపై పోలీసులు సంఘటన స్థలాలకు చేరుకొని విచారణ చేపట్టిన సమయంలో విధుల నిర్వహణకు అడ్డుపడిన ఘటనలు కూడా నమోదయ్యాయని తెలిపారు. ఈ ఘటనలపై సంబంధిత వ్యక్తులపై రెండు కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రస్తుతం జైనూర్ ప్రాంతంలోని పరిస్థితి పూర్తిగా నియంత్రణలో ఉందని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరంతర పర్యవేక్షణతో పాటు అవసరమైన నివారణ చర్యలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు.

# 'రామేశ్వరం కేఫ్'లో అఖిలేష్, కేటీఆర్ లంచ్

- దక్షిణాది రుచులను ఆస్వాదిస్తూ.. రాజకీయ చర్చలు
- అఖిలేష్ కోరిక మేరకే కేఫ్‌లో విందు ఏర్పాటు చేసిన కేటీఆర్
- అనంతరం తలసాని శ్రీనివాస్ యాదవ్ ఇంటికి పయనం



**హైదరాబాద్, డిసెంబర్ 13 (మనసులో మాట):** ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ శనివారం మధ్యాహ్నం హైదరాబాద్‌లోని ప్రముఖ 'రామేశ్వరం కేఫ్'లో సందడి చేశారు. ఇరువురు నేతలు కలిసి అక్కడ మధ్యాహ్న భోజనం చేస్తూ, దక్షిణాది రుచులను ఆస్వాదించారు. నగరంలో ఎంతో ఆదరణ పొందిన రామేశ్వరం కేఫ్ గురించి, అక్కడి ప్రత్యేకమైన టిఫిన్స్ గురించి తెలుసుకున్న అఖిలేష్ యాదవ్.. అక్కడ తినడానికి ఆసక్తి కనబరిచారు. ఆయన కోరిక మేరకు కేటీఆర్ వెంటనే అక్కడ లంచ్ ఏర్పాట్లు చేశారు. ఈ విందులో ఇరువురు నేతలు ఆహారాన్ని రుచి చూస్తూనే.. ప్రస్తుత రాజకీయ, సమకాలీన అంశాలపై కాసేపు సరదాగా ముచ్చటించుకున్నారు. వీరి రాక సందర్భంగా రామేశ్వరం కేఫ్ యజమాని శరత్ ఇరువురు నేతలకు ఘన స్వాగతం పలికారు. కేఫ్‌లోని వంటకాలను రుచి చూసిన అఖిలేష్.. వాటి నాణ్యత చాలా బాగుందని మెచ్చుకున్నారు. హైదరాబాద్‌లో కేఫ్‌ను ఇంత విజయవంతంగా నడుపుతున్నందుకు యజమాని శరత్‌కు, ఆయన కుటుంబ సభ్యులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. రామేశ్వరం కేఫ్‌లో లంచ్ కార్యక్రమం ముగిసిన అనంతరం, అఖిలేష్ యాదవ్, కేటీఆర్ అక్కడి నుంచి బయలుదేరి మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత తలసాని శ్రీనివాస్ యాదవ్ నివాసానికి చేరుకున్నారు. అక్కడ తలసానితో కాసేపు భేటీ అయ్యారు.

# గ్రామ స్వరాజ్యమే కాంగ్రెస్ లక్ష్యం

**రాబోయే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లోనూ సత్తా చాటాలని పిలుపు**



**ఆసిఫాబాద్ :** గ్రామ స్వరాజ్యమే కాంగ్రెస్ లక్ష్యం అని మాజీ డిసిసి అధ్యక్షుడు విశ్వ ప్రసాద్ రావు , మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు అన్నారు. మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచి విజయం సాధించిన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులను శనివారం కేవీపీ రావు నివాసం వద్ద విజేతలకు శాలువాలు కప్పి, మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందని, ఆ దిశగా కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. దేశానికి వెన్నెముక లాంటి పంచాయతీ రాజ్ వ్యవస్థను దివంగత ప్రధాని రాజీవ్ గాంధీ బలోపేతం చేశారని గుర్తు చేశారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, గ్రామాల అభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేయాలని గెలిచిన అభ్యర్థులకు సూచించారు. పంచాయతీ ఎన్నికల ఫలితాలు కార్యకర్తల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాయని, ఇదే స్ఫూర్తితో రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ విజయం సాధించేలా అందరూ ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ విజయానికి రాత్రింబవళ్లు కృషి చేసిన ప్రతి కార్యకర్తకు వారు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# డీసీసీ అధ్యక్షురాలు సుగుణను కలిసిన నూతన సర్పంచులు

**ఆసిఫాబాద్ టౌన్:** జిల్లాలో తొలి విడతగా జరిగిన పంచాయితీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులు ఘన విజయం సాధించడంతో శనివారం ఆసిఫాబాద్ పట్టణంలోని డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణను నూతనంగా ఎన్నికైన సర్పంచులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సుగుణ నూతన సర్పంచులను శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామాభివృద్ధే లక్ష్యంగా ప్రజల ఆశలకు అనుగుణంగా పనిచేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనతో గ్రామాల అభివృద్ధికి పూర్తి స్థాయిలో సహకారం అందిస్తుందని భరోసా ఇచ్చారు. పంచాయితీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీపై ప్రజలు విశ్వాసం ఉంచి విజయం అందించారని, ఇది పార్టీ శ్రేణుల కృషికి నిదర్శనమని సుగుణ పేర్కొన్నారు. గ్రామాల్లో ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని, సర్పంచులకు ఎల్లప్పుడూ తన మద్దతు ఉంటుందని తెలిపారు.

**పలువురు స్వతంత్ర సర్పంచులు కాంగ్రెస్ పార్టీలో చేరిక**

నార్నూర్ మండలం నాగల్కొండ సర్పంచ్ కుంరం మహదు, జైనూర్ మండలం ఆశపెల్లి సర్పంచ్ మరప రవీందర్, ఆంద్ గూడ సర్పంచ్ గారూలే గంగాసాగర్, కెరమెరి మండలం సాంగ్వి సర్పంచ్ కరపెత విమల, సిర్పూర్-యు మండలం రాగాపూర్ సర్పంచ్ ఆత్రం విజయం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో అన్ని మండలాల అధ్యక్షులు, నాయకులు, నూతనంగా ఎన్నికైన సర్పంచులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాధాకృష్ణచారికి ఎక్సలెన్స్ అవార్డు



**ఆసిఫాబాద్:** ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో 26 సంవత్సరాల క్రితం శాంతినికేతన్ విద్యమందిర్ పాఠశాల స్థాపించి ఎందరో విద్యార్థులకు విద్యాబోధన చేసి విద్యార్థుల ప్రగతికి నిరంతరం కృషి చేస్తున్న చిలుకూరి రాధాకృష్ణ చారికి అరుదైన అవార్డు దక్కింది. నాణ్యమైన విద్యా బోధనతో పాటు విద్యార్థుల సామర్థ్యం పెంపుదల విశిష్టమైన విద్య సేవలు, తదితర అంశాలను పరిగణలోకి తీసుకొని రాష్ట్ర స్థాయిలో ఈ అవార్డులు అందిస్తుండగా, శాంతినికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల కరస్పాండెంట్ రాధాకృష్ణ ఈ అవార్డు ఎంపికయ్యారు. శనివారం రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లోని హైటెక్స్ సీటీలో ఈ అవార్డు అందుకున్నారు. గత మూడు దశబ్దాలకు పైగా విద్యభివృద్ధికి పాటుపడ్తుండగా ఈ ఏడాది వరుసగా రెండు అవార్డులు దక్కడం అనందంగా ఉందని, అవార్డు మరింత బాధ్యత పెరిగిందన్నారు. హైదరాబాద్‌లోని హైటెక్స్ సీటీలో నిర్వహించిన ఈ అవార్డు పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ట్రాస్మా రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి యాదగిరి, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావ్ , పరంజ్యోతి విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యతగా ఓటు వేయాలి

**ఆదిలాబాద్:** రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఓటర్లు బాధ్యతగా ఓటు హక్కును వినియోగించి వంద శాతం పోలింగ్‌కు సహకరించాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా పిలుపునిచ్చారు. శనివారం భోరజ్, జైనథ్, బేల, సాత్నాల మండలాల్లోని పోలింగ్ సామాగ్రి డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలను పరిశీలించి ఏర్పాట్లపై సిబ్బందికి సూచనలు చేశారు. ఆదివారం ఉదయం 7 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్ జరుగుతుందని తెలిపారు. ఓటర్ స్లిప్‌తో పాటు 18 రకాల ఫోటో గుర్తింపు కార్డుల్లో ఏదైనా ఒకటి తీసుకురావాలని, చివరి సమయంలో గందరగోళం లేకుండా నిర్ణీత సమయంలోనే పోలింగ్ ప్రక్రియ పూర్తిచేయాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో మొబైల్ ఫోన్లకు అనుమతి లేదని, సహాయ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్సులకు సీల్ వేసి ఏజెంట్ల సంతకాలు తీసుకోవాలని అన్నారు. మధ్యాహ్నం 2 గంటలకు కౌంటింగ్ ప్రారంభించి పారదర్శకంగా, ప్రశాంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, డిప్యూటీ కలెక్టర్ వంశీకృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.





# అయ్యప్ప స్వామి భిక్ష మహోత్సవం

**వందకుపైగా స్వాములకు భిక్ష సమర్పించిన బోనగిరి దంపతులు**

**ఆసిఫాబాద్:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో అయ్యప్ప దీక్షాపరుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో, ఆసిఫాబాద్‌లోని కేస్లాపూర్‌లో ఉన్న అయ్యప్ప స్వామి దేవాలయంలో శనివారం భిక్ష కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బోనగిరి మంజూష-సతీష్ బాబు దంపతులు తమ కుమార్తె ఐశ్వర్య పుట్టినరోజు, ఐశ్వర్య-రాహుల్ శుక్ల వివాహ వార్షికోత్సవం సందర్భంగా ఆలయంలో స్వామి వారికి అభిషేకం నిర్వహించారు. అనంతరం వందకు పైగా అయ్యప్ప దీక్ష తీసుకున్న స్వాములకు మహాభిక్ష సమర్పించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో న్యాయవాదులు, వివిధ పార్టీ నాయకులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు అందుకున్నారు.

# అనారోగ్యంతో మాజీ ఎంపీటీసీ మేకల నారాయణ కన్నుమూత



**ఆసిఫాబాద్:** ఆసిఫాబాద్ పట్టణంలోని రాజీవ్‌నగర్‌కు చెందిన మాజీ ఎంపీటీసీ, తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకుడు మేకల నారాయణ అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం రాత్రి మృతి చెందారు. రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగి అయిన ఆయన, గత కొన్ని నెలల నుండి ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. శుక్రవారం రాత్రి తుది శ్వాస విడిచారు. మేకల నారాయణ ఆర్టీసీ కార్మికులతో పాటు ప్రజాసంఘాల నాయకులతో కలిసి తెలంగాణ మలిదశ ఉద్యమంలో కీలకపాత్ర పోషించారు. ఆయన మృతి వార్త తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు సంఘం (టీయూడబ్ల్యూజే -ఐజేయు) జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్, జిల్లా అక్రిడేషన్ కమిటీ మెంబర్ ప్రకాష్ గౌడ్, ఎంఎం హెల్ప్ లైన్ ఫౌండేషన్ అధ్యక్షుడు, బీఆర్ఎస్ నాయకుడు ఎండి అహ్మద్, పాత్రికేయులు హరికృష్ణ, బాల శ్రీనివాస్, కృష్ణంరాజు, చిప్ప సురేష్, రిటైర్డ్ ఆర్టీసీ కార్మికులు , పలువురు నాయకులు తదితరులు ఆయన భౌతికకాయాన్ని పరామర్శించి నివాళులర్పించారు. మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ వార్డు సభ్యుడు



**సిర్పూర్ (యు) :** మండలంలోని మహాగాం గ్రామ పంచాయతీలో గత 20ఏండ్లు గా క్రమం తప్పకుండా వార్డు సభ్యుని గా బాధ్యతలు నిర్వహిస్తున్న , కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మాడవి దుర్నాథ్ శనివారం ఎమ్మెల్యే కోవ లక్ష్మి ఆద్వర్యంలో బీఆర్ఎస్ లో చేరారు. గత నాలుగు దఫాలుగా తనను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని ఎన్నికలు వచ్చిన ప్రతిసారి సర్పంచ్ లేదా ఉప సర్పంచ్ పదవి ఇస్తామని మోసం చేసిందని దుర్నాథ్ ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ చేసిన మోసం వల్ల ఆ పార్టీనీ విడిచి బిఆర్ఎస్ లో చేరుతున్నట్లు ఆయన తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ, స్థానిక ఎమ్మెల్యే కోవలక్ష్మి చేస్తున్న అభివృద్ధి పనులు నచ్చడంతో బీఆర్ఎస్ పార్టీలో చేరుతునట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు ఎమ్మెల్యే కోవ లక్ష్మి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు మర్సుకోల సరస్వతి పార్టీ కండువా కప్పి పార్టీలో ఆహ్వానించారు.

# గంభీరావుపేటలో జోరుగా ప్రచారం



**గంభీరావుపేట:** పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో గంభీరావుపేట మేజర్ గ్రామపంచాయతీలో ప్రచారం జోరుగా సాగుతుంది. శనివారం కాంగ్రెస్ పార్టీ బలపర్చుతున్న గంభీరావుపేట సర్పంచ్ అభ్యర్థి గాండ్ల బాల లక్ష్మి నాయకులతో కలిసి ప్రచారం చేపట్టారు. అదేవిధంగా బీఆర్ఎస్ పార్టీ బలపర్చుతున్న గంభీరావుపేట సర్పంచ్ అభ్యర్థి చీరాల లహరిక ప్రచారం చేశారు. ప్రచారాలు ఉత్సాహంగా సాగాయి. గెలిపించాలని ఓటర్లను సర్పంచ్ అభ్యర్థులు వేడుకున్నారు.

# కోల్‌కతాలో 70 అడుగుల మెస్సీ విగ్రహం

## వర్చువల్‌గా ఆవిష్కరించిన ఫుట్‌బాల్ దిగ్గజం



ప్రపంచ ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సి 'గోట్ టూర్ ఆఫ్ ఇండియా' ప్రారంభమైంది. శనివారం మెస్సి కోల్‌కతాకు చేరుకున్నాడు. ఆయనతో పాటు అతడి ఇంటర్ మియామీ జట్టు సహచరులు రోడ్రిగో డిపాల్, లూయిస్ సువారెజ్ ఇండియాకు వచ్చారు. మెస్సిని చూడటానికి అభిమానులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. ఇదే సందర్భంలో కోల్‌కతాలో 70 అడుగుల మెస్సి విగ్రహావిష్కరణ జరిగింది. ఉదయం లేక్‌టౌన్‌లో తన 70 అడుగుల విగ్రహాన్ని బాలీవుడ్ నటుడు షారుక్ ఖాన్‌తో కలిసి మెస్సి వర్చువల్‌గా ఆవిష్కరించాడు. భద్రతా కారణాల రీత్యా అతడు అక్కడికి వెళ్లలేక పోయాడు. తన 70 అడుగుల భారీ విగ్రహంపై మెస్సీ ఎంతో సంతోషం వ్యక్తం చేసినట్లు పశ్చిమ బెంగాల్ మంత్రి, శ్రీభూమి స్పోర్టింగ్ క్లబ్ అధ్యక్షుడు సుజిత్ బోస్ తెలిపారు. ఈ 70 అడుగుల విగ్రహం ఫుట్‌బాల్ అభిమానులను ఆకట్టుకుంటోంది. ఫిఫా వరల్డ్‌కప్ ట్రోఫీని చేతబట్టుకున్న మెస్సీ రూపంలో ఈ విగ్రహాన్ని రూపొందించారు. 2022 ప్రపంచకప్ విజయానికి ఇది ప్రతీకగా నిలుస్తోంది. మేం మెస్సి మేనేజర్‌తో సంప్రదింపులు జరుపుతూనే ఉన్నాం. ఈ విగ్రహ నిర్మాణానికి మెస్సి యాజమాన్యం ముందు అనుమతి ఇచ్చింది. ఈ విగ్రహంపై మెస్సి ఎంతో సంతృప్తిగా ఉన్నాడు. ఎంతో సంతోషం వ్యక్తం చేశాడు. 70 అడుగుల ఎత్తుతో ఇంత భారీ మెస్సీ విగ్రహం ప్రపంచంలో మరెక్కడా లేదు. ఈ నిర్మాణాన్ని కేవలం 40 రోజుల్లో పూర్తి చేశాం. కోల్‌కతాకు మెస్సీ వస్తుండటంతో అభిమానుల్లో అపూర్వమైన ఉత్సాహం నెలకొంది' మంత్రి సుజిత్ బోస్ అన్నారు.

# మ్యాచ్ ఆడకుండానే వెనుదిరిగిన మెస్సీ

### కోల్‌కతాలో అభిమానుల ఆగ్రహం

### కుర్చీలు విరగ్గొట్టి హంగామా

### క్షమాపణలు చెప్పిన మమతా బెనర్జీ



ప్రపంచ ఫుట్‌బాల్ దిగ్గజం లియోనల్ మెస్సి భారత పర్యటన మొదలయ్యింది. మూడు రోజుల పాటు ఆయన ఇండియాలో పర్యటించనున్నారు. శనివారం కోల్‌కతాతో పాటు హైదరాబాద్‌లో ఆయన పర్యటించారు. ఈ ఉదయం కోల్‌కతాలో ఏర్పాటు చేసిన తన విగ్రహాన్ని వర్చువల్‌గా ఆవిష్కరించారు. అనంతరం సాల్ట్ లేక్ స్టేడియానికి ఆయన వెళ్లారు. కేవలం 10 నిమిషాలు మాత్రమే ఆయన అక్కడ ఉన్నారు. ఆ వెంటనే అక్కడినుంచి వెళ్లిపోయారు. ఆయనను చూడ్డానికి వచ్చిన ఫ్యాన్స్ తీవ్ర ఆగ్రహానికి గురయ్యారు. మ్యాచ్ ఆడతానని చెప్పి ఆడకుండా వెళ్లిపోయాడని ఫ్యాన్స్ తీవ్ర స్థాయిలో రెచ్చిపోయారు. ఆగ్రహం వ్యక్తం చేస్తూ స్టేడియంలో కుర్చీలు విరగ్గొట్టారు. విరగ్గొట్టిన కుర్చీలను సాల్ట్ లేక్ స్టేడియంలోని ట్రాక్‌పై పడేశారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఇక, ఈ సంఘటనపై పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్పందించారు. మెస్సికి క్షమాపణ చెప్పారు. ఈ మేరకు ఎక్స్ ఖాతాలో ఓ పోస్టు పెట్టారు. ఆ పోస్టులో.. 'సాల్ట్ లేక్ స్టేడియంలో నిర్వాహణ లోపం గురించి తెలిసి షాక్‌కు గురయ్యాను. బాధ కూడా వేసింది. నేను స్టేడియానికి వస్తూ ఉన్నాను. లియోనల్ మెస్సి, స్పోర్ట్స్ లవర్స్, మెస్సి ఫ్యాన్స్‌కు క్షమాపణ



చెబుతున్నాను. సంఘటనపై నేను ఎంక్వైరీ కమిటీ వేస్తున్నాను. కమిటీ ఈ సంఘటనపై పూర్తి స్థాయి దర్యాప్తు చేస్తుంది. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా చూసుకుంటాము. మరో సారి స్పోర్ట్స్ లవర్స్‌కు నా హృదయ పూర్వక క్షమాపణలు చేబుతున్నాను' అని ఆమె అన్నారు. కాగా, మరికాసేపట్లో మెస్సి హైదరాబాద్ బయలుదేరుతారు. రాత్రి ఏడు గంటల సమయంలో ఉప్పల్ స్టేడియంలో జరిగే ఫుట్‌బాల్ మ్యాచ్‌లో పాల్గొంటారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. మెస్సితో ఫుల్‌బాల్ ఆడనున్నారు.

# నేడు సౌతాఫ్రికాతో మూడో టీ20

## ధర్మశాల వేదికగా టఫ్ ఫైట్



ఐదు టీ20ల సిరీస్‌లో భాగంగా సౌతాఫ్రికాతో రెండో టీ20లో ఓడిన టీమిండియా మరో పోరుకు సిద్ధమైంది. ధర్మశాల వేదికగా ఆదివారం జరిగే మూడో టీ20లో ఇరు జట్లు అమీతుమీ తేల్చుకోనున్నాయి. తొలి రెండు మ్యాచ్‌ల్లో భారత్, సౌతాఫ్రికా చెరొక మ్యాచ్ గెలిచాయి. దాంతో ఐదు టీ20ల సిరీస్‌లో ఇరు జట్లు 1-1తో సమంగా నిలిచాయి. పేలవ బౌలింగ్, చెత్త బ్యాటింగ్‌తో రెండో టీ20లో ఓడిన టీమిండియా.. ఆ తప్పిదాలను సవరించుకొని మళ్లీ విజయాల బాట పట్టాలని భావిస్తుండగా.. అదే జోరును కొనసాగించి సిరీస్‌పై పట్టు సాధించాలనే యోచనలో ఆతిథ్య సౌతాఫ్రికా ఉంది. తొలి రెండు మ్యాచ్‌లు ఏకపక్షంగా ముగియడంతో మూడో టీ20 అయినా రసవత్తరంగా సాగుతుందని అభిమానులు ఆశిస్తున్నారు. తొలి రెండు టీ20ల్లో దారుణంగా విఫలమైన టీమిండియా ఓపెనర్, వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌పై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. గాయం నుంచి కోలుకొని ఈ సిరీస్‌తోనే రీఎంట్రీ ఇచ్చిన శుభ్‌మన్ గిల్ 4, 0 పరుగులతో తీవ్రంగా నిరాశపర్చాడు. గిల్ కోసం అసాధారణ ప్రదర్శన కనబర్చిన సంజూ శాంసన్‌ను టీమిండియా మేనేజ్‌మెంట్ పక్కనపెట్టింది. కానీ గిల్ మాత్రం ఇచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవడం లేదు. సంజూ తర్వాత 14 ఇన్నింగ్స్‌ల్లో ఓపెనింగ్ చేసిన గిల్ ఒక్క హాఫ్ సెంచరీ కూడా చేయలేదు. ఆసియా కప్‌లో పాకిస్థాన్‌పై చేసిన 47 పరుగులే అత్యధికం. ఈ గణంకాల నేపథ్యంలోనే గిల్‌ను తప్పించి సంజూ శాంసన్‌ను ఓపెనర్‌గా కొనసాగించాలనే డిమాండ్ వ్యక్తమవుతోంది. కానీ గిల్‌కు టీమిండియా మేనేజ్‌మెంట్ మరో అవకాశం ఇవ్వచ్చు. ఒకవేళ గిల్‌ను తప్పిస్తే మాత్రం సంజూ ఓపెనర్‌గా బరిలోకి దిగుతాడు. మరో ఓపెనర్ అభిషేక్ శర్మ రెండు టీ20ల్లో నిరాశపర్చాడు. భారీ షాట్లతో విరుచుకుపడినా పెద్ద స్కోర్లు నమోదు చేయలేకపోయాడు. మూడో టీ20లో అతను చెలరేగాల్సి ఉంది. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ పరిస్థితి మరి దారుణంగా తయారైంది. గతేడాదిగా అతను తీవ్రంగా తడబడుతున్నాడు. కనీసం ఈ మ్యాచ్‌లోనైనా అతను బ్యాట్ ఝులిపించాల్సి ఉంది. నాలుగో స్థానంలో తిలక్ వర్మ పర్వాలేదనిపించాడు. గత మ్యాచ్‌లో హాఫ్ సెంచరీతో ఒంటరి పోరాటం చేశాడు. అక్షర్ పటేల్ స్థాయికి తగ్గ ప్రదర్శన కనబర్చలేదు. తొలి టీ20లో సత్తా చాటిన హార్దిక్ పాండ్యా.. రెండో మ్యాచ్‌లో నిరాశపర్చాడు. శివమ్ దూబె కూడా చెప్పుకోదగ్గ ఇన్నింగ్స్ ఆడలేదు. జితేష్ శర్మ తన వంతు సహకారం అందిస్తున్నాడు. స్పెషలిస్ట్ స్పిన్నర్‌గా వరుణ్ చక్రవర్తీ సత్తా చాటుతున్నాడు. జస్‌ప్రీత్ బుమ్రా పర్వాలేదనిపిస్తున్నా.. అర్ష్‌దీప్ సింగ్ నిలకడలేమి ప్రదర్శనతో జట్టు పరాజయానికి కారణమయ్యాడు. అతను మెరుగ్గా రాణించాల్సి ఉంది.

**భారత్ తుది జట్టు(అంచనా)**

శుభ్‌మన్ గిల్/సంజూ శాంసన్, అభిషేక్ శర్మ, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, జితేష్ శర్మ, అక్షర్ పటేల్, జస్‌ప్రీత్ బుమ్రా, వరుణ్ చక్రవర్తీ, అర్ష్‌దీప్ సింగ్

**భారత టీ20 టీమ్**

శుభ్‌మన్ గిల్, అభిషేక్ శర్మ, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబె, జితేష్ శర్మ,సంజూ శాంసన్, అక్షర్ పటేల్, జస్‌ప్రీత్ బుమ్రా, వరుణ్ చక్రవర్తీ, కుల్దీప్ యాదవ్, అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా, వాషింగ్టన్ సుందర్.

# అభిషేక్ శర్మ కింగ్ కోహ్లీని బీట్ చేస్తాడా..?



భారత యువ ఓపెనర్ అభిషేక్ శర్మ ఇప్పుడు క్రికెట్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారారు. సౌతాఫ్రికాతో జరుగుతున్న ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో భారత జట్టు తరఫున ఆడుతున్న ఈ యువ సంచలనం.. ఇప్పుడు ఏకంగా టీమిండియా దిగ్గజం విరాట్ కోహ్లీ తొమ్మిదేళ్ల నాటి ఓ అరుదైన రికార్డును బద్దలు కొట్టేందుకు చేరువలో ఉన్నాడు. ఈ సిరీస్‌లోని మిగిలిన మూడు మ్యాచ్‌ల్లో అదుతే ప్రదర్శన చేస్తే, ఒక క్యాలెండర్ సంవత్సరంలో అత్యధిక టీ20 పరుగులు చేసిన భారత బ్యాటర్‌గా చరిత్ర సృష్టించే అవకాశం అభిషేక్ ముందుంది. ప్రస్తుతం దక్షిణాఫ్రికా టీ20 సిరీస్‌లో ఆడుతున్న అభిషేక్ శర్మకు తొలి రెండు మ్యాచ్‌ల్లో మంచి ఆరంభాలు దక్కినా, వాటిని పెద్ద స్కోర్లుగా మలచలేకపోయాడు. రెండు మ్యాచ్‌ల్లోనూ 17 పరుగుల చొప్పున మాత్రమే చేసి పెవిలియన్ చేరాడు. దీంతో జట్టుకు ఆశించిన శుభారంభం దక్కలేదు. అయినప్పటికీ, మిగిలిన మూడు మ్యాచ్‌ల్లో అతడు అదరగొడితే, విరాట్ కోహ్లీ 2016లో నెలకొల్పిన ఓ భారీ రికార్డును బద్దలు కొట్టే అవకాశం ఉంది. భారత మాజీ సారథి విరాట్ కోహ్లీ 2016 క్యాలెండర్ సంవత్సరంలో అదుతే ఫామ్‌తో చెలరేగిపోయాడు. ఆ ఏడాది మొత్తం 31 టీ20 మ్యాచ్‌లు ఆడి ఏకంగా 1,614 పరుగులు సాధించి.. ఒక సంవత్సరంలో అత్యధిక టీ20 పరుగులు చేసిన భారత ఆటగాడిగా అప్పటికే రికార్డు సృష్టించాడు. ఈ రికార్డు ఇప్పటికీ పదిలంగా ఉంది. తాజా క్యాలెండర్ సంవత్సరం (2025)లో అభిషేక్ శర్మ అదుతేమైన ఫామ్‌ను కొనసాగిస్తున్నాడు. ఇప్పటివరకు 39 టీ20 మ్యాచ్‌లు ఆడిన ఈ యువ ఓపెనర్ 1,533 పరుగులు సాధించాడు. ఇప్పటికే అతడు 2022లో సూర్యకుమార్ యాదవ్ (1503 పరుగులు) నెలకొల్పిన రికార్డును అధిగమించాడు. ఇప్పుడు అభిషేక్ ద ృష్టి మొత్తం విరాట్ కోహ్లీ రికార్డు మీదే ఉంది. కోహ్లీ రికార్డును అధిగమించాలంటే అభిషేక్ శర్మకు ఇంకా కేవలం 82 పరుగులు మాత్రమే అవసరం. దక్షిణాఫ్రికాతో సిరీస్‌లో ఇంకా మూడు మ్యాచ్‌లు ఉండగా, ఈ యువ బ్యాటర్ ఈ రికార్డును ఖచ్చితంగా బద్దలు కొట్టగలడని అభిమానులు ఆశిస్తున్నారు. భారత్, దక్షిణాఫ్రికా మధ్య ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ ప్రస్తుతం 1-1తో సమమైంది. మూడో టీ20 మ్యాచ్ డిసెంబర్ 14న ధర్మశాలలో జరగనుంది. ధర్మశాల మైదానంలో బౌండరీలు చిన్నగా ఉండటం, అలాగే తొలి ఇన్నింగ్స్ సగటు స్కోరు కూడా 187గా ఉండటం వల్ల బ్యాటర్లకు ఈ పిచ్ బాగా అనుకూలిస్తుంది. కాబట్టి, అభిషేక్ శర్మ ఈ మ్యాచ్‌లో మంచి స్కోరు చేసి రికార్డుకు చేరువయ్యే అవకాశం ఉంది. ఈ మ్యాచ్ సిరీస్‌కు కీలక మలుపుగా మారనుంది. అలాగే అభిషేక్ రికార్డుపై కూడా అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.




# గూగుల్ ట్రెండ్స్‌లో టాప్ లేపిన సూర్యవంశీ

2025లో క్రికెట్ సంచలనం వైభవ్ సూర్యవంశీ పేరు మార్మోగిపోతోంది. ఈ ఏడాది ఐపీఎల్‌లో మొదలైన వైభవ్ జోరు ప్రస్తుతం జరుగుతున్న అండర్ 19 ఆసియా కప్‌లోనూ కొనసాగుతోంది. ఈ ఏడాదిలో వైభవ్ ఆయా టోర్నీల్లో కలిపి ఇప్పటిదాకా నాలుగు సెంచరీలు బాది ఔరా అనిపించాడు. ఈ క్రమంలో మరో అరుదైన ఘనత సాధించాడు. ఈ ఏడాది గూగుల్?లో అత్యధిక మంది సెర్చ్ చేసిన వ్యక్తుల పేర్లలో వైభవ్ సూర్యవంశీ టాప్ ప్లేస్ దక్కించుకున్నాడు. గత ఏడేనిమిది నెలలుగా క్రికెట్‌లో రాణిస్తుండడంతో ఈ యువ సంచలనం పేరు మార్మోగిపోతోంది. ఈ క్రమంలో గూగుల్‌లో అతడి గురించి సెర్చ్ చేసేవారి సంఖ్య కూడా అమాంతం పెరిగిపోయింది. దీంతో 2025 గూగుల్ సెర్చ్ ట్రెండ్స్‌లో భారత్‌లో అత్యధిక మంది సెర్చ్ చేసిన క్రికెటర్‌గా రికార్డ్ కొట్టాడు. కాగా, ఈ జాబితాలో ప్రియాంశ్ ఆర్య రెండో ప్లేస్‌లో ఉండగా, టీమ్‌ఇండియా యంగ్ ఓపెనర్ అభిషేక్ శర్మ మూడో స్థానం దక్కించుకున్నాడు. ఇటీవల ముగిసిన మహిళల వన్డే వరల్డ్‌కప్ సెమీఫైనల్‌లో అదుతే శతకంతో భారత్‌ను గెలిపించిన జెమీమా రోడ్రిగ్స్ పేరు ఐదో ప్లేస్‌లో ఉంది. అయితే స్టార్ బ్యాటర్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ కంటే వైభవ్ గురించే ఎక్కువ మంది శోధించడం ఇక్కడ మరో విశేషం. ఈ ఇద్దరు లెజెండ్స్ టాప్ 10లో కూడా లేరు. ప్రస్తుతం వైభవ్ అండర్ 19 ఆసియా కప్?లో ఆడుతున్నాడు. శుక్రవారం భారత్- యూఏఈ మ్యాచ్‌లో వైభవ్ 171 పరుగులతో భారీ ఇన్నింగ్స్ ఆడాడు. అయితే ఈ మ్యాచ్ అనంతరం గూగుల్ ట్రెండ్స్ గురించి అతడు స్పందించాడు. ఇలాంటి వాటిపై తాను పెద్దగా ద ృష్టి పెట్టనని అన్నాడు. "ఇలాంటి వాటిపై నేను ద ృష్టి పెట్టను. నా ఆటపైనే ద ృష్టి పెడతాను. దీని గురించి నేను విన్నాను. ఇవి బాగానే అనిపిస్తాయి. కానీ ఎక్కువగా వీటి గురించి ఆలోచించను. త్వరగా మూవ్ ఆన్ అయిపోతాను" అని మ్యాచ్ తర్వాత జరిగిన వైభవ్ అన్నాడు. కాగా, ఆసియా కప్ అండర్ 19లో యూఏఈపై తాజా మ్యాచ్‌లో చిచ్చరపిడుగు వైభవ్ సూర్యవంశీ ఆకాశమే హద్దుగా రెచ్చిపోయాడు. 95 బంతుల్లోనే 171 పరుగులు నమోదు చేశాడు. ఆకాశమే హద్దుగా చెలరేగిన అతడు 55 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఓవరాల్‌గా 95 బంతుల్లో 171 పరుగులు చేసి పెవిలియన్‌కు చేరాడు. ఈ ఇన్నింగ్స్‌లో ఏకంగా 14 సిక్స్‌లు, 9 ఫోర్లు బాదడం విశేషం. ఇక ఇటీవల సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలోనూ సెంచరీ నమోదు చేశాడు. ఈ క్రమంలోనే సయ్యద్ ముస్తాక్‌లో శతకం సాధించిన అతి పిన్న వయస్కుడి (14ఏళ్లు)గా రికార్డు సృష్టించాడు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# కలెక్షన్స్‌లో బాలయ్య అఖండ తాండవం



నందమూరి బాలయ్య నటించిన 'అఖండ 2' థియేటర్లలో మాస్ తుఫాను సృష్టిస్తోంది. బోయపాటి శ్రీను దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా డిసెంబర్ 11 రాత్రి ప్రీమియర్లతో ప్రారంభమై తొలి షో నుంచే పాజిటివ్ టాక్ తెచ్చుకుంది. బాలయ్య నట విశ్వరూపం, హై వోల్టేజ్ యాక్షన్, ఆధ్యాత్మిక ఎలిమెంట్స్ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు ఓవర్సీస్‌లోనూ షోస్ హౌస్‌ఫుల్‌గా నడుస్తున్నాయి. ట్రేడ్ వర్గాల అంచనాల ప్రకారం తొలి రోజు ప్రపంచవ్యాప్తంగా రూ.65 నుంచి రూ.80 కోట్ల వరకు గ్రాస్ వసూలు చేసే అవకాశం ఉంది. ఇదే జోరు కొనసాగితే మొదటి వారంలోనే రూ.150 కోట్ల గ్రాస్ దాటే ఛాన్స్ ఉందని టాలీవుడ్‌లో చర్చ సాగుతోంది. బోయపాటి శ్రీను దర్శకత్వంలో నందమూరి బాలయ్య హీరోగా తెరకెక్కిన ' అఖండ 2 ' థియేటర్లలో భారీ రెస్పాన్స్‌తో దూసుకుపోతోంది. డిసెంబర్ 11 రాత్రి ప్రీమియర్లతో ప్రారంభమైన ఈ సినిమా విడుదలైన తొలి షో నుంచే పాజిటివ్ టాక్ తెచ్చుకుంది. మాస్, యాక్షన్, ఆధ్యాత్మిక అంశాలు కలగలిసిన కథనం ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంటోంది. ముఖ్యంగా బాలయ్య నట విశ్వరూపం, శివతాండవాన్ని తలపించే హై వోల్టేజ్ యాక్షన్ సన్నివేశాలు అభిమానులకు పండగ వాతావరణాన్ని తీసుకొచ్చాయి. థియేటర్ల వద్ద భారీ రష్, హౌస్‌ఫుల్ బోర్డులు, ఫ్యాన్స్ సంబరాలు అన్నీ కలిసి 'అఖండ 2' ఆగమనాన్ని గ్రాండ్‌గా మార్చేశాయి. పెద్ద సినిమాలు ప్రస్తుతం థియేటర్లలో లేకపోవడం కూడా ఈ సినిమాకు కలిసొచ్చిందనే అభిప్రాయం వినిపిస్తోంది. సినిమాకు వచ్చిన పాజిటివ్ టాక్ ప్రభావం కలెక్షన్లపై స్పష్టంగా కనిపిస్తోంది. రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు ఓవర్సీస్ మార్కెట్లలోనూ షోస్ ఫుల్ అవుతున్నాయని సమాచారం. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ట్రేడ్ అంచనాల ప్రకారం, బుక్ మై షోలో గంటకు సుమారు 10–15 వేల టికెట్లు బుక్ అవుతున్నట్లు చెబుతున్నారు. ఈ లెక్కన ప్రపంచవ్యాప్తంగా 'అఖండ 2' తొలి రోజు గ్రాస్ కలెక్షన్స్ రూ.65 కోట్ల నుంచి రూ.80 కోట్ల వరకు ఉండొచ్చని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ప్రీమియర్స్ నుంచే ఈ స్థాయిలో బుకింగ్స్ రావడం బాలయ్య కెరీర్‌లో అరుదైన విషయమనే చెప్పాలి. మరోవైపు సాక్నిల్క్ వెబ్‌సైట్ ప్రచారం.. ప్రీమియర్స్‌తో కలిపి ఫస్ట్ డే తెలుగులో రూ.30.75 కోట్లు, కరా?టకలో రూ.3.77 కోట్లు, తమిళనాడులో రూ.1.13 కోట్లు, కేరళలో రూ.3లక్షలు, ఎన్నో ఆశలు పెట్టుకున్నరెస్టాఫ్ ఇండియాలో కేవలం రూ.5 లక్షలు మాత్రమే వసూలు చేసింది. ఓవరాల్‌గా చూసుకుంటే 'అఖండ 2' సినిమా ఫస్ట్ డే ఇండియాలో రూ.36.18 కోట్ల కలెక్షన్లు సాధించింది. ఈ కలెక్షన్ల విషయమై మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన ర్షావాల్సి ఉంది. 2021లో విడుదలైన 'అఖండ' కూడా కరోనా పరిస్థితుల్లోనే భారీ ఓపెనింగ్ సాధించింది. ఆ సినిమా అప్పట్లో తొలి రోజు సుమారు రూ.30 కోట్ల గ్రాస్ వసూలు చేసి సత్తా చాటింది. ఇప్పుడు సీక్వెల్‌గా వచ్చిన 'అఖండ 2' మాత్రం ఆ మార్క్‌ను చాలా రెట్లు దాటే అవకాశాలు ఉన్నాయని టాలీవుడ్ సర్కిల్స్‌లో చర్చ జరుగుతోంది. ముఖ్యంగా మాస్ ప్రేక్షకులు సినిమాను విపరీతంగా ఆదరిస్తుండటంతో వీకెండ్ నాటికి కలెక్షన్స్ మరింత ఊపందుకుంటాయని అంచనా. ట్రేడ్ విశ్లేషకుల మాట ప్రకారం, ఇదే జోరు కొనసాగితే మొదటి వారంలోనే 'అఖండ 2' దాదాపు రూ.150 కోట్ల వరకు గ్రాస్ వసూలు చేసే ఛాన్స్ ఉంది. బాలయ్య––బోయపాటి కాంబినేషన్‌కు ఉన్న నమ్మకం, అభిమానుల్లో ఉన్న ఉత్సాహం, సోషల్ మీడియాలో నడుస్తున్న పాజిటివ్ ప్రచారం ఇవన్నీ కలిసి కలెక్షన్లను మరింత పెంచేలా కనిపిస్తున్నాయి. లాజిక్స్ కంటే ఎలివేషన్, మాస్ ఎమోషన్‌కు ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చిన బోయపాటి టేకింగ్ బాలయ్య ఫ్యాన్స్‌ను ఫుల్‌గా అలరిస్తోంది.



# ఆ హీరోయిన్‌కు ఎప్పుడు కలిసొస్తుందో?

మనమెంత కష్టపడినా, ఎన్ని ప్రయత్నాలు చేసినా దైవానుగ్రహం, కొద్దిపాటి అదృష్టం కూడా ఉంటేనే జీవితంలో అన్నీ అనుకున్నట్టు జరుగుతాయి. ఆ అదృష్టమే లేకపోతే ప్రతీదీ ఆఖరి వరకు వచ్చి రిజల్ట్ తేలే సమయానికి ఆగిపోతుంది. ఇప్పుడు సౌత్ హీరోయిన్ కృతి శెట్టి పరిస్థితి కూడా అలానే ఉంది. ఉప్పెన అనే తెలుగు సినిమాతో కృతి ఇండస్ట్రీకి పరిచయమైన సంగతి తెలిసిందే. మొదటి సినిమానే మంచి బ్లాక్ బస్టర్ గా నిలవడం, దానికి తోడు ఆ సినిమాలో తన నటనకు కృతికి మంచి పేరు రావడంతో టాలీవుడ్ లోకి మరో స్టార్ హీరోయిన్ వచ్చేసిందని అంతా అనుకున్నారు. దానికి తగ్గట్టే ఉప్పెన తర్వాత కృతికి అవకాశాలు కూడా క్యూ కట్టాయి. కానీ అవేవీ కృతికి స్టార్ డమ్ ను తెచ్చిపెట్టలేకపోయాయి. మరీ ముఖ్యంగా కృతి నుంచి తెలుగులో ఆఖరిగా వచ్చిన సినిమాలైతే దారుణమైన ఫలితాల్ని అందుకున్నాయి. ఉప్పెన తర్వాత కృతి చేసిన బంగార్రాజు, శ్యామ్ సింగరాయ్ తప్ప మిగిలిన సినిమాలైన మనమే, కస్టడీ, ది వారియర్, ఆ అమ్మాయి గురించి మీకు చెప్పాలి సినిమాలైతే అమ్మడికి నిరాశనే మిగిల్చాయి. దీంతో క్రమంగా కృతికి తెలుగులో అవకాశాలు కూడా తగ్గాయి. ఇక చేసేదేమీ లేక కోలీవుడ్ లో లక్ ను టెస్ట్ చేసుకుందామని తమిళంకు వెళ్లి అక్కడ ప్రయత్నాలు చేసింది కానీ అది కూడా అమ్మడికి ఏ మాత్రం కలిసి రావడం లేదు. ఎంతో కష్టపడి అవకాశాలను అందుకుని, సినిమాలను పూర్తి చేసి సినిమాల ప్రమోషన్స్ వరకు అయితే చేయగలిగింది కానీ అవి ఆఖరి నిమిషంలో రిలీజ్ వాయిదా పడటంతో మరోసారి కృతికి నిరాశ తప్పడం లేదు. కార్తీతో చేసిన అన్నగారు వస్తారు మూవీపై ఎన్నో హోప్స్ పెట్టుకుని ఆ మూవీని ఎంతగానో ప్రమోట్ చేస్తే లాస్ట్ మినిట్ లో అది వాయిదా పడింది. డిసెంబర్ 12న రిలీజ్ కావాల్సిన సినిమా ఫిబ్రవరి అంటున్నారు కానీ అది కూడా కచ్చితంగా చెప్పలేని పరిస్థితి. ఇక డిసెంబర్ 18న రిలీజ్ కావాల్సిన లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ కూడా వాయిదా పడుతున్నట్టు వార్తలొచ్చాయి. డైరెక్టర్ విఘ్నేష్ శివన్, నిర్మాతకు వచ్చిన విభేదాలే దీనికి కారణమని టాక్. దీంతో ఈ సినిమా కూడా వాయిదా పడింది. ఇక మరో సినిమా జీనీ కూడా ఎప్పుడో మొదలైంది కానీ ఇంకా రిలీజవలేదు. దాని గురించి ఎలాంటి అప్డేట్ లేదు. తెలుగులో ఆఫర్లు రావడం లేదని కోలీవుడ్ కు వచ్చి ఎప్పుడెప్పుడు సక్సెస్ అందుకుందామా అని కృతి చేస్తున్న ప్రయత్నాలు ఎప్పటికప్పుడు వాయిదా పడుతున్నాయే తప్పించి అమ్మడిని సక్సెస్ కు చేరువ మాత్రం చేయలేకపోతున్నాయి. మరి కృతిని తను కోరుకుంటున్న సక్సెస్ ఎప్పుడు వరిస్తుందో చూడాలి.




# ఓటీటీలోకి రాజు వెడ్స్ రాంబాయి..

తెలంగాణలోని ఖమ్మం జిల్లా ఇల్లెందులో జరిగిన ఓ యదార్థ సంఘటన ఆధారంగా తెరకెక్కిన చిత్రం రాజు వెడ్స రాంబాయి. కొత్త డైరెక్టర్ సాయిలు కంపాటి తెరకెక్కించిన ఈ ప్రేమ కథా చిత్రంలో అఖిల్ రాజ్, తేజస్విని రావు హీరో, హీరోయిన్లుగా నటించారు. వీరిద్దరికీ ఇదే మొదటి సినిమా కావడం గమనార్హం. అయినా తమ అద్భుత నటనతో ఆడియెన్స్ తో కన్నీళ్లు పెట్టించారు. ఇక సిద్దు జొన్నలగడ్డ సోదరుడు చైతన్య జొన్నలగడ్డ విలన్ పాత్రలో బాగా భయపెట్టాడు. ఈ సినిమాలో అతని నటనే హైలెట్ అని చెప్పుకోవచ్చు. నవంబర్ 21న విడుదలైన రాజు వెడ్స్ రాంబాయి సినిమా మొదటి షో నుంచే సూపర్ హిట్ టాక్ తెచ్చుకుంది. బాక్సాఫీస్ వద్ద అంచనాలకు మించి కలెక్షన్లు రాబట్టింది చాలా తక్కువ బడ్జెట్ తో తెరకెక్కిన ఈ రూరల్ లవ్ స్టోరీ రూ.17 కోట్ల కు పైగా కలెక్షన్లు రాబట్టింది. థియేటర్లలో సూపర్ హిట్ గా నిలిచిన ఈ సినిమాను ఓటీటీలో చూడాలని చాలా మంది ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. త్వరలోనే వీరి నిరీక్షణకు తెరపడనుంది. రాజు వెడ్స రాంబాయి సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను ప్రముఖ ఓటీటీ సంస్థ ఈటీవీ విన్ సొంతం చేసుకుంది. ఈ నేపథ్యంలో డిసెంబర్ 19 నుంచి ఈ సినిమాను స్ట్రీమింగ్ కు తీసుకురానున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు సోషల్ మీడియాలో రాజు వెడ్స్ రాంబాయి ఓటీటీ స్ట్రీమింగ్ పోస్టులు దర్శనమిస్తున్నాయి. త్వరలోనే దీనిపై ఒక అధికారిక ప్రకటన వెలువడవచ్చు.డా. నాగేశ్వర్ పూజారి సమర్పణలో ఈటీవీ విన్ ఒరిజినల్స్, డోలాముఖి సబాల్టర్న్ ఫిల్మ్స్, మాన్సూన్ టేల్స్ బ్యానర్‌లపై వేణు ఊడుగుల, రాహుల్ మోపిదేవి ఈ సినిమాను సంయుక్తంగా నిర్మించారు. వంశీ నందిపాటి, బన్నీ వాస్‌ఈ మూవీని డిస్ట్రిబ్యూట్ చేశారు. శివాజీ రాజా, అనిత చౌదరి ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమాకు సురేష్ బొబ్బిలి సంగీతం అందించారు.

# స్టైలిష్ లుక్‌లో వెంకీ

టాలీవుడ్ సీనియర్ హీరో, విక్టరీ వెంకటేష్.. మెగాస్టార్ చిరంజీవి హీరోగా నటిస్తున్న మన శంకర వరప్రసాద్ గారు సినిమాలో ఓ క్యామియో చేస్తున్న సంగతి తెలిసిందే. ఇవాళ వెంకటేష్ బర్త్ డే సందర్భేగా మేకర్స్ ఓ చిన్న గ్లింప్స్ ద్వారా ఆయన పాత్రకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్ ను రిలీజ్ చేస్తూ వెంకీకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ లుక్ లో వెంకీ చాలా స్టైలిష్ గా, రాయల్ గా కనిపిస్తున్నారు. హెలికాప్టర్ ముందు చుట్టూ బాడీ గార్డ్స్ తో వెంకీ చాలా హుందాగా కనిపిస్తున్నారు. వెంకటేష్ బర్త్ డే సందర్భేగా తన ఫ్రెండ్, టాలీవుడ్ సీనియర్ హీరో, మెగాస్టార్ చిరంజీవి కూడా ఆయనకు బర్త్ డే విషెస్ ను తెలుపుతూ పోస్ట్ చేశారు. నువ్వెక్కడున్నా నీ ప్రెజెన్స్ తో అక్కడ పాజిటివ్ వాతావరణాన్ని క్రియేట్ చేస్తావు, నీతో కలిసి చేసిన మన శంకరవరప్రసాద్ గారు షూటింగ్ లో ప్రతీ క్షణాన్నీ జీవితాంతం గుర్తుంచుకుంటాను, నీకు ఈ ఇయర్ అంతా మంచే జరగాలని కోరుకుంటున్నా అని రాస్తూ సినిమాలో ఇద్దరూ కలిసి ఉన్న ఓ ఫోటోను షేర్ చేశారు చిరంజీవి.



## ఆరు దేశాలలో 'ధురంధర్'

# సినిమాపై నిషేధం

రణ్ వీర్ సింగ్ హీరోగా నటించిన లేటెస్ట్ సినిమా ధురంధర్. యురి ఫేమ్ ఆదిత్య ధార్ తెరకెక్కించిన ఈ సినిమాలో సారా అర్జున్ కథానాయికగా నటించింది. అలాగే అక్షయ్ ఖన్నా, సంజయ్ దత్, అర్జున్ రాంపాల్, మాధవన్ తదితర స్టారాది స్టార్స్ నటించారు. ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సాధించింది. ఈ చిత్రంలోని పాటలు, సన్నివేశాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. 'ధురంధర్' చిత్రానికి ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వస్తోంది. ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఇప్పటికే రూ. 300 కోట్లకు పైగా కలెక్షన్లు రాబట్టింది. బాక్సాఫీస్ వద్ద రికార్డు వసూళ్లు రాబడుతున్న ఈ మూవీ గురించి ఒక షాకింగ్ న్యూస్ బయటకు వచ్చింది. ఈ సూపర్ హిట్ సినిమాపై నిషేధం విధించారు. ఒకటి కాదు, రెండు కాదు, ఆరు దేశాలు ఈ సినిమాను నిషేధించాయి. బహ్రెయిన్, కువైట్, ఒమన్, ఖతార్, సౌదీ అరేబియా మరియు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ దేశాలు ఈ నిషేధాన్ని విధించాయి. స్పై థ్రిల్లర్ గా తెరకెక్కిన ధురంధర్ మూవీలో పాకిస్తాన్ కు వ్యతిరేకంగా సన్నివేశాలు ఉండడంతో ఇస్లామిక్ దేశాలు ఈ సంచలన నిర?యాన్ని తీసుకున్నాయి. గతంలో, 'స్కై ఫోర్స్', 'ఫైటర్', 'ఆర్టికల్ 370', 'టైగర్ 3' సినిమాలను కూడ ఈ దేశాలలో నిషేధించారు. అయితే ధురంధర్ చిత్ర బృందం తమకు ఆసమస్య రాకుండా శాయశక్తులా ప్రయత్నించింది. కానీ అది సాధ్యం కాలేదు. సెన్సార్ బోర్డు ఈ సినిమా రిలీజ్ కు అంగీకరించలేదు. ఈ సినిమా డిసెంబర్ 5న విడుదలైంది. అప్పటి నుండి, ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా రూ. 300 కోట్లు, భారతదేశంలో రూ. 200 కోట్లు వసూలు చేసింది. ఈ వారాంతంలో ఈ సినిమా మరిన్ని వసూళ్లు రాబట్టే అవకాశం ఉంది. కాగా చాలా సంవత్సరాల తర్వాత ఈ సినిమాతో రణ్‌వీర్ సింగ్ హిట్ కొట్టాడు. ఈ సినిమా అతని కెరీర్‌కు మంచి మైలేజ్ ఇచ్చింది. వివాదాలు ఉన్నప్పటికీ, సినిమాకు భారీ కలెక్షన్లు సాధిస్తున్నాయి. అయితే ఇప్పుడు నిషేధం కూడా సినిమా కలెక్షన్లపై పెద్దగా ప్రభావం చూపదని తెలుస్తోంది.

CHIEF EDITOR BY **KANCHARLA ATCHUTA RAO** PUBLISHED AND OWNED BY KANCHARLA UPENDRA. D.NO. 1-86-3/LIG-230/5, SECTOR 5, MVP COLONY, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 530017. RNI.Title.Code:-APTEL/25/42169. PRINTED BY **CHAITANYAVARADHI** PRINTERS D.NO. 3-39, BHARNIKAM VILLAGE & POST, PARAVADA MANDAL, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 531021. E-MAIL: kancharlamediaprint@gmail.com CELL: 8374758861